My Career's Best Novel

యండమూరి వీరేంద్రనాథ్

BEST-SELLER OF THE DECADE

అంతర్ముఖం

పదవ ముద్రణకు ముందుమాట

పది సంవత్సరాల్లో ఈ పుస్తకం పదవ ముద్రణకు రావటం చాలా ఆనందంగా వుంది. ఒక కమర్షియల్ నవలకు ఇన్ని ముద్రణలు వస్తే అందులో ఆశ్చర్యమేమీ లేదు. కానీ ఇది నా కెరీర్ బెస్ట్ నవలగా భావిస్తున్నాను. ఈ నవల ఇంత మందికి నచ్చటం రచయితగా ఒక ఆహ్లాదకరమైన అనుభవం.

యండమూరి వీరేంద్రనాథ్

1-1-04

అంతర్ముఖం - అంతర్మథనం

మన జీవితంలో ఒకప్పుడు ఎంతో గొప్పగా కనబడిన మన ప్రవర్తన అనుభవం పెరిగేకొద్దీ లేదా మన అభిప్రాయాలు మారేకొద్దీ, మననే పునరాలోచించుకునేలా చేస్తుంది.

అలాంటి సంఘటన నా జీవితంలో మూడు సంవత్సరాల క్రితం జరిగింది.

* * *

రుద్రనేత్ర షూటింగ్ కోసం మేమంతా కౌలాలంపూర్‌లో ఉన్నాం. అక్కడ పని పూర్తవగానే అందరం సింగపూర్ వెళ్ళాలనేది ప్రోగ్రాం. నాలుగు రోజులు గడిచాయి.

నాకెందుకో ఇండియా వెళ్ళిపోవాలనిపించింది. ఏదో తెలియని ఇబ్బంది .... (అతీంద్రియ శక్తుల గురించీ, అభూత సూదో సైంటిఫిక్ మానసిక ప్రకంపనల గురించీ చెప్పటం నా ఉద్దేశ్యం కాదు.)

సింగపూర్ రాకుండా ఇండియా వెళ్ళిపోతానని నేను చెప్పగానే నిర్మాత ఆశ్చర్యపోయాడు. సాధారణంగా ఎవరైనా మలేసియా వరకూ వెళ్ళి, సింగపూర్ వెళ్ళకుండా తిరిగిరారు. అందులోనూ మిగతా వారందరూ సింగపూర్ వెళుతున్నప్పుడు నేను వెనక్కి రావాలనుకోవటం ఎందుకో, నాతో సహా అక్కడ ఎవరికీ అర్థం కాలేదు.

*

నాతో పాటు మాటల రచయిత సత్యానంద్ కూడా, పని ఒత్తిడి వల్ల మద్రాసు వచ్చెయ్యటానికి సిద్ధపడ్డాడు. విమానాశ్రయానికి పంపిస్తే టిక్కెట్లు లేవన్నారు. కానీ ఆఖరి క్షణంలో ఎవరో ప్రయాణం కాన్సిల్ చేసుకోవటం వల్ల మళ్ళీ మమ్మల్ని పిలిచారు. ఆ విధంగా మేమిద్దరం ఇండియా వచ్చేసాం.

రాత్రి రెండింటికి మద్రాసులో దిగి, మరుసటిరోజు ప్రొద్దున్నే హైదరాబాద్ వచ్చేసాను. ఆటోలో ఇంటికి వచ్చేసరికి ఇంటి నిండా జనం వున్నారు. మా నాన్నగారు మృత్యుశయ్య మీద వున్నారు.

* * *

రెండు రోజులు గడిచాయి. అప్పటికి నాలుగు సంవత్సరాల్నుంచీ కేన్సర్‌తో బాధపడుతున్న మా తండ్రిగారు, ఆఖరి దశకు చేరుకున్నారు. ఆ రోజే ఆఖరి రోజనీ, రాత్రి ఏ టైమ్‌లోనైనా ప్రాణం పోవచ్చనీ డాక్టరయిన మా తమ్ముడు చెప్పాడు. ఈ విషయం ఇంకెవరికీ చెప్పొద్దు అన్నాను. ఏడుపులు, రోదనలమధ్య ఆయన ప్రాణం పోవటం నాకు ఇష్టం లేకపోయింది. ఆయన్ని నా గదిలోకి మార్చాం. విశాలమైన గదిలో, ధారాళంగా గాలి ఆడే ప్రదేశంలో, మంచి వాతావరణంలో ఆయన ప్రాణాలు వదలాలని నేను అనుకున్నాను.

రాత్రయింది.

అప్పటికి ఆయన మాటపోయి నాలుగు రోజులైంది. ఆ రోజు క్రమ క్రమంగా చూపు కూడా క్షీణించింది. నిశ్చలంగా పడుకుని మా వంక చూడసాగారు. ఆ గాజు కళ్ళు వెనకాల ఏ ఆలోచనలు వున్నాయో, మెదడు ఎంతవరకూ పని చేస్తుందో చెప్పటం కష్టం. ఆ దృశ్యం నాకు యిప్పటికీ సజీవంగా గుర్తుంది. ఆయన చాలా అచేతనంగా పడివుండటం.... మేము ఎటు వెళితే అటు ఆ కనులు తిరగటం.... ఏదో చెప్పాలనుకోవటం, శక్తి లేకపోవటం, ఆ కళ్ళలోంచి నెమ్మది నెమ్మదిగా జీవం నశించడం నేను గమనిస్తూనే వున్నాను. కొంచెంసేపటికి ఆయన కనురెప్పలు కూడా క్రిందికి జారాయి. ఏదైనా ద్రవం పోస్తే ఒక్క గుటక మాత్రం పడేది. అలా రాత్రి పన్నెండయింది.

ఆ విశాలమైన గదిలో నేనూ, ఆయనా మాత్రమే వున్నాము. క్రింద గదుల్లో అప్పటివరకూ అవిశ్రాంతంగా పనిచేసిన వాళ్ళు కట్టెల్లా నిద్రపోతున్నారు. ఆ రాత్రే ఆఖరుదని వాళ్ళకి తెలీదు. ప్రతీ గంట గంటకూ హోమియోపతి మందు, తులసితీర్థం కలిపిన ద్రవాన్ని ఆయన నోటిలో పోయటం నా పనిగా మిగిలింది.

ఆ నిశ్శబ్దం చాలా బాధాకరమైంది. ఆయనలో ఎగశ్వాస ప్రారంభమయింది. దానికి కూడా శబ్దం లేదు. ఆయన తల దగ్గిరున్న వెంకటేశ్వర స్వామి ఫోటోనూ, ఆయన్నూ చూస్తూ కూర్చున్నాను. క్రింద అంతమంది వున్నా, ఏమాత్రం శబ్దం లేకపోవడంతో, వాళ్ళు ఎంత అలసిపోయి నిద్రిస్తున్నారో అర్థమవుతూంది. ఒక ప్రాణం పోతూందని తెలిస్తే వాళ్ళు అలా నిదురించరు.

ప్రక్కగదిలో వున్న తమ్ముడు, పన్నెండింటికి లేపమన్నాడు. అది కూడా నాకు ఇష్టం లేకపోయింది. లేస్తే ఏముంది? నాడి చూస్తాడు. నాన్న పోయారని చెపుతాడు. క్రింద అందర్నీ లేపుతాం. అందరూ ఏడవటం ప్రారంభిస్తారు. ఒక ప్రాణి ఈ లోకం నుంచి నిష్క్రమించటాన్ని అంత వేదనా భరితం చేయటం ఎందుకనిపించింది. నిశ్శబ్దంగా, నిర్వేదంగా ఒక వేదాంత భావంతో అలా కూర్చుని వున్నాను. ఆయన ఎంత కష్టపడి చదివి పైకి వచ్చిందీ, ఎక్కడో కోనసీమలో ఒక బీదకుటుంబంలో పుట్టి మమ్మల్ని ఎలా వృద్ధిలోకి తెచ్చిందీ ఆలోచిస్తూ, మధ్య మధ్యలో ఆ పెదవుల మధ్య తులసితీర్థం పోస్తూ కూర్చునే వున్నాను. రాత్రి మూడయింది.

అప్పుడు మ్రోగింది ఫోన్.

సింగపూర్ నుంచి డైరెక్టర్ రాఘవేంద్రరావు (అప్పుడు సింగపూర్‌లో ప్రొడ్యుస్ను ఎనిమిదో, తొమ్మిదో అయి వుంటుంది.) "అర్ధరాత్రి డిస్టర్బ్ చేసినందుకు సారీ" అన్నారాయన. "షూటింగ్‌కి బయల్దేరబోతూ సీను చూసుకుంటే కొన్ని అనుమానాలు వచ్చాయి. సత్యానంద్ కోసం మద్రాసులో ప్రయత్నిస్తే దొరకలేదు. సీను ప్రాయగలవా?" అన్నారు. ఒక క్షణం ఆగి ప్రాస్తానన్నాను. ఏ సీనో ఆయన చెప్పారు. రాధకీ, చిరంజీవికీ మధ్య రొమాంటిక్ సీనది.

ఫోన్ పెట్టేసి ఒక పది నిముషాలు అలాగే స్తబ్ధుగా కూర్చున్నాను. ఆ తరువాత ఆ కాళ్ళ దగ్గిరే ప్యాడ్ పెట్టి ప్రాయటం ప్రారంభించాను. పూర్తి చేయటానికి అరగంట పట్టింది. మధ్యలో ఒకసారి తులసి తీర్థం పోశాను. మూడున్నరకి ఫోన్ వచ్చింది. నేనిక్కడ సీన్ చదివి వినిపిస్తే అక్కడ ఆయన టేప్‌లో మళ్ళీ చదువుతూ రికార్డు చేసుకున్నారు.

ఆ తరువాత అరగంటకే మా తండ్రిగారి ప్రాణాలు పోయాయి.

* * *

ఈ సంఘటనని నేను చాలా డిటాచ్‌మెంట్ వున్న ఆర్టిస్టు వ్యవహారంలా భావించుకుంటూ వచ్చాను. కానీ కొద్దికాలం గడిచేసరికి నాతో ఏదో అంతర్ధనం బయల్దేరింది. ఏ రకమైన డిటాచ్‌మెంట్ ఇది? నేను డైరెక్టర్‌గారికి వున్న విషయం చెపితే ఆయనేం వత్తిడి చేయడు. ఆ మాత్రం సీను ప్రాసేవాళ్ళు కోకొల్లలు. కేవలం నా "ఈగో" సంతృప్తి కోసం నేనీ పని చేసానా?

కోమాలో వున్న నా తండ్రి ఆత్మ మా సంభాషణ విన్నదా? రచయితగా ఇంత డిటాచ్డ్‌గా కొడుకు తయారు అయినందుకు సంతోషిస్తుందా? ఇంత

కమర్షియల్‌గా మనిషి మారినందుకు విచారిస్తూ ఈ ప్రపంచం నుండి నిశ్శబ్దంగా శెలవు తీసుకుందా?

ఈ రకమైన అంతర్ సంఘర్షణతో నేను సతమతమవుతున్న రోజుల్లో ఆల్బర్ట్ కామూ వ్రాసిన "ది అవుట్ సైడర్" అన్న పుస్తకం చదివాను. అది నన్ను కదిల్చివేసింది. పాఠక లోకానికి ఆ పుస్తక సారాంశాన్ని, నా అంతర్మథనంతో కలిపి, ఒక పుస్తకంగా వ్రాద్దామనుకున్నాను. ఆ నవలే - **"అంతర్ముఖం".**

గతంలో నేను "రక్త సింధూరం" అనే డైరెక్టు నవల- ఒకటి వ్రాసేను. ఒక సినిమా కోసం కథ అనుకుని, సినిమా విడుదలకి ముందే ఒక నవలగా అది వస్తే బావుంటుందన్న ఉద్దేశ్యంతో వ్రాసిన నవల అది. అదే నా తొలి, ఆఖరి డైరెక్టు నవల.

దాదాపు ఎనిమిది సంవత్సరాల తరువాత వ్రాస్తున్న డైరెక్టు నవల ఇది. మనిషి అంతరంగాల్లో సముద్ర కెరటాలకు మల్లే కదిలే ఆలోచనల్లో సస్పెన్స్ వుండదు. నిజాయితీ స్వార్థాల సంఘర్షణ తప్ప అటువంటి కథాంశాన్ని వారం వారం సస్పెన్స్‌తో సీరియల్‌గా నింపటానికి ఇష్టంలేక డైరెక్టు నవలగా వ్రాసేను. చదివి మీ అభిప్రాయం చెప్పండి.

యండమూరి వీరేంద్రనాథ్

22-4-92

అంతర్ముఖం

ప్రారంభం :

క్రీస్తు పుట్టిన రెండు వేల సంవత్సరాల తరువాత ఒకరోజు .....

నాచెయ్యి నా స్వాధీనంలో లేదు. నా మనవడి తల నిమరాలన్న కోరికని అతికష్టంమీద అణుచుకున్నాను. నా మనవడు నా మంచం పక్కనే నేలమీద కూర్చుని, గెడ్డం క్రింద చెయ్యి పెట్టుకుని నావైపే తదేకంగా చూస్తున్నాడు. వాడికి పదేళ్ళు వుంటాయి. నా స్థితి వాడికి విచిత్రంగా వుండి వుంటుంది. వాడు అంత చిత్రంగా చూడటంలో ఆశ్చర్యం ఏమీ లేదు.

నాలుగు రోజుల్నుంచీ నా శరీరంలో ఏమాత్రం కదలిక లేకపోవటం చిత్రమే కదా! ఒక మనిషి ఏ మాత్రం కదలకుండా .... వేలు కూడా కదల్చకుండా నాల్రోజుల్నుంచీ అలా "పడి వుండటం" ఆ చిన్న పిల్లాడికి ఆశ్చర్యం కలిగించటంలో ఆశ్చర్యం ఏముంది?

జూలో జంతువుని చూసినట్టు వాడు నన్ను చూస్తూంటే ముచ్చటేసింది. "ఏమిట్రా అలా చూస్తున్నావ్?" అని అందామనుకున్నాను. నా గొంతు నాకు సహకరించలేదు. పలకరింపుగా నవ్వటానికి దవడ కండరాలు కూడా సహకరించలేదు.

అంతలో ఆ గదిలోకి మరో ఇద్దరు పిల్లలు వచ్చారు. ఒకత్తె నా రెండో కొడుకు కూతురు. రెండోది నా పెద్దకూతురి కూతురు. ఇద్దరూ నన్ను చూస్తూ మాట్లాడుకుంటున్నారు. "తాతయ్య బొమ్మలా వున్నాడు కదూ" అంటోంది రెండోది.

"లేదు. మన బార్బీడాల్‌లా కళ్ళు కదులుతున్నాయి" అంది పెద్దది తెలివిగా.

నా ప్రక్కనే కూర్చున్న పెద్దమనవడు వాళ్ళ వైపు తిరిగి పెదవుల మీద చూపుడు వేలు పెట్టుకుని నన్ను డిస్టర్బ్ చెయ్యొద్దన్నట్టు "....ష్" అన్నాడు. నాకు మళ్ళీ నవ్వొచ్చింది. ఆ చిన్నపిల్లల మాటలు కాదు కదా, పక్కన బాంబులుపడ్డా

నేను డిస్టర్బ్ కాను. నా కాళ్ళు, మెడ, గొంతు, చేతులు, వేళ్ళు ఏవీ నా స్వాధీనంలో లేవు. శత్రువు యుద్ధ భూమిలో ఒక్కొక్క సైనికుడినే చంపుకుంటూ గమ్యంవైపు సాగిపోయినట్టు, మృత్యువు నా ఒక్కొక్క అవయవాన్నీ నిర్వీర్యం చేస్తూ నా ప్రాణాలవైపు రావటం తెలుస్తూంది.

గుండె, కాలేయమూ, ఊపిరితిత్తులూ, మూత్రపిండాలూ, నరాలూ, సిరలూ, ధమనులూ అన్నీ పాడయిపోయాయి. నా డెబ్భయ్యేళ్ళ శరీరం పూర్తిగా శిథిలమైపోయింది.

చెవులు, కళ్ళూ, మెదడూ మాత్రం పని చేస్తున్నాయి. అవి కూడా పూర్తిగా కాదు. యుద్ధంలో అందరూ చచ్చిపోయి, క్షతగాత్రులయిన ఇద్దరు సైనికులే మిగిలితే, బ్రతికున్న ఆ కొద్దిక్షణాలూ వారిద్దరూ పడిలేస్తూ ఒకరికొకరు సాయం చేసుకున్నట్టు నా కళ్ళు, మెదడు సాయం చేసుకుంటున్నాయి.

నా గదిలోకి ఎవరో ప్రవేశిస్తారు. నేను మెడ తిప్పలేను. వాళ్ళు నా దృష్టి పరిధిలోంచి వెళ్ళే వరకూ కనుగుడ్లు మాత్రం చివరికంటా తిప్పి చూస్తూ వుంటాను. మిలటరీ కవాతులో సుశిక్షితుడయిన సైనికుడు, మొహం కదల్చకుండా అటెన్షన్‌లో నిలబడి, గుడ్లు మాత్రం తిప్పి చివరి కంటా చూసినట్టు చూస్తానన్నమాట. అందుకే నా మనవళ్ళకి నా శారీరక స్థితి చిత్రంగా వుంది. అయితే ఆ చిత్రం ఎక్కువకాలం వుండదు. శరీరమనే ఆ బొమ్మ చాలావరకూ శిథిలమైపోయింది.

నాకు ఆకలీ, దాహమూ తెలియటం లేదు.

నా చెవులూ, కళ్ళూ కూడా పనిచేయటం తగ్గిస్తున్నాయి. ఇంకో అయిదారు గంటలు .... అంతే. ఆ తరువాత నేను కోమాలోకి వెళ్ళిపోతాను.
ఆ తరువాత కోమాలోనే మరణిస్తాను

.....

నాకు నా రెండో కూతుర్ని చూడాలనిపించింది. ఆ అమ్మాయి ఎక్కడో లేదు. నా ప్రక్క గదిలోనే వుంది. కానీ నా గదిలోకి రాదు. అదంటే నాకు వల్లమాలిన ప్రేమ. మిగతా అందరూ యీర్ష్య పడేలా చిన్నప్పటి నుంచీ దాన్ని పెంచాను. దానికి తలబిరుసనీ, అహంభావమనీ అందరూ అంటారు. కానీ దాని మనసు మంచిదని నాకు తెలుసు.

నేను పెద్దగా సంపాదించలేదు. ఉన్నదాంట్లో చాలా భాగం దాని పెళ్ళికోసమే వుంచాను. దాని పెళ్ళి కోసం నా కొడుకులు బాధపడటం నాకు ఇష్టంలేదు. నా ముగ్గురు కొడుకుల్నీ వీలయినంతవరకు బాగానే చదివించాను. అందరూ స్థిరపడ్డారు.

నా వాడు అని చెప్పుకోవటం కాదుగానీ, నా పెద్దకొడుకు మహామేధావి. నా పెద్ద కోడలు పార్వతి నిజంగా పార్వతీదేవే. నా రెండో కోడలు కాస్త బలహీన మనస్కురాలు. నేను మంచంమీద పడినప్పటి నుంచీ కన్నీరు మున్నీరుగా నా కూతురితో కలిసి ఏడుస్తూనే వుంది. పక్క గదిలోంచి వాళ్ళ మాటలు వినిపిస్తూనే వున్నాయి.

అంతలో నా పెద్ద కొడుకు లోపలికి వచ్చాడు. నా మనవళ్ళనీ, మన వరాలినీ గద్దించాడు. "ఏమిట్రా తాతయ్య దగ్గిర గొడవ చేస్తున్నారు. బయటికి పొండి" అని అరిచాడు. నా ఒంటరితనాన్ని పారద్రోలుతున్న ఒక్క ఆధారమూ బయటకు నడుస్తూంటే నాకు మరింత బాధ అనిపించింది. వద్దని చెపుదామనుకున్నాను. కానీ నా మాట పోయిందని గుర్తొచ్చింది.

మీలెవరయినా ఎప్పుడయినా చావుని అనుభవించారా?

చచ్చుప్రశ్న. నిజంగానే చావుకి ముందు నా మతి పోతోంది. లేకపోతే 'చావుని అనుభవించటం' ఏమిటి? అదేమీ నెలకీ, సంవత్సరానికీ ఒకసారి వచ్చే అనుభవం కాదు కదా! నేనీ ప్రశ్న ఎందుకు అడుగుతున్నానంటే, ఇప్పుడు నేను చావుని అనుభవిస్తున్నాను కాబట్టి.

నిజంగా ఇంత దుర్భరమైన స్థితి పగవాడికి కూడా వద్దు.

"ప్రపంచాధినేత గానీ, మతప్రవక్త గానీ, సర్వసేనాధిపతి గానీ, దేశాన్ని చిటికెన వేలిమీద ఆడించిన వాడుగానీ, వేలమంది రాజకీయ అనుచరులున్న నాయకుడుగానీ.... ఎవరయినా సరే ..... చావుకి ముందు ఒకే స్థితిలో వుంటారు. ముగ్గురు నలుగురు స్పెషలిస్టు డాక్టర్లు హడావుడిగా అటూ ఇటూ తిరుగుతూ వుంటారు. హంగూ ఆర్భాటాలతో పదిమందిని వెంటేసుకుని ఒక నాయకుడు వచ్చి గదిలో మంచానికి ఎదురుగా మౌనంగా కొంచెంసేపు నిలబడతాడు. మొహాన్ని విషాదంగా పెట్టుకుని వెనుదిరిగి గంభీరంగా వెళ్ళిపోయి, బయటికి వెళ్ళాక గాఢంగా వూపిరి పీల్చుకుని, 'తిరిగి' తన పనుల్లో మునిగిపోతాడు. తరువాత పరిస్థితి విషమిస్తుంది. డాక్టర్‌లకి కూడా తెలిసిపోతుంది. అత్యవసర పరిస్థితి వస్తే పిలవమని చెప్పి వెళ్ళిపోతారు. బెడ్‌లైట్ వెలుతుర్లో దూరంగా స్టూలుమీద కూర్చుని నర్సు తన ప్రియుడు వ్రాసిన ఉత్తరాన్ని వందోసారి చదువుకుంటూ వుంటుంది. అంతా నిశ్శబ్దంగా వుంటుంది. మృత్యువుని పిలుస్తున్నట్టు గడియారం 'టిక్ టిక్' మని వినిపిస్తూ వుంటుంది. సీసాలోంచి ఒక్కో చుక్కా సెలైన్-గ్లూకోజ్ సూదిగుండా శరీరంలోకి ప్రవహిస్తూ వుంటుంది. పాము జుసకొట్టినట్టు ఆక్సిజన్ వస్తూ వుంటుంది. క్రమంగా శబ్దాలు వినిపించటం

మానేస్తాయి. ఏదో అనుమానం వచ్చిన నర్సు ఉత్తరాన్ని పర్సులో పెట్టేసుకుని పరుగెత్తుకు వస్తుంది. అంతే వేగంగా వెళ్ళి డాక్టర్లని పిలుచుకొస్తుంది. ఒక డాక్టరు గుండెలమీద కొట్టడం ప్రారంభిస్తాడు. మరో డాక్టరు మిషన్లవంక చూస్తాడు. ఇంకొక డాక్టరు కళ్ళు మూసుకుని దేముణ్ణి తలుచుకుంటాడు. ఆ తరువాత వార్త బయటకు వెళుతుంది. "డాక్టర్లు చివరివరకూ నిర్విరామంగా కృషి చేశారు. ఆయన అంతిమ శ్వాస వదిలారు" అన్న వార్త అది. అంతే! శవాన్ని బంధువులు తీసుకుపోతారు. పక్కమీద దుప్పట్లు మారుస్తారు. మరో పేషెంటు. మళ్ళీ హడావిడి.

నా మనవళ్ళు లోపలికి వస్తున్నారు. నా ఆలోచనలు సాగుతున్నాయి.

ఎంత నాయకుడైనా ఇంతే కదా! 'కారే రాజులు ..... వారేరీ? సిరిమూట గట్టుకుని పోవం జాలిరే .....' నాకు పద్యం సరిగ్గా గుర్తులేదు. భావం గుర్తుంది. మనిషి జీవితంలో చివరి క్షణాలకన్నా ఒంటరితనం మరేదైనా వుందా? లేదని నా చుట్టూ వున్న గది చెపుతోంది. "చుట్టూ వున్న గది" ఏమిటి?

చావు దగ్గిర పడేకొద్దీ నా ఆలోచనల్లో కూడా స్పష్టత లోపిస్తుంది.

అంతలో నా పెద్దకొడుకు మళ్ళీ లోపలికి వచ్చాడు. "ఒరేయ్! మీరిక్కడేం చేస్తున్నారు. భయపడతారు. లోపలికి పొండి" అంటూ మనవళ్ళని పంపివేసి వచ్చి దగ్గిరగా వున్న కుర్చీలో కూర్చున్నాడు. నా మనసు నెవరో పిండినట్టయింది.

భయపడతారు..... లోపలికి పోండి....

భ....య....వ....డ....తా....రు....

ఆ మాటే శూలంల్లా గుచ్చుతోంది. అతడివైపు నిస్సహాయంగా చూసాను. వాడుకూడా నావైపు ఓ క్షణం చూసాడు. నా గాజు కళ్ళల్లోకి చూసే ధైర్యం వాడొక్కడికే వుంది. నా భావరహితమైన కళ్ళల్లోకి చూస్తూ "మీరేమీ భయపడకండి. అంతా సవ్యంగా జరుగుతుంది" అన్నాడు. సవ్యంగా జరగటం అన్నది నా చావో, నా ఆరోగ్యం బాగుపడటమో నాకు అర్థం కాలేదు. రెప్పలు తాటించాను.

"అమ్ములు (అంటే నా రెండో కూతురు) పెళ్ళి గురించి దిగులొద్దు. నేను స్వయంగా చేస్తాను" అన్నాడు. అర్థమైందన్నట్టు మళ్ళీ రెప్పలు కదిపాను.

"దాన్నొచ్చి మీ దగ్గిర కొంచెంసేపు కూర్చోమని చెపుతాను".

నాకు కావల్సినదదే. మనసులో కోరిక వాడు సరీగ్గా గుర్తించినందుకు సంతోషించాను. వాడు లేచి వెళ్ళాడు. పక్కగదిలో మాటలు వినపడుతున్నాయి. "..... నేను ఆయన్ని చూడలేను. నేను చచ్చిపోతాను...." అంటూ నా కూతురు

ఏడుస్తోంది. నా మనసు కదిలిపోయింది. దాని మనసు ఎంత సున్నితమో నాకు తెలుసు. దాన్ని పంపించనవసరం లేదని చెప్పదామనుకున్నాను. కాని నేను అశక్తుడిని.

రెండు నిముషాల తర్వాత అమ్ములొచ్చి నా గదిలో మంచానికి దూరంగా కూర్చుంది. నా వైపు చూడలేదు. తలవంచుకుని నేలచూపులు చూస్తూ ఓ రెండు నిముషాలు కూర్చుని, తర్వాత లేచి వెళ్ళిపోయింది. అది వెళ్ళే వరకూ కళ్ళు తిప్పి చూసాను.

మళ్ళీ నేను ఒంటరిగా మిగిలాను.

కళ్ళు మూస్తే చీకటి. రెప్పలు విప్పితే పైకప్పు .....! కొన్ని రోజులుగా పైకప్పునే చూస్తూ వుండటంవల్ల ఎక్కడ సాలెపురుగుందో, ఎక్కడ పెచ్చులూడి పోయాయో నాకు బాగా తెలుసు. ఆ ఇల్లు నేను కట్టించిందే. దాన్ని కట్టించడానికి నేను చాలా కష్టపడ్డాను. అప్పులు చేసాను. వాటిని తీర్చడానికి కష్టపడ్డాను. జీవితమంతా కష్టపడుతూనే వచ్చాను.

ఇప్పుడాలోచిస్తే ఇదంతా ఎందుకు చేశానా అనిపిస్తుంది. నాకు స్నేహితులు గుర్తొచ్చారు. దేశం గురించీ, రాజకీయాల గురించీ, బి.జె.పి. అధికారంలోకి వచ్చి హిందూ మతాన్ని రక్షించటం గురించీ, దాని బారి నుంచి దేశాన్ని రక్షించటం కోసం కాంగ్రెస్సూ కమ్యూనిస్టులూ కలవడం గురించీ, ఎన్నెన్ని చర్చించుకునే వాళ్ళం? అమెరికా, రష్యాల గురించి మా అమూల్యాభిప్రాయాలు వెల్లడించే వాళ్ళం. దేశ భవిష్యత్తంతా మా భుజస్కంధాలమీదే వున్నట్టు వాదించుకునేవాళ్ళం. ఇప్పుడు నేను వెళ్ళిపోతున్నాను. మోర్నింగ్ వాక్‌లో నేను లేకుండా వాళ్ళు చర్చించుకుంటారు. ఆ తర్వాత ఒకరి తరువాత ఒకరు వాళ్ళలో తగ్గిపోతారు. దేశం దేశంలాగే వుంటుంది. హిందూ మతమూ, ముస్లిమ్‌లతో గొడవలు అలాగే వుంటాయి. గోలచేసే కాకుల్లా ప్రాణాలు మాత్రం టపటపా లేచిపోతాయి. సద్దాంహుస్సేన్ సమస్య మీద అమెరికన్ ప్రెసిడెంట్ ఏం చెయ్యాలో సూచిస్తూ నేను వ్రాసిన వుత్తరం పాతపత్రికల ఫైల్లో శిధిలమైపోతుంది.

నా గదిలో అలికిడి నన్ను మళ్ళీ నా ఆలోచనల నుంచి ఈ లోకంలోకి తీసుకొచ్చింది. నా పెద్దకోడలు గదిలోకి ప్రవేశించటాన్ని నా కనుచివర్ల ద్వారా గమనించగలిగాను. ఆమె నా దగ్గరగా వచ్చి, నా తల ప్రక్కనే క్రితంరోజు వుంచిన పాత్రని చేతిలోకి తీసుకుని, తన చేతులతో నా తలని కాస్త పైకెత్తి నోట్లో కాస్త ద్రవాన్ని పోసింది.

నాకు ఆ ఆప్యాయత చూస్తే నా తల్లి గుర్తొచ్చింది.

ఆమె కళ్ళు తుడుచుకుంటూ, నన్ను సరిగ్గా పడుకోబెట్టి వెళ్ళిపోయింది.

ఆమె అలా వెళ్ళిపోవటం నాకు నచ్చలేదు. అందరూ ఇంత హడావుడిగా వుంటారెందుకు? చచ్చిపోబోతున్న వాడి దగ్గిర వుండటంకన్నాముఖ్యమైన పనులు ఇంకేముంటాయి? నా వారందరూ నా చుట్టూ వుండాలన్న కోరికని వారికి ఎలా చెప్పగలను? నాకు కొంచెం 'శబ్దం' కావాలి. ఈ నిశ్శబ్దాన్నీ, ఈ నిర్లిప్తతనీ, ఈ నిర్వీర్యతనీ నేను భరించలేకపోతున్నాను. అందరూ బయట గదుల్లోనో, వసారాల్లోనో, వరండాల్లోనో కూర్చుని నా కోసం దుఃఖిస్తున్నారో, కబుర్లు చెప్పుకుంటున్నారో నాకు తెలియటం లేదు. "తప్పనిసరిగా జరగబోయే" ఒక విషయం గురించి ఎదురు చూస్తున్నారన్న భావం మాత్రం కనపడుతుంది. నేను వాళ్ళని నా దగ్గిరగా నా సామీప్యంలో కోరుకుంటు న్నానన్న విషయం నా వాళ్ళలో ఎవరూ గుర్తించలేకపోవటం నాకు బాధగా అనిపించింది. నా పూర్తి చావు తప్ప మరేదీ వాళ్ళందర్నీ ఇక నా దగ్గిరకు తీసుకురాలేదేమో .....

.....గోడ గడియారం గంట కొట్టింది. అటు చూడటానికి ప్రయత్నించాను. షాక్ తగిలినట్టయింది. ఏదో మ...స..క.

నా కళ్ళ ముందు దృశ్యం అస్పష్టంగా కనబడటం మొదలయ్యింది. సాలెపురుగు పోలికలు సరిగ్గా తెలియడంలేదు. పక్కనే వున్న దేవుడి విగ్రహాన్ని చివరిసారిగా చూడాలనుకున్నాను. కళ్ళు చివరివరకూ గుడ్లు తిప్పినా విగ్రహం కనబడటంలేదు. మేధావి అయిన నా పెద్ద కొడుకు ఇంత చిన్న తప్పు ఎలా చేసాడో అర్థంకాలేదు.

నా వాళ్ళందర్నీ కళ్ళారా ఆఖరిసారి చూడాలన్న నా కోరిక పూర్తిగా తీరకుండానే నా కళ్ళు మనకబారుతున్నాయి. ఏదో తెర నెమ్మదిగా కప్పుకుంటోంది. గట్టిగా ఎలుగెత్తి పిలుద్దామనుకున్నాను. ఏ శబ్దమూ రాలేదు.

అ....యి....పో....తో....ది.

నా బాల్యమూ, యవ్వనమూ, వార్ధక్యమూ, నేను సాధించిన విజయాలూ, నా బాధలూ, మంచితనమూ, చెడూ అన్నీ నా వెనుకే వదిలి, నేను వెళ్ళిపోవలసిన ఘడియ ఆసన్నమైంది.

నా పిల్లలు, నా మనుమలు, బంధువులు, ఆత్మీయులైన స్నేహితులు .... ఇందర్ని వదిలి శాశ్వతంగా ఈ ప్రపంచం నుంచి ఎలా నిష్క్రమించగలను?

బంధాలు తెంపుకోవటానికి మనసు అంగీకరించటంలేదు.

నా ఇంటిచుట్టూ నేను పాతిన చెట్లు–

నేను కట్టుకున్న ఇల్లు –

నావేనా–

చివరికి నా బట్టలు–

అన్నీ నాకు ఆత్మీయంగానే కనబడుతున్నాయి.

.... నాకు దుఃఖం ఎక్కువైంది. అయితే దుఃఖించటానికి నాకు శక్తిలేదు. నా మనసు దుఃఖిస్తుంది. అది అంతర్గతమైన దుఃఖం. నా శరీరం కట్టెలా పడివుంది. అందులో కదలికలేదు. కేవలం మనసే ఇటూ అటూ కదులుతూంది.

ఇంకొద్ది క్షణాల్లో నేను మరణించబోతున్నాననే విషయం నాకు తెలిసిపోయింది. నేను వెళ్ళిపోయాక కూడా ప్రపంచం ఇలాగే కొనసాగుతుంది. మనుష్యులందరూ సాయంత్రంపూట షికార్లకీ, రాత్రిళ్ళు డిన్నర్లకీ వెళతారు. ప్రేమించుకుంటారు. వివాహాలు చేసుకుంటారు. యువతరం ఆనందంగా వుంటుంది. పిల్లలు ఆడుకుంటూ వుంటారు.

నేను మాత్రం వుండను.

ఎవరో ఎక్కడో ప్రాసినట్టు పర్వతాలూ, నదులు మాత్రమే శాశ్వతాలు. ఈ సత్యం నాలో విలవిలా కొట్టుకుంటూంది.

నాతోపాటూ ఈ ప్రపంచమంతా ఏ ప్రళయమో వచ్చి నాశనమైపోతే అదో సంతృప్తి ! అవును. అప్పుడిక ఎవరూ వుండరుకదా !

ఎవరూ వుండకపోవటమనేది అనివార్యం. కొన్ని లక్షల సంవత్సరాల తరువాత భూమి నిర్మానుష్యమైపోయి, మండుతున్న అగ్నిగోళం అయిపోతుంది. విశ్వంలో బూడిదగా మారి విలీనమైపోతుంది. నేనూ .... ఈ శరీరమూ... ఈ ఆలోచనా .... ఈ ఆత్మా ... ఇవన్నీ అప్పుడు ఏమైపోతాయి? అసలు ఇక్కడ నుంచి నేను ఎక్కడికి వెళతాను? అసలు వెళతానా? "ఆత్మకి చావులేదు" అనే వాళ్ళంతా కేవలం నాలాటివాళ్ళ సంతృప్తికోసం లేవదీసిన వాదనేనా? నా చిన్నతనంలో చనిపోయిన నా తండ్రి ఆత్మ, ఇప్పుడీ గదిలోనే వుండి, నేను తనని ఎప్పుడు చేరుకుంటానా అని చూస్తూ వుంటుందా? నా ఆత్మా, నా తండ్రి ఆత్మా మాట్లాడు కుంటాయా? లేక నా తండ్రి పునర్జన్మ ఎత్తి ఇంకో వేషంలోకి దిగిపోయి వుంటాడా? నాకు నమ్మబుద్ధి కావటంలేదు. ఈ చివరిక్షణాల్లో "ఇంకో జన్మ వుంటుందిలే" అనుకుంటే అదో తృప్తి. అంతే తప్ప అది నిజంకాదు. నేను అయిపోవటం ఖాయం.

ఆ ఆలోచన వచ్చేసరికి నా ఎడమ కంటినుంచి ఒక నీటిచుక్క చెవి వైపుకి జారింది.

పూర్తిగా జారలేదు. కణతల దగ్గరికి వచ్చి ఆగింది. క్రిందికి జారిపోతే బావుణ్ను. అది జారలేదు.

నాకు స్పర్శ ఇంకా పూర్తిగా పోలేదు. నీటి తడి తాలూకు ఉనికి తెలుస్తూంది. అది నాకు చాలా చికాకుగా వుంది. మామూలు పరిస్థితుల్లో అయితే దాన్ని తుడిచేసుకుని వుందును. చెయ్యి ఖాళీలేకపోతే పూరుకుని వుందును. కానీ ఇప్పుడు మరిక ఏ పనీ లేకపోవటంతో ఆ నీటి చుక్కే నాకు విసుగు కలిగిస్తూంది.

అది చాలదన్నట్టుగా అంతలో ఒక ఈగ వచ్చి నా ముక్కు మీద వాలింది. నా చిరాకు రెండింతలైంది. మొహం కదల్చటానికి ప్రయత్నించాను. నా శరీరం నాకు సహకరించటం మానేసి చాలా కాలమయింది అని గుర్తొచ్చింది. కనురెప్పలు తాటించాను. ఈగ లేచి నా మొహం చుట్టూ ఒకసారి తిరిగి మళ్ళీ అక్కడే వాలింది. అది చెవులపక్కగా వెళ్తున్నప్పుడు చేసిన 'ఝు' మ్మున్న నాదం నాకెంత చిరాగ్గా అనిపించిందంటే, ఆ కోపంతో మళ్ళీ ఒక కన్నీటిచుక్క జారింది.

.... నా నిస్సహాయస్థితి నాకు తెలుస్తోంది. నా శరీరం అతి త్వరలో కుళ్ళి పోవటం ప్రారంభిస్తున్న సంగతి ఆ ఈగ కూడా గుర్తించినట్టుంది. చచ్చిన ఎద్దు శవం మీద "ఇది నాది" అన్నట్టు కూర్చున్న రాబందులా నా మొహంమీద వుందది. మళ్ళీ కళ్ళు తాటించాను. కానీ ఈసారి అది కదల్లేదు. నేనేమీ చెయ్యలేనని దానికీ తెలిసిపోయినట్టుంది. నా మొహంలోకి చూసి నవ్వింది. ఈసారి వేగంగా కదిపాను. అది ఓ అంగుళం లేచి మళ్ళీ అక్కడే వాలింది. ఇదంతా దానికి ఒక ఆటలా వున్నట్టుంది. నాతో సరదాగా ఆడుకుంటోంది. నాకళ్ళు బరువెక్కాయి.

ఆ నరకయాతన అనుభవిస్తేగానీ తెలీదు.

శరీరం స్వాధీనంలో లేనప్పుడు .... విరిగిన చెట్లకొమ్మలా చేతులు చెరోవైపునా పడిపోయి వున్నప్పుడు... ఒక ఈగ కూడా ఎంత బాధపెట్టగలదో నాకు అనుభవంలోకి వచ్చింది. ఒంటరితనానికి పరాకాష్ట అది.

నాకు అందరూ వున్నారు. కానీ ఈ ఒంటరితనం వేరు. ఒక్కొక్క బంధమే తెగిపోతున్న ఒంటరితనం యిది! మనిషి తనకి తాను సాయం చేసుకోలేనప్పుడు కలిగే ఒంటరితనం యిది!!

.....ఈగతో నా యుద్ధం ఇంకా ఎంతసేపు సాగేదోగానీ, అంతలో నా పెద్దకొడుకు ఇద్దర్ని లోపలికి తీసుకొచ్చాడు. నా భార్య తరపు దూరపు బంధువులు వాళ్ళు. ఇద్దరికీ యాభైదాటి వున్నాయి. నాకు వాళ్ళతో సరిగ్గా పరిచయం లేదు.

ఇద్దరూ చేతులు కట్టుకుని నా మంచానికి దూరంగా నిలబడ్డారు. నావైపు ాలిగా, గంభీరంగా చూసారు.

ఆ మౌనమే నన్ను బాధ పెట్టేది.

వీరందరూ సన్నే మనిషిగా గుర్తించటం ఆ....వ్వా....డే ఎందుకు ానేసారు?

నాతో కొంచెంసేపు మాట్లాడితే వారిదేం పోయింది?

శవం ముందు దైవ ప్రార్థన చేస్తున్నట్టు ఎందుకలా జాలిగా నిలబడి ున్నారు?

వాళ్ళ మొహాల్లో తెచ్చిపెట్టుకున్న విషాదం కనిపిస్తోంది. నిజానికి నా ుఃఖం పట్ల వాళ్ళు అంత ఆవేదన చెందవలసిన పనిలేదు. నాకు వాళ్ళుగానీ, ాళ్ళకి నేనుగానీ అంత దగ్గిర కాదు. కేవలం నా కొడుకు కోసం అలాంటి ుఃఖస్థితిలో అలా వుండాలి కాబట్టి, తప్పనిసరిగా అలా గంభీరంగా వున్నారు.

.....నా కొడుకు వాళ్ళని కూర్చోబెట్టి వెళ్ళిపోయాడు.

వాళ్ళు నావైపే చూస్తూ తమలో తాము తక్కువ గొంతుతో మాట్లాడుకో ాగారు. ఒక బంధువు, రెండో ఆయనకి ఏదో చెపుతున్నాడు. రెండో ఆయన ంభీరంగా తలాడిస్తున్నాడు. ఆనకట్ట బీటలువారితే దానికి దూరంగా నిలబడి ుయ్యిద్దరు ఇంజనీర్లు దాన్ని చూస్తూ ఎలా చర్చించుకుంటారో, అలా నన్ను చూస్తూ ాళ్ళలో వాళ్ళు మాట్లాడుకుంటున్నారు.

ఈగ వచ్చి మళ్ళీ నా ముక్కు మీద వాలింది.

నా కొడుకు గదిలోకి వచ్చి బంధువుల్ని బయటకు తీసుకు వెళ్ళాడు. ఖప్పుడే లోపలికి వచ్చిన పెద్దకోడలు, నా మొహం మీద ఈగలు వాలటం ూసి, నొచ్చుకుంటూ ఫాన్ వేసింది. నా మొహాన్ని గుడ్డతో తుడిచి, నోట్లో ుళ్ళీ తులసి నీళ్ళు కలిపిన ద్రవాన్ని పోసి వెళ్ళిపోయింది.

నేనూ, నిశ్శబ్దమూ, సాలెపురుగూ మిగిలేం.

అప్పుడు అకస్మాత్తుగా–ఉన్నట్టుండి నా శరీరం కొద్దిగా కంపించింది. ఒక నల్లతెర– అలలాగా వచ్చి నా కళ్ళముందు కదిలి వెళ్ళిపోయింది. దట్టమైన ీకటి క్షణంపాటు నన్ను కప్పేసింది.

మరణానికి మొదటి సంకేతం అది.

నాకు తెలుస్తోంది.

కొవ్వొత్తి కరిగించి, ఆ ద్రవాన్ని కళ్ళల్లో పోస్తే ఎలా ఒక పొర మసగ్గా కమ్ముతుందో, నా కళ్ళ ముందు అలా ఒక పొర కమ్ముతూంది. నాలోంచి నేను లేచిపోతున్నాను.

నాకేమీ గుర్తు రావడంలేదు.

నా మెదడు మాంసం ముద్దలా మారిపోతోంది.

రేపీపాటికి నా శరీరం కూడా ఐూడిదగా మారిపోతుంది. ఇరవై సంవత్సరాలపాటు చదివిన చదువు, ఆ తరువాత నేర్చుకున్న లౌకిక జ్ఞానం- అంతా నా మెదడు చచ్చిపోవటంతో నామరూపాల్లేకుండా పోతుంది.

నా చావుకి నేనే ఇంత బాధపడుతున్నానే, సంగీత విద్వాంసులూ, కళాకారులూ, రాజకీయ నాయకులూ, గణిత శాస్త్రజ్ఞులు, సైంటిస్టులు .... వారంతా ఎంత బాధపడి వుండాలి? ఎంత కష్టపడి శ్రమించి, వారు తమ మెదడులోకి విజ్ఞానాన్నీ, వేలిచివర్లలోకి సాధనసీ ఎక్కించి వుంటారు! అన్ని సంవత్సరాల కృషి కూడా కేవలం వ్యర్థవ్యం వల్ల శుష్కించి, చావుతో నశించటం తల్చుకుంటే నాకు వేదన కలుగుతోంది.

పచ్చటి పొలాల్నీ, తోటల్నీ, ఏళ్ళ తరబడి పెరిగిన అడవుల్నీ ఒక్క క్షణంలో తుపాను నాశనం చేసినట్టు, అంత విజ్ఞానాన్ని కూడా ఒక్క చావు నాశనం చేస్తుంది.

నాకు నా మెదడు మొద్దుబారటం తెలుస్తోంది. ఆలోచనలు క్షీణిస్తున్నాయి. కోమాలో ఎంతకాలం వుంటానో తెలీదు. నాకు సంబంధించినంత వరకూ దానికీ మరణానికీ తేడా లేదు. ఒక్కసారి కోమాలోకి ప్రవేశించాక ఇక నాకేమీ తెలీదు.

నా కళ్ళు పూర్తిగా కనబడటం మానేశాయి!

చెవులకి మాత్రం లీలగా శబ్దాలు వినిపిస్తున్నాయి. నిజానికి, శబ్దాలు వినిపిస్తూంది చెవులకి కాదు, అంతర్ చక్షువులకి.

నా కనురెప్పలు మూసుకుని వున్నాయో, తెరుచుకుని వున్నాయో కూడా నాకు తెలియటంలేదు. కళ్ళు మాత్రం కనపడటం లేదు.

నా చెయ్యి ఎవరో తీసుకుని నాడి పరీక్షిస్తున్నారు.

నా చుట్టూ జనం మూగుతున్నారా?

ఏమో...

తెలియటం లేదు.

నా చెయ్యి వదిలేశారు. అది విరిగిన కట్టెలాగా తిరిగి మంచంమీద పడింది.

చీకట్లో .... దూరంగా.... ఎక్కడో పాకలో మిణుక్కు మిణుక్కుమని వెలుగుతూ కనబడే దీపంలా, ఇంకా కాస్త స్పృహ వుంది.

కానీ .....

కెమేరా ముందు నల్ల అద్దం మూసుకుపోతున్నట్టు నా మెదడు మూసుకుపోతోంది. ఆకాశాన్ని దట్టమైన మేఘం కమ్మినట్టు నాలుగు వైపుల్నుంచీ మైకం నా మెదడుని కమ్మేస్తూంది.

నా శరీరం క్రమంగా తేలిక అవసాగింది.

నా వూపిరి బయటికి వినిపించకుండా నాలో నాకే వినిపించసాగింది.

నేనెక్కడికో అధఃపాతాళంలోకి జారిపోతున్నట్టు అనిపించసాగింది.

నాకేదీ స్పష్టంగా లేదు. ఒక్కొక్క ద్వారమే మూసేసినట్టు అనిపిస్తోంది.

ఒక కేంద్రం చుట్టూ వుండే పదార్థం కేంద్రంలోకి ఆకర్షితమైనట్టు నాలోకి నేనే కుదించుకుపోసాగాను.

ఒక గాఢనిద్రలోకి జారిపోబోయే ముందు కలిగే అచేతనావస్థ ..... శాశ్వత నిద్రకు కూడా అలాగే కలుగుతోంది. నెమ్మదిగా ..... నెమ్మది .... నెమ్మదిగా ..... పాము పాక్కుంటూ వచ్చినట్టు .....

నా చుట్టూ నిశ్శబ్దం అలుముకోసాగింది.

శాశ్వతమైన నిశ్శబ్దం !

శా.... శ్వ....త ....మై....న....శూ....న్యం!!

ఆ విధంగా నేను మరణించాను !!!

* * *

నా చుట్టూ వున్న బంధువులు, స్నేహితులు అందరు రోదిస్తున్నారో లేదో నాకు తెలీదు.

ఎందుకంటే – అప్పటికే నేను మరణించాను కాబట్టి.

2

నేనొక్కణ్నే దూరంగా కూచుని వున్నాను. దూరంగా వైతరణి ప్రవహిస్తోంది.

నాలాంటి చాలామంది అక్కడ వున్నారు. ప్రపంచం నలుమూలల్నుంచీ వస్తూనే వున్నారు. నా కుడి ప్రక్కన కూర్చున్నదెవరో నాకు తెలీదుగానీ కాస్త అతి తెలివిగా మాట్లాడుతున్నాడు. దూరంగా కూర్చున్న నన్ను దగ్గిరకి రమ్మని పిలిచాడు.

నేను నెమ్మదిగా వెళ్ళాను. నన్ను చూసి ఆ గుంపుకి పెద్దరికం వహిస్తున్నట్టు, "ఏమిటి చాలా దిగులుగా వున్నావు" అని అడిగాడు.

నేను సమాధానం చెప్పలేదు.

"పదిరోజుల వరకూ అలాగే వుంటుంది. 'కర్మ' అయిపోగానే మనకి ఇక భూమ్మీద సంగతులేమీ గుర్తుండవు" అన్నాడు.

"నీకెలా తెలుసు?" అని అడిగాను.

"ఊహించాను."

"నువ్వు మత ప్రవక్తవా?"

అతడు ఆశ్చర్యపోయి "నీకెలా తెలుసు" అని అడిగాడు.

"కేవలం మత ప్రవక్తలూ, రాజకీయాల్లో వున్నవాళ్ళూ మాత్రమే తమ భావాల్ని వాస్తవంగా కల్పించి చెపుతారు."

చుట్టూ వున్న ఆత్మలు నవ్వేయి.

"నా అభిప్రాయం తప్పని అంత దృఢంగా ఎలా చెప్పగలవు?" కోపంగా అడిగాడు.

"మన వాళ్ళపట్ల మన ప్రేమని పోగొట్టే శక్తి ఏ కర్మకూ లేదు కాబట్టి..."

చుట్టూ వున్న ఆత్మలన్నీ నేను చెప్పింది నిజమన్నట్లు తలలూపాయి.

"దేముడి ఉనికినే నువ్వు ప్రశ్నిస్తున్నావా?"

"దేముడి లోకంలో ఉంటూ దేముడి ఉనికినే ప్రశ్నించేటంత మూర్ఖుడిని కాను. అన్ని దేశాల వారికి, అన్ని జాతుల వారికి దశదిన కర్మలేదు. ప్రేమ అన్నది పదిరోజుల్లో తెగే బంధం కాదు. కర్మకన్నా ప్రేమ గొప్పది....."

నేనా మాట అంటూ వుండగా అక్కడో పెద్ద వెలుగు ఏర్పడింది. నన్ను లోపలికి రమ్మంటూ పిలుపు వచ్చిందని ఒక దేవదూత వచ్చి చెప్పాడు.

చుట్టూ వున్న ఆత్మలన్నీ నావైపు ఈర్ష్యగా చూశాయి. వచ్చిన వెంటనే పిలుపు రావటం సామాన్యం కాదు.

నేను ఆ దేవదూత వెంట నదిదాటి లోపలికి వెళ్ళాను. ఆ లోకం దాటి నన్నా దేవదూత మరో లోకంలోకి తీసుకెళ్ళాడు.

రకరకాల రంగులీనుతున్న బంగారు కాంతుల ద్వారాన్ని దాటి, తెల్లటి మేఘాల మధ్య నుంచి తేలుతూ ఒక విశాలమైన పాల సముద్రం లాంటి ఆవరణలోకి ప్రవేశించాను. నన్ను అక్కడ వదలి దేవదూత తప్పుకున్నాడు.

ఆ తర్వాత కొంచెంసేపటికి నాకు అక్కడ విశ్వవ్యాప్తమైన వెలుగొకటి కనపడింది. ఆ తర్వాత ఒక కంఠం తరంగాలుగా ధ్వనించింది....

"నాయనా!"

ఆ వెలుగువైపే అంతర్ముఖుడనై నాలోకి నేనే చూసుకుంటూ ఆ ప్రకంపనాలని వినసాగాను.

"ప్రేమపట్ల నీ ఉద్దేశ్యాన్ని తెలుసుకున్నాను. భవబంధాలపైనా, ఆత్మీయులపట్లా నీకు అంతులేని విశ్వాసం వున్నట్టుంది."

"స్వామీ!" అన్నాను వినమ్రంగా. "నేనెవర్ని? నువ్వే నేను కదా! నేను నీ సృష్టినే కదా! నాలో ఈ అభిప్రాయం వుందంటే అది నీ భావమే! నీవు సర్వాంతర్యామివి. నీలో కొన్ని లక్షల కోట్ల భావాలుండవచ్చు! ఒక్కొక్క మనిషిలో ఒక్కొక్క భావాన్ని ప్రవేశపెట్టి, వాటి ఘర్షణని ఆనందించే సకల చరాచర చక్రవర్తివి నువ్వు."

"ప్రేమ, బంధమూ, అనురాగమూ.... వాటి పట్ల ఇష్టాన్ని పెంచుకుని, భూలోకంలో వున్న నీ వాళ్ళపై మమకారాన్ని వదులుకోలేకపోతున్నావు. ప్రేమ ఒక స్వార్థం నాయనా!"

"నీ సృష్టి మాత్రం స్వార్థం కాదా స్వామీ?"

ఈ మాటలకి దేవుడు వెంటనే జవాబు చెప్పలేదు. ఆలోచిస్తున్నట్టున్నాడు. నాకు మాత్రం బాగా కసిగా వుంది. నా కొడుకులూ, కూతుళ్ళూ, ప్రేమగా చూసుకునే పెద్దకోడలూ, మనిషిగా నా జీవితం, నా అనుభవాలూ అన్నీ గుర్తువచ్చి నన్ను అమితంగా బాధపెడుతున్నాయి. ఫలితమే ఈ కని!

అంతలో దేవుని స్వరం వినిపించింది. "మనిషి పాత జ్ఞాపకాలతో బాధపడతాడనే, ఆత్మని ప్రక్షాళనం చేసి గతజన్మ గుర్తులు పోగొట్టడం జరుగుతుంది."

"అది మరింత స్వార్థం! వంద సంవత్సరాల మానవ జీవితంలో తీపి గుర్తుల్ని ఆ రకంగా ప్రక్షాళన చేయటం ఘోరం." నేను దేవుడితో మాట్లాడుతున్నానన్న విషయం మర్చిపోయి అన్నాను.

"అదంతా నేను సృష్టించిన మాయ! ప్రేమ కూడా మాయే! అది మాయ కాదనుకుని ఆ భ్రమలో మనిషి ఆనందం పొందుతాడు."

"ప్రేమ మాయ కాదు స్వామీ, మనిషికీ మనిషికీ మధ్య వుండే అపురూపమైన బంధం అది. నిస్వార్థమైన బంధం."

"మనిషికీ మనిషికీ మధ్య నిస్వార్థమైన బంధం ఉండటానికి వీల్లేదు నాయనా. ఒక మనిషి మరొక మనిషిని ప్రేమిస్తే, అది తిరిగి తను అవతలి

వారి దృష్టిలో గుర్తింపబడటం కోసం! ఒక మనిషి మరొక మనిషి స్నేహం ఆశిస్తే, అది తన మానసికోల్లాసం కోసం.....! ఆ లోకంమీద అభిమానం వదులు కోవటం కోసం నేనిదంతా చెపుతున్నాను. భూ ప్రపంచములో భర్త భార్యని ప్రేమించినా, భార్య భర్త దుర్గుణాలని క్షమించినా, అది ప్రేమకాదు అవసరం."

"ఒక బిడ్డకు దెబ్బ తగిలితే తల్లి విలవిలలాడినా, మరణించే ఒక తండ్రిశయ్య ప్రక్కన కొడుకు రోజుల తరబడి నిద్రాహారాలు మాని కూర్చున్నా - అందులో 'అవసరం' ఏమీలేదు స్వామీ. అదే ప్రేమ!"

దీనికి సమాధానం చెప్పటానికి దేవుడు కొంచెం సమయం తీసుకుని అన్నాడు "నిజమైన తల్లి అంటే-ప్రపంచంలో ఏ బిడ్డకు దెబ్బ తగిలినా విలవిల లాడాలి. అదీ ప్రేమంటే. అర్థం చేసుకోవటానికి ప్రయత్నించు."

"అర్థం చేసుకోవటానికి నేను దేవుణ్ణి కాదు స్వామీ. మనిషిని."

"ప్రేమ అంటే ఇవ్వటమే కానీ తీసుకోవటం కాదు. ఎప్పుడయితే నీలో కేవలం 'తీసుకోవటం' ప్రారంభమవుతుందో అప్పుడు అవతలివారికి నీపట్ల ప్రేమ నశిస్తుంది. అప్పుడు కూడా బంధాలు ఉండవచ్చు. కానీ అది కృతజ్ఞత వల్ల అయి ఉండవచ్చు. లేదా కర్తవ్యంవల్ల అయి వుండవచ్చు. అవసరం వల్లో, అమాయకత్వం వల్లో ప్రారంభమై, ఆ తరువాత అది కర్తవ్యమై మరికొంతకాలానికి ఎలా దూరమవ్వాలా అనుకునేది ప్రేమ కాదు."

నేనూ అంత ఘాటుగానే జవాబు చెప్పదల్చుకున్నాను. "కొన్ని లక్షల కోట్ల సంవత్సరాలబట్టి మీరు ఇదే లోకంలో, ఇదే ప్రపంచంలో, ఇదే వాతావరణంలో, ఒకే దేవతతో జంటగా వుండబట్టి మీకు ప్రేమంటే ఒక చులకనభావం ఏర్పడి ఉండవచ్చు."

చిన్న నవ్వు "విశ్వాన్ని సృష్టించిన నాకు ప్రేమ గురించి చెపుతున్నావా?" అన్నాడు భగవంతుడు.

"క్షమించు స్వామీ! ఇక్కడికి వచ్చేవరకూ దేవుడు ఒకడున్నాడని నేనెప్పుడూ మనస్ఫూర్తిగా నమ్మలేదు. దేవుడి అవసరం నా కెప్పుడూ పడలేదు కూడా. ఇదంతా కల అయినా నేను ఆశ్చర్యపోను. కానీ ఒక్కటి మాత్రం నిజం. నేను సామాన్యుణ్ణి. అందరిలాగే విగ్రహాల మధ్యా మొక్కల మధ్యా బ్రతికిన వాణ్ణి. అయినా చెపుతున్నాను. మనిషి మీద మీకు చాలా నీచమైన అభిప్రాయం వుంది. తనకేదో అవసరం ఉంటే తప్ప మనిషి ప్రేమించలేడన్న నీ అభిప్రాయాన్ని నేను ఒప్పుకోను. ఒక బిచ్చగాడికి ధర్మం చేయటంలో కూడా 'పుణ్యం' అనే స్వార్థం వున్నదనే నేను అంగీకరించలేను."

"అయితే భవబంధాలు గొప్పవంటావ్?"

"నిశ్చయంగా!"

"నేను నా స్వార్థం కోసమే ఆ బంధాన్ని అర్థం చేసుకోలేక మరణంద్వారా మనుష్యుల్ని విడదీస్తున్నానంటావ్ !"

"అవును" అన్నాను. "కావాలంటే ఒకసారి అక్కడకు వెళ్ళి చూడండి. ఇకు ప్రేమ గురించి తెలుస్తుంది. పోయిన వ్యక్తి గురించి దగ్గిరవాళ్ళు పడే ాధ, రోదన తెలుస్తుంది. ప్రేమంటే ఏమిటో అర్థం అవుతుంది. వెళ్ళి చూడండి."

చాలా సేపు నిశ్శబ్దం. ఆ నిశ్శబ్దంలోంచి దేవదేవుడి స్వరం నెమ్మదిగా నిపించింది. "నేను కాదు. నువ్వు తిరిగి భూమ్మీదకు వెళ్ళు."

అమితమైన ఆశ్చర్యంతో విభ్రాంతుడినయ్యాను.

"అవును. నువ్వు మళ్ళీ తిరిగి రానవసరం లేదు. నీకిక చావు వుండదు."

నేనే మరింత అప్రతిభుడినయ్యాను. నా ఆత్మ విచలితమవుతోంది.

అంతలో నా ముందున్న కాంతిపుంజం మరింత దేదీప్యమానంగా ప్రదీప్తమైంది. దేవుడి స్వరం తరంగ తరంగాలుగా ప్రకంపనలతో అక్కడ ్యాపించింది. "సృష్టిలో మొట్టమొదటిసారి నేను ఇది చేస్తున్నాను. ఒక మనిషి లాటంపై పునర్ లిఖిస్తున్నాను...." ఆ స్వరం నన్ను ఆశీర్వదిస్తున్నట్లు న్నది...."నిప్పువలన గానీ, నీరువలన గానీ, అలసత్వం వలనగానీ, అనారోగ్యం వలనగానీ, భూమిపైనగానీ, గాలిలోనగానీ నీకు మరణం సంభవించదు. మొత్తం కీవరాసులన్నీ నశించినాసరే- భూమి ఉన్నంత వరకూ నువ్వు బ్రతికి వుంటావు. యుగాంతం తరువాత నువ్వు నా దగ్గరకి వస్తావు. ఆ విధంగా కొన్ని వేల క్షల సంవత్సరాలు నీవు మానవులతో సంబంధాలు పెట్టుకొని, ఆప్యాయత న్నది కూడా స్వార్థమో కాదో తిరిగి వచ్చి నాకు చెపుతావు. అంతవరకు నువ్వు జరామరుడివై వుంటావు. నీ వాళ్ళ మధ్యకు తిరిగి వెళ్ళు."

నేను ఆశ్చర్యం నుంచి తేరుకోవటానికి చాలాసేపు పట్టింది. "నేనిదంతా మ్మలేకుండా వున్నాను స్వామీ" అన్నాను.

మళ్ళీ చిన్న నవ్వు. "నువ్వు దేవుడిని నమ్మేవు సరే, దేవుడు ఎప్పుడూ త్యమే చెపుతాడని కూడా నమ్మవా?"

నేను నొచ్చుకుంటూ, "అలా అనకు దేవదేవా" అన్నాను.

"నేను నీకు ఇంకో వరం కూడా ఇస్తున్నాను."

ఉత్సుకతతో తల పైకెత్తాను.

"నువ్వు వెళ్ళి తిరిగి నీ శరీరంలో ప్రవేశించు. యధాతథంగా నీ జీవి తిరిగి ప్రారంభం కాగానే, నీ అంతర్ చక్షువు శక్తి వందరెట్లు పెరుగుతుంది. మెదడు మరింత సునిశితమవుతుంది. నిరంతరం ఆలోచించినా అది అలసిపోద ఇంకేమైనా వరాలు కావాలా?"

ఆనందంతో కదిలిపోతూ, "చాలు స్వామీ ధన్యుణ్ణి! ఇంకేమీ అవసర లేదు" అన్నాను. నేనేమి అడగటం మర్చిపోయి తప్పు చేశానో ఆ క్షణం, ఆనందంలో మర్చిపోయాను.

నా కనుల ముందున్న వెలుగు క్రమంగా మాయమైంది. గాలిలో తేలుతున్నట్టు ఆనందంగా బయటకు వచ్చాను. బయటున్న మత్రప్రవక్త నేన వైతరణి దాటి ఇవతలికి వస్తూంటే ఈర్ష్యగా చూశాడు. మిగతా ఆత్మలు ఉత్సుకంగా వున్నాయి.

వారి నుంచి వీడ్కోలు తీసుకొని, కాలంకన్నా వేగంగా నేను భూముఖం వైపు ప్రయాణం చేసాను.

నా శరీరంలోకి ప్రవేశించాను.

నెమ్మదిగా నా శరీరం జీవం పోసుకుంది. చుట్టూ వున్న కలకలం వినిపిస్తూంది. ఎవరో ఎవరితోనో గట్టిగా అరుస్తున్నారు..."ఇంకా ఆలస్యం ఏమిట్రా" అని.

"వచ్చి వరుసగా దణ్ణాలు పెట్టండి" అని మరెవరో నిర్దేశిస్తున్నారు.

అప్పుడు నేను నెమ్మదిగా కన్నులు విప్పాను.

నాకు మొట్టమొదటగా కనపడింది– నా రెండు కాళ్ళ బొటన వేళ్ళని కలిపి గట్టిగా కట్టిన పురికోసతాడు.

3

నేను కళ్ళు తెరవటం అందరికన్నా మొట్టమొదట చూసింది నా పెద్దకొడుకు. అప్పుడే వాడు వంగి నా కాళ్ళకి దణ్ణం పెట్టబోతున్నాడు. నా కనురెప్పల కదలికని గమనించి ఉంటాడు. అలాగే నిశ్చేష్టుడై వంగి ఉండిపోయాడు. వాడి కళ్ళలో అన్నిటికన్నా ముందు నేను చూసిన భావం–

భయం.

అవును భయం.

మూర్ఛ రాబోయేముందు మనిషిలా బిగదీసుకుపోయి నిలబడ్డాడు.

నా మొహం పక్కనే కూర్చుని ఏడుస్తూన్న అమ్ములు ఏడుపు ఆపుచేసింది. నేను తలతిప్పి నెమ్మదిగా నా కూతురివైపు చూడటానికి ప్రయత్నించాను. నా శరీరం నాకు సహకరించదని గుర్తొచ్చింది. గుడ్లు తిప్పి వీలైనంత కనుకొనల్లోంచి చూసాను.

పాడెమీద పడివున్న శవం, శరీరం ఏమాత్రం కదల్చకుండా ఫ్రాంకెన్ స్టెయిన్‌లా కనుగుడ్లు మాత్రం కదిపి చూడటం అత్యంత భయంకరంగా ఆమెకి కనిపించి వుంటుంది. కెవ్వు కెవ్వున అరవసాగింది. ఎవరో వచ్చి చప్పున ఆమెని దూరంగా లాగారు.

నా మరణానికి ముందు నన్ను పరామర్శించటానికి వచ్చి, అనకట్టని పరిశీలించినట్టు చూసిన ఇంజనీర్లలో ఒకరు, నా దూరపు బంధువు, కాస్త ధైర్యస్థుడిలా వున్నాడు. నా దగ్గిరకి వచ్చి నన్ను పరీక్షగా చూసి, "ఈయన చావలేదు. బ్రతికే వున్నాడు" అని బిగ్గరగా అరిచాడు.

"కట్లు విప్పండి" అరుస్తున్నారెవరో.

ఆ తరువాత విషయాలు తొందర తొందరగా జరిగిపోయాయి.

బట్టలు మార్చి, తిరిగి నన్ను తీసుకొచ్చి పక్కమీద పడుకోబెట్టారు. నన్ను అలా పడుకోబెట్టగానే నేను చేసిన మొదటిపని-కప్పుమీద సాలెపురుగుని చూడటం. పాత మిత్రుడిని పరామర్శించినట్టు అది కాస్త కదిలింది.

గంట తర్వాత పత్రికా విలేఖర్లు వచ్చారు. రెండు మూడు గంటల పాటు హడావుడి. ఫోటోలు తీసారు. నా పెద్దకొడుకు ఓపిగ్గా అందరికీ సమాధానాలు చెపుతున్నాడు.

ఆ మరుసటిరోజు పేపర్లో బాక్సు ఐటమ్‌లు ప్రముఖంగా వచ్చాయి. "చచ్చి బ్రతికిన మనిషి".... "మృత్యువుని పరామర్శించిన మృత్యుంజయుడు".... "యముడితో ఏడుగంటలు" వగైరా హెడ్డింగులు పెట్టారు. ఒక కమ్యూనిస్టు పత్రిక మాత్రం ఈ వ్యవహారాన్నంతా ఏకిపారేస్తూ ఎడిటోరియల్ వ్రాసింది. కోమాకీ చావుకీ తేడా తెలియని మా ఫామిలీ డాక్టర్‌ని, డాక్టర్ పట్టా చింపెయ్యమని సలహా ఇచ్చింది.

పాపం డాక్టర్ బిక్కమొహం వేసుకుని నన్ను తిరిగి పరీక్ష చేయటం ప్రారంభించాడు. జరిగినదంతా చెప్పి, 'మీదేం తప్పులేద'ని ఓదార్చుదామనుకున్నాను. కానీ నా నాలుక ఇంకా పనిచేయడం ప్రారంభించలేదు.

నేనంటే అమ్ములుకి భయం!

నేనంటే నా కూతురికి అ...స....ష్యం!!

ఏవగింపు!!

నా నోటి చివరనుంచి కారే తడిని, నా కంటి చివర్లలో అట్టలు కట్టి తెల్లదనాన్ని చూడలేదు. కలలు కనాల్సిన వయసులో నా ముందు కూర్చుం నా కూతురికి తన వృద్ధాప్యం కంటిముందు కనపడుతుంది.

దానికి 'సున్నితత్వం' అని పేరు పెట్టుకుని ఇంతకాలం అందర ఆత్మవంచన చేసుకున్నాం.

* * *

మరో నెలరోజులు గడిచాక ఒకనాడు నా మిగతా ఇద్దరు కొడుకులూ అకస్మాత్తుగా ఊడిపడ్డారు. అంతకుముందు రాత్రి నేను చాలా హడావుడి చేసాను. పాపం డాక్టరు చాలా కష్టపడ్డాడు. రాత్రంతా మెలకువగానే వున్నాడు. "నాకు మరణంలేదు" అని అతడికి ఎలా చెప్పాలో అర్థంకాలేదు. నాకు ఆక్సిజన్ పెట్టాడు. ప్రొద్దున్నకి కాస్త నెమ్మదించింది.

నా ముగ్గురు కొడుకులు పెరట్లో సమావేశం అయ్యారు.

"ఎంతకాలం యిలా ఉండాలో తెలియడంలేదు. ఆ ప్రాణం ఉండదూ పోదు" అంటున్నాడు నా పెద్దకొడుకు.

"రోగమంటూ ఏమీలేదు. వృద్ధాప్యం. అంతే".

"అసలేమిటట రోగం?" రెండో కోడలు అడుగుతోంది.

"కందరాల వ్యాధి ఏమో. చూస్తూంటే ఏ క్షణమైనా చచ్చేట్టూ వుంటారు. చావరు" నిష్ఠూరంగా అంటూంది.....

నా....పె....ద్ద....కో....డ....లు!

ఏకులసాహెబు వింటినారిని కొట్టగానే ఝుంకార శబ్దంతో దూది ఎలా ఎగురుతుందో అలా నా మనసు పెచ్చులు పెచ్చులుగా ఎగిరింది. కంట నీటిమళ్ళ పరామర్శించడం ఎప్పుడో మానేసింది. నా మిత్రుడైన సాలెపురుగుని బట్టి తినేసింది. నా శత్రువైన ఈగకూడా నామీద విరక్తి పెంచుకుని వెళ్ళిపోయింది.

"ముగ్గురం అయన్ని తలో నాలుగునెలలు ఉంచుకుందాం. అందుకే మిమ్మల్ని పిలిపించాను." అన్నాడు నా పెద్ద కొడుకు.

"నాకెలా కుదురుతుంది అన్నయ్యా. నేనూ, కళ్యాణీ ఆఫీసుకి వెళ్ళిపోతే ఎవర్తు చూసుకుంటారు?"

"నాకు అసలు కుదర్దు. దానికి ఆరోనెల" అంటున్నాడు నా మూడో కొడుకు.

నా పెద్దకోడలి కంఠం అప్పుడు బిగ్గరగా వినిపించింది. "మీరు మా బాధ అర్థం చేసుకోరేం. ఆయనకంటూ స్పెషల్‌గా ఒక గది ఎల్లకాలం ఉంచలేం. పిల్లలు ఇల్లంతా తిరగటానికి వీల్లేకపోయె. రాత్రి ఒంటిగంటకి కంగారుచేస్తే ఇక తెల్లవార్లూ నిద్ర వుండదు. ఒకటి రెండు రోజులంటే ఫర్వాలేదు. నేనూ మనిషినే. మాకూ కొన్ని కోరికలుంటాయి. ఈ వయసులో కూడా ఒక అచ్చటా ముచ్చటా లేదు. నాకు చావాలనిపిస్తోంది" అంది.

ఆమె మాటల్లో అసత్యమేమీ లేదు.

కానీ "సత్యం" ఎప్పుడూ మనసుని సంతోషపెట్టాలని కూడా లేదు. నా మనోనేత్రం నిశ్శబ్దంగా ఒక నిట్టూర్పుని హృదయపు చెక్కిలిమీదకు జార్చింది.

"అదంతా సరేగానీ అసలు సమస్య అది కాదు" అన్నాడు నా పెద్దకొడుకు. "ఎంతో కష్టపడి అమ్ములు పెళ్ళికి దాచిన డబ్బు సగం అయిపోయింది. మనం మంచి సంబంధం అనుకున్నవాళ్ళు అడిగిన కట్నం మాత్రం మిగిలింది. ఈయన ఇలా ఇంకొక నెలరోజులు పక్క మీద ఉంటే అదికూడా అయిపోతుంది. ఇప్పుడు ఏం చేయమంటారో చెప్పండి."

శుష్కించిన ఒక మునలి శరీరాన్ని బ్రతికించి వుంచటం కోసం పండంటి పిల్ల జీవితాన్ని నాశనం చేయమనటం భావ్యం కాదు. ఆ మాట పైకి చెప్పగల ధైర్యం నైతికానికి లేదు. కానీ నైతికంవేరు. వాస్తవం వేరు.

నా రెండో కొడుకు అంటున్నాడు– "అయినా ఆ కుర్రాడు అమ్ములిని ప్రేమించి మరీ పెద్దవాళ్ళని వొప్పించాడుగా. కట్నం దేనికట?"

"దేనిదారి దానిదే."

"అయన ప్రాణాలు రేపో మాపో పోతాయని పెళ్ళి వాయిదాలు వేస్తూ వచ్చాం. ఇంకెంతకాలం ఆగమంటారని వాళ్ళు తొందర పెడుతున్నారు."

"పెళ్ళి చేసేద్దాం. ఆయన కూడా కూతురి పెళ్ళి కళ్ళారా చూసుకుంటాడు."

"ఆ డబ్బు పెళ్ళికి అయిపోతే ఆయన వైద్యానికి నా దగ్గిర డబ్బు లేదు."

"అసలా డబ్బు నువ్వు సగం ఖర్చు పెట్టేసేవని తెలిస్తేనే ఆయన గుండె ఆగిపోతుంది." నా రెండో కొడుకు ఓదార్పుగా అన్నాడు. చిత్రమేమిటంటే, ఆ డబ్బులన్నీ నే....ను కష్టపడి సంపాదించినవే.

"సరే. అదంతా దేనికిగానీ, మేము అయన్ని ఎంతకాలం ఇంకా చూసుకోవాలో మీరిద్దరూ ఆలోచించి చెప్పండి" అన్నాడు నా పెద్ద కొడుకు. మాటలు ఆగిపోయాయి.

నాకప్పుడు ఆ చరాచర సృష్టి లయకారుడి మాటలు గుర్తుకొచ్చాయి.

"ప్రేమ అంటే ఇవ్వటమే కానీ తీసుకోవటం కాదు. ఎప్పుడయితే నీది కేవలం తీసుకోవటం ప్రారంభమయిందో, అప్పుడు అవతలివారికి నీపట్ల ప్రేమ నశిస్తుంది. అప్పుడు కూడా బంధాలు వుండవచ్చు. కానీ అవి కృతజ్ఞత వలనో, కర్తవ్యం వలనో ఏర్పడిన బంధాలు! అవసరంవలనో, అమాయకత్వం వలనో ఏర్పడిన ప్రేమ, కొంతకాలానికి కర్తవ్యమై, మరి కొంతకాలానికి నిర్లిప్తతకీ, విముఖత్వానికీ దారితీస్తుంది. అది ప్రేమకాదు. మాయ."

పెళ్ళయిన కొన్ని సంవత్సరాలకి భర్తలు 'బయట ప్రపంచం'లో ఎక్కువకాలం గడపటానికి ఎందుకు ఉత్సాహం చూపిస్తారో, భార్యలు పిల్లల పెంపకాన్ని తమ 'ఏకైక ప్రపంచం' ఎందుకు చేసుకుంటారో నాకు అర్థమైంది.

నా గదిలోకి చీకటి నెమ్మదిగా ప్రవేశించింది.

చీకటిని చూస్తే నాకు భయం.

రాత్రి అయ్యేకొద్దీ ఒంటరితనం పాములా పాక్కుంటూ వస్తుంది.

నా గదిలో గడియారం కూడా ఆగిపోయింది.

పన్నెండు దాటి వుంటుంది.

ఈ వృద్ధాప్యం అనేది ఎంత భయంకరమైనది!

వృద్ధాప్యం వల్ల కంటిమీదకు నిద్రరాదు. ప్రపంచం అంతా గాఢనిద్రలో ఉంటుంది. నిద్రపట్టదు. రాత్రి ఏ రెండింటికో కంటిమీద కాస్త కునుకు. అంతే. అప్పటివరకూ .....అన్ని సుదీర్ఘమైన గంటలు .... అలాగే ఒంటరిగా పడుకుని, పైకప్పు కేసి చూస్తూ- దాహమేసినా నీళ్లు అందించేవారులేక- తెచ్చుకునే ఓపిక లేక- ఓపిక ఉన్నా, విరిగిన కళ్లజోడు కనబడక- అలాగే- నాల్గుగోడలమధ్య- అప్పుడప్పుడు దగ్గుతూ- ఆదగ్గుపక్కవారికి నిద్రా భంగం కలిగిస్తుందన్న భయంతో- భయంతో- భయంతో- భయంతో- బ్రతుకు చివరి ఛప్టర్ అంతా -ఎవరెప్పుడు విసుక్కుంటారో అన్న సందిగ్ధంతో- విసుక్కున్నా తిరిగి ఏమీ అనలేని అసక్తతతో- దుఃఖమొచ్చినా తడిలేని కళ్ళతో- బరువైన మనసుతో- తేలికపడుతున్న శరీరంతో- వృద్ధాప్యం.... చావుకి సామీప్యం.

నేనలాగే పడుకుని ఉన్నాను.

మరో గంట గడిచాక గుమ్మం దగ్గిర చప్పుడైతే కళ్ళు విప్పిచూసాను. అమ్ములు లోపలికి వస్తోంది.

అంత అర్ధరాత్రి నా రెండో కూతురు మనసు కొమ్మల్లో ఏ ఆప్యాయతా కుసుమాలు వికసించి ఆమెను రప్పించాయా అని సంభ్రమంతో చూసాను.

ఆమె చేతిలో చిన్న ఉద్ధరిణి వుంది. నా దగ్గిరగా వచ్చి, అందులో తులసితీర్థాన్ని నా పెదవుల మధ్య పోసింది. నాకు అర్థంకాలేదు. నేనే ఆ అయోమయంలో వుండగానే ఆమె నిశ్శబ్దంగా వెనుతిరిగింది. ఆ తిరగటంలో (అ) ప్రయత్నంగా ఆమె చెయ్యి తగిలి నా ప్రాణవాయువు ట్యూబు తొలగి పోయింది.

ఆమె దాన్ని సరిచెయ్యలేదు. బయటకు నడిచింది.

గాలిలో వ్రేలాడుతూన్న ఆ రబ్బరు గొట్టంవైపు విభ్రాంతుడినై చూస్తుండి పోయాను.

నేను విభ్రాంతుడినైంది నా కూతురు నన్ను హత్య చేయటానికి ప్రయత్నించి నందుకు కాదు. చంపేముందు తులసితీర్థం పోయాలన్నంత ప్రేమ ఆమె మనసులో ఇంకా మిగిలినందుకు.

4

ఆ మరుసటిరోజు తెల్లవారుఝామునే అమ్ములు తిరిగి నా గదిలోకి వచ్చి నేను వూపిరితో (బతికి) వుండటంచూసి అవాక్కై శిలాప్రతిమలా నిల్చుండిపోయింది. నేనుకూడా నా గాజుకళ్ళతో రెప్పకూడా వేయకుండా ఆమెనే సూటిగా చూసాను. ఆమెకు తిరిగి వెళ్ళాలన్న ఆలోచన కూడా రాలేదు. నోరు సగం తెరుచుకుని అలానే చూస్తుండిపోయింది.

నా కూతుర్ని చిరునవ్వుతో పలకరిద్దామనుకున్నాను. కానీ నా దవడ కండరాలు అందుకు సహకరించలేదు. అమ్ములు గిర్రున వెనుతిరిగి వెళ్ళి పోయింది.

నాకు నా కూతురిమీద కోపం రాలేదు. భగవంతుడు నాకు తార్కికజ్ఞానాన్ని ఇవ్వటం మంచిదైంది. పదహారేళ్ళ వయసులో ఒక అబ్బాయిని ప్రేమించి, ఆ కుర్రవాడిని చేసుకోకపోతే బ్రతకలేనని మనసా వాచా నమ్మిన ఒక అమ్మాయి, తరువాత పెద్దలు చూపించిన అబ్బాయిని చేసుకుని ఎలా సుఖంగా కాపురం చేసుకుంటుందో నాకు ఆ క్షణం అర్థమయింది. ప్రేమ ఒక ప్రవాహం లాంటిది. కాలం అనే ఎత్తుపల్లాలమీద కన్వీనియంట్‌గా, వ్యక్తిత్వం అనే వడుదుడుకుల

మధ్య, అవసరం అనే అవగాహన పెరిగేకొద్దీ- ఒక పర్వతాన్ని వదలి మరో శిఖరాన్ని ప్రేమించి, చివరకు సముద్రం అనే భద్రతాభావంలో స్థిరపడుతుంది. మొగవాడికి ఆ "అ భద్రతాభావం" లేదు కాబట్టి, కొంతకాలానికి విభిన్నమైన సర్కిల్స్, అలవాట్లు వెతుక్కుంటాడు.

కాబట్టి....

ప్రేమ శాశ్వతం కాదు.

అది స్త్రీకి- తండ్రిమీద నుంచి భర్త మీదుగా కొడుకులమీదకు ప్రవహిస్తుంది.

పురుషుడికి-గర్ల్ ఫ్రెండ్‌మీద నుంచి భార్యమీదుగా వ్యసనం (లేదా కెరీర్) మీదకు జారుతుంది.

నాకు నా తల్లి గుర్తొచ్చింది. నా తల్లిపట్ల నా ప్రవర్తన గుర్తుకొచ్చింది. నేను చిన్నతనంలో ఎలా వుండేవాడినో, నేనలా వుండటానికి కారణమైన నా తండ్రి ప్రవర్తన ఎలాంటిదో గుర్తుకొచ్చింది.

నా తల్లి స్నేహితుడు గుర్తుకు వచ్చాడు.

నా యవ్వనమంతా నేనెంత మెటీరియలిస్టిగా, ప్రేమపట్ల నిర్లక్ష్యంగా, స్నేహితులపట్ల నిర్లిప్తంగా, మానవతా విలువలపట్ల ఉదాసీనంగా ఎలా వుండేవాడినో గుర్తుకొచ్చింది.

తరువాత నేనెందుకు మారిపోయానో, "మనిషి" పట్ల ఎలా నమ్మకాన్ని పెంచుకున్నానో, నా కుటుంబాన్ని ఎంతగా ప్రేమించానో గుర్తుకొచ్చింది.

నేను చేసిన హత్య గుర్తొచ్చింది (?)

నా కొలీగ్స్, నా పై అధికారి, ఆయన కూతురి మొగుడు, ఆమె ప్రియుడు అందరూ గుర్తుకొచ్చారు.

మరణశయ్య మీద నేనిలా పడుకుని వుంటే, నా జీవిత పుస్తకపు పేజీలు వరుసగా తిరగసాగాయి. చివరిపేజీ .... అంటే ఈ రోజు .... నా కూతురు .... నా మీద చేసిన హత్యాప్రయత్నం .... నా కూతురు .... నా ....

.... హఠాత్తుగా నాకో విషయం మంచు విడిపోయినట్టు తోచింది.

నా కూతురి మనస్తత్వం ఎవరిదో కాదు .....

నాదే.

యవ్వనంలో నేనలాగే వుండేవాడిని. నిర్లిప్తంగా, నిర్లక్ష్యంగా ఉదాసీనంగా .... స్వార్థంగా!

నన్ను మార్చిన ప్రణవి గుర్తుకొచ్చింది.

అధ్యాయం - 2

దాదాపు నలభై ఏళ్ళ క్రితం .....

.... ఒకరోజు ప్రొద్దున్న ఎనిమిది నుంచీ ఎనిమిదిన్నరవరకూ నేను నా జీవితంలో అత్యంత విషాదకరమైన ఉద్విగ్నత అనుభవించిన అనుభవాల్లో ఒకటి జరిగింది.

నా ఆలోచనలు ఇలా ఎందుకు సాగుతాయో అర్థంకాదు. ఒక చిన్న పాయింట్ దగ్గిర ఆలోచనలు ఆగిపోతాయి. అంతా చిరాకే.

కనిపించింది ఒక్క తెల్ల తలవెంట్రుక. దాన్ని జుట్టు లోపలికి దాచేసో- పీకి క్రిందికి విసిరేసో సమస్యని పరిష్కారం చేసుకోవచ్చుకదా. నేనలా చేయలేదు. అరగంటసేపు అద్దంముందు కూర్చుని, ఇంకెక్కడయినా తెల్లవెంట్రుకలున్నాయేమో అని పరిశీలించాను. నా గుండె ఆగిపోయేలా- చాలా కనబడ్డాయి.

నా జుట్టునిండా తెల్లవెంట్రుకలుంటే నాగ్గానీ, ప్రపంచానికి గానీ వచ్చే నష్టం ఏమీలేదు. నేనాలోచిస్తున్నది అదికాదు. అంతకుముందు రోజే మా ఆఫీసులో విశాలాక్షిగారి వెంట్రుకల టాపిక్ వచ్చింది. ఆఫీసులున్నవి అందుకే కదా. దాదాపు రెండు గంటలు చర్చ జరిగింది. విశాలాక్షిగారు కనుబొమ్మలకి కూడా రంగు వేస్తుందా వేయదా అన్న టాపిక్.

నేను ఆవేశంగా నా అభిప్రాయం చెప్పాను- "వయసుతోపాటూ హుందాతనం నేర్చుకోవాలి. ఆ వయసులో అలా రావటం సహజం. దాన్ని కప్పిపుచ్చటం ఆత్మన్యూనతాభావాన్ని సూచిస్తుంది" వగైరా ..... వగైరా.

ఇంత చెప్పిన నేను ఇంకో నెలరోజుల్లో నల్లరంగు కొంటాను. ఎవరయినా "ఏహోయ్.... నిన్నటికంటే ఈ రోజు జుట్టు ఫ్రెష్‌గా కనబడుతోంది" అంటే, "దాన్దేవుందీ. మనం యంగ్‌గా కనపడితే మనసు కూడా ఉత్సాహంగా వుంటుంది" అంటూ నా కొత్త థియరీ చెపుతాను.

అంటే ....

ఒక్కరోజులో నా ఆలోచనలూ, భావాలూ, అభిప్రాయాలూ మారి పోయాయి.

మనిషి అభిప్రాయాలు మార్చటానికి ఒక తెల్లవెంట్రుక చాలు.

అదీ నేను అరగంట సేపు వెంట్రుకలు సర్దుతూ ఆలోచించింది.

* * *

హడావుడిగా తలుపుకి తాళంవేసి బయటకు వచ్చాను.

నాకెందుకో రాత్రికి రాత్రి నా జుట్టంతా తెల్లబడిపోయినట్లు నా తె జుట్టు చూసి వూళ్ళో అందరూ జాలిపడుతూన్నట్టు అనిపించిందా క్షణం.

ఆఫీసు స్టాపు దగ్గర పడడంతో నా ఆలోచనలకు భంగం కలిగింది.

క్యాంటీన్‌లో టిఫిన్ చేసి ఎదురుగా వున్న ఆఫీసు బిల్డింగ్ వైపు నడుస్తుం కారొచ్చి ఆగింది. అకౌంట్స్ ఆఫీసర్ పరంధామయ్యగారు దిగారందులోనుంచి కారులో వాళ్ళ పెద్దమ్మాయి సుశీల వుంది. ఆమెకు వివాహం అయింది. ఆమె ప్రక్కనున్నది మాత్రం ఆమె భర్త విశ్వనాథం కాదు. మరెవరో వ్యక్తి. అయన దింపి వాళ్ళిద్దరూ వెళ్ళిపోయారు.

"టిఫిన్ అయిందా?" ప్రక్కన నడుస్తూ అడిగాడు పరంధామయ్య.

"ఇప్పుడా రావడం?" అని కోప్పడతాడనుకున్న నాకు ఆయన ప్రసన్నత ఆశ్చర్యాన్ని కలిగించింది.

"అయిందండీ" అన్నాను. మెట్లెక్కుతూ మొదలుపెట్టాడు. "అతను మా అమ్మాయి స్నేహితుడు. వాళ్ళ ఆఫీసులోనే పని చేస్తున్నాడు. రోజూ వచ్చి నన్ను యిక్కడ దిగబెట్టి, అమ్మాయిని ఆఫీసుకి తీసుకెళతాడు" గొప్పగా చెప్పాడు.

"అలాగా!" అన్నాను. ఆయనతో నేనెప్పుడూ ఎక్కువగా మాట్లాడను.

"మా సుశీల అంటే అతనికి చాలా గౌరవం. స్నేహం అంటే అలా వుండాలి. అమ్మాయి బస్సుల్లో రష్‌తో యిబ్బంది పడుతోంది అని రోజూ తొమ్మిదింటికల్లా వచ్చేస్తాడు. అంతేకాదు. మా ఆవిడ అనారోగ్యం గురించి నీకూ తెలుసుగా! అర్ధరాత్రి అపరాత్రి అని లేకుండా ఒక ఫోన్‌చేస్తే చాలు, కారు తీసుకువచ్చి డాక్టరు దగ్గరికి తీసుకెళతాడు" అయన మాటల్లో గర్వం కదలాడుతోంది.

"అతనికి పెళ్ళి కాలేదాండీ?" అడిగాను నేను.

"అయింది. ఇద్దరు పిల్లలు. కాని అతని భార్య మహా గయ్యాళి..... ఈ అబ్బాయిని అసలు కేర్ చెయ్యదు. అతడికి అంత డబ్బుంది కానీ యింట్లో శాంతిలేదు. మా అమ్మాయి స్నేహంతో స్వాంతన పొందుతుంటాడు. ఆ విషయం అతనే స్వయంగా చెప్పాడు." అది ఆయన నమ్మాడో, నమ్మినట్లు నటిస్తున్నాడో నాకు అర్థంకాలేదు.

స్నేహిస్తున్నామని ఆత్మవంచన చేసుకునే స్త్రీ పురుషులను చూశాను కానీ, వాళ్ళ తల్లిదండ్రులని చూడడం యిదే మొదటిసారి.

"ఏంటబ్బాయ్! ఎప్పుడు చూసినా అలా ఆలోచనలో పడిపోతావ్. త్వరగా పెళ్ళిచేసుకో. అప్పుడు కానీ ఆలోచనలు తగ్గవు....." అన్నాడు పరంధామయ్య సీట్లో కూర్చుంటూ.

నేను మాట్లాడకుండా నా సీట్లో కూర్చుని ఫైల్స్ తీయడం మొదలు పెట్టాను.

"పెళ్ళి చేసుకుని, మీ అమ్మను తెచ్చి దగ్గర పెట్టుకో. ఈ చివరి రోజుల్లో నయినా ఆవిడను సుఖపెట్టు. సంబంధం చూడమంటావా?"

"ఇప్పుడే పెళ్ళి చేసుకునే ఉద్దేశ్యం లేదండీ. అసలు ఉద్యోగమే పర్మినెంట్ కాలేదు. నాకు పెళ్ళెందుకు?"

"ఉద్యోగం పర్మినెంట్ అయ్యే అవకాశాలున్నాయిగా. అనుమానమేం లేదు. అయినా అవన్నీ చెప్పుకుంటావా? 'ఫలానా ఆఫీసులో ఫలానా ఉద్యోగం' అని చెప్తే చాలు, పాతికవేలైనా యిచ్చి మరీ కూతుర్నిచ్చి పెళ్ళి చేస్తారు. నీకేం లోటుండదు. అమ్మను కూడా తెచ్చుకుని హాయిగా బ్రతకొచ్చు. ముసలి ప్రాణం సంతోషపడుతుంది" అన్నాడాయన.

ఆయన మాటలు వింటూనే డ్రాయర్ తెరిచి, క్రితంరోజు వచ్చిన ఉత్తరం తీశాను.

"బాబుకి ఆశీర్వాదాలు,

మీ అమ్మ కులాసాగానే వుంది. ఇంకా ఎక్సర్‌సైజ్ చేయిస్తున్నాము. ఇప్పుడు బాగా నడవగలుగుతోంది. డాక్టర్ కూడా ఆమె ఆరోగ్యం గురించి తృప్తిగానే చెప్తున్నారు. నువ్వు పంపిన డబ్బు అందింది. అమ్మ గురించి దిగులు పెట్టుకోకు. ఆమె సంతోషంగా వుందన్న విషయం గట్టిగా చెప్పగలను. వుంటాను.

- కృపా ఆంటీ"

ఉదయం తెల్లవెంట్రుకతో విచలితమైన మనసు ఇప్పుడు శాంతంగా ఉంది. నా అశాంతికి కారణం అదొక్కటే కాదు. నా తల్లిని ఆశ్రమంలో చేర్పిస్తే నేనేదో ఘోరపాపం చేసినట్లు ఈ లోకమంతా ప్రతిక్షణం నన్ను దెప్పిపొడుస్తూ సలహాలిస్తుంది దేనికని?

ఆరునెలల క్రితం నా తల్లికి పక్షవాతం వచ్చింది. అప్పటికే హై.బి.పి. వుంది. దగ్గర్లో వున్న గవర్నమెంట్ హాస్పిటల్‌లో అడ్మిట్ చేసాను.

రెండు రోజులు ప్రమాదస్థితిలో వుంది. తర్వాత కొద్దిగా నెమ్మదిగా వుంది. వారంరోజుల తర్వాత ప్రమాదస్థితి దాటిందని, ఫర్వాలేదని చెప్పారు.

ఇక ఇంటికి తీసుకుపోవచ్చునని, పూర్తిగా మంచంమీదే వుండి విశ్రాం తీసుకోవాలని అన్నారు. కొన్నాళ్ళు అక్కడే వుంచడానికి నేను చేసిన ప్రయత్న ఫలించలేదు. గవర్నమెంట్ హాస్పిటల్‌లోనయినా డబ్బులు చల్లడమో, రికమె దేషనో లేకపోతే వైద్యం, గౌరవం కూడా లభించవని అర్థమయిపోయింది. బెడ్స్ ఖాళీలేవని, నర్సుల స్ట్రయిక్ అని ఏవో వంకలు చెప్పి డిశ్చార్జ్ చేసేశారు. ఆమెను ఇంటికి తీసుకు వచ్చాను.

నాది టెంపరరీ ఉద్యోగం. నేను సెలవు పెట్టడానికి వీల్లేదు. ఈ ఉద్యోగం కూడా లేకపోతే నా తల్లికి మందులు కాదుగదా సరయిన తిండి పెట్టే అవకాశం కూడా పోతుంది. నేను ఆఫీసుకి వెళ్ళిపోతే అమ్మను చూసుకునే వాళ్ళకోసం ప్రయత్నించాను.

భోజనం పెట్టి నెలకు నూటయాభై ఇవ్వమంది ఒక పనిమనిషి. భోజనం అక్కరలేదు మూడువందలు ఇమ్మంది మరొకావిడ. నాకు వచ్చే జీతం ఎనిమిదివందలు. ఇంటద్దెతోపాటు యింటి ఖర్చుని వెళ్ళదీయడమే కష్టమైన పరిస్థితి.

డిగ్రీ పాసయిన తర్వాత ఆరేళ్ళు అతి చిన్న చిన్న ఉద్యోగాలు చాలా చేశాను. రెండొందల నుంచి అయిదు వందలదాకా జీతం కోసం రోజుకి పదహారు గంటలు కష్టపడేవాడిని. అలాంటి సమయంలో ఈ ఉద్యోగం దొరికింది. టెంపరరీ అయినా పర్మనెంట్ అయ్యే అవకాశం వుంది. అప్పుడిక సెంట్రల్ గవర్నమెంట్ స్కేలు వస్తుంది. ఇలాంటి సమయంలో లీవు పెట్టినా నష్టమే.

అందుకే అమ్మను తీసుకుని కృపా ఆంటీ వూరు వెళ్ళాను.

ఆవిడ, అమ్మ చిన్ననాటి స్నేహితులు. ఒకే వూరివాళ్ళు. కలసి చదువుకున్నారు. అమ్మ ఆరోతరగతితో మానేస్తే, ఆవిడ పదో తరగతి పాసయి నర్స్ ట్రైనింగ్ చేసింది. ఉద్యోగంలోంచి రిటైర్ అయ్యాక స్వంత వూరు తిరిగివెళ్ళిపోయిసెటిల్ అయిపోయింది. అక్కడే ఏదో ఉద్యోగం కూడా చేస్తోంది. అమ్మను తీసుకు వెళ్ళబోయేముందు ఆమెతో స్వయంగా మాట్లాడాను.

"మీ వూళ్ళో ఈ మధ్య ఒక వృద్ధాశ్రమం ప్రారంభించారు కదా! చాలా మంది వృద్ధులు అక్కడ వున్నారని విన్నాను. వాళ్ళకు వైద్యం చేయడానికి డాక్టర్, నర్స్ కూడా వున్నారట. అమ్మను కూడా చేర్పించే ఏర్పాటు చేయగలవా? ఆమెకు వైద్య సహాయం, నలుగురితో కాలక్షేపం కూడా దొరుకుతాయి."

ఆమె నా వైపు కన్నార్పకుండా ఓ క్షణం చూసి, "అలాగే" అంది.

ఆశ్రమం చాలా నీట్‌గా వుంది. ప్రశాంతంగా వుంది. చుట్టూ పరిసరాలు కూడా చాలా బాగున్నాయి. కాకపోతే ఆశ్రమంలో వున్న వాళ్ళంతా క్రిష్టియన్సే. డాక్టర్, నర్స్ కూడా క్రిష్టియన్సే. ఉచితంగా సేవ చేస్తున్నవాళ్ళు.

వాళ్ళ మధ్య అమ్మ ఉండగలదా? అరవై ఏళ్ళపాటు ఒక నమ్మకానికి అలవాటు పడిన మనిషి ఉన్నట్లుండి మరో రకమైన సమాజంలో బలవంతంగా జీవించవలసి వస్తే .... అదామెకు మరింత మనస్తాపం కలిగించదు కదా! ఈ విషయమే అమ్మ దగ్గర ప్రస్తావించాను.

"ఫర్వాలేదు. నాకిక్కడ చాలా బాగుంది. ఎవరయితే ఏం నాయనా! వాళ్ళూ మనుష్యులే. ముఖ్యంగా మంచివాళ్ళు" అంది ముభావంగా.

అంతకంటే ఆమె మాత్రం ఏమంటుంది! అనక తప్పదు. మనిషి జీవితం ఒక పోరాటం. స్ట్రగుల్ ఫర్ ఎక్జిస్టెన్స్! జీవించాలంటే లొంగిపోవడాలు, అణగిపోవడాలు, సర్దుకుపోవడాలు తప్పవు.

మనిషి తనకోసం తనొక నిర్ణయం తీసుకుంటే, దాన్ని సమర్థించుకోవడం కోసం ఎంతయినా పోరాడగలడు. కాని మరొకరికోసం అతడో నిర్ణయం తీసుకున్నప్పుడు ఎలాంటి విసుర్లు, ప్రశ్నలు ఎదుర్కోవాలో ఆ రోజు నుంచే నా అనుభవంలోకి వచ్చింది.

ఊళ్ళో వున్న బంధువులే మొదలుపెట్టారు. "అదేంటయ్యా! ఆ కిరస్తానీ వాళ్ళ మధ్య తల్లిని వదిలిపోతున్నావా? ఏం బాబూ, తల్లిని ఆ మాత్రం పోషించుకోలేని స్థితిలో ఉన్నావా?" అన్నాడు నాకు తాత వరసాయన.

"కలికాలం. కన్నతల్లిని ఆశ్రమంలో వదిలిపోయే కొడుకులు పుట్టుకొస్తున్నారు. ఈ కాలం పిల్లలకు తల్లీ, తండ్రీ అనే గౌరవం, ఆత్మీయత అసలు లేవు" అన్నారు ఇంకెవరో.

"తొమ్మిది నెలలు మోసి, ప్రాణానికి ప్రాణం అద్దువేసిన కన్నతల్లి నీకు చివరి రోజుల్లో బరువయిపోయిందా? నువ్వసలు మనిషివి కాదురా" అన్నాడు మామయ్య వరసయిన పెద్దమనిషి.

అప్పటికే నా వళ్ళు మండిపోతోంది. నేను మెటీరియలిస్ట్‌ననీ ముద్ర వేస్తారే తప్ప, నా సమస్యకు మరో పరిష్కారం లేదని గ్రహించరేం!

"పోనీ మీ యింట్లో ఉంచుకుని సేవ చేస్తావా మామయ్యా! నా కోసం నెలకో రెండువందలు ఉంచుకుని మొత్తం నా జీతమంతా నీకే పంపుతాను. నాకూ నిశ్చింతగా ఉంటుంది" అన్నాను.

"బావుందిరా! నీకే బరువయింది. ఇక మాకు పట్టిందా? అయినా మ ఇంట్లో చేసిపెట్టే వాళ్ళివరూ లేరు" అన్నాడాయన తేలిగ్గా.

"ఎదుటివాళ్ళ తప్పుల్ని ఎత్తి చూపించటంలో వున్న సామర్థ్యం, నీక బాధ్యతను స్వీకరించడంలో లేదు మామయ్యా! నీ ముసలి తల్లి, తండ్రీ గొడ్లపా ప్రక్కన షెడ్డులాంటి గదిలో ఎలాంటి దుస్థితిలో ఉన్నారో నాకు తెలియనిది కాదు. లోకం కోసం, ఎవరయినా ఏమైనా అనుకుంటారేమోనన్న భయంతో తప్ప భక్తితో నువ్వు వాళ్ళను దగ్గర పెట్టుకోలేదు. నీ మనసులో ఏముందో నాకు తెలియదా మామయ్యా! 'వాడు చేసిన ఈ పని నేను చేయగలిగితే ఎంత బావుండును! ఈ బాధరబందీ వదిలిపోను' అనుకుంటున్నావు. కానీ పైకి చెప్పుకోవు. ఆ విషయం ఒప్పుకోవడానికి నీ అభిజాత్యం అడ్డువస్తుంది" అన్నాను.

నాకు "పిక్చర్ ఆఫ్ డోరియన్ గ్రే" గుర్తొచ్చింది. ప్రతి మనిషికి రెండు ముఖాలుంటాయి. అందులో పైకి కనిపించేది కృత్రిమ చిరునవ్వు పులుముకున్న అందమైన ముఖం. రోజు రోజుకీ కుళ్ళిపోయి వికృతంగా మారేది అంతర్ముఖం. "ఫేస్ ఈజ్ ది యిండెక్స్ ఆఫ్ మైండ్" 'ముఖం మనిషి మనసుకి ప్రతిరూపం' అంటారు. కానీ చాలామందికి అది వర్తించదు.

అమ్మని వదిలి నేను తిరిగి వచ్చాను.

అమ్మ అక్కడుంది కాబట్టే త్వరగా స్వస్థురాలయింది. కొద్దిగానయినా నడవగలిగే స్టేజికొచ్చింది. ఇంకాస్త కోలుకుంటే తీసుకురావచ్చు కూడా. అయితే ఈ మధ్యకాలంలో ఆమెనుంచి అందుకున్న రెండు ఉత్తరాల్లో ఒక విషయం స్పష్టంగా గమనించాను.

కారణం తెలియదు. కానీ ఆవిడకు అక్కడ శారీరకమైన స్వస్థతకంటే మానసికమైన ఆనందం లభిస్తోంది! అది ఏ రకంగా వస్తోందో నాకు అర్థంకాలేదు.

కాదు..... అర్థమైంది.

కాలేదనుకుంటే అది నా ఆత్మవంచన.

అమ్మకు నేను నచ్చను.

నాకొచ్చే ఎనిమిది వందల జీతంలో మూడొందలు పెట్టి, ఆమెని దినమంతా చూసుకోవడానికి ఒక మనిషిని నియమించి, మిగిలిన అయిదొందల్తో ఆమెకి మందులు కొనలేక, నేనో పూట పస్తులుంటూ, ఆమె మంచం ప్రక్కన కూలబడి "నేను నిన్ను రక్షించుకోలేకపోతున్నానే అమ్మా!" అని సెంటిమెంటల్‌గా ఏడిస్తే ఆమెకు సంతృప్తి.

ప్రాణాలు త్వరగా పోయినా సరే.

2

మాది రెండు పోర్షన్ల ఇల్లు. పై మేడమీద మరో కుటుంబం వుంటుంది. మొత్తం మూడు.

ఆ రోజు ఆదివారం. ఇంకా పూర్తిగా తెల్లవారలేదు. బయట గోలకి మెలకువ వచ్చింది. సాధారణంగా సెలవు రోజుల్లో నేను ఎనిమిదింటికిగాని నిద్రలేవను.

బయటకు వచ్చి చూస్తే పక్క పోర్షన్‌లో హదావుడి. రాత్రి వీచిన తుఫాను గాలులకి వీరభద్రయ్యగారికి ఆస్తమా ఎటాక్ తీవ్రంగా వచ్చింది. ఉండేదే రెండు గదులు. అందువల్ల తప్పనిసరిగా ఆయన గ్రిల్స్ వున్న వరండాలోనే పడుకోవాలి. ఆ చలిగాలికి ఆయాసంతో, ఉక్కిరిబిక్కిరైపోతున్నాడు. పిల్లి కూతల్లాంటి స్వరం ఉచ్ఛస్థాయిలో పైకి వచ్చి భయంకరంగా వినిపిస్తోంది. అది చూసి పిల్లలందరూ ఏడుపు ప్రారంభించారు. ఆయన భార్య పరాలమ్మ సంగతి చెప్పనక్కరలేదు. హరి డాక్టర్ కోసం పరుగెత్తాడు.

పై నుంచి శ్రీనాథ్ వచ్చాడు. అతడి ముఖం బాగా పీక్కుపోయి వుంది. కళ్ళు ఎర్రగా వున్నాయి. ఇద్దరం ముసలాయన దగ్గర కూర్చున్నాం. మమ్మల్ని చూడగానే ముసలావిడ ఏడుపు కాస్త తగ్గింది.

డాక్టర్ వచ్చి వెంటనే ఏదో ఇంజక్షన్ ఇచ్చాడు. మందులు రాసిచ్చాడు. ప్రమాదమేమీ లేదనీ, గంటలో కాస్త ఉపశమనం కలుగుతుందని చెప్పి వెళ్ళాడు.

హరి లోపల భార్యతో పదినిమిషాలు మాట్లాడి బయటకు వచ్చాడు. ముఖం చూడగానే అతని దగ్గర ఎక్కువ డబ్బులేదని తెలుస్తోంది. శ్రీనాథ్ పైకెళ్ళి వచ్చి వందరూపాయలనోటు అందించాడు.

"థాంక్స్" చెప్పి వెళ్ళిపోయాడు హరి. అరగంటలో వీరభద్రయ్యగారి ఆయాసం కొద్దిగా తగ్గింది. నేను నా గదిలోకి వచ్చేసాను.

నా వెనకే నా ఇంట్లోకి వచ్చాడు శ్రీనాథ్. "అనకూడదు కానీ ఆయన పోయినా బావుండేది. ఆయన అవస్థపడటం సరే, అంతకుమించిన అవస్థ ఆ ఇంట్లో అందరిదీ" అన్నాడు.

"ఈ అభిప్రాయం నీకేకాదు. పైకి చెప్పకపోయినా ఆ ఇంట్లో హరికీ, అతడి భార్యకీ, తల్లికీ కూడా అలాంటి అభిప్రాయమే ఉండవచ్చు" అన్నాను.

ఆ మాటలకి శ్రీనాథ్ నావైపు చిత్రంగా చూచి, "నీకు అసలు మనుషుల మీద నమ్మకం లేదనుకుంటాను" అన్నాడు.

నేను నవ్వి "అదిసరే, నీ విషయం ఏమిటి? రాత్రంతా నిద్రపోయినట్లు లేదు. మళ్ళీ గొడవ పడ్డారా!" అని అడిగాను- శ్రీనాథ్ ఎర్రబడ్డ కళ్ళలోకి చూస్తూ

"అవును.. రాత్రి నా భార్యకీ, నాకూ చాలా గొడవయింది. క్లబ్బుకి వేకాడుతూ కూర్చుందట. పది దాటాక వచ్చింది. అడిగానని కోపంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడింది. ఈ రోజు మా పెళ్ళిరోజు. పెళ్ళయి మూడేళ్ళయింది. ఇన్నాళ్ళ స్పర్ధలన్నీ మర్చిపోయి కొత్తజీవితం ప్రారంభించాలని, అవసరమైతే నేను కాస్త తన దారిలోకి వెళ్ళాలని నిన్ననే నిర్ణయించుకున్నాను. తనకోసం ఖరీదయిన చీర కొనుక్కొచ్చాను. ఈ రోజు ఉదయమే తీరిగ్గా కూర్చొని తనతో అనునయంగా మాట్లాడి ఇద్దరి మనసుల్లో ఉన్న కుళ్ళునీ కడిగేసి ఇకనించైనా హాయిగా బ్రతుకుదామని చెబ్దామనుకున్నాను. కొత్త జీవితానికి ఈ రోజు అంకురార్పణ చేయాలనుకొన్నాను. కానీ రాత్రి నేను ఎంత అనునయంగా మాట్లాడినా తను రెచ్చిపోయింది. నేనో చేతకాని వెధవనట. భార్యని సుఖపెట్టలేని అసమర్థుడినట. చాలా డబ్బుందని అబద్ధాలు చెప్పి పెళ్ళిచేసుకున్నానట. ఇప్పుడు ఆమెను వంటింటికి, పడకటింటికి కట్టిపడేసి బానిసలా చూడాలనుకుంటున్న సంకుచిత మనస్కుడినట. ఎందుకో భరించలేకపోయాను. మొట్టమొదటిసారి కొట్టాను. మొదటిసారిగా ఒక స్త్రీని, అందునా ప్రేమించి పెళ్ళాడిన భార్యని కొట్టాను" అతడి కళ్ళలో నీళ్ళు తిరిగాయి. రెండుచేతులతో ముఖం కప్పుకున్నాడు.

నేను ఆప్యాయంగా అనునయంగా అతని భుజం చుట్టూ చెయ్యివేసి పట్టుకోలేదు. దూరంగా వెళ్ళి సిగరెట్ వెలిగించుకున్నాను. ఇంకొకళ్ళ విషాదంపట్ల సానుభూతిప్రకటించడం నాకు చేతకాదు. ఆ పరిస్థితిలో నేనుంటే ఏం చేస్తాను అని ఆలోచించడం మాత్రమే చేతవును.

త్వరగానే తేరుకున్నాడతను. "ప్రొద్దుటే లేచి క్షమాపణ చెప్పుకున్నాను. అయినా సరే నేనెంత చెబుతున్నా వినకుండా, బ్రతిమాలుతున్నా పట్టించుకోకుండా వెళ్ళిపోయింది. ఎక్కడికెళ్ళిందో తెలియదు." కొద్దిసేపు ఆగి మళ్ళీ మొదలు పెట్టాడు. "నువ్వు పెళ్ళి చేసుకుంటే మాత్రం ముందుగానే ఆ అమ్మాయి అభిరుచుల గురించి వివరంగా తెలుసుకో. నీ గురించి కూడా చెప్పు. లేకపోతే తర్వాత ఇద్దరూ ఇబ్బంది పడతారు నాలాగా."

"పెళ్ళంటే భార్యాభర్తలిద్దరూ తమ అవసరాల కోసం అనుక్షణం ఒకరి నొకరు అర్థం చేసుకున్నట్లు నటిస్తూ బ్రతకటం అని నా ఉద్దేశ్యం. నాకు వేరే మనిషి 'అవసరం' లేదు. అందుకని పెళ్ళిమీద నాకంత ఇంట్రెస్ట్ లేదు" అన్నాను. నేను చెప్పింది అతనికి అర్థం కాలేదనుకుంటాను.

"నువ్వంత గట్టిగా అంటే అందరూ నిన్ను అనుమానించే అవకాశం వుందోయ్. మొన్నా మధ్యన ఎదురింటి మన్మధరావు అన్నాడు కూడా."

"అందువల్ల నా మగతనానికొచ్చే లోటేమీలేదు. అతడికా విషయం అనవసరం. సరేగానీ ఎలాగూ నీ మనసు బాగులేదు. ఏదైనా సినిమాకు పోదామా, కాస్త కుదుటపడుతుంది."

"వద్దులే. నేను తనను కొట్టడం తప్పు. ఈ రోజుల్లో భర్త దెబ్బలను ఏ భార్య సహిస్తుంది చెప్పు? ఒకవేళ మనసు మారి తనుగాని తిరిగి వస్తే ఆ సమయంలో నేనింట్లో ఉండకుండా సినిమాకు వెళ్ళడం తప్పు. నేను ఇంట్లోనే వుంటాను" అని చెప్పి వెళ్ళిపోయాడు శ్రీనాథ్.

నా మనసు చేదుగా అయిపోయింది. ఇంతకాలం అలాంటి భార్య దొరికినందుకు శ్రీనాథ్ మీద జాలిపడేవాడ్ని. కాని ఈ రోజు అంత మంచి వాడిని భర్తగా పొంది, సుఖపడలేని అతడి భార్యమీద జాలిపడాలనిపిస్తోంది.

స్త్రీ పురుషులెందుకిలా ప్రవర్తిస్తారు? అంత ఆలోచనారహితంగా పెళ్ళెందుకు చేసుకుంటారు? ఒకవేళ చేసుకున్నా జీవితాన్ని ఎందుకు చేతులారా నరకం చేసుకుంటారు?

ఆలోచిస్తున్న కొద్దీ నాలో ఆశ్చర్యం, బాధ, కోపం ఒకటొకటిగా పెరగడం మొదలుపెట్టాయి.

నాకు తెలిసినంతలో నా తల్లి అంతగా సుఖపడలేదు. ఒకచోట నిలవక ఎప్పుడూ ఊరూరూ తిరిగే తండ్రితో ఆమెకూడా బొంగరంలా తిరుగుతూనే వుంది. చివరకు ఆయన మిగిల్చిపోయింది ఏమీలేదు, నన్ను తప్ప.

నాలుగిళ్ళలో పాచిపని చేసి, వాళ్ళు పెట్టింది కూడా తినక దాచుకుని ఇంటికెళ్ళి పిల్లలకు కడుపునిండా పెట్టి, భర్తకోసం తాను తినకుండా ఎదురుచూసే పని మనిషి రంగమ్మకు దొరికిందేమిటి? తాను సంపాదించిన దానితో శుభ్రంగా తాగేసి, ఇంటికి రాగానే సరైన భోజనం లేదని భార్యను నాలుగు తన్ని, ఉన్నదంతా తిని హాయిగా పడుకునే భర్త! ప్రతి చిన్న తప్పుకి కొట్టి హింసించే భర్తని కూడా అది అతని బలహీనతగా తీసుకుని సర్దుకుపోయే పార్వతమ్మ పిన్ని, భర్త ఎంతమందితో తిరుగుతున్నా తనను ప్రేమగానే చూసుకుంటాడని మురిసిపోయే వరలక్ష్మక్కా, భర్తతో సమానంగా సంపాదిస్తూ, ఇటు ఇంటిపని, బజారు పని, పిల్లల బాధ్యత అన్నీ నెత్తిన వేసుకుని, అన్ని రకాలుగా అవస్థ పడుతున్న కొలీగ్ సుజాత- ఆలోచించుకుంటూ పోతే స్త్రీ జాతిపట్ల తాత్కాలికంగానైనా ఒక చెడు అభిప్రాయం కలిగినందుకు నా మీద నాకే కోపం వచ్చింది.

'పురుషుడు తప్పు చేయటం, స్త్రీ సౌశీల్యంతో ప్రతికటం సహజం' అ ప్రాచీన కాలంనించీ పురాణాల్తో సహా ఆధునిక నవలలు కూడా తరతరాలుగా సంస్కృతి పేరిట స్త్రీలలోని చిన్న తప్పుని కూడా బ్రహ్మాండమంతగా చిత్రీక స్తున్నాయి. పురుషుడిలోని బలహీనతలను సీరియస్‌గా తీసుకోనవసరం లే అన్న సమాజపు రీతిలో నేనుకూడా పెరిగినందుకు నా ఆలోచన కూడా అలాగే సాగుతోంది. పురుషుడి తప్పులకీ, స్త్రీ సౌశీల్యానికి అలవాటుపడిపోయిన ఆలోచన స్త్రీ తప్పుని నేరంగా మలుస్తూ పురుషుడి గొప్పతనాన్ని అతిగొప్ప గుణంగా చిత్రీకరించే భావంతో మిగిలిపోతోంది.

ఆలోచనలతో వేడెక్కిన బుర్రని చల్లనీటి స్నానంతో చల్లబరిచి, తయారయి బయటకు వచ్చాను. శ్రీనాథ్ రాకపోయినా నాకు సినిమాకు వెళ్ళాలనిపించింది. లేకపోతే ఆదివారం గడపటం కష్టం.

బస్సెక్కి దగ్గిరలో వున్న సినిమాహాలు దగ్గిర దిగి టికెట్ తీసుకుని లోపలకు వెళ్ళి కూర్చున్నాను.

మరీ పాత సినిమా కాదుకానీ ఏదో అవార్డు సినిమా కాబోలు ఎక్కువగా రష్‌లేదు. సినిమా అప్పటికే మొదలయింది. అరగంట గడిచినా కథ సాగలేదు. చీకట్లో తీసిన సినిమాలా వుంది.

నాకు బోర్ కొట్టింది. తలతిప్పి చుట్టూ చూసాను. రెండు వరుసల ముందు ఒక చివరగా ఒక జంట కూర్చున్నారు. వాళ్ళు సినిమా చూడ్డానికి వచ్చినవాళ్ళు కాదని తెలిసిపోతోంది. అతడి చెయ్యి ఆమె భుజం చుట్టూ తిరిగి ముందుకు వెళ్ళింది. మెల్లిగా మాట్లాడుకుంటున్నారు. సినిమాకన్నా ఆ దృశ్యం బాగుంది. చీకట్లో అతడి చేతి కదలికలనుబట్టి అతడేం చేస్తున్నాడో ఊహిస్తూ కూర్చున్నాను. ఆమె కూడా ఇబ్బందేమీ పడటం లేదు. ఏదో వద్దనాలి కాబట్టి అంటున్నట్లు, మధ్య మధ్యలో చేయి తీసేస్తోంది.

అంతలో ఇంటర్వెల్ అయిందన్నట్టుగా లైట్లు వెలిగాయి. లేవబోతూ ఆ జంటవేపు చూసి ఆగిపోయాను.

ఆ స్త్రీ శ్రీనాథ్ భార్య మల్లిక. ప్రక్కనున్నది ఆమెకంటే వయసులో బాగా పెద్దవాడయిన వ్యక్తి. అతడి చెయ్యి ఇంకా ఆమె భుజాల చుట్టూనే వుంది. ఆమె అతడి భుజాల మీద తలని వాల్చి చూస్తోంది.

నేను లేచి బయటకు వచ్చేసాను.

3

చలపతి, శ్యాంబాబు అప్పటికే వచ్చేసారు. వాళ్ళతోబాటు భోజనానికి కూర్చున్నాను. నాయర్ మెస్‌లో భోజనం బావుంటుంది.

"ఏమయ్యా! చెప్పకుండా వెళ్ళిపోయావేం! వస్తావో, రావోనని చూస్తున్నాను" అన్నాడు శ్యాంబాబు. నేనా ప్రశ్నకు సమాధానం చెప్పకుండా, "ఏం చలపతీ! పోయినవారం రాలేదు. ఊళ్ళో లేవా?" అని అడిగాను.

"ఊ, అమ్మా వాళ్ళు సంబంధాలు ఏవో వున్నాయని వ్రాస్తే చూడటానికి వెళ్ళాను" అన్నాడు చలపతి. అతడు సెక్రటేరియట్‌లో గుమాస్తాగా పని చేస్తున్నాడు, బ్రహ్మచారి. అక్కా, బావా దగ్గరుంటున్నాడు. నాయర్‌కీ చాలా కాలంనుంచి ఫ్రెండ్. అందుకే ప్రతి ఆదివారం హోటల్‌కి వచ్చి భోజనం చేసి వెళతాడు.

"ఇంతకీ సెటిలయిందా లేదా అది చెప్పు" అన్నాడు శ్యాం. అతడు టెలిఫోన్స్‌లో చేస్తున్నాడు. పెళ్ళయింది. భార్య పుట్టింటికెళ్ళింది డెలివరికీ.

"దాదాపు సెటిలయిపోయినట్లే. అమ్మాయిది మా వూరి దగ్గరే పల్లెటూరు. పదో తరగతి పాసయింది. తెలివిగా, అమాయకంగా ఉంది. నాకు బాగా నచ్చింది."

"ఉద్యోగం చేస్తున్న అమ్మాయి సంబంధం వచ్చిందన్నావుగా! అదెందుకు వద్దనుకున్నావు?" అన్నాడు శ్యాంబాబు.

"మీ ఆఫీసులో పరంధామయ్యగారని వున్నారు తెలుసా?" అడిగాడు చలపతి.

"తెలుసు. నేనాయన దగ్గరే పని చేసేది. ఏం?" అన్నాను.

"ఆయన రెండో కూతురి సంబంధమే నేను తిరగ్గొట్టింది. ఆ అమ్మాయి ఏదో ప్రైవేట్ బ్యాంకులో ఉద్యోగం చేస్తోంది."

నేను ఆశ్చర్యంగా "ఆ అబ్బాయివి నువ్వా!" అన్నాను. "అబ్బాయి సెక్రటేరియట్‌లో ఆఫీసర్. సంబంధం సెటిలయినట్లే అన్నాడే!"

"వాడి మొహం. బాగా కోస్తాడు, కాబోయే అల్లుడు ఆఫీసరని చెప్పడం గొప్ప అను కున్నాడేమో."

"గొప్ప అనుకోవడమేమిటి! రేపు అందరికీ తెలుస్తుందనే ఆలోచన రాదంటావా?"

"ఆయనకు రాదు. మా అక్కయ్యా, బావల ప్రాణాలు తీస్తున్నాడు. నా వేరే సంబంధం సెటిలయిపోయినట్లే అని చెబితే ఏదో వంక చెప్పి కాన్సి చేయమంటాడు. వాడంత నికృష్టుడిని నేను చూడలేదు."

నేనింకా షాక్ నుంచి తేరుకోలేదు.

"అన్నీ లక్షాధికార్ల సంబంధాలు వస్తున్నాయి. అమ్మాయి వప్పుకో దంలేదు. ఈ సెక్రటేరియట్ సంబంధంవాళ్ళు మరీ వెంటపడుతున్నారు" అన్నా మాతో. అదే చెప్పాను.

ఆ మాటలకి చలపతి మరింత ఇరిటేట్ అయ్యాడు.

"నోరు తెరిస్తే అబద్ధాలే చెప్తాడనుకుంటాను. వాళ్ళ పెద్దమ్మాయి మ ఆఫీసులోనేగా చేస్తోంది. అప్పట్లో ఇంటిదగ్గరుండే ఒక అబ్బాయితో ప్రేమలో పడింది. ఆ అబ్బాయి నిరుద్యోగి. ఒకరోజు చెప్పాపెట్టకుండా ఇంట్లోం వెళ్ళిపోయింది. పెళ్ళి చేసుకున్నారో లేదోగానీ, ఎక్కడో కాపురం పెట్టారు. రెండ నెలలదాకా వాళ్ళ జాడ తెలియలేదు. పేపర్లో ఫోటోలు, పోలీసు రిపోర్టు కూడా ఇచ్చాడు. రోజూ మా ఆఫీసు చుట్టూ తిరిగేవాడు. చివరకు ఆ అబ్బాయితో ఆ అమ్మాయి కనిపించింది. ఏమీ చెప్పుకోలేక ఇద్దరికీ తనే పెళ్ళిచేశాడు. కానీ ఆ అబ్బాయంటే చాలా చిన్నచూపు. ప్రస్తుతం ఆ ఇంట్లో అతడికి గౌరవంలేదు. భార్యకి కూడా అతనంటే ప్రేమగానీ, గౌరవంగానీ లేవు. మొదట్లో వున్న ప్రేమంతా పోయింది. తను చేసింది తప్పని ఫీలవుతుందో, జీవితంలో డబ్బు అవసరం ఎక్కువని గ్రహించిందో ..... అతడితో కాపురం అయితే చేస్తోందిగానీ నౌఖరుకంటే హీనంగా చూస్తోంది. ప్రస్తుతం మా ఆఫీసులోనే పనిచేసే రావుగారితో ప్రణయం సాగిస్తోంది" అన్నాడు.

"ఛ! ఏదో స్నేహం కావచ్చు. ఎందుకలా చెడుగా అనుకోవడం!"

"నాకు మాత్రం ఎదుటివాళ్ళ గురించి కామెంట్ చేయడం, అదీ నిజం తెలుసుకోకుండా వాగడం ఇష్టమా! ఇది ఆఫీస్‌లో అందరికీ తెలిసిన విషయమే. ఆ అమ్మాయి ఆయనమీద తనకున్న అధికారాన్ని బహిరంగంగానే చూపిస్తుంది. ఆయన భార్య ఆయనకు కట్నంగా తెచ్చిన కారుని 'నా కారు' అని గర్వంగా చెప్పుకుంటుంది. మధ్యాహ్నం అవగానే ఇద్దరూ కారులో రోజుకో హోటల్‌కి భోజనానికి వెళ్ళిపోతారు."

"ఇంట్లో భార్య దగ్గర మనశ్శాంతి లేదని, అందుకే వీళ్ళమ్మాయి దగ్గరకు వస్తున్నాడని నాతోటే చెప్పాడు పరంధామయ్య."

"వాళ్ళిద్దరిమధ్యా సంబంధం గట్టిపడడానికి ప్రయత్నిస్తున్నదీ, ప్రోత్సహిస్తున్నదీ ఆయనే. ఇంట్లో మనశ్శాంతి లేనివాళ్ళు వందమంది ఉంటారు. వాళ్ళందరినీ కూతురి దగ్గిరకు రానిస్తాడా? అబద్ధాలు చెప్పడం సులువు. రేపు నిజం బయటపడితే ఫేస్ చేయగలిగే ధైర్యం వుండాలి. ఆ అమ్మాయి భర్తకిపుడు మంచి ఉద్యోగమే దొరికింది. రావుగారేవేయించారు. ఎక్కువగా టూర్లుంటాయి. అతడు వూరు వెళ్ళగానే రాత్రిళ్ళు రావుగారి మకాం అక్కడే. ఈ విషయం కూడా అందరికీ తెలుసు. పరంధామయ్య మాత్రం వాళ్ళది స్వచ్ఛమైన స్నేహం అంటాడు."

మరోగంట అక్కడే కాలక్షేపం చేసి యింటికి తిరిగి వచ్చాను. శ్రీనాథ్ అప్పుడే బయటకు వెళుతూ ఎదురుపడ్డాడు.

"మల్లిక యింకా ఇంటికి రాలేదు. వాళ్ళ అన్నయ్య యింట్లో వుందేమో చూసివద్దామని వెళుతున్నాను. ఆమె మొండిగా వుందని నేనూ మొండికేస్తే ఎలా?" అన్నాడు.

ఆమెను సినిమాహాల్లో చూసిన విషయం చెప్పలేదు. అలాగే నన్నట్లు తలూపి లోపలికి నడిచాను. మల్లిక అన్నయ్య ఇంటికి వెళ్ళి వుంటుంది. అతడు మల్లికను ఆదరిస్తాడు. పరంధామయ్య కూతుర్ని పరంధామయ్య సపోర్టు చేస్తాడు. ఈ ప్రపంచంలో అబ్‌సొల్యూట్‌గా నైతిక విలువలంటూ ఏమీలేవు. మన అవసరాలనుబట్టి మారుతూ వుంటాయి.

.....వరండాలో వీరభద్రయ్యగారు పడుకుని చిన్నగా ఆయాసపడుతున్నాడు. కానీ ఉధృతం చాలా తగ్గింది. ఆ ఇంట్లో వాళ్ళంతా పక్క గదిలో కూర్చుని టీ.వీలో సినిమా చూస్తున్నారు. నవ్వుకుంటున్నారు. ఉదయం ఆ యింట్లో కనిపించిన భయం, దుఃఖం ఏ కోశానా కనిపించడం లేదు.

4

సాయంత్రం అయిదు దాటింది. కదలకుండా పని చెయ్యటంతో నా స్టేట్‌మెంట్స్ చాలావరకు పూర్తయ్యాయి. కానీ చెయ్యి లాగేస్తోంది. మరో రెండు గంటలు కూర్చుంటే పనంతా పూర్తవుతుంది. కూర్చొని చెయ్యక తప్పదు.

"నేను వెళుతున్నా సార్" అన్నాడు సత్యం లేచి.

"అదేమిటయ్యా! స్టేట్‌మెంట్స్ టైపు చెయ్యాలి. అయినా వెళ్ళాలం లోపలికి వెళ్ళి, ఆఫీసర్‌గారి పర్మిషన్ తీసుకుని వెళ్ళు. నాకు తెలియదు" అన్నా పరంధామయ్య.

"సరే! మరోగంట కూర్చుంటాను. ఎంతయితే అంత టైపు చేసి వెళతాన ఆ తర్వాత ఆఫీసులో నేనుండను....." మళ్ళీ వెళ్ళి సీట్లో కూర్చున్నాడు సత్య

పరంధామయ్య విజయసూచకంగా నవ్వాడు. "ఇవాళ పని పూర్తికాకపో రేపువచ్చి పని పూర్తి చెయ్యమని ఆర్డర్స్. ఎల్లుండి టీమ్ వచ్చేసరికి అన్నీ సిద్ధం వుండాలి. ఆ పైన నీ యిష్టం" అన్నాడు.

అరగంట కూడా కాలేదు. పరంధామయ్య పెద్దకూతురు సుశీల లోపల వచ్చింది.

"అరె! ఇదేమిటి డాడీ! ఇంకా పని చేస్తున్నారా? ఆరవుతోంది. లేవం త్వరగా" అంది. ఆమె ముఖంలో ఎగ్జయిట్‌మెంట్ చూసి, ఏదో గొప్ప విశేష అనుకున్నాను.

"ఎందుకమ్మా, ఎల్లుండి ఇన్‌స్పెక్షన్ టీమ్ వస్తోంది. చాలా పని వుంది ఇవాళ చాలా ఆలస్యమవుతుంది" అన్నాడు పరంధామయ్య.

"అదేం కుదరదు. వెంటనే లేచి రండి. రావుగారు సినిమా టిక్కెట్ తీసుకొచ్చారు. ఎంత కష్టంమీద దొరికాయో తెలుసా?"

నాకు నవ్వొచ్చింది. సత్యం పళ్ళుబిగపట్టి కసిగా చూస్తున్నాడు.

"సినిమాకా? వద్దులేమ్మా! అందరం వుంటున్నాం" ఆయన అనేంతలో రావుగారు లోపలికి వచ్చారు.

"ఇదేమిటంకుల్! ఇంకా కూర్చున్నారా? టైమయింది లేవండి."

"అదికాదు బాబూ...."

"ఏం కాదు డాడీ! నీ కిష్టమయిన హీరో సినిమా ఆఖరి రోజని అయ కష్టపడి టిక్కెట్లు తెస్తే రానంటావేం?" ఆమె రావుగారి వైపు తిరిగి, "మీరు వెళ్ళి కారులో కూర్చోండి. నేను డాడీని తీసుకొస్తాను" అంది. ఆయన వెళ్ళిపోయాడు.

పరంధామయ్య నావైపు తిరిగి, "తప్పేటట్లు లేదయ్యా! రేపు ప్రొద్దు వస్తావుగా. అప్పుడు కూర్చుని అన్నీ పూర్తిచేద్దాం. నీకు ట్రైపింగు వచ్చుగా! ఆ నువ్వే చేద్దువుగాని" టేబుల్ సర్దుతూ అన్నాడు.

సత్యం నా దగ్గిరగా వచ్చాడు. "రాత్రి బస్‌కి మీ అమ్మని చూడటానికి ఊరు వెళతానన్నావుగా? రేపు రావటం ఎలా కుదురుతుంది?" అని అడిగాడు.

"ఛ్. అమ్మను చూడ్డానికి ఈ వారం కాకపోతే, మళ్ళీ వారం వెళ్ళొచ్చు. ఫర్వాలేదులే" పరంధామయ్య తేలిగ్గా అన్నాడు.

"అవునులెండి! ఊరు ఎప్పుడయినా వెళ్ళొచ్చు. సినిమా రేపటిదాకా వుండదుగా! నేనూ వెడుతున్నా, నా స్వంత భార్యను తీసుకొని సినిమా కెళ్ళాలి" అన్నాడు సత్యం. పరంధామయ్యగారి వైపు చూస్తూ వ్యంగ్యంగా. అయితే ఆయన దాన్ని గుర్తించలేదు.

"వెళ్ళు! అయినా స్వంత భార్య ఏమిటి? అద్దె భార్యలు కూడా వుంటారా?" అదో జోకేలా నవ్వాడాయన. నా వైపు తిరిగి, "రేపు పదింటి కల్లా వచ్చేసెయ్. నేనూ వస్తాను" అని చెప్పి వెళ్ళిపోయాడు.

"ఛీ! ఆ పిల్లకి, వచ్చిన పెద్దమనిషికి సిగ్గులేకపోతే, ఈ ముసలాడికయినా బుద్ధుండక్కర్లా! రేపు రాకు, రాత్రికే ఊరు వెళ్ళిపో. ఏం చేస్తాడో చూద్దాం" అన్నాడు సత్యం.

"పోనీలే సత్యం! ఆఫీసుపనేగా! అమ్మను చూడ్డానికి వచ్చేవారం వెళతాను" అన్నాను.

"నేనూ కూర్చుంటాను" అన్నాడు సత్యం. వేడి వేడి కాఫీ తాగాక కాస్త రిలీఫ్‌గా అనిపించింది.

రాత్రి సత్యం నన్ను ఇంటిదగ్గర డ్రాప్‌చేసి వెళ్ళాడు. స్నానంచేసి, నాయర్ హోటల్లో భోజనం చేసి వస్తూంటే, రావుగారి కారు కనిపించింది. ఆయన పక్కగా అంటుకుపోయినట్టు కూర్చుంది సుశీల. పరంధామయ్య కార్లో లేడు. ఆయన్నింటి దగ్గర వదిలేసి, వీళ్ళిద్దరూ సుశీల ఇంటివైపు వెళుతున్నారు. బహుశా ఆమె భర్త ఊళ్ళో లేడేమో.

తల్లిదండ్రుల కిష్టం లేకపోయినా, సుశీల ఒక నిరుద్యోగిని ప్రేమించి పెళ్ళి చేసుకుని, అందర్నీ వదులుకోవడానికి సిద్ధపడిందని తెలిసినపుడు, ఆ అమ్మాయి ధైర్యాన్ని, వ్యక్తిత్వాన్ని చూసి నాకు ముచ్చటేసింది. కానీ నాలుగేళ్ళయినా కాకుండానే ఆ విషయం మరిచిపోయి, ఇలా మరో వ్యక్తితో ప్రేమకలాపం ఎలా సాగించగలుగుతోంది? ఆ అమ్మాయి మనస్తత్వం ఎలాంటిది?

ఆమె చదువుకుంది. మంచి ఉద్యోగం ఉంది. భర్తకు ఉద్యోగం లేకపోయినా కష్టపడకుండా బ్రతకగలిగే సామర్థ్యం వుంది. ప్రేమించి పెళ్ళి చేసుకున్న మగవాడిపై ఆమెలో ప్రేమ తగ్గిపోయి వుంటుందా? ఎంత ప్రేమించిన వాడయినా, భర్త ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోతే భార్యలో ప్రేమ తగ్గిపోతుంది

కాబోలు. లేదా, అప్పట్లో ఆమె కేవలం వ్యామోహంతో అతడిని పెళ్ళాడి వుండా అది సరైన ఆలోచనగా అనిపించలేదు. పెళ్ళి చేసుకున్నప్పుడు ఆమె వయస పదహారు కాదు - ఇరవై ఆరు.

ఆలోచనలతోటేపడుకున్నాను. ఉదయం లేవగానే ఈ రోజు వెళ్ళి అమ్మ చూసి రావాలని అనుకున్నాను. రాత్రి బస్సెక్కి వెళ్ళి ఒకపూట అక్కడ గడి మళ్ళీ సోమవారం ఉదయానికి తిరిగి వచ్చేయాలని నా వుద్దేశ్యం. అమ్మ అక్కడ వదిలి వచ్చాక ఒకసారయినా వెళ్ళలేదు.

అమ్మను చూడాలన్న తపన నిజంగా నాలో వుందా? ఏమో పరంధామయ్యగారు "ఈ రోజు చాలా పనుంది" అనగానే ప్రయాణం ఎందుక కేన్సిల్ చేసుకున్నాను?

అందర్లాగా నాలో సెంటిమెంట్స్ లేవా? అసలు ఎటాచ్‌మెంట్ లేదేమో నేను పెరిగిన వాతావరణం అలాంటిది. అయితే అమ్మపట్ల నాకు అభిమాను ప్రేమ వున్నాయి. అందరూ "అమ్మ అక్కడెలా వుందో, ఒకసారి చూసిర అంటారు. కాని నాలో అంతర్లీనంగా అమ్మ అక్కడ సుఖంగా, సంతోషం వుందన్న సంతృప్తి వుంది. అందుకే వెళ్ళి చూడాలన్న ఆరాటం కలగటంలేద

ఎవరో ఏదో అంటారని అనుకుంటారని, దానికోసం నేనేదో చెయ్యాల ఆలోచన నాకెప్పుడూ కలగదు. దాని గురించి సిగ్గుపడను కూడా.

అమ్మ గురించి ఇంత ఆరాటపడుతున్నట్లు మాట్లాడే వాళ్ళలో నిజంగా ఆమెపట్ల అభిమానం, గౌరవం వున్నాయా? లేవు. కేవలం ఫార్మాలిటీస్ కోస వాళ్ళు అలా మాట్లాడుతారు. అలాంటి ఫార్మాలిటీస్ నాకు నచ్చవు. చాల కృత్రిమంగా అనిపిస్తాయి. నాలోని ఈ గుణం చాలా మందికి నచ్చదు.

దూరంనించి ఇల్లు కనిపిస్తోంది. అన్ని పోర్షన్లలోనూ చీకటి. శ్రీనివ క్యాంపుకెళ్ళాడు. లేకపోతే అతడూ చాలా నిశాచరుడు. అర్ధరాత్రి దాటినా లైట వెలుగుతూనే వుంటుంది. ఆ రోజు వెళ్ళి మల్లికను బ్రతిమాలి తీసుకొచ్చాడు రెండు రోజులలో మళ్ళీ అంతా షరా మామూలే. ఇంటికి కాస్త దూరంలో సడన్‌గా ఆగాను. తమ ఇంట్లోంచి ఒక వ్యక్తి దొంగలా అడుగులో అడుగ వేసుకుంటూ వచ్చాడు. గేటు బయటకు రాగానే, గబగబా అడుగులు వేసుకుంటూ కాస్త దూరంలో ఆగి వున్న కారు దగ్గరకు నడిచాడు. అక్కడున్న వీధి దీపం వెలుగు అతడి ముఖం మీద పడింది. గుర్తుపట్టాను.

ఆదివారం మల్లికతో సినిమాహాల్లో చూసిన వ్యక్తి అతడు.

కారెక్కి స్టార్ట్ చేసుకుని వెళ్ళిపోయాడు.

5

క్యాంటీన్లో కూర్చుని టిఫిన్ చేస్తున్నాను. రెండు రోజులపాటు ఇన్స్పెక్షన్ టీమ్‌తో బిజీ అయిపోయారంతా. ఈ రోజిక ఎవరూ పనిచేసే మూడ్‌లో వుండరు.

దూరంనించి సత్యం నవ్వుతూ వస్తున్నాడు. అతడు రెండు రోజుల్నుంచి ఆఫీసుకి రావడంలేదు. అందుకే త్వరగా వచ్చాడు.

"టీమ్ వెళ్ళిపోయారా?" అడిగాడు దగ్గిరకు రాగానే.

"ఆ, అంతా సవ్యంగానే జరిగింది. నువ్వేమిటి చెప్పకుండా లీవు పెట్టావు?"

"అనుకోకుండా పెట్టాల్సొచ్చింది. ఆదివారం వచ్చావా? ఏమన్నాడు గురుడు. సినిమా గురించి బోర్ కొట్టాడా?"

"సినిమా గురించే కాదు. తన వాళ్ళందరి గురించి. ఎప్పుడూ ఉండేదేగా? నీ విషయం ఏమిట్రా అంత దల్‌గా ఉన్నావు?" అడిగాను.

"ఏం లేదే బాగానే వున్నాను."

"కాదు. పైకి నవ్వుతున్నావుగాని నీ కళ్ళల్లో తెలిసిపోతుంది."

సత్యం ఆశ్చర్యంగా చూశాడు.

"అవును. నేను నిన్నెప్పుడూ ఇలా చూళ్ళేదు" అన్నాను.

అతను నా ప్రశ్నకి బదులు చెప్పకుండా "అదేమోగాని ఒక్క విషయం ఆశ్చర్యంగా అనిపిస్తోంది. ఇన్నాళ్ళు ఎంత క్లోజ్‌గా వున్నా నీ నోట 'అలాగా' అన్నమాట, చిన్న చిరునవ్వు తప్ప ఇలా ఇతరుల స్వవిషయాల పట్ల ఆసక్తి చూపించటం నేనెప్పుడూ గమనించలేదు. ఈ రోజు నువ్విలా అడగటం ఆశ్చర్యంతోపాటు ఆనందాన్ని కలిగిస్తోంది."

"నేనిన్నాళ్ళూ నీ ముఖంలో ఒక రకమైన తృప్తినీ, ఆనందాన్నీ చూశాను సత్యం. ఈ రోజైనా నీ స్వవిషయాలు తెలుసుకోవాలన్న ఆరాటంతో నిన్నలా అడగలేదు. ఏదో తెలుసుకోవాలన్న ఆసక్తి నాకు కలగదు. కానీ నీ చిరునవ్వు వెనుక నీకూ అశాంతి కలిగించే సమస్యలున్నాయంటే ..... ఏమో నాకు అది బాధ కలిగిస్తోంది."

"అవును. చాలా రోజులుగా నాకు మనశ్శాంతి లేదు నిజమే. కాని అది పైకి కనిపించకుండా నిగ్రహించుకోగలిగే ఆత్మస్థయిర్యం, విశ్వాసం ఉండేవి.

ఈ రోజు అదీ లోపించింది. ఇన్నాళ్ళూ నీకేమీ చెప్పలేదు. అందుకు నువ్
అఫెండ్ అయ్యుంటే సారీ."

అతడివైపు ఆశ్చర్యంగా చూశాను. "ఇందులో బాధపడేందుకేము
సత్యం. ప్రతి మనిషి జీవితం అతడి స్వంతం. అది ఎవరితోనైనా పంచుకోవాల
కుంటే అది అతడి ఇష్టప్రకారం చేసుకునే స్వాతంత్ర్యం వుండాలి. ఈ క్షణం
నువ్వు నాతో ఏమీ చెప్పకపోయినా నా కెలాంటి ఫీలింగూ ఉండదు. అది న
తత్వం. ఆ విషయం నీకు తెలిసే ఉండాలి."

"తెలుసు. నా చిరునవ్వు వెనక ఎలాంటి విషాదం వుందో ఇంతవరక
నీకే కాదు, ఎవరికీ చెప్పుకోలేదు. ప్రతి మనిషికీ సమస్యలు ఏదో ఒక రూపంల
వుంటాయి. కాని ఒకరి సమస్యలు మరొకరికి సమస్యల్లాగా కాక సిల్లీగా
అనిపించవచ్చు. అటువంటి సమస్యలు బహిర్గతం చేసుకుంటూ తిరగడం
ఇష్టంలేక చిరునవ్వుతో కప్పేస్తుంటాను. కాని ఒక్కోసారి ఆ సహనం కూడా
మొరాయిస్తుంది. అందుకే బయటపడ్డానేమో" సత్యం ఆగాడు.

చిరునవ్వులు చిందిస్తూ, సరదాగా నవ్వుతూ, నవ్విస్తూ, చురకలు
అంటిస్తూ, జోకులు వేస్తూ తిరిగే సత్యం లోలోపల కన్నీళ్ళు మింగుతూ బ్రతుకు
తున్నాడు కాబోలు.

సత్యం చెప్పటం ప్రారంభించాడు.

"నాకు ఒకే చెల్లి, అమ్మపోయి నాలుగేళ్ళయింది. నాన్న నా దగ్గరే
ఉంటాడు. కొడుగ్గా అయన బాధ్యత నాదేననీ వప్పుకుంటాను. చెల్లి పెళ్ళి,
పెట్టుపోతలు నా బాధ్యతగా నేనే చేశాను. అడిగినవన్నీ ఇచ్చాము. అప్పట్లో
నాన్న రిటైరయిన డబ్బు చేతిలో ఉన్నందువల్ల ఎలాంటి ఇబ్బందీకలుగలేదు.
దాన్ని మా మేనత్త కొడుక్కే ఇచ్చాం. దగ్గిరవాళ్ళు. ఎలాంటి సమస్యలు
వుండవనుకున్నాను. కాని అదిప్పుడు వాళ్ళింట్లో నరకయాతన అనుభవిస్తోంది.
మా బావ వాళ్ళ అమ్మ మాటకు ఎదురు చెప్పలేడు. భార్యతో సినిమాకు వెళ్ళాలన్నా
అమ్మ పర్మిషన్ ఇవ్వాలి. వాళ్ళిద్దరూ నవ్వుతూ కబుర్లు చెప్పుకోవటం కూడా
ఆవిడ సహించలేదు. కొడుకు దూరమైపోతున్న దిగులేమో అంటే అదీకాదు.
ఆమెకు మరో కొడుకు, కూతురూ వున్నారు. కూతుర్దా పూరే. ఆమె నెలలో
ఇరవై రోజులు తల్లి దగ్గిరే వుంటుంది. నా చెల్లెలు మా ఇంటికి రావాలంటే
నేను వెళ్ళి అత్తగారి పర్మిషన్ తీసుకోవాలి. అదీ ఒక్క రోజుకంటే ఎక్కువ
ఉండడానికి వీల్లేదు. ఇక ఆవిడ గొంతెమ్మ కోర్కెలకు అంతులేదు. దేశంలో ఏ

మూల ఏ కులంలో అత్తగారిగా రాబట్టుకోవలసిన ఆచారాలు ఏమైనా వున్నాయే మోనని వెతుకుతుంది. నా బాధ ఏమిటంటే అన్నీ ఇచ్చి నా కూడా నా చెల్లెలు సుఖపడటం లేదు."

"అదగ్గానే ఇవ్వాల్సిన అవసరం ఏమిటి? అలా అలవాటు చెయ్యడం మీ తప్పు కాదా? ఆ అమ్మాయిని అంత కష్టపెడుతుంటే మీరెందుకు వూర్కోవడం? వెళ్ళి పదిమందిలో నిలదీయవచ్చుగా?" అన్నాను.

"ఆ విషయం నేను ఆలోచించలేదంటావా? దేన్నయినా ఎదుర్కోగలనన్న ధైర్యం నాకుంది. కాని ఈ విషయంలో నేను అశక్తుడనయిపోతున్నాను. కారణం నా శత్రువు నా ఇంటిలోనే ఉన్నాడు. అతను మా నాన్న! మా చెల్లి అత్తగారు, ఆయనకి స్వయానా అక్క. అక్క మాటంటే ఆయనకు ఈ నాటికీ వేదం. ఆవిడ ఏం చేసినా అది తప్పుకాదు. ఆయన వాదన ఏమిటంటే లోకంలో ఈ రివాజులన్నీ సహజం. అత్తగారు కోడలిమీద అధికారం చూపించడం కూడా సహజమే. ఆడపిల్లగా నా చెల్లికి అది భరించక తప్పదు. "ఆవిడ అడిగేవి తెచ్చిచ్చే తాహతు నీకు లేదా? వెళ్ళు, నీ అత్తగారిని అడిగి తీసుకురా" అంటాడు నాతో. కట్నం తీసుకోకూడదని, వాళ్ళనించి ఏదీ ఆశించకూడదనీ నా ఆదర్శం. వాళ్ళు కలిగిన వాళ్ళే అయినా నేనేమీ తీసుకోలేదు. వాళ్ళ అమ్మాయి పేర ఏదో ఆస్థి ఇచ్చుకున్నారు. అదేమిటో కూడా నాకు తెలియదు. అదీ ఆయన కోపం. 'ఆ ఆస్థికాస్త అమ్మేసి చెల్లెలికి కలర్ టీ.వీ., వి.సి.ఆర్., బావకి మోటార్ సైకిల్ కొనివ్వవచ్చుగా' అంటాడు. 'పెళ్ళికి లక్షరూపాయలు కట్నం ఇచ్చాం. దాంతో వాళ్ళే అన్నీ కొనుక్కోవచ్చుగా అంటాను నేను. మా అత్తయ్య కూడా చాలా లౌక్యురాలు. మా నాన్నని చాలా అభిమానంగా చూస్తుంది. ఆయనకు డయాబిటిస్. కాని స్వీట్లంటే ఆయనకు చాలా ఇష్టం. ప్రేమగా అన్ని స్వీట్లు ఆవిడ చేసిపెడుతుంది. అది తనపట్ల అభిమానంగా మాత్రమే అర్థం చేసుకుంటాడాయన. ఆయన ఎదురుగా నా చెల్లెల్ని ప్రేమగా చూస్తుంది. అందుచేత నా చెల్లెలు అక్కడ కష్టాలు అనుభవి స్తోందంటే ఆయన నమ్ముడు" సత్యం ఆగాడు.

ఈ సమస్యలు చాలా ఇళ్ళల్లో వుండేవే. ఒక ఇంట్లో కలిసి జీవించే మనుషుల్లో పరస్పర అవగాహన, ఐకమత్యం లేకపోతే దాన్ని అవతలవాళ్ళు అద్వాం టేజిగా తీసుకుంటారు. పదిమందిలో తెలిస్తే అవమానం అన్న భయం కొందరిని అదుపులో ఉంచడానికి ఉపయోగపడుతుంది. ఆ భయంలేనప్పుడు వాళ్ళను కంట్రోలు చెయ్యడం కష్టం.

సత్యం అన్నాడు- "చెల్లెలికి నేనున్నానని ధైర్యం చెపుతూ, వయస్సొ
ఆవిడ పోతే నీకీ కష్టాలుండవంటూ, నా అంతరాత్మకు వ్యతిరేకంగా వే
వున్నాను. కాని మొన్న తెలిసిన విషయం నన్ను చాలా బాధపెట్టింది. నే
ఆదర్శాన్ని నమ్మాను. నమ్మినదాన్ని ఆచరణలో పెట్టాను. కాదు. పెట్టానన
ఇన్నాళ్ళూ మురిసిపోయాను. నన్ను చూసి నేనే గర్వపడుతూ సంతోషపడ
వచ్చాను. కాని నవ్వుల పాలయ్యానని నాకు తెలియదు" సత్యం కళ్ళల్లోనే క
కంఠంలోనూ బాధ ధ్వనించింది.

"మొన్న ఆదివారంనాడు చెల్లెలి దగ్గరకు వెళ్ళాను. అదృష్టవశాత్తూ
అత్తయ్య, బావ లేరు. ఏదో పెళ్ళికి వెళ్ళారట. అవకాశం దొరికిందని
చెల్లెలు జరిగిన విషయాలు చెప్పింది. ఈ మధ్య మా నాన్న వాళ్ళింటి
వెళ్ళినప్పుడు ఆవిడ ఆయనతో మాట్లాడటం చెల్లెలు విన్నదట. నా చెల్లి చెప్పి
విషయం వింటుంటే కోపంతో వణికిపోయాను. నా పెళ్ళిలో నేను పైసా కూ
కట్నం తీసుకోనంటే పెళ్ళికూతురికి నగలు, బట్టలు పెట్టకపోతే బావుండ
నా చేత లోన్ పెట్టించి ఇరవైవేలు తీసుకున్న నాన్న, నాకు తెలియకుండా
మామగారి దగ్గిర పెళ్ళి ఖర్చులకని మరో యాభైవేలు తీసుకొచ్చాడట.
నాకు చెప్పవద్దని బ్రతిమాలుకున్నాడట. ఇప్పుడు అదే రకంగా మరో పాతికవే
మళ్ళీ మా మామగార్ని అడిగి తెచ్చి అల్లుడికి వీడియో, వాషింగ్ మెషీ
కొనివ్వమని వాళ్ళక్కగారు ఆయనకు సలహా ఇస్తోంది. ఆ విషయం తెలియగా
నేను మా మామగారి ఊరెళ్ళాను. మా నాన్నకు డబ్బు ఇచ్చారా - అని నే
నిలదీశాను. వాళ్ళు నిజమేనని ఒప్పుకున్నారు. అంతేకాదు-పండగలకీ, పబ్బా
ఏవేవో కొనాలని ఆయన వాళ్ళకు ప్రాయడం, వాళ్ళు అతి మామూలుగా
మాకు పంపడం జరుగుతున్నాయి. ఆయన ఇక్కడి నుంచి వాటిని తన కూతు
సరఫరా చేస్తున్నాడన్న మాట" సత్యం మొహం ఎర్రగా కందిపోయింది. త
అత్తగారింట్లో అతను ఎంత అవమానం జరిగినట్లు ఫీలవుతున్నాడో నే
ఊహించగలను.

తల్లిదండ్రులంటే బిడ్డల సుఖం కోరుకుంటారనీ, బిడ్డలకోసం ఎంత
త్యాగమైనా చేస్తారని నమ్మిన సంస్కృతి మనది. కడుపు మాడ్చుకునయినా బిడ్డల
కడుపునిండా తిండిపెట్టే త్యాగధనులని నమ్మకం మనది. కాని అందరు త
ండ్రులు అలాంటివారు కాదు.

తల్లీ, తండ్రీ, కొడుకు, కూతురు, అన్నా, చెల్లెళ్ళు ఎవరయినా పైకి కనిపించే ఆకారం వెనక, లోపల మనిషో, పిశాచమో, రాక్షసుడో లేక వాటి మిశ్రమమో గల మరో ఆకారం వుంటుంది. బుద్ధి అనేది మనిషికి మాత్రం లభించిన వరం. ఏ జంతువుకీ లేని ప్రత్యేక గుణం. కానీ మన మాటలవల్ల, చేతలవల్ల అవతలి మనిషిని మోసం చేయటానికే ఆ బుద్ధిని ఉపయోగించవలసి రావటం మన దురదృష్టం.

హ్యూమన్ రిలేషన్స్ ..... బ్లడీ హ్యూమన్ రిలేషన్స్.

* * *

ఆఫీసు నుంచి ఇంటిదగ్గర బస్సు దిగుతుంటేనే ఎదురయ్యాడు శ్రీనాథ్.

"ఎప్పుడొచ్చావు క్యాంపునించి" అడిగాను.

"ప్రొద్దుటే. నేను వచ్చేసరికి నువ్వు లేవు. త్వరగా వెళ్ళిపోయావని వీరభద్రయ్యగారు చెప్పారు. నీతో మాట్లాడాలి. అలా పార్కులో కూర్చుందాం పద" స్కూటర్ మీద తీసుకెళ్ళాడు శ్రీనాథ్. నాకేదో అర్థమయినట్లే అనిపిస్తోంది. కాని నేనేం మాట్లాడలేదు.

ఇద్దరం పార్కులో ఒకపక్క కూర్చున్నాం. శ్రీనాథ్ ఉపోద్ఘాతం లేకుండానే మొదలుపెట్టాడు.

"రాత్రి ట్రెయిన్‌లో ఒక ఫ్రెండ్ కనిపించాడు. మల్లికని సినిమాహాల్లో ఎవరో వ్యక్తితో చూశానంటున్నాడు. ఏమంటావు? అలాంటి తిరుగుళ్ళు మొదలు పెట్టిందంటావా?" అడిగాడు.

"అదేం అనుమానం శ్రీనాథ్. ఎవరో మగవాడితో కనిపిస్తే అది చెడు తిరుగుడుగా అనుకోవడమేమిటి? వాళ్ళ బంధువు లెవరయినా అయి వుండవచ్చుగా?"

"ఆ స్నేహితుడికి మా వాళ్ళందరూ తెలుసు. వాళ్ళన్నయ్య ఇంటి దగ్గరే వుంటాడు."

"ఎవరో తెలుసుకోకుండా అనుమానించడం తప్పు శ్రీ ..... బంధువు కాకపోతే పరిచయస్థుడై వుండవచ్చు. అనుకోకుండా ఎక్కడో కలిసి వుండవచ్చు."

"అనుకోకుండా గండిపేట దగ్గర కూడా కనిపించారంటావా?"

నేను మాట్లాడలేదు.

"ఆ స్నేహితుడికి తెలుసు. నేను మల్లికని ఎంతగా ప్రేమించి పెళ్ళి చేసుకున్నానో! ముందుగా అతడేం చెప్పలేదు. తర్వాత మళ్ళి ప్రవర్తన గురించి బాధగా చెప్పుకుంటే అప్పుడు చెప్పాడు."

"చూడు శ్రీనాథ్! అవన్నీ అనవసరమైన అనుమానాలు. ఈ రో ఒక మగా, ఒక ఆడా మధ్య స్నేహం సాధారణం. ఏదో సందర్భంలో ర రకంగా కలవడానికి అవకాశం లేదంటావా? నీ మనసులో ఏమైనా మల్లికనే డైరెక్ట్‌గా అడుగు. ముఖ్యంగా మన బాధలు అందరి ద్ ప్రస్తావించడం మంచిది కాదని నా ఉద్దేశ్యం" చివరిమాట మాత్రం సిన్సియర్‌గా చెప్పాను.

"నేనూ అలాగే అనుకున్నాను. కాని వాడలా చెప్పగానే ఏదో ఇప్పుడదే పని చేస్తాను. పద వెళదాం" శ్రీనాథ్ లేచాడు. అతడి ముఖ దిలీప్‌తోపాటు ఆనందం. అతడి మనసు వికలం చేయటానికి క్షణం పట్ట కాని అదంత అవసరంగా నాకు అనిపించలేదు. కొన్ని నిజాలు ఎంత అలస్యం తెలిస్తే అంత మంచిది. మరెవరి ద్వారానో కంటే అసలు వాళ్ళద్వా తెలుసుకోవడం మరీ మంచిది.

నేను లేస్తుండగా, వెన్నెముక క్రిందిభాగంలో నొప్పిగా అనిపించి కొద్ది రోజులుగా తరచూ ఈ నొప్పి వస్తోంది. కాసేపటికి సర్దుకుంటు నేను నడకకొన సాగించాను. ఈ సారి నొప్పి కాస్త ఎక్కువగానే వుంది.

ఆకాశంనిండా నల్లటి మబ్బులు, రాబోయే తుఫానుకి సంకేతం వున్నాయి.

6

నేను పర్మనెంట్ అయినట్లు ఆర్డర్సు అందుకున్నాను. అంత వర చేసిన టెంపరరీ సమయం కూడా కలుపుకుని జీతం ఎరియర్స్ ఇవ్వమ హెడ్డాఫీసు నుంచి మా ఆఫీసర్‌కి లెటర్ కూడా వచ్చింది. అది ఆశించి అదృష్టం.

ఆఫీసులో అందరూ వచ్చి కంగ్రాట్స్ చెప్పి వెళ్తున్నారు. ఒక్క వరథ మయ్యగారు మాత్రం "పర్మనెంట్ అయిపోయానని గొప్ప ఫీలవడం కాదు కష్టపడి పనిచెయ్యాలి. ఇన్నాళ్ళూ టెంపరరీ కాబట్టి ఆషామాషీగా గడిచిపోయింది. ఇప్పుడలాకాదు" అన్నాడు.

పై ఆఫీసరు స్వయంగా వచ్చి అభినందనలు చెప్పడమే కాకుండా హెడ్ అందరి ఎదుటా నా సిన్సియారిటీని పొగడడం ఆయన భరించలేకపోయాడు. ఆ రోజంతా చిర్రుబుర్రులాడుతూనే వున్నాడు.

పర్మనెంట్ అయినందుకు పెద్ద ఉద్విగ్నంగా ఏమీలేదు. రకరకాల ఉద్యోగాలు చెయ్యడానికి అలవాటుపడ్డవాడిని. నా బ్రతుకుతెరువుకి ఎక్కడో ఒకచోట చిన్న ఉద్యోగం తప్పక దొరుకుతుందన్న నమ్మకం నాకు వుంది. ఆర్థికంగా ఇక ఎలాంటి ఇబ్బందీ వుండదన్న సంతోషం తప్ప గొప్పగా ఫీలవడానికేమీ లేదు. ఇకపోతే సిన్సియర్‌గా ఉద్యోగం చేయటం అన్నది గొప్పకాదు. అది కర్తవ్యం.

"ప్రొద్దుటినుంచీ చూస్తున్నాను. ముసలాడికి ఎందుకంత జెలసీ?" అడిగాడు సురేష్.

అది జెలసీయా? ఒక అకౌంట్స్ ఆఫీసర్‌కి మామూలు ఉద్యోగిని చూసి అసూయపడాల్సిన అవసరం ఏముంది?

వరుల బజారులో నా విలువ పెరిగిందనా లేక అతి తెలివిపరులైన తన కూతుళ్ళతో సమాన స్థాయిలోకి వచ్చానన్న అసూయా అది?

ఎదుటివాడి కష్టాలు, బాధలు చూసి పైపైన సానుభూతి చూపిస్తూ లోలోపల తృప్తిపడే కొందరు వ్యక్తులు వుంటారు. ప్రపంచంలోని మంచి అంతా తమకే జరిగినా వాళ్ళలో తృప్తి వుండదు. పరంధామయ్యది అలాంటి మనస్తత్వం.

"పరంధామయ్యలాంటి వాళ్ళ గురించి ఎక్కువగా ఆలోచించడం కూడా అనవసరం. అదొక ట్రైం వేస్టు" అంటాడు సత్యం. తెలుసు. కానీ ఆలోచిస్తూనే వుంటాం. చర్చిస్తూనే వుంటాం. ట్రైం వేస్టు చేసుకుంటూనే వుంటాం.

చిత్రమేమిటంటే, అక్కడ పరంధామయ్య ఇంట్లోకూడా, వాళ్ళు మా గురించి ఇలాగే చర్చిస్తూ వుంటారు.

* * *

తలుపుమీద ఎవరో కొడుతున్న శబ్దానికి మెలకువ వచ్చింది. ట్రైం చూస్తే నాలుగవుతోంది. ఇంత ప్రొద్దుటే ఎవరొచ్చారు? వెళ్ళి తలుపు తీశాను. వచ్చింది శ్రీనాథ్.

శ్రీనాథ్ ముఖం ఎర్రగా కందిపోయి వుంది. కళ్ళు అగ్ని గోళాల్లా మండుతున్నాయి. మనిషి విపరీతమైన అలజడికి లోనయినట్లు సన్నగా వణుకుతున్నాడు.

"ఏం జరిగింది శ్రీనాథ్?" అని అడిగాను. నా ప్రశ్నలో ఆరాటంలేదు, నిర్లిప్తత తప్ప. అదృష్టవశాత్తూ శ్రీనాథ్ అది గమనించ లేదు.

"రాత్రి బాగా కొట్టాను. చితకబాదాను. అయినా నాకు కోపం తగ్గటం లేదు. తప్పు చేశానని అనిపించలేదు."

"మళ్ళీ ఏం జరిగింది? ఈ మధ్య మల్లికలో చాలా మార్పు వచ్చిం ఇంటిపట్టునే వుంటుందని చెప్పావుగా?"

"అవును. అదంతా నటన. నాకు అనుమానం రాకుండా వేషాలు వేసి ట్రైన్ లేటయిక్యాంపు నించి రాత్రి లేటుగా వచ్చాను. రెండు దాటింది. కళ్ళ తలుపు తెరిచిన దాని వేషం చూస్తే విషయం తెలిసిపోయింది. పల్చటి పై తలనిండా నలిగిపోయిన పూలు చూడగానే అర్థమయింది. లోపల వెతి ఎవరూలేరు. బెడ్‌రూమ్‌లో సిగరెట్ పీకలున్నాయి. అడిగితే వాళ్ళన్నయ్య వ వెళ్ళాడంది. వాడు తాగే బ్రాండేననుకో. కాని దాని ఆకారం చూస్తే వా తెలియదా? అది రాత్రి ఎవరితోనో గడిపిందన్న విషయం మాత్రం నిజ నాకు ప్రూఫ్ దొరకలేదు గాని, దొరికితే దాన్నీ, వాడినీ కూడా నరికిపారేయ్య అన్నాడు. అతన్ని చూస్తే జాలివేయలేదు. విసుగేసింది.

"నాకు ఇంట్లోకి వెళ్ళాలని లేదు. ఇక్కడే పడుకోనా?" అడిగాడు శ్రీనా

"దానికేముంది పడుకో."

శ్రీనాథ్ పడుకున్నాక సిగరెట్ వెలిగించి కూర్చున్నాను.

ఆ రోజు స్నేహితుడు చెప్పినప్పటినుంచీ శ్రీనాథ్‌లో అనుమా పెరుగుతూనే వుంది అన్నమాట. మల్లిక ఈ కొద్ది రోజులనుంచి ఒక్కసా అతడి మీద ప్రేమ ఒలకపోస్తోంది. అయినా అతడి అనుమానం తీరలే అందుకే కావాలని అర్ధరాత్రి దాటాక ఇంటికి వచ్చాడు.

అక్కడ జరిగిందేమిటో నాకు తెలుసు. చుట్టుపక్కల అందరూ రా పడింటికే పడుకుంటారు. అతగాడు పదకొండు దాటాక వచ్చాడు. మళ్ళీ రెం ఆట సినిమా వదిలే ట్రైంకి వెళ్ళిపోయాడు. అదృష్టవశాత్తూ శ్రీనాథ్ అత వెళ్ళిపోయాక వచ్చాడు. లేకపోతే అతడిలాంటి ఆవేశపరుడు ఆ సమయం ఏమయినా చేస్తాడు.

ఇక వాళ్ళ దాంపత్యం ఎలా గడుస్తుంది? ఆవిడ తన తప్పు ఒప్పుకో రెడ్‌హేండెడ్‌గా దొరకదు కాబట్టి ఆమెకు ధైర్యం. ఇతడిలో అనుమానం పోదు. ఇద్దరూ దెబ్బలాడుకుంటూ, ఒకరినొకరు నిందించుకుంటూ అలా కలిసే వుంటారు కాబో

ఏమిటీ మానవ సంబంధాలు? మూడుముళ్ళు వేయడమంటే జీవి కాలపు బంధం అని నమ్మిన మనుధర్మంలో, ఆ బంధం అంత బలంగా ఎందుకు నిలబడటంలేదు? సమాజానికో, ఇతర పరిస్థితులకో భయపడి, పిల్లలకోసం అడ్జస్ట్ అయి కలిసి వుండడం. పైకి చిరునవ్వులు పులుముకుని కనిపిస్తూ లోలోప

వికృతంగా, ద్వేషంతో నలిగిపోతున్న బంధాలివి! గదుల్లో దెబ్బలాడుకుంటూ, గుమ్మం దాటగానే ఆప్యాయతనీ, ఆత్మీయతనీ ఒలకపోస్తూ పది మందిలో అదొక గొప్పగా భావించే పటాటోపపు భేషజాలివి. 'ఈ బలవంతంగా కలిసి వుండటం' అనేది ఎందుకు జరుగుతుంది.

స్త్రీకి తన కాళ్ళమీద తాను నిలబడే ధైర్యం లేకపోవటం వల్లనా?

తన ఇష్టానుసారంగా బ్రతికే స్త్రీని "బరితెగించిందని ....." సమాజం ముద్ర వేస్తుందన్న భయంతోనా?

మరి అదే పని పురుషుడు చేస్తే ఏమంటుంది? (ఏమంటుందో నాకు కొన్ని రోజుల తరువాత ఎదురింటి మన్మధరావు ద్వారా తెలిసింది.) నాకెందుకో మళ్ళిక పట్ల కూడా కోపం రాలేదు. నా కెప్పుడయినా కోపం వస్తే, అది అవతలి మనుష్యుల "చేతగానితనం" పట్లే వస్తుంది.

శ్రీనాథ్ నిద్రలోనే ఏడుస్తున్నాడు. బహుశా భార్యను కొట్టినందుకు కలలో పశ్చాత్తాప పడుతున్నాడేమో!

* * *

"ఈ వారం చివర్లో వరసగా నాలుగు రోజులు సెలవులు వస్తున్నాయి. వెళ్ళి మీ అమ్మను చూసి, బావుంటే తీసుకురావచ్చుగదోయ్" అన్నాడు సత్యం.

నేను మాట్లాడలేదు. నా జవాబు వాళ్ళకు నచ్చదు. నా రీజనింగ్ వాళ్ళకు అర్థంకాదు.

"తప్పకుండా తీసుకువస్తాడు. ఉద్యోగం పర్మినెంటయింది. ఎరియర్స్ బాగా వచ్చాయి! ఇంకేమయ్యా. వయసు ముప్పై దాటుతోంది. ఇక పెళ్ళి చేసేసుకో" అన్నాడు పరంధామయ్య.

"మీకు తెలిసిన సంబంధంవుంటే చెప్పండి. అతడికింకెవరున్నారని, మనమే పెళ్ళి పెద్దలం" అన్నాడు సత్యం.

"దాన్దేముంది. అబ్బాయి వప్పుకోవాలేగాని అమ్మాయిలకేం కరువు? చెప్పవయ్యా ఎలాంటి అమ్మాయి కావాలి నీకు?"

"చెప్పేదేముంది. ఇంటి పనులన్నీ తెలిసినపిల్ల, అత్తగారికి సేవ చేయడానికి అభ్యంతరం లేని అమ్మాయి కావాలి. ఉద్యోగం చెయ్యాల్సిన అవసరం లేదులెండి" అన్నాడు సత్యం.

"ఆ విషయం నువ్వు చెప్పడమేమిటి? అబ్బాయికి ఉద్యోగం చేసుకునే అమ్మాయినే చేసుకోవాలనుందేమో. ఇద్దరూ సంపాదిస్తే అమ్మను చూడడానికి పనిమనిషిని పెట్టుకోవచ్చు."

"నా పెళ్ళి విషయం వదిలెయ్యండి. పెళ్ళి గురించి నాకే ఇ లేదు. మరేదైనా మాట్లాడండి" అన్నాను. సత్యం అర్థం చేసుకున్నాడు.

"నాలుగు రోజులు సెలవులు వస్తున్నాయి. ఒకరోజు అందరం వేసుకుంటే ఎలా వుంటుంది? సరదాగా కుటుంబాలతో వెళదాం" అన్నా

"గుడ్ ఐడియా. దగ్గర్లో మంచి పిక్నిక్ స్పాట్స్ ఏమున్నాయో సత్యం. తప్పకుండా వెళదాం" అన్నాడు సురేష్.

"నాకు వీలుకాదు. మా ఇంట్లో ఉగాది పండుగ ఘనంగా అన్నాడు పరంధామయ్య.

"అదేమిటి సార్. నాలుగు రోజుల్లో ఒక రోజు ముస్లింల పండగ, క్రిష్టియన్ల పండగ. ఆ రోజుల్లో వెళదాం."

"ఆయన మనతో ఎందుకొస్తారులే. రావుగారు కార్లో బెంగళూ ఊటీయో తీసుకెళతారు" అన్నాడు సత్యం.

"అబ్బే, అదేంలేదు. ఆయన తీసుకెళతానన్నా నేను వెళ్ళను. సరదాగా ఉన్నారు కదాని డబ్బున్న వాళ్ళ దగ్గర చొరవ తీసుకోవడం ఇష్టం వుండదు. అదే అమ్మాయికి చెప్పాను. ఆ భార్యాభర్తలిద్దర్నీ కలవమనం ప్రయత్నం చేయాలి అని. అమ్మాయీ అదే అంది. బలవంతంగా వాళ్ళ సెలవుల్లో తిరుపతి పంపుతోంది ....." అన్నాడు పరంధామయ్య.

"అబ్బ ఎంత గొప్పత్యాగం చేస్తోంది! ఏదో సినిమాలో హీరోయిన్ అన్నాడు సత్యం.

నేను మాత్రం సీట్లో కూర్చుని సీరియస్‌గా పని చేసుకుంటున్నా మధ్యాహ్నం నా సీటు దగ్గిరకొచ్చి- "ఇవ్వాళ నీతో లంచ్ చేస్తాను. క్యాంటీ పద" అన్నాడు పరంధామయ్య. ఏనాడూ లేని విషయం అది. నా సమాధా కోసం ఎదురుచూడకుండానే క్యాంటీన్ కేసి నడిచాడు. తనే ఆర్డర్ చేశాడు కూ

"అమ్మని చూడ్డానికి వెళ్తున్నా వేమోకదా. నేనూ వద్దామనుకుంటున్నా అన్నాడు ఉపోద్ఘాతంగా. నాకు సంగతి అర్థమయింది. కాని ఏం మాట్లాడలే

"నేనేదో మాటల సందర్భంలో మా ఇంట్లో నీ విషయం చెప్పాను. భార్య ఒకటే గొడవ. ఇన్నాళ్ళు ఇంత మంచి అబ్బాయి మీ ఆఫీసులోనే ఉన్న చెప్పలేదేమిటని. మా రెండో అమ్మాయిని చూశావుగా, బ్యాంక్‌లో ఉద్యోగం ఎంత గొప్ప సంబంధాలు వస్తున్నా "చిన్న ఉద్యోగస్తుడయినా మంచి అబ్బాయి చేసుకుంటాను" అంటోంది. నిన్ను చూసింది. నచ్చావుట. అందుకని అభ్యంతరం లేదు. వచ్చి మీ అమ్మతో కూడా మాట్లాడతాను".

"నాకు పెళ్ళిమీద కోరిక లేదండి. ఇప్పట్లో చేసుకోను" అన్నాను.

"అదేమిటయ్యా! ఎంతకాలం ఇలా క్యాంటీన్లలో, హోటళ్ళలో తింటూ బ్రతుకుతావు? వయసు తక్కువేం లేదు. పెళ్ళి చాలా అవసరం. ఇప్పుడు కాకపోతే తర్వాత ఒంటరితనంతో బాధపడతావు. ఇలా తొందరపాటు నిర్ణయాలు తీసుకోకు" అన్నాడు అనునయంగా.

"ఆలోచించి చేసుకున్న నిర్ణయమే నాది" అన్నాను క్లుప్తంగా.

"నా కూతురికి సంబంధాలు రాకకాదు. ఏదో తెలిసినవాడివి కదా అనడిగితే ఇంత బెట్టేమిటి? ఎంత గొప్ప సంబంధం తెచ్చుకుంటావో నేను చూస్తానుగా" విసురుగా అన్నాడు పరంధామయ్య.

"ఇందులో బెట్టు ఏమిటి సార్. నాకు పెళ్ళిమీద అంత ఇంట్రెస్టు లేదు. ఆ మాటే చెప్పాను. అదీగాక ఇంకో అసలు విషయం కూడా ఉంది."

ఆయన మొహం చిట్లించి "ఏమిటి?" అన్నాడు.

"కొంతకాలం నుంచీ వెన్నెముక క్రింద నొప్పిగా వుంది. డాక్టర్‌కి చూపించుకుంటే టెస్టులు చేయాలన్నారు. కిడ్నీలుగానీ పాడయితే ఆపరేషన్ చేసి వాటిని మార్చాలి. దానికి ఒక దాత కావాలి. రెండు లక్షలు డబ్బు కావాలి" అన్నాను.

ఆయన ముఖం వివర్ణమైంది. నాకేమో బాగా నవ్వొస్తోంది. ఇంత బాగా అబద్ధం చెప్పగలనని నాకు అంత వరకూ తెలీదు. కానీ ఆయన బారి నుంచి తప్పించుకోవాలంటే ఇది తప్పదు. ఆయన కొంచెంసేపు మౌనంగా వుండి అనుమానంగా "కిడ్నీలో రాళ్ళేమయినా వున్నాయేమో" అన్నాడు.

"అదే అయితే మంచిదే. కాకపోతే మాత్రం రిస్కు. నేను అంత ఖర్చు పెట్టుకుని నన్ను నేను బ్రతికించుకోలేను" అన్నాను. ఆయన వెళ్ళిపోయాక సత్యం నా దగ్గిరగా వచ్చాడు. "నీ కాయనమీద కోపం రాదా? నువ్వు నీ ఎమోషన్స్‌ని భలే కంట్రోలు చేసుకుంటావు" అన్నాడు.

"ఊహూ. కంట్రోల్ చేసుకోవడమేమిటి. నాకసలు అలాంటి ఫీలింగే రాదు. అంతే" అన్నాను. నా ఆరోగ్యం విషయంలో చెప్పిన అబద్ధం సత్యం వినకపోవటం మంచిదయింది. లేకపోతే అదో టాపిక్ అవును. ఈ లోపులో గుమ్మం దగ్గర అలికిడి వినిపించింది. "హలో, కంగ్రాట్స్" అంటూ వచ్చాడు చలపతి చేయిసాచి.

షేక్ హేండిస్తూ "ఊళ్ళో లేవా? కనిపించడం లేదు" అన్నాను.

"అవును. ఊరెళ్ళి పెళ్ళి సంబంధం సెటిల్ చేసుకొని వచ్చా ఉద్యోగం పర్మనెంట్ అయిన విషయం తెలిసింది. మళ్ళీ సెలవుల్లో అ వేమోనని కలవడానికి వచ్చాను" అన్నాడు చలపతి.

"వెళ్ళినా ఒక్కరోజుండి వచ్చేస్తాను. నువ్వు ఊళ్ళోనే వుంటావు

"ఏమో, ఇంక ప్రోగ్రాం వేసుకోలేదు. అన్నట్లు మా ఆఫీసులో వి విషయం తెలిసిందా?" అడిగాడు చలపతి.

"మీ ఆఫీసు విషయం నాకెలా తెలుస్తుంది?"

"అవునులే. మీ పరంధామయ్య గొప్పగా చెప్పుకోడానికి గోరంత కొండంతగా చెప్పుకుంటాడు. ఇప్పుడేం చెప్తాడు? ఇప్పుడిక నోరెత్తడు. రా భార్య ఆఫీసుకి వచ్చి వీళ్ళమ్మాయిని నలుగుర్లో శుభ్రంగా దులిపేసి వె అరావుగారు నోరెత్తలేదు. కారు, ఆస్తి అంతా ఆవిడ కట్నంగా తెచ్చిందేవ కార్లో మరోసారి కనిపిస్తే కాళ్ళు విరగ్గొడతాను" అని చెప్పిపోయింది. ఆ ముఖం చెల్లక రెండు నెలలు సెలవు పెట్టి వెళ్ళింది. ఆవిడన్న మాటలకు మొ అయితే ఆత్మహత్య చేసుకునే వారే."

నాకు కాస్త బాధగా అనిపించింది. ఆ అమ్మాయి ఇలా అల్లరి పె తుందని ఆనాడే అనుకున్నాను. మొత్తం వ్యవహారాన్ని విశ్లేషిస్తే .....

రావు అనే ఆయన సుశీల అనే స్త్రీని తన సుఖంకోసం కొంతకా వాడుకున్నాడు. సుశీల తండ్రిని కార్లో త్రిప్పి, బహుమతులు ఇచ్చాడు. భార్య వచ్చి, తన భర్తని ఏమీ అనకుండా సుశీల్ని తిట్టింది. సమాజం ఆమె సపోర్ట్ చేసింది. సుశీలని చూసి ఎగతాళి చేసింది.

ఇక నుంచి చాలామంది సుశీల తమకో "ఛాన్సు" ఇస్తుందేమో అ ఆమెని వేటాడతారు. సుశీల జీవితమంతా నరకమే.

రావు గా .....రు బాగానే వుంటారు.

నాణేనికి ఒకవైపు సుశీల అయితే మరొకవైపు మల్లిక.

* * *

.....నేను ఇంట్లో అడుగు పెడుతుంటే పైన పెద్దగా గొడవ వినిపిస్తోం

వరండాలో వీరభద్రయ్యగారు కనిపించారు. పక్కన హరి, పిల్లలు భయంగా పైకి చూస్తున్నారు.

"పోలీసులు వచ్చారయ్యా. ఏమిటో గొడవ తెలియడం లేదు" అన్నా వీరభద్రయ్య.

'పోలీసులా? శ్రీనాథ్ ఆవేశంలో ఏ పిచ్చిపనో చెయ్యలేదు కదా,' అనుకుంటూ నాలుగు మెట్లెక్కేసరికి ఒక వ్యక్తిపైనుంచి దూకుడుగా దిగివచ్చి బయటకు వెళ్ళిపోయాడు. మల్లిక అన్నయ్య అనుకుంటాను. పోలికలు కనపడుతున్నాయి. అతడు వెళ్ళిన అయిదు నిమిషాల తర్వాత పోలీసు ఇన్‌స్పెక్టర్, మరో కానిస్టేబుల్ కిందకు వచ్చి అందరి మొహాలు చూస్తూ వెళ్ళారు. పైకి వెళ్ళాను. శ్రీనాథ్ ఒక్కడే వున్నాడు. సోఫాలో కూర్చుని సిగరెట్ కాలుస్తున్నాడు.

నన్ను చూసి "రా, నేనే క్రిందికి వద్దామనుకుంటున్నా....." అన్నాడు.

అతడి ఎదురుగా కూర్చున్నాను.

"మొన్న మల్లిక బట్టలు సర్దుకుని ఇంట్లోంచి వెళ్ళిపోయింది. నేను వద్దనికూడా అనలేదు. నిన్న కావాలనే వాళ్ళన్నయ్య వాళ్ళింటికి వెళ్ళాను. అక్కడే వుంది. ఇద్దరూ కలిసి నామీద ఎగిరారు. వాళ్ళ చెల్లెలిని కొట్టినందుకు పోలీసు రిపోర్టు యిస్తానన్నాడు. ఈ రోజుల్లో భార్యని కొట్టిహింసించే మగవాడికి శిక్ష వేసే రూల్సు చాలా వున్నాయన్నాడు. నీ చెల్లి చేసిన పనేమిటని నిలదీశాను. "నీవన్నీ పట్టి అనుమానాలు. ఏమైనా ప్రూవ్ చెయ్యగలవా?" అని మల్లిక కూడా అరిచింది. నేను సమాధానం చెప్పకుండా నా ఫ్రెండు డి.యస్.పి. దగ్గిరకు వెళ్ళి చెప్పాను. "వాళ్ళు కంప్లెయింట్ యిస్తే నా పేరు చెప్పు. నేను వచ్చి మాట్లాడతానని చెప్పు" అన్నాడు. నిజంగానే ఇవ్వాళ పోలీసులని తీసుకొచ్చాడు వాడు. నేను డి.యస్.పి. విషయం చెప్పగానే కాస్త తగ్గారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చి కలవమని చెప్పి వెళ్ళాడు ఇన్‌స్పెక్టర్. నేను మా ఫ్రెండుని తీసుకుని వస్తానని చెప్పాను. అవసరం అయితే నా తరపున సాక్ష్యం చెప్తావా? నువ్వు తప్ప నాకే స్నేహితులూ లేరు" అన్నాడు శ్రీనాథ్.

"అలాగే" అని అతనితో కొంచెంసేపు మాట్లాడి క్రిందికి వచ్చాను. వీర భద్రయ్యగారికి ఏమీ ఫరవాలేదని చెప్పి నా గదిలోకి వెళ్ళాను. శ్రీనాథ్ లాయర్ దగ్గిరకు వెళ్ళాడు.

నా మనసు వికలంగా వుంది. శ్రీనాథ్ చాలా మంచివాడు. తన బెడ్‌రూమ్‌ని ఇంకొక ప్రియుడి కోసం వాడుకుంటే ఎవరికయినా కోపంరాకే చేస్తుంది? ఆమె ప్రవర్తనవల్లే అంత ఆవేశం పెంచుకున్నాడు. ఇప్పుడు నేరస్థుడిగా తప్పు చేయకుండానే నిలబడవలసి వచ్చింది. నాకు మల్లిక అన్నయ్య అంటే అసహ్యం వేసింది. తప్పు చేస్తున్న చెల్లెల్ని సపోర్ట్ చేయడం .....

..... లేచి సరాసరి పోలీస్‌స్టేషన్‌కి వెళ్ళాను. అదృష్టవశాత్తూ ఇన్‌స్పెక్టర్ స్టేషన్‌లోనే వున్నాడు. శ్రీనాథ్ కేసు విషయం అని చె కూర్చోమన్నాడు.

"శ్రీనాథ్ భార్యని చాలా ప్రేమించేవాడు. ఆమె ప్రవర్తన సరి ఎప్పుడూ క్లబ్బులకి తిరుగుతుంటుంది. పేకాట ఆడుతుంది. ఆ విష అతడు కేకలేశాడు. కొట్టాడుకూడా. అంతేకాదు - ఆమెకు మరో వ్యక్తితో సం సంబంధం వుంది. నేను వాళ్ళిద్దర్నీ సినిమాహాల్లో చూశాను. తర్వాత వూళ్ళోలేనప్పుడు రాత్రిళ్ళు ఇంటికి రావడమూ చూశాను. అతడి కారు కూడా నా దగ్గరుంది. ఆ అనుమానంతోటే అతడు భార్యని కొట్టడం జరి అన్నాను. స్టేట్‌మెంట్ సంతకం కూడా చేసి యిచ్చాను.

"అవసరం అయినప్పుడు మీరు స్టేషన్‌కో, కోర్టుకో రావలసి వ చెప్పాడు ఇన్‌స్పెక్టర్.

"అలాగే" అని చెప్పి ఇంటికి వచ్చేసరికి శ్రీనాథ్ వీరభద్రయ్యతో మాట్లాడుతూ కనిపించాడు.

నన్ను చూసి "విన్నారా! వాడు రాత్రిళ్ళు రావడం వీరభద్రయ్య చూశారట" అన్నాడు ఎగ్జయిటింగ్‌గా.

"నేనే కాదు, అతను కూడా చూడడం నేను చూశాను" అన్నాడు

శ్రీనాథ్ మొహం వివర్ణమయింది. ఒక్కసారిగా అంత నీ తట్టుకోలేనట్టు నా వైపు చూసి "నిజమా? మరి నా కెందుకు చెప్పలేదీ విషయ అన్నాడు.

"నీ ఆవేశానికి భయపడి చెప్పలేదు. ఇప్పుడు వెళ్ళి పోలీస్‌కివ్వ రిపోర్టు ఇచ్చి వచ్చాను. స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్నారు కూడా. ఇక ఫర్వాలే అన్నాను.

"నిజంగానా? థాంక్యూ థాంక్యూ వెరీమచ్. ఇప్పుడుంటుంది వాళ్ళ ఇప్పుడే వెళ్ళి ఫోన్‌చేసి వస్తాను డి.యస్.పి.కి" సంతోషంగా వెళ్ళిపోయాడు శ్రీ

నేను గదిలోకి వెళ్ళి కూర్చున్నాను. నేను చేసిన పని తప్పో ఒ తెలియడంలేదు. మళ్లిక ఒక్కదానిదేనా తప్పు? అవతల ప్రియుడు కూ నేరస్థుడేగా? ఇద్దర్నీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టించి వుంటే ఇంకా బావుండేదే (అదెలా వుంటుందో నాకు కొన్ని రోజుల తరువాత ఎదురింటి మన్మథ ద్వారా తెలిసింది.) ఏది ఏమయినా, నావల్ల ఓ అడపిల్ల విషయం జర

పడింది. ఆమెను చూసి నలుగురూ నవ్వటం మొదలవుతుంది. అవన్నీ మల్లిక భరించగలదా?

కాని స్నేహితుడి కోసం నేను ఆ పని చేయడం తప్పా? అవసరంలో ప్రతిసారీ నన్ను ఆదుకొనే శ్రీనాథ్ ఆపదలో వుంటే, అదీ అతడు దోషిగా, నేరస్థుడిగా చిత్రీకరించబడుతుంటే అతడు అనవసరంగా భార్యని కొట్టలేదని సాక్ష్యం ఇవ్వటం.

..... నన్ను నేను సపోర్ట్ చేసుకుంటున్నానా?

నాకూ, మల్లిక అన్నయ్యకూ తేడా ఏముంది?

చెల్లి కాబట్టి అతడు ఆమెని సపోర్ట్ చేస్తున్నాడు.

స్నేహితుడు కాబట్టి నేను శ్రీనాథ్‌ని సపోర్ట్ చేస్తున్నాను.

ఈ గొడవల్లో మల్లిక ప్రియుడు అసలు కోర్టుకే రానవసరం లేకపోవటం విశేషం.

7

ఈరోజు బుధవారం. రేపటినుంచి వరుసగా నాలుగు రోజులు సెలవులు. అందుకే ఆఫీసులో ఎవరికీ పనిచేసే మూడ్‌లేదు. గుంపులుగా కూర్చుని సెలవుల్లో వాళ్ళ ప్రోగ్రాంల గురించి మాట్లాడుతున్నారు. పరంధామయ్యనే కాదు ఎవర్నీ కేర్ చేసే స్థితిలో లేరు.

ఉదయంనుంచీ ఒకటే తలనెప్పిగా వుంది. ఈ మధ్య నాకు తరచు తలనొప్పి వస్తోందా! ఆలోచిస్తుంటే నిజమేననిపిస్తోంది. అప్పుడప్పుడు ప్రొద్దుట లేచేసరికి తల బరువుగా అనిపిస్తోంది. కళ్ళజోడు పెట్టుకోవలసిన అవసరం కూడా వచ్చేసిందా!

ఒక మనిషి ముఖాన్ని చూడగానే అతడి అంతర్ముఖం గురించి అరగంట ఆలోచిస్తుంటే తలనెప్పి రాక ఛస్తుందా మరి! "ఆలోచనలు అంతర్లీనంగా మిగిలిపోతే ఆ మథనానికి తల బరువెక్కిపోతోంది. వాటిని బయటకు చెప్పాలి" అంటాడు సత్యం. అతడు అనుభవంలో నేర్చుకున్న విషయం కాబోలు. నాకేమో అది ఎలా బయట పెట్టుకోవాలో తెలియదు. కొందరు మాటల మనుషులు. కొందరు చేతల మనుషులు. కానీ నేను ఆ రెండింటికి చెందనివాడిని. నన్నలా తయారు చేసింది ఈ సమాజంలో నా అనుభవాలేగా!

"ఏమయ్యా! పని పూర్తయిందా?" అని నా మీద అరిచాడు
మయ్య. ఈయన వట్టి అరుపుల మనిషి. తన మాటకు ఎదురుచెప్ప
దొరికితే పండుగ అయినకి. అవతల వాళ్ళనేమీ అనలేక నా మెం
"అవుతోంది" సీరియస్‌గా అని తలదించుకున్నాను. "నేనప్పుడ
అయిపోయాన్రా వెధవా! ఏమీ చెయ్యను. ఏం చేస్తావ్!" అని వెళ్ళి
కూర్చుని కబుర్లు చెప్తే ఏం చేస్తాడీయన! నాకు తెలుసు. ఎదుటివాడు
వున్నంతకాలం తన అధికారాన్ని చలాయిస్తాడు. కాస్త రౌడీయిజం
అణగిపోతాడు.

"అందరూ కబుర్లు చెప్పుకుంటుంటే నువ్వూ, నేనూ ఎం
కష్టపడడం! పద మనమూ పోదాం" అంటాడు.

వాళ్ళమ్మాయిని నేను చేసుకోను అని చెప్పినప్పటినుండీ అతడిలో
ఎక్కువయింది. పాపం ఏం చేస్తాడు? ఒక కూతురు ఆఫీసులో అం
పాలై యింట్లో కూర్చుంది. ఈ విషయం అందరికీ తెలిసి నవ్వుల పా
కూతురికి పెళ్ళిచేసి, లక్షాధికార్లు కాదుకదా నాలాంటి మనిషిరాని వెధ
పెళ్ళికి వప్పుకోలేదు. ఆమె దిగులుతో పాపం రోజుకో గుడి కెళుతుంది.
ప్రదక్షిణలు, ఉపవాసాలు, నోములు అన్నీ చేస్తోంది. అయినా ఎక్కడా ప్రయో
కనిపించడంలేదు. ఈయన ఆ బాధంతా కోపంగా మార్చి నా
చూపిస్తుంటాడు.

పెళ్ళి కోసం ఎందుకింత ఆరాటపడతారు! ఇప్పుడు సుఖంగా
తర్వాత సుఖపడిపోతామని ఆశా! లేక కేవలం శారీరకమైన సుఖం కో
లేక పెళ్ళంటే ఒక థ్రిల్లా! కావచ్చు. పెళ్ళయ్యే వరకూ స్త్రీ, అయిన
పురుషుడు-భవిష్యత్తు గురించి ఆలోచిస్తారట.వయసునిబట్టి మనిషికి ఒక్
కావాలనిపిస్తుంది. చిన్నతనంలో హీరోగా అద్భుతాలు చెయ్యాలనీ, టీ
ప్రేమలో పడాలనీ, కాస్త వయసు రాగానే పెళ్ళి గురించి ఆలోచనలు-
అయిపోయాక ఎందుకు చేసుకున్నారో తెలియక సతమతమవడం, తను
తిట్టుకోవడం, కానీ అప్పటికే పిల్లలు పుట్టటంతో అడ్జస్టయిపోవటం, మ
కొత్త అనుభవాల కోసం ప్రయత్నాలు ప్రారంభించడం- ఎందుకు! ఎందు
మనిషి తనకు కావలసిందేమిటో తెలుసుకుని, ఆలోచించి, దాన్ని పొం
ప్రయత్నం చేసి, అది పొందలేనప్పుడు ఒంటరిగా మిగిలిపోతే తప్పేమి

జీవితాన్ని మధురమైన భావనగా, ఒక చక్కటి అనుభవంగా మల్చుకొని బ్రతికే అవకాశం లేదా! అలాంటి జీవితం కావాలనుకున్న వాళ్ళు మొదటినుండీ దానికోసం ఎందుకు ప్రయత్నించరు! కులాలు, డబ్బు, జాతకాలు అంటూ అనవసరపు విషయాలకు ప్రాధాన్యం యిచ్చేకంటే మనిషి అభిరుచులకి విలువ యిచ్చి చేసుకుంటే యిన్ని పెళ్ళిళ్ళు ఫెయిల్యూర్ కావేమో!

జీవితాన్ని వంటరిగా, ఏ బాదరబందీ లేకుండా గడిపేవాళ్ళు అందరి దృష్టిలో సాంఘిక తిరుగుబాటుదార్లు. సమాజం యిష్టపడే విధంగా నువ్వు జీవితాన్ని నాశనం చేసుకో. సమస్యల వలయంలో చుట్టుకుపో. వాళ్ళు సంతోషిస్తారు. సానుభూతి చూపిస్తారు.

ఆలోచనల వల్లనేమో తలనెప్పి ఎక్కువయింది.

"ఏంటయ్యా ఎప్పుడు చూసినా ఏదో ఆలోచిస్తుంటావు? పిల్చినా పలకవు. పని పూర్తిచేసేవరకూ కదలడానికి వీల్లేదు. మళ్ళీ నాలుగు రోజులు సెలవులు కూడా. ఉద్యోగం పర్మనెంట్ అయిందని సంతోషిస్తే చాలదు. అది నిలబెట్టుకునే ప్రయత్నం చెయ్యాలి" అన్నాడు పరంధామయ్య.

"అవునవును. కొంచెం సీనియారిటీ వచ్చిందంటే పని చెయ్యక పోయినా పర్వాలేదు. నీ జీతం నీ కొస్తుంది. ఒక ప్రమోషన్ వచ్చిందా? ఇక పనేలేదు. నీ టేబుల్ సొరుగులో ఎంత దాచి పెట్టుకున్నావో అడిగే వాళ్ళుండరు" అన్నాడు సత్యం.

వీళ్ళు కాసేపు మాట్లాడకుండా వుంటే బావుండును. ఆయన అరుపులకి తలనెప్పి ఎక్కువవుతోంది.

"సార్" కొత్త స్వరం వినిపించి తలెత్తి చూశాను. నా పేరు అడుగుతున్నాడు. వెంటనే అర్థంకాలేదు. వచ్చింది పోస్ట్‌మెన్. నాకు తెలియకుండానే లేచి నిలబడ్డాను.

"టెలిగ్రాం సార్! సంతకం పెట్టండి" అంటూ కాగితం అందించాడు. అప్పటికే ఒక్కొక్కరు నా దగ్గరకు వస్తున్నారు. సంతకం చేసిచ్చి టెలిగ్రాం విప్పాను.

"మదర్ ఎక్స్‌పైర్డ్. స్టార్ట్ ఇమ్మీడియట్లీ - కృపా" అని వుంది.

కొద్ది క్షణాలపాటు నాకేమీ తెలియలేదు. అమ్మ పోవడమేమిటి? ఎందుకు? ఎలా? వారం రోజులనాడు క్షేమంగా వుందని ఉత్తరం వచ్చిందే! అంతలోనే ఈ వార్త ఏమిటి?

ప్రాణం పోవడానికి అరక్షణం చాలు అన్న నిజం అరనిమిషం ఆలస్యంగా తట్టింది. సత్యం వచ్చి టెలిగ్రాం తీసుకొని పైకి చదివాడు.

"అరె సారీ!" భుజమ్మీద చెయ్యివేసి అనునయంగా అన్నాడు. స్టాఫ్ అంతా దగ్గరగా వచ్చారు. అనునయంగా ఏదో చెప్తున్నారు. వినిపించడం లేదు. తల బ్రద్దలవుతుందేమోనన్నంతగా నరంకొట్టుకు

"ఏ వూరు?" ఎవరో అడుగుతున్నారు. మరెవరో సమా చెపుతున్నారు.

"ఇప్పుడు ట్రెయిన్ ఏమయినా వుందా?"

"ట్రెయిన్ కంటే బస్ బెటర్. వెంటనే బయలుదేరితే చీకటి పడక చేరుకోవచ్చు."

చీకటి పడకముందే అంటే వెంటనే దహనక్రియలు చేయించవ ఆలోచన అప్పటికే వాళ్ళలో వచ్చేసిందన్నమాట. నా గురించి అందరూ నిర్ణ తీసుకుంటున్నారు. గబగబా ఫైల్స్ సర్దడం మొదలుపెట్టాను.

"నువ్వు బయలుదేరు! నేను చూసుకుంటాలే" అన్నాడు సురేష్ నా తీసేస్తూ.

"ప్రొద్దుటినుంచీ చెప్తున్నాను. నా స్టేటిమెంట్స్ అలాగే పడున్నాయి' అ పరంధామయ్య చిరాగ్గా. అందరూ షాక్ తగిలినట్టు అతడిని చూశా తర్వాత ఆ చూపులు కోపంగా, అసహ్యంగా మారడానికి నిమిషం కూడా పట్ట ఏమీ అనిపించనిది బహుశా నా కొక్కడికేనేమో.

"బస్టాండుదాకా వస్తాను" సత్యం ముందుకొచ్చాడు.

"అవసరం లేదులే! నాకు చిన్న చిన్న పనులున్నాయి. చేసుకుని వెళ చెప్పి బయటపడ్డాను. ఇంటికెళ్ళి రెండు జతల బట్టలు బ్యాగ్‌లో పెట్టు బయటకు వచ్చాను. శ్రీనాథ్ వూరులో లేడు. వీరభద్రయ్యగారికి చెప్పక తప్ప

"అయ్యో! పోయిందా నాయనా! ఎంత పని జరిగింది? ఆ రా నాకయినా వస్తే బాగుండేది. ఎవరికీ శ్రమలేని బ్రతుకు. నేను పోతే ఈ యి అందరూ సంతోషించేవాళ్ళే" అన్నాడు దీర్ఘంతీస్తూ. ఎదుటి మనిషికి సంతా చూపించడంలోనూ తన బాధను వ్యక్తం చేసుకోవాలా?

సమాధానం చెప్పకుండా శ్రీనాథ్‌కి చెప్పమని చెప్పి సరాసరి నా హోటల్‌కి చేరుకున్నాను. సెలవులే కదా అని చలపతి ఏదో ప్రోగ్రాం వేశా చెప్పి వెళ్ళకపోతే కంగారుపడతాడు.

"వెళ్ళిరా, డబ్బేమయినా కావాలా?" అని అడిగాడు నాయర్.

"అవసరం లేదు కానీ ఒక కప్పు వేడి టీ కావాలి. తలనెప్పిగా వుంది" అన్నాను. నాయర్ ఓ క్షణం ఆశ్చర్యంగా చూసి వెంటనే టీ తెప్పించాడు. ఆ బ్రైమ్‌లో టీ అడిగినందుకేమో.....

బస్టాండు చేరేసరికి ఒంటిగంట దాటింది. చాలా ఎండగా వుంది. వెంటనే బస్ దొరికిందిగాని కిటికీ ప్రక్క సీటు. ఎండంతా నా మొహం మీదే కాదుతోంది. బస్సులోపల కూడా ఉడికిపోతోంది. అలాగే వెనక్కు తలవాల్చి పడుకున్నాను. ఆశ్రమం చేరేసరికి ఏడున్నర.

"సారీ బాబూ! అంతా సడన్‌గా జరిగిపోయింది" దగ్గరగా వచ్చి నా భుజం మీద చెయ్యివేసి అనునయంగా అన్నాడు నాథం. ఆయనే కేర్ టేకర్.

"ఎలా జరిగిందండీ?"

"రాత్రి నిద్రలోనే పోయింది. ఉదయం లేవకపోయేసరికి అనుమానం వచ్చింది. మార్టిన్‌గారు చూసి అప్పటికే ప్రాణం పోయిందన్నారు. హార్ట్ ఎటాక్ అనుకుంటాను."

ఆశ్రమం వెనుక ఒక మూల స్టోర్‌రూం లాంటి గది వుంది. అందులో వుంచారు శవాన్ని. తలదగ్గర దీపం వెలుగుతోంది.

"ఇక్కడున్న వాళ్ళంతా వృద్ధులు! మృతదేహాన్ని ఎదురుగా చూస్తుంటే మానసికంగా వాళ్ళలో భయం పుట్టవచ్చు. అందుకే ఇక్కడ పెట్టించాను" అన్నాడు అపొలబిటిక్‌గా.

"అందులో తప్పేముంది? సహజమేగా?" అన్నాను. ఆయన నా మొహం వైపు ఆశ్చర్యంగా చూశాడు. బహుశా నేను వచ్చి దెబ్బలాడతానునుకున్నాడేమో.

అమ్మ నిద్రపోతున్నట్టే వుంది. రెండు నిమిషాలు దగ్గరగా నిలబడి వెనక్కి వచ్చేశాను.

"ఈ ఊళ్ళో బస్ దొరకదు. ఈ ఎండలకి ఎలాగుంటుందో మరి. ఉదయం త్వరగా దహన క్రియలు జరిపిస్తే మంచిది" అన్నారు.

"అలాగే! అంటీ రాలేదా?" అడిగాను.

"వచ్చారు. ఇందాకే ఇంటికి వెళ్ళింది. మళ్ళీ రావచ్చు."

"నేను వెళ్ళి కలుసుకుని వస్తాను....." చెప్పి అంటా యింటికి వెళ్ళాను.

"వచ్చావా? నీ గురించే అనుకుంటున్నాను. రా కూర్చో....." వరండాలో మంచం వాలుస్తూ అంది. అందరిలా కనిపించగానే పెద్దగా ఏడ్చి, సంతాపం ప్రకటించనందుకు సంతోషించాను. వచ్చి నా పక్కనే కూర్చుంది. నా చేతిమీద

ఆవిడ చేతిని వుంచిన తీరూ, ఆ స్పర్శలో ఆత్మీయతా ఆవిడ దుఃఖం సున్నితంగా నాకు తెలియచేస్తున్నాయి. అయినా నాకెందుకో కాస్త వుండి చెయ్యి తీసేశాను. మరీ చేతులమీద చేతులు వేసుకునీ ఓదార్చే నంత దుఃఖంలో నేను లేను.

"రాత్రి కూడా బాగా మాట్లాడింది. 'తేరుకుంటున్నావు. ఇ దగ్గరికి వెళ్ళొచ్చు' అన్నాను. 'వద్దులే నా కిక్కడ చాలా బాగుంది. ఉ యిటే వెళ్ళిపోతాను' అంది నవ్వుతూ. అలాగే చేసింది. అదృష్టమం ఎలాంటి బాధా లేకుండా సంతృప్తిగా వెళ్ళిపోయింది" అంది ఝర్ఝుల

ఏం మాట్లాడాలో తోచడం లేదు. వాళ్ళిద్దరూ మంచి స్నేహితు కొడుకులుగా మా ఇద్దరిమధ్యా లేని ఆత్మీయత వాళ్ళిద్దరిలో వుంది తెలుసు.

ఆవిడ కాస్త కోలుకున్నాక అడిగాను- "తలబ్రద్దలయిపోతోంది ఒక కప్పు టీ కావాలి."

"అయ్యో! మంచినీళ్ళు కావాలా అని కూడా అడగలేదు. ఉండు తెస్తాను." అంటూ లోపలికి వెళ్ళింది. అంటే వంటరిగా వుంటోంది బ్రతికిపోయాను. లేకపోతే మైల అని నన్నా యింటిలోకి రానిచ్చేవారు కా అంతలోనే వాళ్ళు క్రిస్టియన్స్ అని గుర్తొచ్చింది. మైల మతానికో, మనిషి కర్థం కాలేదు.

వేడి వేడి టీ త్రాగాక తల బరువు కాస్త తగ్గినట్లనిపించింది.

"ఇక్కడ టాక్సీలు దొరుకుతాయనుకుంటాను. అమ్మను విజయ తీసుకెళ్ళి ఎలక్ట్రికల్ క్రిమిటోరియంలో దహనం చేయిస్తాను."

"అంటే! శాస్త్ర ప్రకారం ఇక్కడ జరపమా?"

"లేదు. వాటిల్లో నాకు నమ్మకం లేదు. శవాన్ని దహనం చేయ ఎలా చేస్తే ఏం?" అన్నాను.

"సరే నీ ఇష్టం" అని, "అక్కడ మీ బంధువులు ఏమంటారో! గొ చెయ్యొచ్చు" అంది.

"వాళ్ళనుకోవడానికేముంది?"

"నిజమేలే! వాళ్ళకు ఆవిడమీద ప్రేమ లేదని ఎప్పుడో తెలుసు. ప్రార్థ కబురుచేస్తే ఒక్కరూ వచ్చి చూసిన పాపాన పోలేదు."

"మంచిదేగా....!" అన్నాను. టాక్సీ మాట్లాడటం కోసం లేచాను. ఆంటీ కూడా వస్తానంది. వెన్నెల బాగా వుంది. ఆంటీతో ఆ మైదానంలో నడుస్తుంటే చిన్నతనం గుర్తొచ్చింది. అమ్మతో అలాగే తిరిగేవాడిని.

"ఒకప్పుడు ఇదంతా అడవిలా వుండేది కదూ!" అడిగాను.

"అవును. అవన్నీ గుర్తున్నాయా?"

"లీలగా! ఒకటి రెండుసార్లే వచ్చాను."

"మా చిన్నతనం ఇక్కడే గడిచింది. ఈ అడవిలోనే తెగ తిరిగే వాళ్ళం. నేను భయపడేదాన్ని కానీ మీ అమ్మకు అసలు భయంలేదు. మా అందరిలో ఆమె ధైర్యస్థురాలు. చిటికెలో చెట్టెక్కి మాయమయ్యేది."

అమ్మ చిన్నతనం గురించి నేనెప్పుడూ వినలేదు. ఎందుకో ఆమె బాల్యం చాలా సాధారణంగా గడిచిపోయి వుంటుందని నాలో ఓ అభిప్రాయం బిగిసిపోయింది. ప్రతి మనిషికీ బాల్యం వుంటుందనీ అది మనిషికొక రకంగా, మర్చిపోలేని కొన్ని అనుభవాలతో, అభిరుచులతో వుంటుందని మర్చిపోయాను.

"ఈ ఊరులో అప్పట్లో ఆరో తరగతి దాకానే వుండేది. తర్వాత విజయవాడ వెళ్ళాల్సి వచ్చేది. మీ అమ్మకు చదువుకోవాలని ఎంత కోరికగా వున్నా ఆరోతరగతితోటే చదువు మాన్పించారు. మీ తాతగారికి యిష్టమే అయినా మిగతా బంధువులు ఒప్పుకోలేదు" ఆమె ఆగి తిరిగి చెప్పటం ప్రారంభించింది.

"మేమంతా సైకిళ్ళమీద వెళ్ళేవాళ్ళం. అడ్డదారిన వెళితే పదిమైళ్ళు కూడా లేదు. నీకు తెలుసా? మీ అమ్మ సైకిల్ చాలా బాగా తొక్కేది..... సాయంత్రం వేళల్లో ఇంట్లో చెప్పకుండా వచ్చేసేది. నా సైకిల్ తీసుకుని ఎదురుగుండా కనిపించే ఆ కొండ చుట్టూ ప్రదక్షిణాలు చేసేది. అప్పట్లో ఆమే మాకు లీడర్. అప్పటి ఆ గ్రూపులోవాళ్ళం ముగ్గురమే మిగిలాము. ఆనాటి కబుర్లు చెప్పుకుంటూంటే అమ్మ ముఖంలో ఎంత ఆనందం కనిపించేదనీ! కళ్ళముట నీళ్ళు తిరిగేవి" ఆంటీ చెప్పుకుపోతోంది.

బహుశా ఆ సంతోషమే ఆమెను స్వస్థురాలిగా చేసిందేమో. ఆమె ఉత్తరాల్లో నాకు కనిపించిన తృప్తి అదే అయ్యుంటుంది.

ఆ సిటీలో, ఐరుకు గదుల్లో, చాలీచాలని జీతంతో, సరయిన మందులు ఆహారం యివ్వలేక ఆమెను చంపేకంటే, ఇక్కడకు తీసుకు రావటం ఎంత మంచిదయింది! ఈ పల్లె వాతావరణం, గాలీ, చిన్ననాటి స్నేహితుల కబుర్లు ఆమెను ప్రశాంతంగా వెళ్ళేలా చేశాయి. ఈ విషయం ఎంత మంది ఒప్పు

కుంటారు? ఆ ఓపెన్ వరండాలో ఆస్తమా దగ్గుతో గిలగిల కొట్టు
భద్రయ్యగారు కూడా ఒప్పుకోకపోవచ్చు.

స్టాండులో రెండే టాక్సీలున్నాయి. ఒక డ్రైవర్‌తో బేరం
కున్నాము. ఉదయం ఎనిమిదింటికల్లా వస్తానన్నాడు. ఆంటీ, నేమా
వచ్చేసరికి నాధంగారు మా కోసమే ఎదురు చూస్తున్నారు.

"రాత్రి శవజాగరణకి ఏర్పాటు చేయిస్తున్నాను. ఆశ్రమంలో
కూర్చుంటామన్నారు. ఊళ్ళోంచి భజన బృందం వస్తామన్నారు....."

"అవన్నీ అవసరంలేదు. అయినా అంత ముసలివాళ్ళను
కూర్చోపెట్టడమెందుకు? వద్దు" అన్నాను.

"వాళ్ళు మీ అమ్మ స్నేహితులు వచ్చి కూర్చుంటామన్నారు. వద్దని
చెప్పలేకపోయాను. భజన చేస్తుంటే వాళ్ళకీ కాస్త బాగుంటుంది. అది రెండు
మంచిది కూడా" అన్నాడు.

శవం దగ్గర కూర్చుని భజన చెయ్యటం, దాన్ని వినటం బాగు
ఏమిటో నాకు అర్థంకాలేదు. సిల్లీగా అనిపించింది. కానీ వాదనలు అనవ
ఉదయం టాక్సీ వస్తుందని క్లుప్తంగా చెప్పాను. మనసులో ఏమనుకు
తెలియదుగానీ పైకి "మీ యిష్టం" అని ఊరుకున్నాడు.

"మార్టిన్ అన్నయ్య వచ్చాడా?" అడిగింది ఆంటీ.

"రాలేదండీ! రాత్రికి వస్తారేమో" అన్నాడాయన. మళ్ళీ తనలో
ఆలోచించుకున్నట్లుగా, "అన్నట్లు ఆయన నీతోపాటు విజయవాడ వస్తా
రేమో! మీ అమ్మకు మంచి స్నేహితుడు" అన్నాడు సందిగ్ధంగా.

"రానివ్వండి! ఆయనా అదే టాక్సీలో తిరిగివచ్చే ఏర్పాటు చేస్తా"
అన్నాను.

"అంటే .....మీ రటునుంచి అటు వెళ్ళిపోతారా?"

"ఇక్కడకు రావలసిన పనేముంది?"

"అవునులెండి! కర్మలూ, అవీ ఏమీ చేయడం లేదన్నారుగా"
వెళ్ళిపోయాడు. విన్న వాళ్ళందరికీ అసంతృప్తి కలుగుతుందని నాకు తెలు
బ్రతికున్నవాళ్ళను చివరిరోజుల్లో సుఖపెట్టినా పెట్టకపోయినా, పోయా
వాళ్ళపేరు చెప్పి యితరులను సంతృప్తి పరచాలి. అలాంటి ఆలోచ
అలవాటుపడ్డ వీళ్ళంతా నన్ను చెడ్డవాడిగా, పిసినారిగా భావించుకోవడం
ఆశ్చర్యంలేదు. నాధంగారు వెళ్ళిపోయాక ఆంటీ నడిగాను మార్టిన్ గారు
ఎవరని?

"నాకు అన్నయ్య అవుతాడు. అన్నయ్యగా కంటే స్నేహితుడిగా వుండేవాడు. చిన్నప్పటి నుంచీ మీ అమ్మా, అన్నయ్యా, నేనూ ఒక జట్టుగా వుండేవాళ్ళం. కలిసి తిరిగేవాళ్ళం. సైకిలు పోటీలు పెట్టుకునేవాళ్ళం. అన్నయ్య మిలటరీలో చేరి రిటైర్ అయ్యాడు. పిల్లలిద్దరూ స్టేట్స్‌లో వున్నారు. అన్నయ్య ఇక్కడికొచ్చి స్థిరపడ్డాడు. అన్నట్లు ఈ ఆశ్రమం వున్న యిల్లు అన్నయ్యదే."

"నేను వచ్చినప్పుడు చూడలేదే."

"అప్పుడు స్టేట్స్ వెళ్ళాడు. తర్వాత వచ్చాడు. మీ అమ్మ ఇక్కడ వుందని తెలిసి చాలా సంతోషించాడు. చివరిరోజుల్లో నాకంటే ఎక్కువగా ఆయనే చూసుకున్నాడు. దగ్గరుండి ఎక్సర్‌సైజులు చేయించేవాడు. వీల్ ఛెయిర్‌లో కూర్చోబెట్టి తిప్పేవాడు. నడవడం మొదలుపెట్టాక వాకింగ్‌కి తీసుకువెళ్ళేవాడు. మనందరికంటే మీ అమ్మ మరణం ఆయన్ని ఎక్కువ కృంగదీసింది. ఉదయం నుంచీ పంటరిగా తిరుగుతున్నాడు."

చివరి దశలో కూడా ఈ అటాచ్‌మెంట్సేమిటి? బాధపడిపోవటం, కృంగిపోవడం, ఏమిటిదంతా? 'సెంటిమెంట్‌కి మెచ్యూరిటీతో పనిలేదు' అనుకున్నాను.

"నాకు రాత్రి డ్యూటీ వుంది. వెళ్ళి ఉదయమే వస్తాను. ఇక్కడుండి చేసేదేముంది?" అంది ఆంటీ. సరేనన్నాను. నిజంగానే ఆమె చేసేదేముంది?

ఆమె వెళ్ళిపోయింది. వంటరిగా కూర్చున్నాను. ఉదయం నించీ ఏమీ తినకపోయినా ఆకలిగా లేదు. సిగరెట్ తీసి వెలిగించాను. రాత్రంతా కూర్చోవలేమో, టాక్సీకోసం వెళ్ళినప్పుడు సిగరెట్స్ కొనుక్కోవడం మంచిదే అయింది.

రామయ్య వచ్చాడు. "వాళ్ళంతా వస్తున్నారు. మీరూ లోపల కూర్చుంటారా వచ్చి" అని అడిగాడు. సరేనని వెంట వెళ్ళాను.

గదిలో అమ్మ అలాగే పడుకుంది. తల దగ్గర దీపంతోపాటు అగరవత్తులు వెలిగించి పెట్టారు. అదో రకం వాసన. నాకీ సువాసనలే పడవు. చిరాగ్గా వుంటుంది. అది కాకుండా ఇది ఇంకొక రకం వాసన. మరణానికి వాసన వుంటుందా?

రామయ్య గదిలో చాపలు పరిచాడు. గదిలో ట్యూబ్‌లైట్ వెలుగుతోంది. అది తీసేసి బెడ్‌లైటు లాంటిది వేస్తే బావుండేదనిపించింది. రామయ్యని అడిగితే పీలుకాదన్నాడు.

అరగంట తర్వాత వచ్చారు వాళ్ళంతా. అరవై ఏళ్ళనుంచి ఎ
వయసువాళ్ళు. ఒక రొక్కరుగా వచ్చి ఎదురుగా చాపలమీద కూ
అందరి కళ్ళు నా మీదే. సానుభూతి, బాధ, దుఃఖం మిళితమైన
ఒకరిద్దరు అమ్మ మరణం తమని ఎంత బాధపెట్టిందో చెప్పారు.
ఇంకా ఏం మాట్లాడాలో తోచక అమ్మ శవంవైపు చూస్తూ కూర్చుండి
కొందరి కళ్ళలో నీళ్ళు, ఒకావిడ పెద్దగా ఏడ్చేసింది. అమ్మ రూమ్‌లో

ఎందుకు వీళ్ళిలా అవస్థపడి కూర్చోవడం! వాళ్ళకు లభించే శక్తి
వెళ్ళి పడుకుంటే బాగుండేదనిపించింది. కానీ ఆ మాట అనలేక
వాళ్ళ మనసులో ఎలాంటి ఆలోచనలు మెదులుతున్నాయి? ఒ
పరిశీలించి చూశాను. ముఖ్యంగా అందరి కళ్ళలో కనిపించింది భయ
భయం.

ఈ రోజు ఈమె, రేపు మాలో ఎవరు? నిన్న మాతో కలిసి
చేసింది. మాలాగే పడుకుంది. ఉదయం లేవలేదు. మాకూ చావు అంత సు
వస్తుందా? నేను వస్తున్నానని చెప్పి సజీవంగా హింసించి, హింసించి
తీసుకువెళుతుందా? ఏ రూపంలో వచ్చి కాటేయబోతోంది?

వయసు ముదిరిపోయింది. చావు దగ్గరలో వుంది, తెలిసీ రా
ఎదురుచూస్తూ, 'ఎప్పుడొస్తుందో! ఎలా వస్తుందో కష్టపడాలో లేక
సుఖంగా వెళ్ళిపోవచ్చో' తెలియని సస్పెన్స్ వల్ల వచ్చిన భయం అది.

భజనవాళ్ళు వచ్చారు. రాత్రి రెండింటివరకూ రామభజన
వున్నారు. ఆపేస్తే బాగుండుననిపించింది. అసలే తలనెప్పి. ఇలా గదిలో బ
బడినట్లు కూర్చోవడం, పైన ఈ గోల ఒకటి. వాళ్ళు వెళ్ళిపోయాక
ప్రశాంతంగా అనిపించింది. గోడకానుకుని కళ్ళు మూసుకున్నాను. ఎంత
నిద్రపోయానో నాకే తెలియదు. కళ్ళు తెరిచి టైం చూస్తే మూడు కూడా కా
తలెత్తి చూశాను.

ఒక ముసలాయన. డెబ్భై సంవత్సరాలుంటాయి. నాకేసి సూ
చూస్తున్నాడు. బహుశా నేనలా పడుకోవడం కోపం తెప్పించిందేమో. మి
వాళ్ళు ఒక్కొక్కరు ఒక్కో స్థితిలో వున్నారు. నలుగురు అలాగే పడు
నిద్రపోయారు. ఒకావిడ గోడకానుకుని, నోరు తెరుచుకుని నిద్రపోతోంది. నో
నుంచి సన్నగా గురక వినిపిస్తోంది. నురోకావిడ నిద్రలోనే ఏడుస్తోంది.

ఆ ముసలాయనకేసి చూశాను. కళ్ళు మూసుకుని పడుకున్నాడు. నేను లేచినట్లు తెలియగానే నాకు డ్యూటీ అప్పచెప్పి ఆయన పడుకున్నట్లనిపించింది. ఇక్కడ ఎవరికి ఎవరు కాపలా కాస్తున్నట్లు?

అమ్మ శరీరం మంటల్లో కాలిపోయేవరకు ఆమె ఇంకా మా మధ్య వున్నట్లే జమకడతాం. నిద్రపోతున్న ఆమె శరీరానికి మా కాపలా. అమ్మ ముఖం చూశాను. ముడతలుపడి, కళ్ళు ముడతల్లో కలిసిపోయి, పళ్ళులేని నోరు కనిపించీ కనిపించకుండా వుంది. గదిలో కలియచూస్తే అందరు ముసలివాళ్ళు అదేరకంగా కనిపిస్తున్నారు. తెల్లబడ్డ తలలతో వాళ్ళ ముఖాలు స్పష్టతని కోల్పోయాయి. మంచి నిద్రవేళ, గురకలు ఎక్కువ అయ్యాయి. ఎక్కడున్నారో, ఎందుకొచ్చారో తెలియకుండా నిద్రపోతున్నారు. ఇప్పుడు చావు గురించి కలలు కంటున్నారా?

కాళ్ళు పట్టేశాయి. మెల్లిగా లేచి బయటికి ప చ్చాను. చల్లటిగాలి హాయిగా తగిలింది. కాళ్ళు విదిలించుకొని అడుగులు వేయడం మొదలు పెట్టాను. వెనక అలికిడి వినిపించింది. చూస్తే రామయ్య.

"ఇలాంటప్పుడు టైమ్ గడవడం కష్టంబాబూ!" సానుభూతిగా అన్నాడు.

అవునన్నట్లు తలూపాను. సిగరెట్ పెట్టి తీసి అతడివైపు కావాలా అన్నట్లు చూశాను. తలూపాడు. ఒకటి తీసి ఇచ్చి నేనొకటి వెలిగించాను. ఇద్దరం సిగరెట్లు కాల్చుతూ నడుస్తున్నాం.

"అంతా అనుకోకుండా జరిగిపోయిందండీ. మీ అమ్మగారు వచ్చినప్పుడు 'అందరికంటే ముందు నువ్వే పోతావ్' అనేవారు. తర్వాత కాస్త ఆరోగ్యం బాగుపడేసరికి 'మమ్మల్నే ముందు పంపేటట్లున్నావే' అని జోకులేసేవారు. అన్నిటికీ తవిడ నవ్వేసేవారు."

అయినవాళ్ళ చివరిరోజుల గురించి వినాలని చాలామందికి అనిపిస్తుందేమో. నేనూ అలాగే అనుకుని, విని తృప్తిపడతానని చెప్తున్నాడు రామయ్య.

"మార్టిన్‌గారి చలవేనండీ అంతా. భలే స్నేవచేశారు. చివరిరోజుల్లో మీ అమ్మగారు చాలా సంతోషంగా గడిపేవారండీ. ఆయన ఉదయం, సాయంత్రం వచ్చి బయటకు తీసుకెళ్ళేవారు. అందరూ ఆయన రాగానే 'మీ ఆయనొచ్చారు' అని ఎగతాళి చేసేవారు" అన్నాడు.

నా మనస్సు చివుక్కుమంది.

అరవై ఏళ్ళ వృద్ధురాలు, వృద్ధుడు ... ఆ జంట గురించి వరు
ఈ కథ నాకంత సంతోషంగా అనిపించలేదు. బహుశా ఆ కథలో ట్రీ
కావటం వల్లనేమో.

"బాబూ! కాఫీ చేసిమ్మంటారా?" అడిగాడు రామయ్య. విసు
వుందా మాట.

"చేస్తావా?" అడిగాను.

"నాకోసం ఎలాగూ చేసుకుంటానయ్యా. తెస్తానుండండి." అతడు
అక్కడే కనిపించిన తిన్నెమీద కూర్చున్నాను. ఆశ్రమ భవనం, పక్కనే పెద్
మరోపక్క మైదానం చాలా బావుంది.

రామయ్య కాఫీ తెచ్చాడు. ఆ వాతావరణంలో వేడిగా కాఫీ
చాలా బాగుంది. రామయ్య కప్పులు తీసుకు వెళ్ళిపోయాడు. ఉదయం
కోసం పని మొదలుపెట్టాడు.

నిజమే! పరిస్థితి ఎలాంటిదయినా అవన్నీ ఆగవు. మరో సి
వెలిగించాను. ఎన్నో రాత్రిళ్ళు ఇలా సిగరెట్స్ వెలిగిస్తూ గడిపాను. కా
రాత్రి ఎంతకీ తరగటంలేదు. త్వరగా తెల్లవారి, ఈ కార్యక్రమం త్వరగా
పోతే బాగుండుననిపిస్తోంది.

తమకు ప్రియమైనవాళ్ళు పోతే ఎంతసేపయినా ఆ శరీరాన్ని
వుంచుకోవాలని, ఆ రకంగా తృప్తిపడాలని అనుకుంటారట. నాకెందుకో అ
చడం లేదు? నాలో ఎలాంటి ఉద్వేగమూ లేదు. కారణం ఏమిటి? ఆ
ఎక్కువ రోజులు బ్రతకదని ముందుగానే తెలిసినందు వల్లనా? కానీ
ఆరోగ్యం కుదుటపడిందని విన్నప్పుడు ఆ ఆలోచన మారిందిగా!

అమ్మ చనిపోయిన మాట వాస్తవం. ఆమె ఇక తిరిగిరాదు. ఆ సత్
జీర్ణం చేసుకున్నాక నాలో ఎలాంటి ఉద్వేగం కలగడంలేదు. అది నిజం.

ఎవరో వస్తున్న అలికిడి. తలతిప్పి చూశాను. రామయ్య కాదు. ము
చెప్పకుండానే అయన్ని మార్టిన్‌గారుగా గుర్తించవచ్చు. ఆ మిలటరీ క
ముఖంలో గాంభీర్యం చెప్పకుండానే చెపుతున్నాయి. నా దగ్గరగా వచ్చి భుజ
చెయ్యివేసి చిన్నగా తట్టాడు. మాటలకంటే చిన్న చేతలే మనిషి అంతరం
తెలుపుతాయి. లేవబోయాను.

"కూర్చో, ఇప్పుడే వస్తాను" లోపలకు వెళ్ళాడు. కాసేపు చూసి నేనూ
తలుపు దగ్గరకు వెళ్ళాను.

అమ్మ తల దగ్గర నిలబడి మెల్లిగా జుట్టు నిమురుతున్నాడు. బహుశ దయంవేళ వచ్చి వాకింగ్‌కి వెళ్ళడానికి అలాగే లేపేవాడు కాబోలు. తలెత్తి నన్ను ాడు. మెల్లిగా వంగి అమ్మ నుదుటిమీద ముద్దు పెట్టుకుని బయటకు వచ్చాడు.

"పద. అలా నడుద్దాం" మిలటరీ అధారిటీ ఇంకా పోలేదు. ఆయన కే నడిచాను.

"నా పేరు మార్టిన్" అన్నాడు.

"విన్నాను. కృపా ఆంటీ చెప్పింది. అమ్మా, మీరూ చిన్ననాటి హితులని, అమ్మకు మీరు చాలా సేవ చేశారనీ"

"మీ అమ్మ నా గురించి ఎప్పుడూ వ్రాయలేదా?" అడిగాడు.

"లేదు. రాత్రే మీ గురించి నేను విన్నది."

"కావచ్చు. మీ అమ్మ నలభై సంవత్సరాల క్రితమే మూగదయింది. నికి కారణం నేనే" అన్నాడు. అర్థంకాలేదు. ఆయన వ్రక్కనే నడుస్తున్నాను. టవైపు దారితీశాడు.

ఆయన ఏదో చెప్పాలనుకుంటున్నాడని అర్థమయింది. ఏం చెప్తాడు? వరి రోజుల్లో అమ్మని నేను కష్టపెట్టాననీ, తను ఆదరించాడనీ చెప్తాడా?

"ఈ విషయాలు నీకు చెప్పాలో, వద్దో తెలియడంలేదు. నీకు చెప్పినందు ల్ల నాకు వచ్చే లాభంలేదు. చెప్పకపోతే వచ్చే నష్టమూ ఏమీలేదు. కాని నిషి తన జీవితంలో తెలుసుకోవలసిన సంగతులే సరిగ్గా తెలుసుకోలేక తున్నాడు. అది జాలిపడాల్సిన విషయం. చదవగలిగితే మనిషి జీవితం ంత గొప్ప పుస్తకం మరొకటిలేదు. నవరసాలు మేళవించి, దానికింత సస్పెన్స్ లిపిన పరిమళాల అనుభవం అది" ఆయన ఆగాడు. బోరుగా చూసాను. లా మేధావితనంగా మాట్లాడే వాళ్ళంటే నాకు చాలా విసుగు.

"అక్కడ కూర్చుందామా?" అడిగాడు తిన్నె చూపించి. తలూపాను. ఇద్దరం ళ్ళి కూర్చున్నాం. ఆయన సమయం వృధా చేయలేదు.

"మీ అమ్మ గురించి నీకు తెలిసింది చాలా తక్కువ అని నాకు తెలుసు. ఆమె రించి తెలుసుకునే అవకాశం, ఆలోచన కూడా నీకు కలిగి ఉండవు. అవునా?"

"అవును! రాత్రి ఆంటీ చెప్పేవరకూ అమ్మ సైకిల్ తొక్కగలదనీ, చాలా ర్యవంతురాలని కూడా నాకు తెలియదు" అన్నాను. ఇప్పుడీ ఫ్లాష్‌బాక్ దేనికో ర్థంకాలేదు.

"ప్రతి మనిషి జీవితంలో రహస్యాలుంటాయి. అది సహజం. బయటపడినప్పుడే వారి అసలు నైజం బయటపడేది. చిన్నప్పుడు నీ బాగా చదువుకోవాలనీ, ఉద్యోగం చేయాలనీ చాలా కోరిక వుండే తాతగారికి ఇష్టమే అయినా బంధువుల బలవంతంమీద చదువు మాన ఆమె ఎంత ధైర్యవంతురాలో అందులో సగం ధైర్యం నాకు వున్నా మరొక రకంగా వుండేవి....."

నేను సిగరెట్ వెలిగిస్తుంటే ఆయన కొనసాగించాడు. "మేమందరం జానీ అని పిలిచేవాళ్ళం."

నేను మాట్లాడలేదు.

"....చిన్నప్పటి నుంచి జానకిని చూస్తున్నా ఆమెను ఒక చూసింది నేను డిగ్రీ ఫైనల్‌లో వుండగా! నాకప్పుడు ఇరవై రెండేళ్ళ పదిహేను. జానకిని వాళ్ళ పెదనాన్నగారు, అన్నయ్యలు బయటకు రాన్వ కాదు. మా ఇంటికి రావడం కూడా వాళ్ళకనులు ఇష్టం వుండేది కాదు వాళ్ళమ్మగారి సహాయంతో సాయంత్రాలు మా ఇంటికి వచ్చేసేది. ఈ తోటల్లోకి వచ్చేవాళ్ళం. పెద్ద పెద్ద చెట్లు సునాయాసంగా ఎక్కేసేది. సైకో క్షణంలో మాయమయ్యేది. "నువ్వొట్టి మగరాయుడివి" అనేవాడిని. లంగా పెట్టేసి, జడ పైకి చుట్టేసి అలాగే కనిపించేది కూడా. అందుకే అంత క్లోజ్‌గా ఆమెలో స్త్రీత్వం నా కళ్ళబడలేదు." అంటూ ఆగాడు.

"....ఒక రోజు రాత్రి మా స్నేహితుడి యింట్లో వుండిపోయి చదువు తెల్లవారుజామునే యింటికి వస్తున్నాను. దారిలోనే జానకి వాళ్ళిల్లు. వాళ్ళ ముందు ఎవరో అమ్మాయి వంగొని ముగ్గు వేస్తోంది. గులాబీరంగు జాకెట్టు పైన నీలం ఓణీ, నల్లటి జడలో సగం వాడిన మల్లె చెండు కదులుతున్నట్లనిపించి ఏ చిత్రకారుడి అపూర్వ సృష్టో జీవం పోసుకుని కదులుతున్నట్లనిపించి అలాగే చూస్తూ నిలబడిపోయాను. అంత అందమైన ఆకృతిగల అమ్మాయి ముఖం చూడకుండా వెళ్ళకూడదనిపించింది. ఆమె ఎందుకో లేచి నిలబడి ఒక చేతిలో ముగ్గు బుట్ట పట్టుకుని, రెండో చేత్తో నుదుటి మీద ముంగురులు వెనక్కి తోసుకుంటూ నావైపు చూసి ఆగింది. ఆమె జానకి అని ఒక్కనిమిషం నమ్మలేక పోయాను. నా కళ్ళ ఎదుటే జానకి ఎంతో ఎదిగిపోయినట్లనిపించింది. ఆమె నా చూపుకి ఆశ్చర్యపడి, అంతలోనే సిగ్గుపడి లోపలికి పరుగెత్తింది. నేను కదల్లేదు. ఆమెను లంగాఓణీలో మరోసారి చూడాలన్న తపనతో అలాగే నిలబడ్డాను. తలుపు చాటునుంచి వంగి చూసి సిగ్గుగా నవ్వింది. ఆశ్చర్యం,

ళ్ళలో అలాగే ముద్రించుకుపోయింది. ఇంటికి వచ్చేశాను. ఆ రోజు నుంచే మను స్త్రీగా గమనించడం మొదలుపెట్టాను. అయితే ఆమె మాత్రం ఎప్పుడూ లాలా చెట్టుకొమ్మల్లోనే కనిపించేది."

మార్టిన్ చెప్పటం ఆపాడు.

నేను ఇంకో సిగరెట్ వెలిగించాను.

అతను వర్ణిస్తూన్న ముప్పైఏళ్ళ క్రితపు సంఘటన చాలా బాగుంది. ని అందులో హీరోయిన్ - నా తల్లి కావడమే బావోలేదు. నోరంతా చేదుగా యింది సిగరెట్ విసిరేశాను. నా తల్లి కూడా తలుపు చాటు నుంచి పరాయి రుషుడిని చూసి నవ్విందంటే ఎందుకో ఆ సత్యాన్ని జీర్ణించుకోలేకపోయాను.

మార్టిన్ తిరిగి చెప్పటం ప్రారంభించాడు. "ఈ రోజుల్లో ఆడవాళ్ళని చూస్తే కు బాధేస్తుంది. జుట్టు కత్తిరించి, బూజు డ్రస్ వేసి స్త్రీత్వాన్ని కోల్పోతున్నారు."

స్త్రీల మీద ఆయనకుండే అభిప్రాయంతో నాకేమీ సంబంధం లేదు. ట్టి మౌనంగా ఊరుకున్నాను. ఆయన తిరిగి ఫ్లాష్‌బాక్ చెప్పసాగారు. నీవాళ్ళంటే ముసలివాళ్ళకి ఫ్లాష్‌లు చెప్పటం కన్నా ఆనందం ఇంకేముంటుంది.

* * *

పరీక్షలయిపోయాయి. "ఇవాళ సైకిల్ పోటీలు పెట్టుకుందామా?" అడిగాను.

"మా జానకి నిన్ను ఓడించేస్తుంది" అంది కృపావతి.

"చూస్తాను. ఆ కొండను చుట్టి రావాలి" అన్నాను.

"అది దానికి రోజూ అలవాటే. నీకే దారి సరిగ్గా తెలియదు."

"చూద్దాం. తను గెలిస్తే మంచి బహుమతి యిస్తా" అన్నాను.

జానకి అభ్యంతరం చెప్పలేదు. పోటీ మొదలయింది. నిజంగానే తను ఎక్స్‌పర్ట్. చూస్తుండగానే నన్ను దాటిపోయింది. ఎంత స్పీడ్‌గా తొక్కినా తనకంటే ఇరవై గజాలు వెనకే వున్నాను. సడన్‌గా ఒక మలుపులో ఆమె కనిపించలేదు. నా కనులే ఆ ప్రాంతం అంటే భయం. నిర్మానుష్యంగా వుంటుంది. భయంగా వెతుకుతూ వెళ్ళాను. ఒక చోట సైకిల్ ఆపి వుంది. ఆమె ఒక రాయి మీద కూర్చుంది.

"ఏమయింది?" అడిగాను గాబరాగా.

"పంక్చరయింది" అంది ఏడుపు కంఠంతో.

"బాగా అయింది. నువ్వు ఓడిపోయినట్టే. పద నడుస్తూ పోదాం"

అన్నాను. ఇద్దరం సైకిళ్ళు పట్టుకుని నడుస్తున్నాం.
"పరీక్షలయిపోయాయిగా! ఇప్పుడేం చేస్తారు?" అని అ
"ఉద్యోగం చూసుకోవాలి."
"తర్వాత!"
"అదింకా ఆలోచించలేదు."
"ఉదయంపూట ఆడపిల్లలు ముగ్గులేస్తుంటే చూస్తూ
చాలా!" అంది.
"చాలదు. అలాగే చూస్తూ వుండిపోవాలనిపిస్తుంది. నీకా డ్రె
బాగుంది. ఇలా పరికిణీలు, గోచీలాగా పెట్టుకుంటే ఏమీ బా
రేపు ఆ డ్రెస్ వేసుకొస్తావా!" అడిగాను ధైర్యంగా.
"మంచి బహుమతి యిస్తానంటే వేసుకొస్తా" అంది కొం
"ఇప్పుడీ రేస్ ఓడిపోయావు. ఏం బహుమతి యిస్తావో అ
ముందు" అన్నాను.
"చెవిలో చెప్తాను."
"చెప్పు" ఆగాను. ఆమె నా దగ్గరగా వచ్చింది. ఆమె చెప్తా
వినడానికి మనసు పువ్వికొయ్యారుతోంది. ఆమె నా బుగ్గ మీద చు
ముద్దుపెట్టుకుని నేను తేరుకునేలోపలే, సైకిలెక్కి వేగంగా
పోయింది.
మర్నాడు ఆ డ్రెస్ వేసుకుని కళ్ళనిండా కాటుక, జడలో
వచ్చింది. ఆమె మనసు నాకు బాగా అర్థమయింది.
"పంక్చరయిందని అబద్ధం చెప్పావేం?" అడిగాను.
"పంక్చరయిందనగానే నా సైకిల్ ట్రైర్ వంకయినా చూడలేదు.
నా మీద నీ కంత నమ్మకం వుందన్నమాట. అదే నమ్మకం ఒక
ఒకరికి ఎప్పటికీ వుండనిద్దాం" అంది. ఆవేశంతో ఆమెని
పెట్టుకుని "అలాగే" అన్నాను. ఆ తరువాత కొన్ని రోజులు
చాలా స్నేహంగా వున్నాం. ఒకరోజు నా దగ్గరకు వచ్చింది. వాళ్ళ
పెళ్ళి సంబంధాలు చూస్తున్నారనీ, వాళ్ళ పెదనాన్నగారు ఏం చె
అదే జరుగుతుందనీ, తనకు భయంగా వుందనీ అంది.
నాకేం చెప్పాలో అర్థంకాలేదు. మా యిద్దరి మతాలు వేరు.
యింట్లో పెళ్ళి కావలసిన అమ్మాయిలు చాలా మందున్నారు. ఆరీ

నాకు వాళ్ళ వాళ్ళంటే చాలా భయం. ఊరంతా ఒకటి చేసే రకాలు. చెప్తే మా పెళ్ళి జరగనివ్వరు. అదే చెప్పాను.

"మనం ఎక్కడికైనా వెళ్ళిపోయి పెళ్ళి చేసుకుందాం. అప్పుడిక ఏమీ చెయ్యలేరు" అంది.

"అదంత సులభం కాదు" అన్నాను.

"నాలుగు రోజుల్లో ఏ సంగతీ చెప్పండి" అని వెళ్ళిపోయింది. నాకు ధైర్యం చాలలేదు. ఆ తర్వాత ఆమెకు కనిపించలేదు. తర్వాత వారంలో ఆమె పెళ్ళి సెటిలయిపోయిందని తెలిసింది. నా పిరికితనం పట్ల నేను సిగ్గుపడ్డాను. వెళ్ళి మిలటరీలో చేరిపోయాను. ఆమె జ్ఞాపకాలు మాత్రమే నాకు మిగిలాయి.

దాదాపు ముప్పై ఏళ్ళు గడిచాక..... మళ్ళీ ఇన్నాళ్ళకి మా కృపావతి .... వివరాలేమీ చెప్పకుండా- "నీ ఫ్రెండ్‌ని ఆశ్రమంలో చేర్చానన్నయ్యా" అన్నప్పుడు నాకు అర్థంకాలేదు.

.... జానకిని అన్నేళ్ళ తర్వాత చూసి సంతోషంతో ఏడ్చేశాను. ఆ కన్నీళ్ళలో నా పశ్చాత్తాపం కూడా కలసి వుందని చెప్పనక్కరలేదు. జరిగిపోయినదాని గురించి విచారించి లాభంలేదు కదా. కనీసం ఈ చివరి రోజుల్లో యిద్దరం కలిసివుండే అవకాశం దొరికినందుకు ఆనందించాం. ఈ వయసులో ఎవరో ఏదో అనుకుంటారని భయంలేదుగా! దాంపత్యం అంటే మెడలో మూడుముళ్ళు వేసి కలసి జీవించడం కాదు. అది ఒక మానసిక బంధం. ఒకరికోసం ఒకరు చేసే త్యాగం. ఒకరికొకరు సంతోష పెట్టుకోవడానికి ప్రయత్నించే అందమైన అనుభవం. జీవితంలో మేము కోల్పోయిన అనుభవాల గురించి మాట్లాడుకోలేదు. ఇద్దరం కలసి వుంటే జీవితాన్ని ఎలా అనుభవించే వాళ్ళమో అది తల్చుకుని మురిసిపోయే వాళ్ళం. ఆమె కదలలేని స్థితిలో వుందని బాధలేదు. నా శక్తితో ఆమెని నడిపించగలిగాను. ఆ చెట్లక్రింద, ఆ కొండమట్టా తిరుగుతూ, ఆ రోజుల్ని నెమరువేసుకుంటూ ఆరునెలలు కాపురం చేశాం. ఆ బంధాన్ని ఆనందించగలిగే ఆత్మలున్నాయి. నలభై సంవత్సరాలుగా అనుభవించ లేని ఆనందాన్ని ఆమె కదలలేని స్థితిలో వున్నా, ఈ ఆరునెలల్లో సంపూర్ణంగా అనుభవించగలిగాం."....

నేను తలత్రిప్పి ఆయనవంక చూశాను.

ప్రక్కింటి అమ్మాయికి సైగలు చేసి, తిరిగి సైగలు అందుకు
ధైర్యం లేక వూరుకుని, తరువాత ఆ అమ్మాయి పెళ్ళి అయిపోతోంటే
ఆ అనుబంధాన్ని అపూర్వమైన ప్రేమగా మార్చుకుని తరువాత్తరువాత
ఒక కథగా చెప్పుకునే యిరవై ఏళ్ళ కుర్రాడికీ, ఈ మనిషికీ
లేదనిపించింది.

తన చేతకానితనాన్ని కూడా సెంటిమెంటుగా చిత్రీకరించుకుని
పడుతున్నాడీయన. ఒక స్టేజీలో మనిషి, తను ఆత్మవంచన చేసుకుంటూ
విషయం కూడా మర్చిపోతాడేమో.

ఇద్దరం ఆశ్రమం దగ్గరికి వెళ్తూండగా అయన అన్నాడు. "
పదిరోజుల్లో చనిపోతాననగా మీ అమ్మ నాకో విషయం చెప్పింది."

"ఏమిటి?"

"పెళ్ళి నాటికి తను గర్భవతి."

ఆగాను. పిడికిళ్ళు బిగుసుకున్నాయి. చెయ్యి జేబులోకి వెళ్ళింది.

మార్టిన్ జేగురురంగు కళ్ళల్లో భయం. నేను జేబులోంచి
తీయటంతో తిరిగి మొహంలో వెలుగొచ్చింది.

"బాబూ" అన్నాడు సెంటిమెంటల్‌గా.

నేను నా కాలిచెప్పు కొసలకేసి చూస్తూ వూరుకున్నాను.

"నన్ను క్షమించు బాబూ!" అన్నాడు మళ్ళీ.

నాకు తండ్రి గుర్తొచ్చాడు. తండ్రి అంటే ఈయనకాదు. నా తల్లి
బహుశ అతడికీ తెలిసి వుంటుంది. లేదా అనుమానం వచ్చి వుంటుంది.
అందుకే జీవితాంతం నన్నో 'బాస్టర్డ్ చైల్డ్' లా చూశాడు.

నా తల్లీ, నా తండ్రీ నాకు ఆప్యాయత ఎందుకివ్వలేదో అర్థమైంది.

నా తల్లి తన పాపానికి గుర్తుగా జీవితాంతం నన్ను చూసి భయపడుతూ
వచ్చింది. నా 'చట్టబద్ధమైన' తండ్రి నా నుంచి పారిపోయి తాగుడులో స్థిరపడ్డాడు.
నా 'రహస్య' తండ్రి తన బలహీనతలని కూడా గొప్పగా ప్రేమించగల
అసమర్థుడు.

అన్ని విధాలా నష్టపోయింది మాత్రం నేను.

* * *

గదిలో అమ్మ తప్ప ఎవరూలేరు. మార్టిన్ అక్కడే కూర్చుని వున్నాడు.
నేను వెళ్ళి స్నానంచేసి బట్టలు మార్చుకొని వచ్చాను.

ఎనిమిదింటికి టాక్సీ వచ్చింది. అమ్మ మృతదేహాన్ని అందులో ఎక్కిస్తుంటే ఆశ్రమంలో వారంతా ఏడవటం మొదలుపెట్టారు. మార్టిన్ వాళ్ళని ఓదారుస్తున్నాడు. నా కిదంతా ఏదో రొటీన్‌లా అనిపిస్తోంది. త్వరగా వెళ్ళిపోవాలనుంది. టాక్సీ కదిలింది.

మార్టిన్ దగ్గరుండి అన్నీ జరిపించాడు. నేనేదీ పట్టనలేదు. నా తల్లి ఒక్కడు శారీరకంగా అతనికి సంతోషం ఇచ్చింది. నా తల్లి శరీరాన్ని దగ్గరుండి కాల్చించటం యిపుడు మానసికంగా సంతోషం యిస్తోంది.

ఇవ్వనీ.

జరుగుతున్న తతంగాన్నంతా ప్రేక్షకుడిలా చూస్తూ నిల్చున్నాను.

"గంట తర్వాత అస్థికలు తీసుకోవచ్చు" అన్నాడు అక్కడి అటెండరు. అవసరం లేదన్నాను. మార్టిన్ అడ్డుపడ్డాడు.

నాకు అర్థం కాక "ఏం చేసుకుంటాం ఆ అస్థికలు? వాటికోసం ఇంకో గంట వుండాలట" అన్నాను.

"నువ్వు వెళితే వెళ్ళు. మిగతావన్నీ నేను చూసుకుంటాను....." అన్నాడు మార్టిన్. నేను బయలుదేరబోతూంటే "కాశీ వెళ్ళి అస్థికలు గంగలో కలిపి వస్తాను" అన్నాడు స్వగతంగా.

నేనేమీ మాట్లాడకుండా బయటకు వచ్చేశాను. కోడిపీక కోయబోయే ముందు దైవప్రార్థన చేసే సాహెబు గుర్తొచ్చాడు నాకా క్షణం.

అధ్యాయం - 3

బస్ దిగి యిల్లు చేరేసరికి సాయంత్రం ఆరు దాటింది. తాళం ముందే వీరభద్రయ్యగారు పట్టుకున్నారు.

"అదేం నాయనా! అప్పుడే వచ్చేశావా! అన్నీ పూర్తయి పోయాయ అడిగాడు.

"ఆ" పొడిగా సమాధానం చెప్పి లోపల తలుపు వేసుకున్నాను. బడలికగా వుంది. పడుకుని హాయిగా నిద్రపోవాలనుంది. స్నానం చేసి బట్ట మార్చుకున్నాక కాస్త హాయిగా అనిపించింది. కడుపులో ఆకలి మండిపోతో నేను భోజనం చేసి రెండు రోజులు కావస్తోంది మరి.

నాయర్ హోటల్‌కి వెళ్ళక తప్పలేదు. లేచి బయలుదేరాను.

మళ్ళీ కండొలెన్సెస్. మళ్ళీ ప్రశ్నలు. ఈ ఫార్మాలిటీస్ ప్రతిచో వుండేవేనేమో. కానీ నాకు మాత్రమే ఇవి ఎందుకిలా చిరాకు పుట్టిస్తాయి?

తన వాళ్ళలో దగ్గరవాళ్ళు పోతే ఆ దుఃఖాన్ని పదిమంది పం పంచుకోవాలనుకుంటాడు మనిషి. వాళ్ళ అనునయ వాక్యాలనీ, సానుభూతి విని స్వాంతన పొందుతాడు. నాకు అలాంటి సానుభూతి అవసరంలేదు కాబ బహుశా ఇలా ఫీలవుతున్నానేమో. కలవకపోతే నేను ఫీలవుతానన్న ఆలోచన వచ్చి కలిసేవాళ్ళు కొందరు.

ఇంటికొచ్చాను.

"అయితే దినాలు ఇక్కడే చేస్తారా!" తలుపు చాటునుంచి అడుగుతోం హరి భార్య.

"ఉహు. అలాంటిదేమీ లేదు. నాకు నమ్మకంలేదు" అనేశాను.

"ఓహో" తర్వాత ఏం మాట్లాడాలో తోచలేదు కాబోలు, వెళ్తానని చెప్పి సైకి వెళ్ళిపోయాను.

వెంటనే నిద్ర పట్టేసింది.

కలలో అమ్మ కనిపించింది. మార్టిన్ సైకిల్ మీద కూర్చుని అమ్మ మామిడితోటల్లో తిరుగుతోంది. ఆమె ముఖంలో అంత అందాన్ని, ఆనందాన్ని నేనెన్నడూ చూడలేదు.

2

ఉదయం నిద్ర లేచేసరికి ఎనిమిది దాటింది. తలలో బరువంతా పోయి ఫ్రెష్‌గా అనిపించింది.

ఉదయం మరేం చేసుకోకపోయినా టీ చేసుకోవడం తప్పదు. వంటింట్లోకి ళ్ళి టీ చేసుకుని రెండు కప్పులు తాగాను. సిగరెట్ వెలిగించి ముందు గదిలో కీ ప్రక్కనే కుర్చీలో కూర్చున్నాను.

ఆలోచనలని డైవర్ట్ చేయడం కోసం కిటికీలోంచి దృష్టి సారించాను. ితాన్ని ఎగ్జయిటింగ్‌గా మలచుకోవాలంటే ఒక కిటికీ వుంటే చాలు' అంటాడు ీ టేబర్. ఈ కిటికీ దగ్గర కూర్చుని మనుషుల్ని చదువుతూ గడపడం నాకు ష్టం. అది మెయిన్‌రోడ్ కాకపోయినా బిజీరోడ్డు. నా అదృష్టం ఏమిటంటే ట్టమీద వెళ్ళేవాళ్ళ ముఖ కవళికల్ని వాళ్ళ దృష్టిలో పడకుండానే స్పష్టంగా డగలను. అలా చూస్తూ రోజంతా గడిపేయగలను. సాయంత్రం అయ్యేసరికి క మంచి పుస్తకం చదివినంత ఆనందం కలుగుతుంది. ముఖ్యంగా మనసు గోలేనప్పుడు, అది బాధని మరిపించే గొప్ప ఔషధం.

మా ఇంటికి కుడివైపున చివరగా ఒక సినిమా హాలుంది. దానికీ రోడ్డు ర్కెట్. ఈ ఏరియాలో అది మంచి హాలే కాకుండా, కొత్త సినిమాలు రిలీజ్‌చేసే లు. కాబట్టి సెలవు రోజుల్లో ఈ రోడ్డు చాలా బిజీగా వుంటుంది.

ఈ రోజు గుడ్‌ఫ్రైడే, రేపు ఉగాది కాబట్టి, కావలసిన షాపింగ్ పని చూసుకునే ళ్ళు కొందరు, సరదాగా సినిమాలకు, షికార్లకు వెళ్ళే వాళ్లు మరికొందరు.

ప్రతి ఒక పండగా ఒక ఫార్మాలిటీ. అది సభ్యంగా చేయాలనుకునే ళ్లు, ఏదో చేసి, చేశామని తృప్తిపడేవాళ్లు, ఎందుకు చేస్తున్నారో తెలీకుండా దేదో చేసి మేము చాలా గొప్పగా చేశామని గర్వపడేవాళ్లు- అందరూ ుదావుడిగానే వుంటారు. ఆడవాళ్ళకి రోజూకంటే ఎక్కువ శ్రమ. మగవాళ్ళకీ, ల్లలకీ రోజూకంటే మంచి రుచికరమైన భోజనం. తర్వాత ఆడ వాళ్ళకు లసటతో, వీళ్ళకు భుక్తాయాసంతో నిద్ర. పండుగ అయిపోతుంది. మధ్యతరగతి ాడికి అలసటతోపాటు కాస్త అప్పు మిగులుతుంది.

"అదే జీవితం. లేకపోతే ఈ రొటీన్ జీవితంలో వస ఏముంది!" అనుకుని ి పెట్టుకుంటారు. అలా ఆలోచించని వాళ్ళని దుర్మార్గులుగా చిత్రీకరించు ుంటారు. 'జీవితాన్ని రొటీన్ బారి నుంచి తప్పించటానికి పండుగే అవసరం ేదు. మంచి మంచి అనుభవాలు కావాలి' - అని నేనంటే వప్పుకోరు.

టైమ్ పది దాటింది. సినిమా మోర్నింగ్ షో రష్ మొదలు పదకొండు గంటల సినిమాకి క్యూలో నిలబడాలని కొందరు పరుగు. మొహాల్లో టికెట్ దొరుకుతుందో లేదోనని ఆరాటం. ఒక అడుగు ముం క్యూలో ముందుండవచ్చునని, నడక పోటీలు పెట్టుకున్నట్లు తొం నడుస్తున్నారు. కొందర్లో ఆయాసం. అందులో ఆడవాళ్ళు మరీ అయా తున్నారు.

"త్వరగా కదులు. లేడీస్ క్యూలో టిక్కెట్లు దొరకడం తథ్" అం గబగబా అడుగులు వేస్తూ, కాస్త వెనకబడ్డ భార్యని తొందర పెడుతూ ఆవిడ త్వరగా నడవాలని అనుకుంటున్నా ఆయాసం వల్ల వేగంగా నడ పోతోంది. ఇంతదూరం, ఇంత కష్టపడి వచ్చి టికెట్ దొరక్క వెనక్కు వెళ్ళే లేమోనన్న భయం ఆమె ముఖంలో కన్పిస్తోంది.

అడ్వాన్స్ బుకింగ్ చేయించుకున్న వాళ్ళూ, క్యూలో నిలబడ మనుష్యుల్ని పంపిన వాళ్ళూ తాపీగా నడుస్తున్నారు. వాళ్ళ ముఖాల్లో ఒక ర చిరునవ్వు కదలాడుతోంది. సంతోషంతో మైమరచిన నవ్వు కాదది. వి వాళ్ళకంటే ఆ సమయంలో ఒక మెట్టు పైనున్నామన్న గర్వంతో కూడిన న

ఎదురింట్లో ముసలాయన గుమ్మం దగ్గర నిలబడి వచ్చేపోయే వా చూస్తున్నాడు. ఆయన దృష్టి ఎప్పుడూ ఆడపిల్లల మీద వుండటం దాన్ గమనించాను. ఆయన పేరు మన్మధరావు. పేరుకి తగినట్లుగానే అవి వయసులోనూ తనింకా అందమైన బాలా కుమారుడినని అనుకుంటాడు. కొ కూడా అలాగే ప్రవర్తించాడనీ, అందుకే కొడుకు అదే ఇంట్లో ఆయన్ని వు వుండమని చెప్పాడని అందరూ అనుకుంటారు. ఈ యిల్లు ఈయన స్వం ఒక పోర్షన్‌లో కొడుకుంటాడు. మరో పోర్షన్‌లో ఈయన వంట వుంటాడు.వంట స్వయంగా చేసుకుంటాడు.

ఆయన భార్యని నేనైతే చూడలేదు గానీ 'మహాసాధ్వి ఆవిడ కా ఈయన్ని భరించింది' అని చెప్పుకుంటారు. అమ్మ వున్నప్పుడు యిం విషయాలు వింటుండేవాడిని.

ఇళ్ళల్లో విషయాలు ఎక్కువగా ఆడవాళ్ళ ద్వారానే బయ వస్తాయంటారు. నిజమేనా? ఏమో? ఈ మన్మధరావు, వీరభద్రయ్యగారు కా మధ్యాహ్నం వేళలో ఆడవాళ్ళ మధ్య కబుర్లాడటం నేను చూసాను. అమ్మ ఎప్పు బయటకు వెళ్ళేది కాదు. కానీ మన్మధరావు వచ్చి ఆవిడతో అప్పుడప్పు

పాట్లాడుతూనే వుండేవాడు. అంతెందుకు! ఎప్పుడూ క్షణం తీరిక లేనట్లుండే తల్లి, అమ్మ వున్నప్పుడు కబుర్లు చెప్పడానికి వచ్చి కూర్చోవడం కూడా గమనించాను. అంటే ముచ్చట్లు చెప్పుకోవాలనే ఆసక్తి -పని త్వరగా ముగించుకోనేలాచేసేదా?

మన్మధరావు గోడ దగ్గరే నిలబడి ఎవరో స్త్రీని పిలిచి మాట్లాడుతున్నాడు. ఆ యువతిని గుర్తుపట్టాను. పక్కనే వున్న ఖాళీ స్థలంలో చెట్టుక్రింద కూర్చుని నిదేనుకుంటున్న చెప్పులుకుట్టే అబ్బాయి భార్య. ఆమె చేతిలో సొట్టలుపడ్డ అల్యూమినియం చెంబుంది. మన్మధరావు యింటికి అటుప్రక్కన పోరింగు వుంది. అక్కడ నీళ్ళు పట్టి తెచ్చుకుంటూ ఆయన కంటపడింది.

"ఎంత సంపాదిస్తాడేం మీ ఆయన?" అడుగుతున్నాడామెను.

"ఎంతా పాతిక రూపాయలొస్తే గొప్ప" అంది.

"ఇద్దరే పిల్లలా! బావుంది. ఆపరేషన్ చేయించుకున్నారా? మీ ఆయన్ని యించుకోమను. నేను అలాగే చేయించుకున్నాను" ఉచిత సలహాలిస్తున్నాడు. తడబడిగే ప్రశ్నల అంతరార్థం ఆమెకు తెలిసుంటుందా?

అరవై ఏళ్ళు దాటిన మనిషికి అలాంటి ఆలోచనలు వస్తాయని ఆ మాయకురాలికి అర్థమవడం కష్టం.

"వస్తా బాబూ. మా ఆయన అరుస్తాడు" అంటూ వెళ్ళిపోయింది.

అంతలో దూరం నుంచి, "నేను చెప్తూనే వున్నాను. ఎంతకీ తెమలవు" అంటూ ఓ పురుష కంఠం వినిపించింది. కిటికీకి ఎదురుగా రాగానే గుర్తుపట్టాను. అరగంట క్రితం హడావిడి పడుతూ సినిమా హాలువైపు వెళ్ళిన జంట.

"ఎలా తెమిలేది? ఇంట్లో ఎంత పనుంటుంది? సాయం చేసేదేమీ లేదు, పైగా తిట్టడం. రేపు పండుగ. యిల్లు దులుపుకుని కడుక్కోవాలి. రానంటే వినరు. ఇంటిపనిలో వుండే కష్టం మీకు తెలియదు. నేను రానంటే ఎందుకు బలవంతం చేయడం!"

"నిన్ను తీసుకొస్తే టిక్కెట్లు దొరుకుతాయని."

"అవునులెండి, నాకు సినిమా చూపించాలని కాదు. ఇక ఎప్పటికీ మీతో సినిమాకి రాను. అంతే" కంఠంలో కోపం, బాధ, దుఃఖం అన్నీ మిళితమై పోయాయి.

"సరే! మాటంటే అదొకటి" విసుక్కున్నాడాయన.

మరో చిన్న గుంపు వచ్చారు. వచ్చినప్పుడంత హడావిడిగా వె
వెళుతున్నారు. త్వరగా యింటికెళ్ళి, త్వరగా మళ్ళీ వచ్చేస్తే మ్యాట్నీ కి
దొరుకుతాయని ఆరాటం.

"కొందరు యిండ్లకు వెళ్ళకుండా అప్పుడే క్యూలో నిలబడ్డార్రా" అ
న్నాడో అబ్బాయి.

"నిజమే! మనలో ఒకళ్ళం వుండిపోతే బావుండేదేమో?"

"అక్కరలేదు, త్వరగా వచ్చేస్తే తప్పకుండా దొరుకుతాయి."

కొత్త సినిమా మొదటిరోజు చూడలేకపోతే అంత బాధ ఎం
చూడకపోతే నష్టం ఏమిటి?

లోకో భిన్న రుచి అంటారు. మనిషి ఆలోచనలాగే ఆశలోనూ భిన్న
రుచులున్నాయి.

టికెట్ దొరక్క బాధపడినా, పట్టుదలగా అక్కడే థియేటర్‌లోనే ప
తర్వాత షోకోసం ఎదురుచూసేవాడిది గాఢమైన కోరిక. ఈ రోజు కాక
రేపయినా వచ్చి ట్రై చేయాలని వెళ్ళేవాడిది మధ్యమం. వెధవ సినిమాకి
యింత ఆరాటం దేనికి? రష్ తగ్గాక చూస్తే పోలా అనుకుంటూ నిశ్చింత
యింటికెళ్ళి భోంచేసి పడుకునేవాడిది మరో రకం.

అందుకే కోరికలని చంపుకోవడమే ఉత్తమమైన మార్గం అన్నా
బుద్ధభగవానుడు. సగటు మనిషికి అది అసంభవమైన విషయంగా అనిపిస్తుం

కొత్త సినిమా మొదటిరోజు మొదటి ఆట చూడాలనే కోరిక ఒకరి
తాజ్‌మహల్‌ని వెన్నెల్లో చూడాలనే కోరిక మరొకరిది. ఒకరికి స్విట్జర్లాండ్‌లో
ఆల్ప్స్ పర్వతాలను చూడాలనిపించవచ్చు. మరొకరికి అమెరికాలో డిస్నీలాం
చూడాలనే కోరిక పుట్టవచ్చు. ఎలిజబెత్ రాణిని చూడాలనే కోరిక ఒకరిని
ప్రాణాలకు తెగించి అర్ధరాత్రి బకింగ్‌హాం ప్యాలెస్‌లోకి చొరపడనిచ్చు.

కోరిక అనేది లేని మానవ సమాజాన్ని చూడాలన్న కోరిక బు
ధభగవానుడికి పుట్టలేదా? అదీ కోరికేగా!

రోడ్డు మీద జనసంచారం మొదలయింది. గుంపులు గుంపులుగా మ
వస్తున్నారు. ఈ సమయంలో ఇంతమంది ఎక్కడినుంచి? వాళ్ళ చేతుల్లో పుస్తకా
చూశాక అర్థమయింది. గుడ్‌ఫ్రైడే సందర్భంగా చర్చిలో మాస్‌పీయర్ అటెండ
వస్తున్నారు క్రిస్టియన్స్. శనివారం హిందువులు, శుక్రవారం మహ్మదీయు
ఆదివారం క్రిస్టియన్స్ ఒక్కోరోజు ఒక్కోమతం పట్ల కనికరం చూపి ఇటు

ఇస్తాడనుకుంటాను భగవంతుడు. రష్ ఎక్కువ అవుతుందని వేర్వేరు రోజులు పెట్టాలు చేసుకున్నట్టున్నాడు.

ఎట్టండి ఈస్టర్. పండుగ రోజు వాళ్ళలో ఉత్సాహం కనిపిస్తుంది.

ఈ రోజు క్రీస్తుని శిలువ వేసినరోజు. ఎందుకో ఆ విషయం తల్చుకు న్నప్పుడల్లా అదోరకమైన విరక్తి కలుగుతుంది. సమాజానికి, ముఖ్యంగా అధికారానికి వ్యతిరేకంగా నడిచే మనిషి ఎప్పుడూ అణచివేయబడుతుంటాడు. అతడిని గౌరవించేవాళ్ళూ, అభిమానించేవాళ్ళు, అనుసరించేవాళ్ళూ కూడా ఆ సమయంలో నిస్సహాయంగా చూస్తుండిపోతారు.

ఏనాటికైనా మంచితనానికే జయం అని ఎన్ని శాస్త్రాలు ఘోషిస్తున్నా ముందుగా జయం లభించేది అధికారం, బలం-వీటికే. ఈనాటికి "సర్వైవల్ ఆఫ్ ది ఫైటెస్ట్" అన్న నానుడి ఎక్కడ మారింది. కాకపోతే శారీరకబలంతోపాటు అధికార బలం విజయానికి తోడ్పడుతుంది.

రోడ్డుమీద మ్యాట్నీకి వెళ్ళే రష్ మళ్ళీ మొదలయింది. "ఎండ బాగా వుందికదా ఎక్కువమంది రారేమో, టిక్కెట్లు ఈజీగా దొరుకుతాయి" అనే ఉద్దేశ్యంతో కాబోలు చాలామందే వస్తున్నారు. అందులో ఎంతమంది టిక్కెట్స్ దొరక్క వెనక్కు వెళతారో!

ప్రొద్దున తిట్టుకుంటూ వెళ్ళిన భార్యాభర్తలు మళ్ళీ రావటం చూస్తే నవ్వొచ్చింది.

"త్వరగా తోలవయ్యా.టిక్కెట్లు దొరకవు" రిక్షా అబ్బాయిని అదిలిస్తున్నాడో పాసింజరు. అతడి పక్కనే భార్య వుంది. ఆవిడ చేతిలో ఏమిటో ముందుగా అర్థంకాలేదు. దగ్గరగా వచ్చినప్పుడు చూస్తే తెలిసింది. పసిపాప. ఇంత ఎండలో ఆ పసిపాపని తీసుకుని సినిమాకు రాకపోతేనేం అనుకున్నాను. ఆ ఉక్కలో, రష్‌లో ఆ బిడ్డ ఏడవడం, చుట్టుప్రక్కల కూర్చున్నవాళ్ళు విసుక్కోవడం, ఆవిడ బిడ్డనెత్తుకుని బయటకు వెళ్ళడం, ఒకపక్క సినిమా మిస్సవుతున్నానన్న బాధ, లోపల ఏమయిపోతుందోనన్న ఆరాటం, మరో ప్రక్క బిడ్డ ఏడుపుతో ఆ విసుగు కోపంగా మారడం....ఈ మొత్తం ప్రహసనంలో వాళ్ళకి కలిగే సంతోషం ఏమిటో వాళ్ళెవరికీ అర్థంకాదు.

సినిమా వదిలినట్లున్నారు. జనం బయటకు రావడం మొదలయింది. వాళ్ళపై దృష్టి సారించాను. కొందరిలో వెళ్ళినప్పుడున్న ఉత్సాహం లేదు. కొందరు ముఖాలు మాడ్చుకుని ఎండను తిట్టుకుంటూ వెళుతున్నారు. సినిమా నచ్చిన వాళ్ళలో ఉత్సాహం, ముఖంలో తృప్తి. వయసులో వున్న ఆడపిల్లలు కొందరు

బహుశా ఆ హీరోయిన్‌తో తమని అయిడెంటిఫై చేసుకుని మురుస్తూ వా
వాళ్ళ నడకలో మార్పు కనిపిస్తోంది. చూపుల్లో ఒకరకమైన హుందా
తలవంపులో కించిత్తు గర్వం తొణికిసలాడుతున్నాయి. ఎవరైనా వాళ్ళని
"ఈ అమ్మాయి ఆ సినిమాలో హీరోయిన్‌లా వుందికదూ!" అనుకోవా
వాళ్ళ కళ్ళల్లో కదలాడుతోంది.

ఫలానా నటుడి యాక్టింగ్ బాగుందని, ఫలానాచోట డైరెక్షన్ బా
ఫలానా పాటకి డాన్స్ కుదరలేదని, ఫలానా సీన్ గురించి సినిమా మ
చూడవచ్చనీ ..... రకరకాల కామెంట్స్. ఫిలిం జర్నలిస్టులు నా కిటికీలో క
ఇలాగే చూస్తే రివ్యూలు బ్రహ్మాండంగా రాయగలరు.

నేనింక చూడటం ఆపి, పక్కమీదకు వచ్చి పడుకున్నాను. వెన్నె
నొప్పి తిరిగి మొదలైంది. ఈ నొప్పి వచ్చినప్పుడే డాక్టర్ దగ్గరకి వెళ్ళి ఆ
గురించి అడగాలనిపిస్తుంది. తగ్గిన తరువాత మళ్ళీ మామూలే. బాధ కం
బాధసరే.

నన్ను కూడా నేను ప్రేమించటం మానేసుకుంటున్నాను. అదీ బా

3

మా ఎదురింటి పెద్దమనిషి అసలు పేరు మన్మధరావు కా
తరువాత తెలిసింది. ఎవరో అతనికా పేరు పెడితే, డిగ్రీలాగా దాన్ని అ
ఆనందంతో స్వీకరించాడట. తరువాత అదే అసలు పేరుగా చెలా
అయిపోయింది.

నాకు ఆయనతో అంత పరిచయం లేదుగాని, అప్పుడప్పుడూ పలక
వుంటాడు. ఆయనెప్పుడో కొంతకాలం ఏదో స్కూల్లో టీచర్‌గా పని చేసా
అదే స్కూల్లో పాతిక సంవత్సరాల క్రితం చదువుకున్న ఒక కుర్రవాడు ప్రస్తు
ఆంధ్రదేశంలో యువతని ఉర్రూతలూగిస్తున్న "క్రేజీస్టార్". వెండితెర పెద్ద

అదే ఒక పెద్ద క్వాలిఫికేషన్‌గా, "ఆ స్టార్ నా శిష్యుడేనోయ్. ఆ రోజుల్లో
బాగా డాన్స్ చేసేవాడు. పెద్ద యాక్టర్‌వైపోతావని అప్పుడే అనేవాడిని"అనేవా
మరోరోజు వచ్చి, "ఆ రోజుల్లో ఆ కుర్రాడికి తినటానికి కూడా తిండి వుండేదికా
మా ఇంట్లోనే తినేవాడు" అని చెప్పేవాడు.

ఆ వీధిలో వాళ్ళందరికీ, క్రేజీస్టార్‌కి ఈయన ఒకప్పుడు మాస్టార్ అవటం గొప్ప థ్రిల్‌గా వుండేది. ఆయన కొడుకు మాత్రం ఈ వ్యవహారం అంతా చూసి విసుగేసి అసలు విషయం చెప్పాడు. "..... ఈయన ఆ స్కూల్లో ఒక సంవత్సరమే టీచర్‌గా చేసాడు. తరువాత పదేళ్ళకి ఆ కుర్రాడు చదువుకున్నాడు. స్టార్ అయ్యాక ఏదో ఇంటర్వ్యూలో 'నేను ఫలానా స్కూల్లో చదువుకున్నాను' అని అతడు చెప్పగానే 'అదే స్కూల్లో నేను టీచర్‌గా పని చేసాను.....' అని ఈయన గర్వంగా చెప్పుకోవటం మొదలుపెట్టాడు. వినేవాళ్ళకి అందులో కావల్సినంత "మసాలా" లేకపోవటంతో, ఇప్పుడు తన శిష్యుడిగా ప్రచారం చేసుకుంటున్నాడు."

అయితే కొడుకు చెప్పిన వాస్తవం కన్నా, తండ్రి చేస్తున్న అబద్ధ ప్రచారమే ఎక్కువ ప్రాచుర్యం పొందింది. జనాలకి నిజాలకన్నా కల్పనలే ఎక్కువ ఉత్సాహాన్నిస్తాయి కదా! చుట్టూ వున్న వాళ్ళని, ముఖ్యంగా ఆడవాళ్ళని కట్టుకోవటానికి ఈ క్రేజీస్టార్ టాపిక్ ఆయనకి బాగా వుపయోగపడేది.

"మద్రాసు వచ్చి ఓ పదిరోజులుండమంటాడు. మనకెక్కడ కుదురుతుంది" అనేవాడు. "ఆ రోజుల్లో సిగరెట్ కాలుస్తుంటే ఒకరోజు బాగా కొట్టాను. దాంతో మానేసాడు. మళ్ళీ యిప్పటివరకూ ముడితే వొట్టు" అని చెప్పేవాడు.

పదహారేళ్ళ అమ్మాయిలు "నిజంగా మీరతన్ని చూశారా? మిమ్మల్ని మద్రాసు రమ్మన్నాడా?" అని మెలికలు తిరిగిపోతూ "తన ఫోటోమీద నా పేరు వ్రాసి ఆటోగ్రాఫ్ పంపమనరూ...." అని అడిగేవారు.

"ఆటోగ్రాఫ్ తెప్పిస్తా. మరి నువ్వు నాకేమిస్తావ్?"

అందులో ద్వంద్వార్థం తెలియని అమ్మాయి "మీరేం కావాలంటే అదే...." అనేది. ఈ విషయాలన్నీ పక్క పోర్షన్‌లో వున్న ఆయన కోడలి ద్వారా వీధి అంతా పాకిపోయేది. అయినా ఆయన దగ్గిర రష్ తగ్గేదికాదు.

ఇటువంటి టైమ్‌లో సడరు క్రేజీస్టార్ ఇంకొక నటిని రెండోపెళ్ళి చేసుకున్నాడన్న వార్త పేపర్ల ద్వారా గుప్పుమంది. వరసగా నాలుగు సినిమాలు ఫెయిల్ అయ్యాయి. దాంతో ఆయనకూడా ప్లేటు మార్చేసాడు. "వాడి సంగతి నాకు ముందే తెలుసు. స్కూల్లో చదివే రోజుల్లోనే అమ్మాయిలకి ప్రేమలేఖలు వ్రాసేవాడు" అని ప్రచారం ప్రారంభించాడు.

నా కిదంతా ఏమీ కొత్తగా అనిపించలేదు. వినేవాళ్ళకి వుండాలి కానీ ప్రతి మనిషిలోనూ ఒక మన్మధరావుంటాడని నా అభిప్రాయం. తన గత జీవితంలో కొన్ని అనుభవాల్ని తీసుకొని, వాటికి నగిషీలు చెక్కి, వినే వాళ్ళకి తననో హీరోగా

చిత్రీకరించుకోవటం ప్రతి మనిషికీ సర్వసామాన్యమైన విషయం. కొంత ఆ చెప్పే మనిషి, ఆ అనుభవం నిజంగా తనకి జరిగిందని తనే భ్రాంతిలోకి వెళ్ళిపోతాడు. ఎవరయినా డిటెక్టివ్‌ని నియమించి కూడా మన్మధరావు అసలింతవరకూ ఒక్కసారయినా ఆ క్రేజీస్టార్‌ని చూడలేదన్న బయటకొచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదు. అలాగే, ఆ స్టార్ పట్ల జనం పెంచుకోగానే, అతనూ దానికి అనుగుణంగా తన ప్రవారాన్ని మార్చుకో కూడా అసహజమేమీ లేదు.

నేను కాలేజీలో చదువుకునే రోజుల్లో ఒకమ్మాయి క్లాస్‌రూ స్పృహతప్పి పడిపోయింది. కంగారుపడి డాక్టర్‌ని పిలిస్తే, వచ్చి పరీక్షచేసి అని చెప్పాడు. అంతే ..... అప్పటివరకూ ఆ అమ్మాయికి ప్రాణస్నేహితు చెప్పిన వాళ్ళు కూడా పలకరించటం మానేశారు. చివరికి ఆ అమ్మాయి కూ బల్లమీద, పక్కన కూర్చోవటానికి కూడా కొంత కాలంపాటు సంశయి ఆడవాళ్ళకంటే మగవాళ్ళు ఆ అమ్మాయిపట్ల సానుభూతి చూపించటం వి అన్నిటికన్నా చిత్రం ఏమిటంటే మా క్లాసులో దాదాపు ప్రతి అమ్మాయికీ వర్జిన్స్ అయివుండవచ్చు. అది వేరే విషయం) ఒక బోయ్‌ఫ్రెండ్ ఫ్యాన్ స్నేహాలు, ఈ బంధాలూ యింత పెళుసుగా వుంటాయని తెలు కోవటానికి వీటికి ప్రాముఖ్యత నివ్వను. అదే విషయం ఆ రోజు చర్చకు వచ్చింది.

నేను గదిలోకి వెళ్ళబోతూంటే, ముందు హాల్లో వున్న మన్మధ "రావయ్యా? రా .... నేనే నీ దగ్గరకు వద్దామనుకొంటున్నాను" అన్నా బావుండదని వెళ్ళి కూర్చున్నాను. ఆయన వీరభద్రయ్యగారితో కబు చెపుతున్నాడు.

"సారీ! మీ అమ్మగారు పోయారని తెలిసింది. చాలా మంచివా ఇక్కడున్న కొద్ది నెలల్లో చూశానుగా! మంచివాళ్ళకే మృత్యువు త్వరగా వస్తు గబగబా ఏదో వప్పచెప్పినట్లుగా అన్నాడు. నేనేమీ సమాధానం చెప్పలేదు.

"అవునూ! ప్రొద్దుటినుండి గదిలోనే వున్నావు. ఇవ్వాళ మూడో కదా! ఏమీ చెయ్యలేదా?" అని మళ్ళీ అడిగాడు.

"ఏం చెయ్యాలి?" అన్నాను నిర్లిప్తంగా.

"కర్మలు ఏం చెయ్యనక్కరలేదా?" అంతకంటే ఆశ్చర్యంగా అడిగా

"అవేమిటో నాకు తెలియదు. నాకు నమ్మకంలేని వాటి గురి తెలుసుకోవలసిన అవసరంలేదు" అన్నాను.

"మనిషి పోగానే అన్నీ అయిపోయినట్లు కాదయ్యా! అవిడ ఆత్మకి ముక్తి లభించాలంటే, పదమూడు రోజులుదాకా చెయ్యాల్సిన కార్యక్రమాలు చాలా వున్నాయి. నీకు తెలియకపోవచ్చు. వెళ్ళి బ్రాహ్మడిని కలిస్తే అన్నీ చెప్తాడు. డబ్బిస్తే అన్నీ చేయించి పెడతాడుకూడా" అన్నారు వీరభద్రయ్యగారు. నేను మాట్లాడలేదు.

"జరిగిందేదో జరిగిపోయింది. లేప్రొద్దుటే వెళ్ళి కనుక్కో ప్రాయశ్చిత్తం చేసుకోవచ్చు. ఫర్వాలేదు! పితరుల ఆత్మశాంతికి క్రియలు చేయించడం చాలా అవసరం" అన్నాడు మన్మధరావు.

మెల్లగా లేచి బయటకు వచ్చాను. నా మౌనం అంగీకారంగా తీసుకొని వుంటారు. అదీ ఒకందుకు మంచిదే అనిపిస్తోంది.

మన్మధరావు పితరుల ఆత్మకు శాంతి కలగాలంటే ఆయన అన్ని కర్మలూ సరిగ్గా చేస్తే చాలా? మరి ఆయన కర్మ ఎవరు చేస్తారు? ఆయన చేసేవన్నీ ప్రాయశ్చిత్తం చేసుకున్నా వదలని పాపాలే... మరి వాటి గురించి ఎందుకు ఆలోచించడు?

లేపు వీరభద్రయ్యగారు తన కొడుక్కి తను పోతే అన్ని రకాల కర్మలూ సవ్యంగా చేయించాలని ముందుగానే చెప్తాడేమో! ఆయన ఉబ్బసం మందులకే డబ్బులేక అవస్థపడే ఆయన కొడుకు వేలకు వేలు అప్పుచేసి అందర్నీ తృప్తిపరిస్తే ఆయన ఆత్మ శాంతిస్తుందా? తర్వాత ఎన్నేళ్ళు అతడు ఆ అప్పులు తీర్చడానికి కష్టపడాల్సి వస్తుందో ఆయనకేమైనా ఆలోచన వుందా?

నాయర్ హోటల్లో భోజనం చేసి త్వరగా బయటపడ్డాను. రెండు రోజులనాటి అలసట పూర్తిగా తీరలేదేమోనన్నట్లు త్వరగా నిద్రపట్టేసింది. ఉదయం త్వరగా మెలకువ వచ్చింది. పక్కమీద లేచి కూర్చున్నాను. సాధారణంగా నాకు కలలురావు. కాని రాత్రి కల ఇంకా ఫ్రెష్‌గా బుర్రలో తిరుగుతోంది.

వీరభద్రయ్యగారు పోయారట.... హరికి దుఃఖించడానికి కూడా సమయం లేదు. హడావిడిగా అప్పుకోసం తిరుగుతున్నాడు. సమయానికి శ్రీనాథ్ కూడా పుళ్ళో లేడట. మొత్తానికి ఏదో తెచ్చాడు. ఇంటిముందు కట్టెలతో నిప్పు పెట్టాడు. అతడు లోపలకు వెళ్ళగానే ఒక ముసలాయన వచ్చి, ఆ నిప్పుతో చుట్ట వెలిగించుకున్నాడు. ఎవరో "తప్పు.....తప్పు" అని అరిచారు. ఆ ముసలాయన ఎవరోకాదు వీరభద్రయ్యగారే! "బ్రతికున్నప్పుడు ఒక అగ్గిపుల్ల యిమ్మని అడిగితే నా కొడుకు యివ్వలేదు. నా మంటలో నేను చుట్ట వెలిగించుకుంటే తప్పంటానేం?" అని అరిచాడు.

శవాన్ని మోసుకెళ్ళడానికి మనుష్యులు వచ్చారు. బేరాలు చేస్తూ "శవాన్ని గదా మోసేది, తలా రెండు వందలు యివ్వండి" అంటూ నలుగురికీ కలిపి రెండువందలిస్తానంటాడు హరి. "కుదరదంటే ప పదిరోజులు మైలపట్టాలి" అన్నారు. "ఈ రోజుల్లో అవన్నీ అవసరం లే స్నానంచేసి శుద్ధిచేసుకుంటే చాలు" అన్నాడు మన్మధరావు.

"మేము మనుషు వారసులం! ఆయన అలాగే చెప్పాడు. మీ దాకా మైల పట్టాల్సిందే" అన్నారు వాళ్ళు.

మొత్తానికి అయిదు వందలకి బేరం కుదిరింది. వాళ్ళు బయ వెళ్ళగానే, "వీళ్ళేం మైలపడతారు? రేపు మరో శవం దొరగ్గానే పదిరూ అన్నాడు మన్మధరావు.

"అవన్నీ సరే! గోదానం, హిరణ్యదానం చెయ్యాల్సిందే! భూ చెయ్యకపోయినా వప్పుకుంటానుగాని, ఇది మానకండి. కావాలంటే మంగళసూత్రాలు తీసుకెళ్ళండి" అంటోంది హరి తల్లి.

"ఆయన బ్రతికున్నప్పుడు వాటిని ఇస్తే మందులు కొని ఇచ్చేవాడి" అంటున్నాడు హరి.

"ఆయన వుండగా ఇవెలా ఇస్తాను?" ఆవిడ వాదిస్తోంది.

"సరే! అన్నీ చేస్తాను. రేపట్నుంచి తద్దినం బ్రాహ్మణుడు వేషం వేసి నేనూ అడుక్కోవడం మొదలుపెడతాను" కోపంగా, విసుగ్గా అరుస్తున్నాడు

"ఇవన్నీ చేయకపోతే ఆయన ఆత్మకి శాంతి లేదు."

"అయితే నేను అడుక్కుతినేవాడిగా మారినా నీకు బాధ లేదన్నమా

హరి భార్య ఈ గొడవంతా వింటూ బిగ్గరగా ఏడుస్తోంది.

'ఇదిగో డబ్బు ఏడవకండి' శ్రీనాథ్ నోట్లకట్ట అందించాడు. "నా ఫ్ ఏ.సి. కొందామని వుంచాను. అది నన్ను వదిలిపోయిందిగా మీరు తీసుకోం

"దాన్ని హరిగారి భార్యకి ఇవ్వండి. ఒక స్త్రీ కోసం వుంచిన డ ఇంకో మొగవాడికి ఎలా ఇస్తారు?" వాదిస్తోంది మా వీధిలో వుండే మహి మండలి ప్రెసిడెంటు. 'ఆగండి' అని గట్టిగా అరిచాను.

ఆ అరుపుకి నాకే మెలకువ వచ్చింది. నా కలకి నాకే నవ్వొచ్చి ఇవ్వాళ రేపుకూడా శలవులే అన్న విషయం గుర్తుకు రాగానే కాస్త రి అనిపించింది.

అరగంటలో తయారై బయటకు వెళ్ళాను.

అంతా చాలా రష్‌గా వుంది. బట్టలషాపులో మరీ రద్దీగా వుంది. అందరి మొహాల్లో తొందరపాటు. పండక్కేమి కావాలో ముందుగా చూసుకోకుండా చివరి నిముషంలో ఎందుకు పరుగెడతారీ జనం?

బహుశా చివరి నిముషం వరకూ డబ్బు చేతికి అంది వుండదు.

అటువంటప్పుడు ఉరుకులు పరుగులు తీస్తూ కొనుక్కోపోతేనేం! రెండ్రోజులు ఆగొచ్చుగా!

బహుశా పండక్కి కొనకపోతే, ఈ మధ్యతరగతి జీవితాల్లో అసలు ఎప్పటికీ కొనటం పడదేమో.

ప్రతీ ప్రశ్నకీ ఒక సంతృప్తికరమైన జవాబు! సినిమాహాళ్ళ దగ్గర ఆడాళ్ళు పిల్లల్నేసుకుని 'క్యూలో' బారుల తీర్చి నిలబడి వున్నారు. ఇదే జవాబు వారికీ వర్తిస్తుందేమో. అప్పటికే భర్తకి ఇంటిమీద 'మోజు' తగ్గిపోవటంతో భార్యకి ఇంకే విధమైన ఎంటర్‌టెయిన్‌మెంట్ వుంటుంది? ఇరవై నాలుగ్గంటలూ నాలుగ్గోడల మధ్యా గడపటం ఎంత కష్టమో అనుభవించేవాళ్ళకే తెలుస్తుంది. నేలోచిస్తున్నది అదికాదు. ఆడాళ్ళు పక్కింటి వాళ్ళతో స్నేహం చేసేది కేవలం ఇందుకోసమేనా అని.

ఎటు ఆలోచించినా చివరికి నా గమ్యం వ్యక్తుల మధ్య బంధాల గురించే మగింపుకి రావటం బహుశా నేను చేసుకున్న దురదృష్టం.

ఆలోచిస్తూనే ఇంటిదగ్గర కొచ్చాను. దూరంగా ఇంటిముందు పెద్ద హడావుడి కనిపించింది. జనం నిలబడి వున్నారు. గేటు పక్కన చిన్నగా నిప్పు వెలుగుతుంది.

నా కల నిజమైందా? వీరభద్రయ్యగారు పోయారా?

కాస్త ముందుకెళ్ళాను. మన్మధరావు హడావుడిగా లోపలికి వస్తూ నన్ను చూసి ఆగాడు. "ఏం జరిగింది?" అని అడిగాను.

"జరగకూడనిదే జరిగింది. ముసలాయన అంత సీరియస్‌గా ఇన్ని రోజుల్నుంచీ మంచంమీద పడున్నాడా, ఆయన బాగానే వున్నాడు. ఆవిడ విరుచుకుపడిపోయింది. ప్రొద్దుటే లేచి, పందుగని అన్ని పిండివంటలూ చేసిందట. ఉగాది పచ్చడి చేసి పిల్లలకు కూడా తినిపించిందట. అంతే! వున్నట్లుండి పడిపోయింది. ప్రాణం కూడా పోయింది."

పోయిందెవరో నా కర్థంకాలేదు. హరి తల్లా? భార్యా?

"పోనీలే పునిస్త్రీగా వెళ్ళిపోయింది. ఆయన ముందు పోయు
వయస్సులో ఎంత అవస్థ. వెళ్ళి హరిని, అతని భార్యనీ ఓదార్చి వ
పాపం ఆ పిల్ల అత్తగారిని తల్లిలా చూసుకుంది. ఒకటే ఏడుపు సుమ్
అన్నాడు.

హమ్మయ్య. పోయింది హరి తల్లే. నిట్టూర్చి వెనక్కు తిరిగాను
"ఏమిటి? బయటకు పోతున్నావు? వెళ్ళి పలకరించు" మ
గట్టిగా చెప్పూ వెళ్ళాడు.

ఆ పలకరింపులు, ఓదార్పులు నా వల్లకాదు. బస్టాపు వైపు
పునిస్త్రీగా పోయింది. కాబట్టి అదృష్టవంతురాలట.

ఎవరు అదృష్టవంతులు? రేపటి నుండి ఆ ముసలాయన
ఏమిటి? ఆ ఇంట్లో పరిస్థితి ఎలా మారిపోతుంది? ఎంత పనున్నా వీడ
ఆయన్ని కనిపెట్టి చూసుకునేది ఆవిడే. ఉదయం లేచింది మొదలు క్ష
లేకుండా పనిచేసి, హరినీ అతని భార్యని ఆఫీసుకి, పిల్లల్ని స్కూళ్ళకి పం
ఆవిడే. ఆయనకి సమయానికి మందులు, భోజనం ఏర్పాటు చేసేది
పిల్లలు స్కూలునుంచి వచ్చే సమయానికి మళ్ళీ టిఫిన్లు, పాలు అన్నీ
పెట్టేది. బజారు పనిలోకూడా సాయపడేది ఆవిడే.

ఆమె చనిపోయినందుకు పదమూడు రోజులు మాత్రం సెలవు పె
హరి, అతడి భార్య! ఆయన కే టైములో ఎటాక్ వస్తుందో తెలియదు.
ఎవరూ వుండరు. స్కూల్‌నించి పిల్లలింటికొస్తే చూసేవాళ్ళు లేరు. ఇవిడ
ఆ ఇంట్లో అందరికీ బాధ (కష్టం!) కలిగిస్తుంది. ఆవిడలా ఒక్కు దాకోవ
పనిచేసే మరో వ్యక్తి కావాలంటే కనీసం నెలకి వెయ్యిరూపాయలివ్వాలి. ఇ
పెట్టినట్లు ఉట్టి తిండి, బట్టా ఇస్తే సరిపోదు.

బస్టాపులో నిలబడితే బస్ వచ్చింది. ఎక్కేసాను. ఎక్కడికెళ్లాలో తోచ
ఈ రోజంతా ఇంటిదగ్గర బాగా హడావుడిగా వుంటుంది. బస్‌లో ఆలో
వచ్చింది. జూ కెళితే ఎలాగో రోజంతా గడపొచ్చని.

సెలవురోజు అవటంవల్ల కాబోలు జనం బాగానే వున్నారు. ఎం
ముదిరితే కష్టమని పిల్లల్ని తీసుకువచ్చిన జంటలు చాలా కనిపించా
జంతువుల్నీ, పక్షుల్నీ చూసుకుంటూ ముందుకు వెళ్ళాను.

కాస్త దూరం వెళ్ళాక కనిపించారు వాళ్ళు. మా ఇంటి ఎదురుగా వు
మన్మధరావు కొడుకు, కోడలు, పిల్లలు. వాళ్ళిద్దరూ టెలిఫోన్స్‌లో ఉద్యోగస్థు
ఆ అమ్మాయి బావుంటుంది. ఆమె ఏ పనిచేస్తున్నా మన్మధరావు దొంగ చూపు

ామే చూడటం చాలాసార్లు గమనించాను. అందరూ కలిసి ఉన్నప్పుడు ఆమెను
ా రకంగా చూసివుంటాడో ఊహించుకోగలను. ఆమె గట్టిది కాబట్టి ధైర్యంగా
ట్టి విడిగా కాపురం పెట్టింది. ఆమెను చూస్తే మంచి అభిప్రాయం కలుగు
ుంటెవరికైనా.

కానీ అభిప్రాయాలు మారడానికి, మార్చుకోడానికి మనుషులతో
రిచయాలే అవసరంలేదు. మనిషి అసలు స్వరూపాన్ని తెలియచేయడానికి
ఒక చిన్న సంఘటన చాలు. జూకి వచ్చి ఇలాంటి పాఠం నేర్చుకుంటానని
ేనుకోలేదు.

ఆ దంపతులకి ఇద్దరు పిల్లలు. పదేళ్ళ అబ్బాయి, రెండేళ్ళ పాప.
ండ్రి వెంట నడుస్తున్నారు. ఆయన వారికి అన్నీ చూపించి వివరిస్తున్నాడు.

వాళ్ళకి కాస్త దూరంలో పదేళ్ళ అమ్మాయి నడుస్తోంది. ఆ పిల్ల చేతినిండా
ామాను. ఒక చేత్తో పెద్ద బుట్ట, మరోచేతిలో వాటర్‌జగ్, భుజానికి పెద్ద
ంచి..... అన్నీ బరువుగా వున్నాయనుకుంటాను. నడవలేక నడుస్తోంది. ఆ
ల్ల వాళ్ళింట్లో పనమ్మాయి. బరువుతో త్వరగా నడవలేక వెనుకబడుతూ,
ంతువులనీ, పక్షులనీ చూడాలన్న కోరికనికూడా చంపుకుంటూ, వాళ్ళను
ందుకోవాలని ఆరాటపడుతూ నడుస్తోంది. ఆమె బరువుని కాస్త పంచుకుని
ఆ వయస్సు కొడుకుతోపాటు ఆ పాపకీ జంతువుల గురించి వివరిస్తే ఎంత
ాగుండేది అనిపించింది.

ఎందుకీ తారతమ్యం? తమ బిడ్డల్తో సమంగా చూడనవసరంలేదు.
ీమేడ్ బట్టలు కొనకపోయినా, చవకరకం బట్టలు ఒక జత కుట్టించవచ్చు.
ీరైన చెప్పులు కొనక్కరలేదు. పదిరూపాయలు పెట్టి హవాయి చెప్పులు
ొనవచ్చు. కాన్వెంట్ స్కూళ్ళలో చదివించనక్కరలేదు. పలకా బలపం కొని
ోజుకొక అరగంట చదువు నేర్పించవచ్చు. చిరిగిన గౌనుతో కాళ్ళకు
ప్పులయినా లేకుండా, కాలుతున్న కాళ్ళను ఎత్తెత్తి వేస్తూ ఆ పిల్ల ఎంతో
యనీయమైన స్థితిలో వుంది. తమ బిడ్డలతోపాటూ ఆ పాపని తీసుకొని
వ్వేటప్పుడు వాళ్ళకు ఏమీ తట్టలేదా?

యాభై రూపాయల జీతం ఇచ్చి పద్దెనిమిది గంటలు పనిచేయించుకునే
ళ్ళు ఆఫీసులో ఓవర్‌టైం పే చెయ్యకుండా ఒక గంట ఎక్కువ పని చేయమంటే
ాయిక్ చేస్తారే.

నా కెందుకో ఆ పిల్లకీ, చచ్చిపోయిన హరి తల్లికీ సామీప్యం కు
ఆప్యాయతల ప్రసక్తి లేకుండా కేవలం సెక్యూరిటీ పేరుతో మగవా
ఇంటెదు చాకిరీ చేయించుకుంటాడు.

మనసు వికలమైనట్లనిపించి రూటు మార్చేసాను. ఖర్మమం
పెట్టిందట. జనం విపరీతంగా చేరి చూస్తున్నారు. చుట్టూ నవ్వులూ కే
పండుగ ఉత్సాహమంతా వాళ్ళ నవ్వుల్లోనే వినిపిస్తోంది. కృష్ణశాస్త్రి ల
లేవు. ఉషస్సులు లేవట. నాకు పండుగలు, పర్వదినాలు లేవు. వాటిప
మాత్రమే ఆసక్తి లేకపోవడం ఎందుకో కూడా నేను ఆలోచించను. ఆ
లేదనిపిస్తుంది.

ఒక పక్కన ఎవరో అంత్యాక్షరి ఆడుతున్నారు. పాటల
వినిపిస్తున్నాయి. మరో పక్క కోయిల కూతకు పిల్లలిచ్చే సమాధానం వినిప
నాకు కొద్ది దూరంలో ఒక గుంపు ఫోటోలు చేయడంలో మునిగి ఫ
నేను భోజనం చేయలేదన్న విషయం అప్పుడు గుర్తు వచ్చింది. ఆక
చూపు మళ్ళించబోయి ఆగిపోయాను. ఆమె కళ్లు నా కళ్ళతో కలుసుకున్
నేను చూస్తున్నది కలో నిజమో ఒక్క క్షణం అర్థంకాలేదు.

ప్రణవి లేచి నిలబడింది. కలలో నడుస్తున్న దానిలా నా వైపు
వచ్చింది.

"నన్ను గుర్తుపట్టారా?" అడిగింది.

"అదేమిటి గుర్తుపట్టకుండా ఎలా వుంటాను ప్రణవీ? నా
సాక్షాత్కరించేసరికి ఆశ్చర్యంలోంచి తేరుకోలేకపోయాను."

"ఎన్నాళ్ళయింది మిమ్మల్ని చూసి!" ఆనందంతో ఆమె క
పూడుకుపోతోంది. నన్ను చూస్తే అంత సంతోషపడాల్సిన అవసరం ఏ
నాకు అర్థంకాలేదు.

"ఇక్కడి కెప్పుడొచ్చావ్, ఏం చేస్తున్నావు?" అడిగాను.

"వరంగల్ దగ్గర ఒక రెసిడెన్షియల్ స్కూల్‌లో ఉద్యోగం చేస్తున్
వుండటం కూడా స్కూల్లోనే. సెలవుల్లో హైదరాబాద్ వచ్చాం. ఇక్కడ వ
బ్రాంచి వుంది, అక్కడే వుండటం. మీరేం చేస్తున్నారు?"

చెప్పాను. ఉద్యోగం పర్మనెంటయిందని విని చాలా సంతోషిం

"మీ అమ్మగారెలా వున్నారు?" అడిగింది.

"పోయింది."

"ఎప్పుడు?" ఆదుర్దాగా అడిగింది.

"మూడురోజులయింది"

"మూడు రోజులేనా?" నావైపు ఆశ్చర్యంగా చూసింది.

"అవును" అన్నాను పొడిగా. బహుశా నా నుండి మరింత విషాదమైన స్పందన ఆశించి వుండవచ్చు. అది కనపడకపోవడంతో ఆమె మళ్ళీ ఆ ప్రస్తావన తేలేదు.

"నేను .....నేను...." సందేహంగా ఆగింది.

"ఏమిటి చెప్పు ప్రణవీ, సందేహం దేనికి?" అన్నాను. నా స్వరంలో నాకు తెలియకుండానే మార్దవం తొణికిసలాడింది. సాధారణంగా అది నా కంఠంలో కనపడదు. ఆమె సంతోషంతో నావైపు తిరిగి "నేను సాయంత్రం మళ్ళ కలుస్తానని, వాళ్ళని వెళ్ళి పొమ్మనీ చెప్పనా?" అడిగింది ఆశగా.

"అలాగే" అన్నాను. సంతోషంగా పరిగెత్తింది. నిజానికి ఆమెని మళ్ళీ ఎప్పుడు కలవాలని ఎంతగానో అనుకొన్నాను. కాని ఇప్పుడు కలిసాక ఆ విషయాన్ని ఆమె దగ్గరగా వ్యక్తం చేయలేదు. ఎందుకు? ఏమో.... సంతోషమైనా దుఃఖమైనా బహిర్గతం చేయడం నాకు చిన్నప్పటి నుండి అలవాటు లేదు.

ప్రణవి వాళ్ళతో మాట్లాడుతోంది. అందరూ తలలు తిప్పి నావైపు చూస్తున్నారు. కుతూహలం. ఒక మగవాడితో వెళతానంటే ఎవడు, ఎలా వున్నాడు అనే ఆలోచనలు వాళ్ళవి. తల తిప్పేసాను.

అప్పుడే వచ్చి కూర్చుంటున్నారు మన్మధరావు కొడుకు, కుటుంబం. భోజనానికి కాబోలు. ఆ పనిపిల్ల గబగబా అన్నీ సర్దుతోంది. భార్య అలసి పోయినట్లు చెట్టుకి చేరగిలబడి కూర్చుంది. వాళ్ళబ్బాయి గ్లాసులోకి నీళ్ళు పంపుకో బోయి జార్‌ని కిందపడేశాడు. నీళ్లు చాలా వలికిపోయాయి.

"అదేమిట్రా, నీళ్ళన్నీ వంపేసావు?" తిడుతున్నాడు వాళ్ళ నాన్న. వాడు ఏడుపు మొదలుపెట్టాడు. "చిన్న పిల్లాడు. అలా బెదిరిస్తారేం. పోతే పోయాయి. పోయి వెళ్ళి నీళ్లు నింపుకురా" పురమాయించిందావిడ. పదేళ్ళవాడు. వాడు చిన్నపిల్లాడిలా ఆమె కళ్ళకు కనిపిస్తున్నాడు. మరి అదే వయసున్న ఆ పిల్ల ఆమె కళ్ళకు ఎలా కనిపిస్తోందో?

దగ్గర్లో నీళ్ళకుండ పాడయింది. ఆ విషయమే చూసివచ్చి చెప్పిందా పిల్ల.

"ఇక్కడ కాకపోతే నీళ్ళే లేవా? వెళ్ళు, అక్కడెక్కడైనా వుంటాయి. తీసుకురా" అని ఆర్డరిచ్చింది. ఆ పిల్ల బిక్కమొహం వేసుకొని తిరిగి వెళ్ళింది. ఆవిడ పిల్లలిద్దరికీ ప్లేట్లలో సర్ది తినిపిస్తోంది. ఆకలికి ఆగలేనట్లు ఆయన కూడా తనే వడ్డించుకొని తినటం మొదలుపెట్టాడు.

"మమ్మీ! నీళ్ళు" అంటోంది కూతురు.

"ఉండమ్మా! మంగ తెస్తుంది. ఎక్కడ చచ్చిందో ఇది. నీళ్ళ రావడం మర్చిపోయి ఆటల్లో పడిందేమో! వెళ్ళి చూసిరండి" అని కరుగ్గా.

"అబ్బ! నేను కదల్లేను. ఎండ మండిపోతోంది" అన్నాడాయన. పనిపిల్లని అదే ఎండలో పంపటం గుర్తురాలేదేమో.

పనిపిల్ల నీళ్ళు పట్టుకురావటం కనిపించింది. కాళ్ళకు చెప్పుల్లే అంత ఎండలో– ముక్కుపచ్చలారని చిన్నపిల్ల కాళ్ళు పూర్తిగా నేల మీద బాధని మొహంలో ఓర్చుకుంటూ నెమ్మది నెమ్మదిగా అలా నడుచుకు రావటం చూసి ఎందుకో అప్రయత్నంగా నా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

..... అంతలో ప్రణవి నవ్వుతూ నా దగ్గరకు వచ్చింది. అనుమతి సంతోషం ఆమె ముఖంలో కనిపిస్తోంది. కూర్చోమన్నాను. ఎవరో వెళ్ళవచ్చు. ఈ లోపల ఇంటి దగ్గర హడావుడి కూడా తగ్గుతుంది.

అప్పటిదాకా పడని వాళ్ళ దృష్టి ఇప్పుడు మా మీద పడింది. బుజ్జి కొడుకు నాతో అప్పుడప్పుడు బస్టాపులో మాట్లాడుతుంటాడు. పదినిమిషాల నన్ను ఒంటరిగా చూసినప్పుడు చూసీ చూడనట్లుగా మొహం తిప్పుకున్న ఇప్పుడు నా పక్కన ఒక అందమైన అమ్మాయి వుంది. అతని దృష్టంతా వున్నదిప్పుడు. 'ఎప్పుడు ఏ పరిచయస్థులూ ఉన్నట్లు కనిపించని వీడికి గర్ల్ ఎక్కడినించి వచ్చిందా' అని అనుమానంగా చూస్తున్నాడు.

"ఏమిటలా వున్నారు?" ప్రణవి అడిగింది.

ఆ పనిపిల్ల సంఘటన పూర్తిగా చెప్పి, "మనస్సుల్లో అంతర్లీనంగా రాక్షసత్వం వుంటుందని తెలిస్తే బాధగా వుంటుంది" అన్నాను.

"చాలా ఇళ్ళల్లో ఇది సామాన్యమైన విషయమే కదా" అంది. ఏమీ చెప్పకుండా ట్రై చూశాను. మూడున్నర. "పద పోదాం" అని లేచాను.

ఇంటి ముందు అంతా ఖాళీ. వరండాలో వీరభద్రయ్యగారు ఎప్పటి మంచంమీద పడుకున్నారు. పక్కనే ఇద్దరు కూతుళ్ళు కూర్చొని ఉన్నారు. అంటే మళ్ళీ ఒంట్లో బాగులేదని అర్థమయింది. హరి భార్య ఇల్లు కదుగుతూ నన్ను చూడగానే నిలబడింది. దుఃఖం ముంచుకొచ్చింది కాబోలు కొంగు నోటి అడ్డం పెట్టుకుంది. మాట్లాడకుండా నా పోర్షన్ వేపు నడిచాను. ప్రణవి వెనకే మెల్లిగా వచ్చింది.

"ఏవరావిడ, ఏం జరిగింది?" అని అడిగింది.

"ఈ రోజు ఉదయం వాళ్ళత్తగారు పోయింది" అన్నాను.

"మరి మీరు ఆవిడతో ఏమీ అనలేదేం?" అంది అనునయంగా.

"ఏమనాలి?" అడిగాను. ఆమె మళ్ళీ రెట్టించలేదు. సాలోచనగా అంది. "జీవితంలో ఇరవై మూడేళ్ళు నేర్చుకోని పాఠాలు ఈ నాలుగేళ్ళలో నేర్చుకున్నాను. ఇప్పుడు మీరు నాకు బాగా అర్థమవుతున్నారు."

"నేను నాకే అర్థంకావడంలేదు! నీకేం అర్థమయ్యాను?" అడిగాను. ఇద్దరం మంచం మీద కూర్చున్నాం. ఆమె అంది–

"రకరకాల పరిస్థితుల్లో మనుషులు రకరకాలుగా ప్రవర్తిస్తారు. అర్థంచేసుకుంటారు. నటిస్తారు. లోపల ఒకలా బయటకంగా ఫీలవుతూ, పైకి మరోలాగా ప్రవర్తిస్తుంటారు. వాళ్ళ కళ్ళల్లో, నొసటి విరుపులో, పెదవి మెలిపెట్టడంలో ఎక్కడో ఒకచోట వాళ్ళలోని అసలాలోచన బయటపడి పోతూంటుంది. ఫలానా సమయంలో, ఫలానావాళ్ళు, ఫలానా విధంగా ప్రవర్తిస్తారు అని సులభంగా అర్థమయిపోతుంది. కానీ మీరు వేరు.... అంటే బయటపడరని కాదు. మీ మనసులో ఏముంటుందో, మీ చేతల్లోనూ అదే ఉంటుంది. ఇది ఇతరులకు ఎప్పుడు కలిగిస్తుందే తప్ప అందులో తప్పులేదు."

'ఈ అమ్మాయి చాలా ఎదిగింది' అనుకున్నాను. ఆమె మళ్ళీ మాట్లాడటం మొదలుపెట్టింది.

"మనిషికి చావు చాలా సహజం... తప్పించుకోవడం ఎవరితరమూ కాదు... ఏ సమయంలో ఎవరికి ఏమవుతుందో మనం చెప్పలేం... ఇలాంటి డైలాగులు కొట్టేవాళ్ళు కూడా ఆ చావనేది దగ్గర్లో చూస్తే అవన్నీ మర్చిపోయి బర్స్ట్ అయిపోతారు. దుఃఖం తెరలు తెరలుగా ముంచుకొస్తుంది. ఆ వైరాగ్యం కొన్ని రోజులపాటు వారిని వెంటాడుతుంది. కానీ మీరు అలాకాదు. తల్లి మృతదేహం ముందు కూర్చుని కూడా, 'మరణం మనిషికి సహజం' అని సహజంగా చెప్పగలరు. నేను చెప్పింది కరెక్టేనా?" అంది.

నవ్వి వూరుకున్నాను. అది గొప్ప విషయం అని నేను అనుకోలేదు.

"మీ నైజం అందరికీ అర్థంకాదు. అదొక విపరీతంగా తోస్తుంది. మీలో లోపంగా అనిపిస్తుంది" కూజాలోంచి నీళ్లు వంపి అందిస్తూ అంది.

"నేను మీ ఇంటికి అతిథిని. రాగానే మంచినీళ్ళు కావాలో యివ్వాలి. కానీ మీరు నన్ను అతిథిగా భావించడంలేదు. కాబట్టి నేనే ప్రవర్తించాలి" మరో గ్లాసుడు నీళ్లు పోసుకుని తాగి, మంచం మీద కూ దాదాపు గంటసేపు కబుర్లు చెప్పుకున్నాక ఆమె నిద్రొస్తుందని చెప్పి పడు

ప్రణవిలో ఈ మార్పు నాకు నిజంగా సంతోషాన్ని కలుగజేస్తు

ఒకప్పుడు ప్రణవి ఎలా ఉండేది?

ఆమెనే చూస్తూ గతంలోకి జారుకున్నాను.

www.vaarandi.online.com

అధ్యాయం - 4

చిత్తూరులో బి.కాం. చదువుకొనే రోజులు. ఆర్థికంగా వెనక బడ్డవాళ్ళ ల్లో వుండేవాడిని. డబ్బులు అసలు సరిపోయేవికాదు. నాన్న సరే సరి. ని పట్టించుకునేవాడు కాదు. నెల నెలా అవసరాలకోసం డబ్బు పంపటం రణంగా మర్చిపోయేవాడు. జేబు ఖర్చులకోసం ట్యూషన్‌లు చెపుతామను ్నాను. కానీ నేను బ్రిలియెంటు స్టూడెంట్‌ని కాను. చదువు పేరుతో మోసం టం ఇష్టంలేకపోయింది.

ఇంకోరకంగా డబ్బు సంపాదించే ఆలోచన వచ్చింది.

అంతకు ముందు కొన్నాళ్ళ క్రితం ఒక ఇంగ్లీషు సినిమా రిలీజ్ అయి, వీధికి ఒక కరాటే స్కూలు ప్రారంభమయింది. ఆ రోజుల్లో మేమంతా రోమని ట్రెయినింగ్‌కి వెళ్ళటం మొదలు పెట్టటం జరిగింది.

చిన్నప్పటి నుంచీ నాకు వ్యాయామం అలవాటు వుండేది. అందువల్ల లే పెద్ద కష్టంగా అనిపించలేదు. నెలరోజుల్లో నేనో విషయం గమనించాను. ను నేర్పుతూన్న ఇన్‌స్ట్రక్టర్‌కి నిజంగా కరాటే లో "లోతు" తెలీదు. ఏదో ప్ర విషయాలు తెలుసంతే.

ఆ మాత్రం నాకూ తెలుసు.

అందుకని నేనే మా హాస్టల్ ఆవరణలో పదిమంది కుర్రాళ్ళకి పాఠాలు ి నెలకో మూడొందలు సంపాదించేవాణ్ణి. అవి నా అవసరాలకు సరిపోయేవి.

మా హాస్టల్‌కి కాస్త దూరంలో గర్ల్స్ హాస్టల్ వుండేది. కాలేజీ స్టూడెంట్స్‌ది ము. మాలాగే వెనకబడిన తరగతుల వాళ్ళ కోసం పెట్టిన సోషల్ వెల్ఫేర్ ుటర్.

రోడ్డుమీద వెళ్తూ ఆ అమ్మాయిలు, 'హా... .. హూ....'అంటూ ారులో నిలబడి విన్యాసాలు చేసే మావైపు నవ్వుతూ చూస్తూ సాగి పోయేవారు.

మా హాస్టల్‌లో ఎప్పుడూ వాళ్ళ గురించి చర్చలు జరుగుతూ వుండేవి. వారలకోసం పెట్టింది కాదుట్రా. విడిపోయిన వాళ్ళ పిల్లలు, ఏమీ లేనివాళ్ళ ల్లలూనట. అక్కడ చాలా జరుగుతూ వుంటాయట."

"ఏం జరుగుతాయి?"

"ఆ వాచ్‌మన్, వార్డెన్ కలిసి రాత్రిళ్ళు వ్యాపారం చేస్తారట."

"నీకెలా తెలుసు? వెళ్ళావా?" అడిగాను.

"ఛా! లేదు. ఎవరో చెప్పారు."

"ఎంత ఛార్జీ చేస్తారుట?" ప్రక్క స్నేహితుడు ఆసక్తిగా అడిగా

"ఏం వెళతావా?"

"తప్పేముంది? ఎలా వుంటుందో చూద్దామని."

"అక్కడో నల్లపిల్ల వుందిరా. భలేగా వుంటుంది. ఇంటి తూంది."

హాస్టల్లో ఉండే ఒక గ్యాంగ్ అది. పదేళ్ళుగా ఉంటున్నారు పూర్తికాలేదు. వాళ్లు చదవరు.ఎవర్నీ చదవనివ్వరు. ఇక నేను ఆపుకోలేకపో అప్పటికే నా రక్తం మరిగి పోతోంది. "వెళ్ళండి వెళ్ళండి. దేహశుద్ధి జరుగు అన్నాను.

"ఏం, ఎందుకని?"

"మీ కెవరు చెప్పారో తెలియదుగాని అలాంటివేం జరగవ్ వార్డెన్ చాలా స్ట్రిక్టు. ఆ ఏరియాలో ఎవరయినా కనిపిస్తేనే ఆరాలు తీ

"అయితే లాభం లేదంటావా?"

"అస్సలు లేదు".

"ఛ్చీ.....ఛ్చీ....."

అంత గొడవలోనూ ఏవీ పట్టించుకోకుండా చదివేది నేనే. నేను తరగతి స్కూల్లో చేరిందే లేటు. మధ్యలో బ్రేకు. డిగ్రీకి వచ్చేసరికి ఐ దాటాయి. చదువంటే పెద్ద ఆసక్తి ఏమీలేదు. కాని ఎన్నడూ ఫెయిల్ డిగ్రీ అయిపోతే ఎక్కడో ఒక ఉద్యోగం దొరుకుతుందన్న ఆలో చన తప్ప లేదు.

హాస్టల్‌కి మైలు దూరంలో ఒక పెద్ద చెరువుండేది. సాయంత్ర ఎక్కువగా అక్కడ గడిపేవాడిని. ఎక్కువమంది జనం లేకపోతే ఈత కొట్టే

ఒకరోజు సాయంత్రం చెరువునించి హాస్టల్‌కి వస్తున్నాను. ఒక అమ్మా సడెన్‌గా వచ్చి ఢీ కొట్టింది. చేతిలో పేపర్లు క్రిందపడ్డాయి. తీసాను. ఇవ్వబోయ తీసుకోకుండా నా వెనక్కి చూస్తోంది. తలతిప్పి చూస్తే మా హాస్టల్లోని రౌడీయ ఇద్దరు. వాళ్ళా అమ్మాయిని వెంటాడుతూ వస్తున్నట్లు అర్థమయింది. రోడ్డు జనం తిరుగుతూనే వున్నారు. చూస్తూనే వున్నారు. కాని ఎవరూ ఆగడం లే

"ఎటు వెళ్లాలి మీరు?" అడిగాను.

"గర్ల్స్ హాస్టల్‌కి" అంది బెదురుగా.

"వదండి. దిగబెడతాను" ఆమె వెంట నడక సాగించాను. మేము రెండు
లు వేసామో లేదో "ఏరా! మాకు అడ్డం వస్తావా?" అంటూ ఇద్దరూ
పైకి వచ్చారు.

ఒకరే చెప్పి.

నాకు ఎడమవైపు వున్న రౌడీ(?) గాలిలో ఎగిరి క్రిందపడ్డాడు.

కాలు ఎత్తి రెండోవాడి నడుము విరిగేలా కొట్టాను. ఆ ఇద్దర్నీ ఎత్తి
ద్యానికి రెండు నిముషాలు కూడా పట్టలేదు. నేలకు కరుచుకు పోయిన
ని లేవడానికి ఎవరూ రాలేదు.

"వదండి" ఆమెను హాస్టల్ దాకా తీసుకెళ్ళాను.

"చాలా థాంక్సండీ" అంది గేటు దగ్గర. నేను మాట్లాడలేదు.

"వాళ్ళు మిమ్మల్ని ఏమయినా చేస్తారేమో... " అంది భయంగా

"ఏమీ చెయ్యరు" అన్నాను.

"జాగ్రత్తగా వుండండి" అని చెప్పి నేను వెనక్కు తిరిగాను.

"నా పేరు ప్రణవి. ఇంటర్ అయిపోయింది. టైప్ నేర్చుకుంటున్నాను.
కి వెళ్ళి వస్తుంటేనే వెంటపడ్డారు" అంది వెనకనించి. నేను మాట్లాడకుండా
సాగాను.

హాస్టల్లో నా కోసం రిసెప్షన్ కమిటీ ఎదురుచూస్తోంది. మరేంలేదు. ఆ
ట్యాంగే. వాళ్ళు ఆరుగురు. నేను ఒక్కడిని.

"హీరోగారు వచ్చేసార్రోయ్. రండి. ఇప్పుడెంతమందిని తంతాడో
ర్దాం" అంటూ లీడర్ ముందుకి వచ్చాడు. మిగతా వాళ్ళమీద కాస్త ఎత్తుగా,
ంగా వున్నాడు. కాని నాకు టెక్నిక్ తెలుసు. నేను విసిరిన విసురుకు ఒక
లకు వెళ్ళిపడ్డాడు. గోడకి తల తగిలి టప్‌మని చప్పుడయింది. నేను చేతుల్లోకి
ం తీసుకుని మళ్ళీ రెడీ అయ్యాను.

లీడర్ నెమ్మదిగా లేచాడు. కానీ ముందున్నంత పవర్ లేదు.

నేను జేబులోంచి పేపర్లు తీసాను. అవి ఆ అమ్మాయి టైపు
ుకోవడానికి ఉపయోగించిన పేపర్లు. అవి నాకు బాగా ఉపయోగపడ్డాయి.

"ఆ హాస్టల్ వాళ్ళంతా మీ మీద కంప్లయింట్ రాసిచ్చారు. మీరంతా
ళ్ళను సతాయిస్తున్నట్లు వాళ్ళకు సాక్షులు కూడా వున్నారు. చెప్పండి. ఇవి
న హాస్టల్ కమిటీకి ఇవ్వమంటారా?" అడిగాను.

అలాంటి ఫిర్యాదులు వచ్చినప్పుడు కమిటీవాళ్ళు ఊరుకోరు. వె
నంతమందిని తగ్గించాలని వాళ్ళ ప్రయత్నం. ఆ ప్రయత్నంలో వా
తీసేయవచ్చు. వాళ్ళ ముఖాలలో భయం కనిపించింది.

"మీరు వాళ్ళజోలికి వెళ్ళనంతవరకు సరే. ఏ మాత్రం గొడ
ఇవి ఆ రోజే కమిటీకి పంపిస్తాను. ఆపైన మీ ఇష్టం" చెప్పి లోప
పోయాను. వాళ్ళంత ధైర్యం చెయ్యరని నాకు తెలుసు. హాస్టల్లో సీట్
పెట్టి బేడా తీసుకుని పోవాల్సినవాళ్లు.

ఇది జరిగిన వారం రోజులకి నాకు పోస్టులో హాస్టల్‌కి వుత్తరు వ
నా పేరూ, అడ్రసూ ఆ అమ్మాయికి ఎలా తెలిసాయో నాకు అర్థంకా

"ప్రియమైన మీకు,

ఆ రోజు రౌడీలని కొట్టిన తరువాత మీరు నాతో 'పదండి పీ
దగ్గర దింపుతాను' అంటూ చూసిన చూపు చాలా ఆత్మీయంగా అనిపి
అలాంటి ఆత్మీయత కోసమే నేను చిన్నప్పటి నుంచీ ఎదురు చూశా

నా చుట్టూ ఎంతమంది ఆప్తులున్నా ఏం లాభం? ఎవరూ నా
అర్థం చేసుకోలేదు. సృష్టిలో తియ్యనిది స్నేహం. స్నేహం కోసం నేను ప్రా
ఇస్తాను. అమ్మ చేతిముద్దలు తింటినే తప్ప బిడ్డకి కడుపు నిండదు. అల్
మనిషికీ ఒక స్నేహితుడు వుండాలి. ఆప్యాయతనీ, ప్రేమనీ, బాధనీ, అ
పంచుకోవాలి! నా స్నేహంలో స్వచ్ఛత వుంది. నిజం వుంది. అమా
వుంది. ***Love is Truth. Love is Eternal.***

మనుష్యులు ఎంత అదృష్టవంతులో కదా. మొన్నటివరకూ మీరు
నాకు తెలీదు. ఈ రోజు మీరు నాకున్నారు. ప్రతి స్త్రీ కూడా అలాంటి
కావాలనుకుంటుంది. మొగవాడుకూడా అంతే. తను ప్రేమించిన స్త్రీ నమ్మ
పసిపిల్లాడిలా మారిపోతాడు. ఇంత చిన్న వయసులో నా భావాలు మీకు వి
కనపడవచ్చు. వయసుకిమించి ఎదిగానని, ఆలోచిస్తానని నా స్నేహి
అంటారు. చుట్టూ వున్న మనుష్యుల్ని గమనిస్తూ వారి మనస్తత్వాల్ని అ
చేసుకోవటం నా హాబీ.

జీవితంలో నేను అధిక ప్రాధాన్యత ఇచ్చేది స్నేహానికి. స్నేహంలో
మగ లేదా తీసుకురాకూడదు. ఆడ-మగ అన్న భేదాలు శరీరానికి
అంతరంగానికి లేవన్న సత్యాన్ని గ్రహించగలిగే, మానసికంగా పరిపక్వ
మంచి-చెడులను ఆలోచించగలిగే స్థాయికి చేరితే ఆ పవిత్ర స్నేహానికి సం

నిస్తుంది. వాటిలో ఆస్తి, అంతస్థు, ఆకర్షణ, అందం, ఆడంబరాలకు తావులేదు. అటువంటి దానికోసం ఎలాంటి త్యాగమైనా చేసి, స్నేహం యొక్క మహోన్నత విలువని కాపాడటానికి నా అంతరాత్మ ఎప్పటికీ సిద్ధమే.

మీరు స్నేహానికి వప్పుకుంటే, నా మనసులో భావాలు అన్నీ చెప్పేసి మీరు మాట్లాడే మాటలకోసం ఆత్రుతగా కళ్ళు వెడల్పు చేసుకుని వినాలనీ, మీరు బాధలో వున్నప్పుడు ఓదార్చాలనీ నా కోరిక. మనం కలిసిన ప్రతిరోజూ ఒక వసంతమువై, ప్రతిక్షణమూ అమూల్యమైనది అయి వుండాలి. ఇన్ని కోరికలు కోరుతున్నానని నాపై కోపమా! వద్దు నాన్నా! కోపం వద్దు. నీకు కోపం వస్తే భరించలేనురా చిన్నా!

ఇక నా అభిరుచుల విషయానికొస్తే- నాకు ఇష్టమైన రంగులు నీలం-గులాబీ. నా కిష్టమైన డ్రెస్-చీర. నాకు పుస్తకాలంటే చాలా యిష్టం. సున్నితమైన మనసు నాది. ఏ చిన్న విషయానికైనా విపరీతంగా కదిలిపోతాను. చిన్న చిన్న కవితలు వ్రాస్తాను. ప్రకృతిని చూడటం నాకు చాలా యిష్టం. పిల్లలంటే ప్రాణం. మీరు కూడా మీ గురించి వ్రాస్తే నేను మీ మనసు తెలుసుకుంటాను. మిమ్మల్ని అర్థం చేసుకుంటాను.

ఇదిగో నా పవిత్ర స్నేహ హస్తం మరి అందుకుంటారు కదూ! నేను గురువారం సాయంత్రం చెరువు దగ్గర ఎదురుచూస్తూ వుంటాను.

మీ - స్నేహాభిలాషి.

ఆ రోజు బుధవారం. ఆ మరుసటిరోజు సాయంత్రం నేను చెరువు వొద్దకి వెళ్ళలేదు. రెండురోజుల తరువాత మళ్ళీ ఉత్తరం వచ్చింది. మొదటిది అందిందా లేదా అని. అది చెప్పటానికై వెళ్ళాల్సిన అవసరం ఏర్పడింది.

నేను వెళ్ళేసరికి ఆ అమ్మాయి ఎదురు చూస్తూంది. దగ్గరకొచ్చి "నా మొదటి ఉత్తరం అందలేదా?" అని అంది ఆత్రుతగా.

"అందింది" అన్నాను.

"మరి గురువారం రాలేదేం?"

"ఎందుకు?"

ఊహించని ఆ సమాధానానికి ఆమె తెల్లబోయి "నా ఉత్తరం మీకు నచ్చలేదా?" అని అడిగింది. నేను సమాధానం చెప్పలేదు.

"చెప్పండీ!" అని రెట్టించింది.

"వద్దు. నువ్వు హర్ట్ అవుతావు."

"ఫర్వాలేదు చెప్పండి. నేను ప్రాసిన ఉత్తరం మీకు నచ్చలేదా"

"అంత స్టుపిడ్ ఉత్తరం చూడటం నా జీవితంలో ఇదే మొదటిసా

ఆమె మొహం వాడిపోయింది. ఆ మాట అన్నందుకు నే నొచ్చుకుంటూ, "సారీ! అందుకే చెప్పనన్నాను" అన్నాను. ఆ అమ్మాయి తేరుకుని "అందులో అంత నవ్వొచ్చేది ఏం కనపడింది?" అని అడి

ఆ అమ్మాయి అంత తొందర్లోనే మామూలుగా అవటం, నా మాటలకి కోపం తెచ్చుకోకపోవటం సంతోషంగా అనిపించింది. నేను ఏదో చెప్పినా ఫర్వాలేదనిపించింది. ఇద్దరం చెరువుగట్టు వెంబడి నడు అన్నాను. "ఎవరయినా కనిపిస్తే చాలు, మనని మనం స్నేహ పూర్వ అర్పించేసుకుందామా అనిపించటం మానసికంగా అంత ఆరోగ్యక విషయం కాదు. నీ మొదటి ఉత్తరంలోనే నీ గురించి అంతా చెప్పేసుక ఎవరూ నీ మనసుని అర్థంచేసుకోరన్నావు. అలా చేసుకోవలసిన అవసరం లేదు అని నా ఉద్దేశ్యం! నీ స్నేహంలో స్వచ్ఛత వుంది అని ప్రాసేవు. కల్మ స్నేహాలు కూడా వుంటాయా అని నా అనుమానం. మొదటి పేరాగ్రాఫులో గురించి ప్రస్తావించిన నువ్వు, రెండో పేరాగ్రాఫు వచ్చేసరికల్లా ప్రేమ' అ

నేను ఆమెవైపు చూడకుండా చెప్పుకుపోసాగాను.

"మొగవాడు, తను ప్రేమించిన స్త్రీ సమక్షంలో పసిపిల్లవా మారిపోతాడని తెలిపావు. నీకెలా తెలుసు ఆ విషయం? మెంటలీ డి అయినప్పుడో, లేక ఆడదాని అహాన్ని సంతృప్తిపరచటానికో మొగాడు ఆ పసిపిల్లాడిలా మారి ఆడదాని వళ్ళో తలపెట్టుకుని ఏడుస్తాడు. నా స్నేహం నీ దగ్గిర ఆ రెండూ జరగవు. ఎందుకంటే నాకు పక్క మనిషి మీద నమ్మ లేదు. ఇంకో వ్యక్తి దగ్గిర ఎప్పుడూ బ్రేక్ అవను. నీ ఉత్తరంలో నువ్వు ఏ విషయం కూడా చెప్పావు. వయసుకి మించి ఎదిగానన్నావు. అనుకోవటమే ఏమీ ఎదగకపోవటం!! అంతేకాదు 'చుట్టూ వున్న మనుష్యు వారి మనస్తత్వాల్నీ నేను అర్థం చేసుకున్నంతగా ఎవరూ అర్థం చేసుకోలే అని ప్రాశావు. ప్రతి మూర్ఖుడు అలాగే అనుకుంటాడు. అలా అనుకోవ కంటే గొప్ప భ్రమ మరొకటి లేదు."

నీరెండలో ఆ అమ్మాయి మొహం మరింత ఎర్రగా మారింది. నే మాత్రం చెప్పటం కొనసాగించాను. "..... స్నేహంలో పరిపక్వతా, అవ-మా తేదా, ఆబ్జి-అంతస్థు, అందం- ఆకర్షణ లాంటి ఏవేవో పుస్తకాల పదాలు ప్రాశా

కోపే కర్ణంకాలేదు. వాటి మీద ఇంటరెస్ట్ లేదు కూడా. ఒక విషయంపట్ల
కూడా ఇంటరెస్ట్ లేని ఇద్దరు వ్యక్తుల మధ్య స్నేహం ఎలా సాధ్యమవుతుంది?
ఎవరో కాటి నేను కొట్టడం తప్ప నువ్వు నాలో చూసిందేమీ లేదు. నీ గురించైతే
నా బతకే తెలియదు. ఆగు, నన్ను చెప్పనీ. అది కేవలం ప్రపోజల్ అంటావు.....
మిగతా ప్రపోజల్‌లోనే నిన్ను నువ్వు అంతగా బయటపెట్టుకున్నావెందుకు?
ఇంతలో బత్తిని అమ్మేటప్పుడు అమ్మకందారు దాని గుణగణాలని వర్ణించినట్లు,
నీకు కొంతనో లేదో తెలియకుండా నీ కిష్టమైన రంగు, డ్రస్సు .... నీ గురించి
అన్నీ విప్పినట్లు అంతా చెప్పేసావు దేనికి?"

ఆ అమ్మాయి దారుణంగా హర్ట్ అవుతుందని నాకు తెలుసు. కానీ నేను
చెప్పాలి. మనిషి ఎంత భ్రమలో బ్రతుకుతాడో అన్న దానిపట్ల నా అభిప్రాయం
ఇలాంటి ఒక్కరి దగ్గరయినా వెళ్ళగక్కే అవకాశం వచ్చింది.

".....ఆడ, మగ అన్న భేదాలు శరీరానికేగానీ, అంతరంగానికి లేవని
అంత చిన్న వయసులోనే గ్రహించగలిగినందుకు నా జోహార్లు. నేనింకా అంత
ఎదగలేదు. అంటే ఒక స్త్రీ స్పర్శనీ, పురుషుడి స్పర్శనీ ఒకేలా తీసుకోగలిగే
స్థాయికి నేను ఇంకా ఎదగలేదు. నువ్వింకో వ్యక్తిని స్నేహితుడిగా చెలుకోవటం
మంచిది. ముఖ్యంగా నీ ఉత్తరంలో ఫ్రాసేవు చూడు....."వద్దు నాన్నా....కోపం
ఎందుకు చిన్నా" అని ..... అటువంటి మెలో డ్రమెటిక్ భావాలకి పడిపోయే
మొగాళ్ళు "కో" అంటే కోటి మంది దొరుకుతారు. ఇదిగో ఈ పుత్తరం నీ
బ్యాగులో వుంచుకో. మళ్ళీ ఎవరయినా రౌడీ బారి నుంచి నిన్ను రక్షించిన వాడికి
ఇవ్వొచ్చు. ఒక్క అక్షరం మార్చనవసరం లేదు. నాలాటి మెటీరియలిస్టు,
సెంటిమెంట్స్ లేనివాడు నీకు తగడు, ఐయామ్ సారీ ....."

ఆమె చాలాసేపు మాట్లాడలేదు.

"..... ఇంత చొరవ తీసుకుని చెప్పినందుకు వేరేలా అనుకోకు. ఈ
ప్రపంచం అంతా మంచిగా వుందనీ,మనుష్యులంతా పరస్పరం అనురాగంతో,
స్నేహభావంతో బ్రతుకుతున్నారనీ అనుకుంటూ "స్వచ్ఛమైన స్నేహం",
"సున్నితమైన మనసు" లాటి వ్యర్థమైన పదాల్ని ఉచ్చరించేవాళ్ళపట్ల వున్న
కోపాన్నంతా నీ మీద ప్రదర్శించాను. అందుకు నన్ను క్షమించు."

ఆ అమ్మాయి సన్నటి స్వరంతో చెప్పింది. "కాదు, మీరు చెప్పిందంతా
నిజమే అనిపిస్తోంది. ఇప్పుడు తల్చుకుంటే ఆ ఉత్తరం ఎంత చిన్న పిల్ల తరహాగా
వున్నదో తెలుస్తోంది. నిజంగానే నేను చాలా అమాయకత్వంలో బ్రతికాను....థ్యాంక్"

ఆమె అంత త్వరగా అలా చెప్పటంతో ఆశ్చర్యపోయి, తేరుకుని నేన
ాదా "బై...." అని వెనుదిరిగాను. వెనుకనుంచి ఆమె అన్న మాటలు
నిపించాయి.

"స్నేహం అంటే ఉత్తరాలు వ్రాసుకోవటం, గంటల తరబడి కబు
ప్పుకోవటం కాదు. తెలియనితనంవల్ల నా ఉత్తరంలో ఏదయినా పిచ్చిపిచ్చి
ాసినా, నా మనసులో 'స్నేహం' అన్న పదానికి గొప్ప విలువుంది. నా
ప్పటం చేతకాకపోవచ్చు. వాస్తవంగా చూపించగలిగే అవకాశం వచ్చిన రోజు
ప్పక చూపిస్తాను."

ఆమె చెరువుగట్టు వెంట నడుస్తూ, అస్తమిస్తున్న సూర్యునికేసి చీకట్లో
ినిపోయింది.

ఆ తరువాత ఆమెని చిత్తూరులో చూడలేదు. పరీక్షలు కాగానే నెల్లూరు
ాను. అక్కడక్కడ చిన్న చిన్న ఉద్యోగాలు చేసాను. ఏదీ ఎక్కువ రోజులు
సలేదు. నేనయితే సిన్సియర్‌గానే చేసేవాడిని. రోజుకి పన్నెండు గంటలు
చేసేవాడిని. జీతం రెండు మూడొందలయినా సరే. అయినా ఏ ఉద్యోగమూ
ంనెలలకంటే ఎక్కువ నిలిచేది కాదు.

ఎక్కువగా షాపుల్లో అకౌంట్స్ వ్రాసేవాడిని. శుక్రవారంనాడు వాళ్ళ
త్రపూజ చేస్తారు. నేను సీట్లోంచి వెళ్ళేవాడిని కాను. ఏదో దొంగతనం జరిగికే,
నేనే తీసానన్న అనుమానం వచ్చి నన్ను పనిలోంచి తీసేసారు. గంటసేపు
ం పెడుతూ నిల్చున్న మా అసిస్టెంట్ అకౌంటెంట్ దాన్ని తీసాడని నాకు
ంసు.

ఈ ఇబ్బంది నాకు చాలాచోట్ల ఎదురయింది. పైకి ఎలా కనిపించినా
దరూ చాలా సెంటిమెంటల్‌గా వుండేవారు. తక్కువ జీతానికి ఎక్కువ పని
ున్నానని మొదట్లో సంతోషించినా, ఈ సెంటిమెంట్ వాళ్ళల్లో అనుమానాన్ని
ంపు చేస్తూ బాధించేదేమో. ఏదో కారణంగా నా ఉద్యోగం పోయేది.

వాళ్ళ అనుమానం నేను నాస్తికుడినని. ఏ చిన్న నష్టం కలిగినా అది నా
లంగానే అనే అనుమానం వాళ్ళకి కలిగేది. లాభాలు వచ్చినప్పుడు అది
ుకు వచ్చేదికాదు. వాళ్ళు చెప్పగానే మరో మాట మాట్లాడకుండా బిచాణా
సేవాడిని.

ఇలాగే ఉండేవి అనుభవాలు.

దాదాపు అయిదేళ్ళు అలాంటి ఉద్యోగాలే చేశాను. ఒకసారి తిరుపతిలో
ద్ద పెద్ద కంపెనీకి ఇంటర్వ్యూ కెళ్ళాను. టెంపరరీ పోస్టని, నెలకి ఆరువందలు
స్తామని చెప్పారు. సరేనన్నాను. మర్నాడు ఆఫీసుకెళ్ళి జాయినయ్యాను. నా
ట్లో కూర్చున్నానో లేదో "హలో" అని వినిపించింది. తలెత్తి చూస్తే ప్రణవి.
ఆ అమ్మాయిని రెండోసారి కలుసుకోవటం.

"నేను ప్రణవిని. చిత్తూరులో కలుసుకున్నా. గుర్తుందా?" అంది. నా
ఖమురుపుమీద గాఢమైన నమ్మకం ఏర్పడిపోయినట్లుంది. రౌడీల గురించి
ప్పబోయింది.

"గుర్తున్నావులే. ఇక్కడేం చేస్తున్నావ్?"

"ఉద్యోగం చేస్తున్నాను ట్రైపిస్టుగా. ఆరు నెలలయింది. మంచి ఉద్యోగం,
బడితే అదృష్టమే" అంది. ఆమె మొహంలో నన్ను చూడగానే కనపడిన
ర్పు ఎందుకో నాకూ ఆనందాన్నిచ్చింది.

ఇద్దరం ఇంటికెళ్ళే దారి ఒకటే కాబట్టి కలసి నడుస్తూ వెళ్ళేవాళ్ళం.
ళ్ళో ఏవో కబుర్లు. ఇంట్లో అమ్మ, తాతయ్య వుంటున్నారని చెప్పింది. తండ్రి
మాడట. ఆమె జీతమే వాళ్ళకు ఆధారం అట. వాళ్ళింటి సందు చివరదాకా
పెట్టేవాడిని కాని, ఎన్నడూ నన్ను ఇంటికి రమ్మని ఆహ్వానించలేదు. ఆమె
హ్వానించలేదన్న విషయం నాకు తట్టలేదు కూడా.

ఒకసారి ఆఫీసులో బాగా లేటయింది. తన పని పూర్తయినా ఆమె నా
రం ఎదురుచూస్తూ కూర్చుంది. ఒంటరిగా వెళ్ళాలంటే భయం కాబోలు
ుకున్నాను.

ఇద్దరం ఇంటివైపు నడుస్తున్నాం.

"నాకు ఇంటికి వెళ్ళాలనిపించటంలేదు" అంది.

"ఎందుకని?" అనడిగాను.

"నాకు మావయ్య ఒకాయనున్నాడు. ఇన్నేళ్ళ తర్వాత వచ్చాడు. ఆయన
చినప్పటినుండి నాకు మనశ్శాంతి లేదు" అంది.

"ఏం పెళ్ళిచేసుకోమంటున్నాడా?"

"లేదు. ఆయనకు యాభైఏళ్ళు దాటాయి. ఇద్దరు కూతుళ్ళు. వాళ్ళ
ళ్ళిళ్ళు చేయడానికి డబ్బు కావాలట. దానికోసం వచ్చాడు."

"నీ దగ్గర డబ్బులేదుగా?"

"సంపాదించి ఇమ్మంటాడు. ఇలా ఉద్యోగాలు చేసికాదు. కులవృత్తి చేస్తే
క్షలు కురుస్తాయి కదా అంటాడు."

"కులవృత్తేమిటి?" అడిగాను. నిజంగానే నాకు అర్థం కాలేదు.

"మీకు తెలియదా? మాది వేశ్యకులం. అయితే మా అమ్మ భక్తి ఒక పెద్ద మనిషికి ఉంపుడుకత్తెగా మిగిలిపోయింది. నేనాయన కూతుర్ని. పాపం ఎప్పుడూ ఆయన గురించి బయటకు చెప్పుకోలేదులెండి" అంది. ఈమెకు తండ్రిపట్ల ప్రేమ, గౌరవం లేవని అర్థమయింది.

హాస్టల్‌లో విన్న విషయాలు గుర్తొచ్చాయి. నేను తాడీలను కొట్టడం ఒకడు అన్నాడు, "ఆ పిల్ల చెడిపోయిందే! అందుకే వెంటపడ్డాం" అని, "డబ్బిచ్చి వెళ్ళొచ్చుకదా" అని అడిగాను. సమాధానం చెప్పలేదు. నాకు తెలుసు బహుశా హాస్టల్లో అందరికీ ఈమె కుటుంబ చరిత్ర తెలిసే వుండవచ్చు.

"ఆయనకు ఇద్దరు కూతుళ్ళున్నారుగా. ఆ వృత్తేదో వాళ్ళచేత చేయించ కోవచ్చు కదా" అన్నాను.

"అబ్బే, ఎలా కుదురుతుంది! ఆయన ఒక ఉన్నత కులస్థురాలిని పెళ్ళాడి మర్యాదస్తుడిగా బ్రతుకుతున్నవాడు. కూతుళ్ళకి పెళ్ళి వయసు వచ్చేసరికి ఈ విషయం బయటపడుతుందని భయం. డబ్బు వెదజల్లితే పెళ్ళిళ్ళు జరగడం సులభం. అమ్మ బాగా సంపాదించి వుంటుందని వచ్చాడు. ఇక్కడ ఏమీలేదని తెలిసింది. నన్ను లైనులోకి దింపాలని ప్రయత్నం. నేనెలాగూ చెడిపోయానుగా కూతుర్నని ముద్ర పడింది కాబట్టి పెళ్ళికావడం కష్టం కదా. అందుకని కనీసం వృత్తిలోకయినా దిగి డబ్బు సంపాదించమంటాడు."

ప్రణవి మావయ్యని ఊహించుకోవటానికి ప్రయత్నం చేశాను. అంతలో ఆమె అంది..... "కొడుకు తనని వదిలేసి వెళ్ళి పెద్దింటి కులం అమ్మాయిని పెళ్ళి చేసుకున్నప్పుడు తాతయ్య మండిపడ్డాడు. అప్పట్నుంచీ మావయ్యపై చాలా కోపం. కానీ ఇన్నాళ్ళకి తలకి కొరివిపెట్టే కొడుకు తిరిగి వచ్చాడని సంతోషంతో మావయ్య మాటలకు సపోర్టు చేస్తున్నాడు."

నేను అమితమైన ఆశ్చర్యంతో "ఏమని? ఒక తాతయ్య తన మనవరాళ్ళు వేశ్యలా మారమని అడుగుతున్నాడా??!" అన్నాను.

ఆమె శుష్కంగా నవ్వి, "అవును. అది కూడా మరో మనవరాలి పెళ్ళి కోసం" అంది. స్వార్థంమీద నా అభిప్రాయం కరెక్టయినందుకు సంతోషించాలో, జరుగుతున్న అన్యాయానికి విచారించాలో తెలియలేదు.

"మరి నిన్ను చదివించిందెవరు?"

"అమ్మ" అంది. "మా వూళ్ళో ఒకటే కాలేజి వుంది. అందులో మా
వి ఇద్దరికైతేళ్ళు చదువుతున్నారు. అందుకని మా "నాన్న" కి నేనూ కాలేజీలో
వటం ఇష్టంలేకపోయింది. చిత్తూరులో చేర్పించారు. అక్కడే ట్రైవూ,
ర్టిఫికేటూ పాసయ్యాను."

"నీతో నీ కిష్టంలేని పనులు చేయించే హక్కు మీ వాళ్ళకి లేదు" అన్నాను.

"నేను చదువుకున్నాననీ, సొసైటీలో డిగ్నిటీతో తిరుగుతున్నాననీ మానాక
వయ్య బలవంతం ఎక్కువయింది. ఇలా డిగ్నిఫైడ్‌గా వుంటే మంచి కట్నమిచ్చి
ర్తారట. రేటిక్కువ పలుకుతుందట" నవ్వింది. ఆ నవ్వు వెనక ఆకాశమంత
ధ, అఘాతమంత వ్యథ.

మనిషి జీవితంలో పుట్టినప్పటినుంచి చచ్చేదాకా చేయాల్సిన విధులకు,
మూలూ నిబంధనలూ లిఖించారు స్మృతికారులు! వాటిని అనుసరిస్తూ
ంటాలూ, కర్మలూ, శోభనాలూ, తద్దినాలూ చేస్తూ తృప్తిపడుతూ వుంటాం.
ీ మనసులోని స్వార్థానికి తద్దినాన్నీ, నైచ్యానికి కర్మనీ చేసి కడిగేసుకోవటానికి
ప్రయత్నిస్తుంటాం.

మొగవాడి కోరిక తీర్చటానికి స్త్రీ అవసరం కాబట్టి, భార్యతో ఆ అవసరం
ని వేళల్లోనూ తీరదు కాబట్టి గౌరవప్రదంగా ఒక కులాన్ని ప్రవేశపెట్టుకున్నాడు
గవాడు. ఆచారవ్యవహారాలూ, సాంప్రదాయాలూ అన్నీ సమయానుకూలంగా
ర్పీకరించి తన మార్గం స్వార్థంతో సులువు చేసుకున్నాడు.

"ఏమిటలా ఆలోచిస్తున్నారు?"

"ఏమీలేదు" అన్నాను.

వాతావరణాన్ని తేలిక చేయటంకోసం ఆమె నవ్వుతూ అన్నది. "నేను
వయ్యకు సలహా చెప్పాను. 'ఇద్దరు కూతుళ్ళలో చిన్నదాన్ని నాతోపంపు.
ద్దరం కలిసి ఏదాదిలో పెద్దదాని పెళ్ళికి కావల్సింది సంపాదించి పంపుతాం.
మాత చిన్నది కూడా మర్యాదగా వెనక్కొచ్చి పెళ్ళాడొచ్చు' అని. అందరికీ
ంత కోపం వచ్చిందో....."

నాకు నవ్వురాలేదు. ఎవరిమీదో తెలియని కసి పెరిగిపోతోంది. ఆమె
లవంచుకుని చెపుతూనే వుంది... "మావయ్య పెద్దకులం స్త్రీని పెళ్ళి
సుకున్నాడు. తాతయ్యకీ, అమ్మకీ కూడా తమ కుటుంబం, ఈ వృత్తినుంచి
రంగా వుండాలని కోరికగా వుంది. వాళ్ళు అలా కంటిన్యూ అవటానికి నేను
యం చేయాలి. ఎందుకంటే... తండ్రి పలానా అని చెప్పుకునే యోగం నాకు
దుగా."

ఇద్దరం కలిసి నడుస్తున్నాం.

"ఇక్కడ మంచి హోటల్ వుంది. వెళ్ళి భోజనం చేద్దామా" అడిగింది. సరే అన్నాను.

చాలా ఖరీదైన హోటల్ అది. ఆమె చకచకా ఆర్డర్ ఇవ్వడం 'ఇలాంటి హోటల్స్‌కి రావటం అలవాటేమో' అనుకున్నాను. నా ఆ గ్రహించినట్టుంది. "మీకు అనుమానం వుంది కదూ" అడిగింది.

"ఏ విషయంలో?"

"ఇంత ఖరీదైన హోటల్స్ ఈ అమ్మాయికి ఎలా తెలుసూ అని"

"నేనది ఆలోచించలేదు."

"మరేం ఆలోచిస్తున్నారు?"

"బిర్యానికీ, పలావ్‌కి తేడా ఏమిటా అని ఆలోచిస్తున్నాను."

ఆమె కాస్త బిగ్గరగా నవ్వింది. అంతలోనే నవ్వు ఆపి అంది- "నేను పతివ్రతనని చెప్పుకోవటంలేదు. ఉద్యోగాల వేటలో ఒక వ్యక్తి పరిచయమయ్యాడు. బాగా డబ్బున్న వ్యక్తి. అందంగా వుంటాడు. అంతే. అతనొక్కడే అలా జరిగిపోయింది."

నేను ప్రశ్నలేమీ అడగలేదు. అడుగుతాననుకుందేమో. కాసేపు నా వైపు చూసి, "దానిక్కూడా మీరే కారణం?" అంది.

ఈ సారి ఆశ్చర్యంగా "నేను కారణమా?" అన్నాను.

"నేను వ్రాసిన ఉత్తరాన్ని మీరు మూర్ఖత్వంగా తీసిపడేశారు. మనసు చెండాడారు. నా అహం బాగా దెబ్బతిన్నది. ఆ సమయంలో ఇతను పరిచయమయ్యాడు. ఓదార్చాడు. పవిత్రమయిన స్నేహం అన్నాడు. 'నీ భావాలూ నా భావాలూ ఒకటే' అన్నాడు. నా భావాల్లో కలిగే ప్రతీ మార్పుకీ, నేను తప్పు చేయటం లేదని సమర్థించుకోవటానికీ కావల్సినంత టైమ్ ఇచ్చాడు. మీ థియరీలో చెప్పింది అర్థంకాలేదు. అతడు ప్రాక్టికల్‌గా చెప్పింది అర్థమైంది" ఆమె నవ్వటానికి ప్రయత్నం చేసింది. "..... దేనికైనా టైమ్ రావాలి కదా."

బేరర్ బిల్ తీసుకొచ్చాడు.

నేను జేబులో చెయ్యి పెట్టబోతే వారించి బిల్ ఎంతయిందో చెక్ ప్లేట్‌లో పెట్టింది. ఆమె చాలా సిస్టమాటిక్‌గా పనులు చేయటం రెండు నెలల్నుంచి గమనిస్తూనే వున్నాను.

ఆమె ఇంటికి వెళ్తూంటే వీధి మొదట్లో ఎదురుపడ్డాడో వ్యక్తి. చూడటానికి లా బాగుందాగా, చదువుకున్నవాడిలా వున్నాడు. "ఇంతసేపు ఏం చేస్తున్నావ్?" అని అడిగాడు. ఆ సంస్కార రహితమైన ప్రశ్నతో అతడామె మావయ్య అని అనుకున్నాను. నేమోహించుకున్న నీచమైన స్వరూపానికీ, ఇప్పుడు చూస్తున్న దానికీ సంబంధం లేదు.

"పైకి పెద్ద పతివ్రతలా మాట్లాడతావ్. వేషాలన్నీ ఇవేగా?" అన్నాడు మళ్ళీ ఒరగా చూస్తూ. పిడికిలి బిగించాను. ఎక్కడ కొట్టాలా అని ఆలోచిస్తూంటే ఆ గురించి తెలిసిన ప్రణవి అడ్డొచ్చి, "మీరెళ్ళండి" అంది కంగారుగా. ఆమెని చూడకుండా అతనితో అన్నాను. "ఒరేయ్! పాతివ్రత్యం అంటే ఏమిట్రా? కూతురి పెళ్ళికోసం మేనకోడలితో వ్యభిచారం చేయించటమా?" అన్నాను.

కోపంతో అతడి మొహం ఎరుపెక్కింది. "ఎవడే వీడు" అన్నాడు.

"నా కొలీగ్" అని నావేపు తిరిగి, "మీకు దణ్ణం పెడతాను. ప్లీజ్ వెళ్ళండి" అంది రుద్ధంగా.

నేను గదికి వస్తూ ఆలోచించాను.

గది తాళం తీసి లోపలికి ప్రవేశిస్తుంటే కాలికి ఉత్తరం తగిలింది. హైదరాబాద్‌లో ఎప్పుడో ఒక టెంపరరీ ఉద్యోగానికి చేసిన దరఖాస్తుకి జవాబు! వెంటనే వచ్చి చేరమని.

* * *

మర్నాడు లంచ్ అవర్‌లో ప్రణవి తన భయానికి కారణం చెప్పింది.

"చిన్న వయసులో అమ్మాయిలు తన బోయ్‌ఫ్రెండ్ గురించి అమాయకంగానో, గర్వంగానో తమ స్నేహితురాండ్రకు చెప్పుకుంటారు. దాదాపు ఆ కుర్రాడితో పెళ్ళి జరిగినట్టే అనుకుంటారు. ఆ తప్పే నేనూ చేసాను. అమ్మ నా స్నేహితురాలిలాంటిది అనుకుంటూ అంతా తనకి చెప్పాను. తనేమో మావయ్యకు చెప్పింది. దాన్ని తను అడ్వాంటేజిగా తీసుకుని, ఆఫీసులో బయటపెడతానని బెదిరిస్తున్నాడు. ఒక వేశ్య కూతుర్నని, ఒకడివల్ల మోసపోయానని తెలుస్తే ఆఫీసులో నా బ్రతుకు ఏమవుతుందో తల్చుకుంటేనే భయం వేస్తుంది."

"మరి ఈ సమస్యకి పరిష్కారం లేదా?"

"ఇంకో ఊళ్ళో ఉద్యోగానికి ప్రయత్నం చేస్తున్నాను. అది దొరికితే ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోతాను."

నేను కూడా రెండురోజుల్లో వెళ్ళిపోతున్న సంగతి చెప్పాను. ఆమె దిగులుగా "మీరూ వెళ్ళిపోతున్నారా?" అంది.

"తప్పదు" అన్నాను పొడిగా.

"నేనో విషయం అడగనా?"

"ఏమిటి?"

"మీరు నన్ను పెళ్ళి చేసుకుంటారా ?"

"పెళ్ళా?" విస్మయం దాచుకుంటూ అన్నాను. "దాని విషయం నేనెప్పుడూ ఆలోచించలేదే ! ఆ ఆలోచన నాకు ఇప్పట్లో రాదు కూడా."

"నేను చెడిపోయినదాన్నని తెలిసినందువల్లా !"

విసుగ్గా ఆమెవైపు చూసాను. కాస్త కోపంకూడా వచ్చింది. "కొన్ని సంవత్సరాల క్రితం నువ్వు నాకు ఓ ఉత్తరం ఇచ్చావు. ఆ రోజు ఆ ఉత్తరంలో అమాయకత్వానికి నాకు నవ్వొచ్చింది. ఇప్పుడు నాకు కోపం వస్తోంది. ఇప్పటి మన పరిచయంలో నువ్వు నన్ను ఏ మాత్రం అర్థం చేసుకోలేదన్నమాట. నా కావల్సిందెప్పుడూ వర్తమానమే. వర్తమానాన్ని ప్రేమించినంతగా నీ భూతకాలాన్ని, భవిష్యత్తుని ప్రేమించను. నిన్ను పెళ్ళి చేసుకోవాలన్న ఆలోచన నాకు వస్తే దానికి నీ స్నేహితుడూ, నీ శరీరమూ అడ్డుకాదు. నేను నిన్ను ప్రేమించకపోవటానికి కారణం నువ్వుకాదు. నేను. నేను ఎవర్నీ ప్రేమించకుండా ప్రేమించాలంటే కాస్త అమాయకత్వమో, ఆత్మవంచనో వుండాలని నమ్మేవాణ్ణి నేను. అందుకని నాకు ప్రేమించటం చేతకాదు....."

ఆమె తల దించుకుని వుంది.

"ఏమిటాలోచిస్తున్నావ్?"

"నేను మిమ్మల్నెలా మార్చగలనా అని! ప్రేమపట్ల మీ అభిప్రాయాన్ని ఎలా పోగొట్టగలనా అని!"

నేను నవ్వి "నేనూ సరీగ్గా అదే ఆలోచిస్తున్నాను."

"ఏమిటి?"

"నేను నిన్నెలా మార్చగలనా అని! ప్రేమపట్ల నీకున్న గొప్ప అభిప్రాయాన్ని పోగొట్టి, మనుషులు ఎంత స్వార్థపరులో ఎలా తెలియపర్చగలనా అని."

"ఆ విషయంలో నాకు కొత్తగా తెలియవలసిందేమీ లేదు. స్వార్థం గురించి మీకన్నా నాకే ఎక్కువ తెలుసు. నేనుండేదే వాళ్ళ మధ్యలోనే." అని ఆగి అన్నది... "కానీ వీటన్నిటికన్నా అతీతమైన ప్రేమ ఒకటి వున్నదని నా అభిప్రాయం."

"లేదని నా అభిప్రాయం."

"చూద్దాం ఎవరు నెగ్గుతారో?"

ఆ రాత్రే నేను ఆ ఊరు వదిలి హైద్రాబాద్ వచ్చేశాను.

మళ్ళీ ఇన్నాళ్ళకే ప్రణవిని తిరిగి చూడటం.

2

చీకట్లు నెమ్మదిగా ముసురుకుంటున్నాయి. కిటికీలోంచి బయటకు
ై గతపుటాలోచనల్లో మునిగివున్నవాడినల్లా, మంచం మీద ప్రణవి
ం గమనించి, "నువ్విక వెళ్ళాలేమో" అన్నాను చీకటి పడిందని సూచిస్తూ.

"ఉహు. ఈవేళ కాకపోతే రేపు వస్తానని చెప్పాను. రేపెలాగూ
ఆదివారమే. మీకేమైనా ఇబ్బందా?"

"అబ్బే! అటువంటిదేమీలేదు."

"నేను స్నానం చేయాలి. ఇంట్లో బట్టలేమైనా వున్నాయా?"

చీరువా తీసి చూసాను. అమ్మువి పాతచీరలు కనిపించాయి.... తీసిచ్చాను.

"వేసుకోవచ్చా?" అనుమానంగా అడిగింది.

"అనుమానం దేనికి? ఇవి అమ్మువే."

"అందుకే అనుమానం వచ్చింది."

మనుష్యులు ప్రతి చిన్న విషయానికీ సెంటిమెంటల్ టచ్ యిస్తారెందుకో
కాదు. "అది చీర. దీని అవసరం యిప్పుడు నీకుంది. అంతే. అంతకంటే
ించాల్సిన అవసరం యింకేముంది?" అన్నాను.

ఆమె వింతగా చూస్తూ బాత్‌రూంలోకి వెళ్ళిపోయింది.

సిగరెట్ అంటించి కిటికీలోంచి మళ్ళీ చూస్తూ కూర్చున్నాను. బయట
మరింత ఎక్కువయింది. మన్మధరావు కొడుకు, కోడలు "జూ" నుంచి
వస్తున్నారు. ఆ పదేళ్ళ పనమ్మాయి రెండేళ్ళ చిన్నపిల్లని ఎత్తుకుని వెనుకే
లేక పడుస్తూ వస్తూంది.

మన్మధరావు గేటు దగ్గరే కొడుకునీ, కోడల్ని ఆపి ఏదో చెపుతున్నాడు.
ద్రయ్యగారి భార్య హఠాన్మరణం గురించి మరెవరూ చెప్పకముందే
ల్లన్న ఆరాటమేమో.

ముగ్గురూ మా ఇంటివైపు చూస్తున్నారు.

అంతలో నా వెనుక అలికిడి అయి వెనుదిరిగి చూశాను. తాలూకు ఆఖరి వెండికిరణం లోపలికి ప్రవేశిస్తూంది. ఆ వెలుగు ప్రసరించి గదంతా వెలుగు నిండినట్లయింది.

ప్రణవి తల తుడుచుకుంటూ గదిలోకి వచ్చింది. ఒక క్షణం ఆమె నిద్రలేవగానే లేక స్నానంచేసి రాగానే తెలుస్తుందని ఎవరో అన్న విన్నాను. ఆ రకంగా చూస్తే ప్రణవి చాలా అందమైనదే. మునుపటి అందం మరింత పెరిగిందనిపిస్తోంది. పాత నూలు చీరయినా .... ఆ అందమేమో పాతదనం కనిపించడలేదు.

"వంట చేద్దామని చూస్తే సామానేం కనిపించడంలేదు." అని

చీకటి పడుతోందనగానే భోజనం విషయం ఆలోచన కొచ్చిన మాట.

"బయటకు వెళ్ళి భోజనం చెబ్దాం" అన్నాను.

"బట్టలు బాగోలేవు. నేనెలా వచ్చేది? నా బట్టలు ఆకి అంది.

భోజనం చేసి రావటానికి బట్టల అందంతో పనేమిటి? ఎప్పుడూ కాన్షస్‌గా ఎందుకుంటారు మనుష్యులు? మంచి చీరలేదు కాబట్టి బయటకు వెళ్ళటానికి కుదరదు కాబట్టి వంట ప్రారంభించాలన్న అర్థం.

"సరే! నేనే వెళ్ళి క్యారియర్ పట్టుకొస్తాను" అంటూ లేచాను.

హోటల్‌కి వెళుతుంటే మన్మధరావు కొడుకు, కోడలు వీరభద్రుడి దగ్గర కూర్చుని మాట్లాడుతూ కనిపించారు. హరి, అతని భార్య కూడా వున్నారు. వాళ్ళను చూస్తుంటే ఏదో సంతాపసభ జరుగుతున్నట్లనిపించి ఒక నాటకం తాలూకు స్టేజీమీద దర్శకుడి కోసం నటిస్తున్న నటుల్లా వున్నారు వారి మొహాలు. (నా ఆలోచన తప్పని తరువాత తెలిసింది.)

నాయర్ క్యారియర్‌లో భోజనం పెట్టించి యిచ్చాడు. ఎవరికోసం ఎవరొచ్చారు? ఎందుకొచ్చారు లాంటి ప్రశ్నలు అడగని నాయర్ అంటే కిష్టం. ఇంటికి వచ్చేసరికి లోపల నుంచి మాటలు వినిపిస్తున్నాయి. ప్రణవి ఎవరితోనో మాట్లాడుతోంది. లోపలికి వెళ్ళాను.

మన్మధరావు.

"రావయ్యా నీ కోసమే చూస్తున్నాను....." అన్నాడు నన్ను చూసి కుర్చీలో కూర్చున్న తీరు చూస్తుంటే వచ్చి చాలాసేపే అయినట్లు తెలుస్తో

కొన్నాళ్ళు

కూర్చీ టేబుల్‌మీద పెట్టి వెళ్ళి ఎదురుగా కుర్చీలో కూర్చుని సీరియస్‌గా
ని మొహంలోకి చూశాను.

"చెప్పండి, ఏం పనిమీద వచ్చారు?"

"అహా! ఏం లేదు. ఇందాక బ్రాహ్మడెవరో వస్తే మీ అమ్మ గురించి
ర్తాడు. ఆ విషయం చెప్తామని" అన్నాడు నసుగుతూ.

"మాట్లాడాల్సిన అవసరం లేదని చెప్పాగా?"

"అయినా మరోసారి ఆలోచించుకున్నావేమోనని"

"మళ్ళీ మళ్ళీ ఆలోచించాల్సిన పనిలేదు. ఇక మీరు ఆవిడతో మాట్లాడటం
యిపోయిందనుకుంటాను?" అన్నాను.

తల్చిచ్చి "అహ ఏం లేదు. ఈ అమ్మాయిని ఎప్పుడూ చూడలేదుగా!
మా అడిగానంతే. అందులో మీ అమ్మగారి చీర కట్టుకుని వుంటేనూ" అన్నాడు.

"నా స్నేహితురాలు! మా అమ్మ చీర కట్టుకోవటంలో తప్పేముంది?
యిన మీ భార్య ఖరీదైన చీరలు యిప్పుడు మీ పనిమనిషి కట్టుకుంటోంది
! మీ కోడలికి ఆ విషయంలో కోపం కూడా వచ్చి మొన్న అరుస్తుంటే
న్నాను."

మన్మధరావు గతుక్కుమని "ఏవో పాత చీరెలు.... ఖరీదైనవే అనుకో.
ష పోయాక చీరలెందుకు చెప్పు?" అని లేచాడు. అతడు వెళ్ళిపోయాక
ణవి నా దగ్గరకు వచ్చి నవ్వుతూ, "భలే మనిషండీ బాబూ! 'అమ్మా' అంటాడు
లేనేలా చూస్తాడు. వయసు చూస్తే అరవైదాకా వున్నట్లుంది. తను ఏ విషయమైనా
ంక్‌గా మాట్లాడతాడట. నన్ను చూస్తే ఎవరో ఆత్మీయురాలిని చూసి
ట్టుందట....!!" అని మళ్ళీ నవ్వసాగింది. నేను మోనో-టోన్‌లో అన్నాను.
రుగానితో ఒక గంట ఒంటరిగా మాట్లాడే వీలు కలిగితే, ఏ మొగాడయినా
మొదటి పది నిముషాలూ ఆమెని పొగడటానికీ, తరువాత అరగంటా తన
ంకెన్ను గురించి చెప్పుకోవటానికీ, మిగతా ఐదవై నిముషాలూ తామిద్దరూ
యబోయే స్నేహం గురించి వివరించటానికీ వెచ్చిస్తాడు. అందుకే నీ మొదటి
త్తరంలో నువ్వు 'స్నేహం' గురించి వ్రాసినప్పుడు అనుకున్నాను-ఇదేమిటా?
బ్బాయి వ్రాయవలసినదంతా అమ్మాయి వ్రాసిందీ అని."

ప్రణవి కాస్త సిగ్గుతో, "ఇంకా ఆ ఉత్తరం విషయం మర్చిపోరా ఏమిటి?"
క్యారియర్ తీసి సర్దసాగింది. నేను ఆలోచనలో పడ్డాను.

నేను జూలో ఒకమ్మాయితో మాట్లాడటం మన్మధరావు కొడుకు చూ
తండ్రి అంటే అసలు పడని వ్యక్తి అయినా సరే, జూ నుంచి రాగానే
పిలిచి మరీ ఈ విషయం చెప్పాడు. అదలా వుంచి, భార్యపోయిన
వుండికూడా వీరభద్రయ్యగారు నేను ఒకమ్మాయిని వెంటబెట్టుకు ఇంటికి
గ్రహించాడు. సంతాపం తెలియచెప్పటానికి వచ్చిన మన్మధరావు కొడుకు
ఆ విషయం ఏదో ఒక సందర్భం కల్పించుకొని చెప్పాడు. చనిపో
గురించి కాకుండా వాళ్ళందరూ ఈ విషయాలు మాట్లాడుకున్నారు!

మన్మధరావు కొడుకు వీరభద్రయ్యగారికి ఏం చెప్పి వుంటాడు?

'పిల్లలు గొడవచేస్తే ప్రొద్దుటే "జూ" కి వెళ్ళిపోయాం. అయి
ఆవిడ పోయిన విషయం మాకు తెలియలేదు. అతడు (అంటే నేను) 'ఆ
కనిపించాడు. మీ ఇంట్లో యింత ఘోరం జరిగిపోయిందని అతడికి
అయినా చెప్పలేదు. ఎవరో గర్ల్‌ఫ్రెండ్‌తో వచ్చాడుగా అందుకేనేమో
చాలా సహజంగా తనకు తెలిసిన విషయం బయటపెట్టి వుంటాడు.
నేనా విషయం చెప్తే జూలో ...టున్న భోజనం ఆపేసి వచ్చి వుండేవాడ్ని

"అలాగా! ఆ పిల్లనే అ...కుంటా. వెంటబెట్టుకొచ్చాడు. ప్రస్తుతం
ఇంట్లోనే వున్నారు. నన్ను కూడా పలకరించలేదు" అని వీరభద్రయ్యగారు
చాలా మామూలుగా తను చెప్పదలచుకున్న విషయం చెప్పి వుంటాడు.

తను 'జూ'లో ఆ అమ్మాయితో నన్ను చూశాడన్న విషయంకంటే
"హాట్ న్యూస్" కాబట్టి ఆ అబ్బాయి వెంటనే వెళ్ళి తండ్రికి ఆ వార్త అందించి
అదే సమయంలో నేను బయటకు వెళ్ళానని తెలిసి, విషయం ఏమి
తెలుసుకునేందుకు ఆయన అర్జెంటుగా నా గదికి వచ్చేసాడు.

మనిషి తన గురించి ఆలోచించే సమయంకన్నా ఎదుటి మనిషి
గురించి ఆలోచించటం కోసం ఎక్కువ గడుపుతాడెందుకని?

వాళ్ళు నా నిజాయితీని గుర్తించాలన్న కోరిక నాకు లేదు. నా గురి
వాళ్ళెలా అనుకున్నా నాకు ఎలాంటి బాధా లేదు. వాళ్ళ ఆలోచనల గురించి
ఆలోచన కూడా నాకు అనవసరం. కాని, ఎదుటివాళ్ళ స్వంత విషయా
కలుగచేసుకుంటూ, "అందువల్లే సమాజం కుళ్ళిపోతోంది. నైతిక విలు
హరించుకుపోతున్నాయ"ని వాపోయేవాడు ముందుగా తన గురించి కొ
ఆలోచించుకోవాలని చాలా కన్వీనియంట్‌గా మర్చిపోతాడు. నేనాలోచి
యిలాంటి మనుషుల మనస్తత్వాల గురించి.

ఆ రాత్రి ప్రణవిని మంచంమీద పడుకోమన్నాను. ఆమెకు త్వరగా పోయే అలవాటుంది. లైట్ ఆఫ్‌చేసి కిటికీలో కూర్చున్నాను. సిగరెట్ ంచాను.

ప్రణవి పడుకుందో లేదో నాకు తెలియదు. మెలకువగా వుంటే ఆమెలో ంటి ఆలోచనలు కలుగుతుంటాయో మాత్రం నాకు తెలుసు. కారణం ీ స్త్రీ ఆమె చూసిన సమాజం అలాంటిది. అందులో ఆమె అనుభవాలు ి వివరంగా చెప్పకపోయినా నాకు తెలుసు.

రోడ్డుమీద జనం ఎక్కువగా లేరు. అప్పుడప్పుడు ఒక స్కూటర్ మాత్రం ోంది. ఇంకో అరగంటయితే సెకండ్‌షో సినిమా వదులుతారు. అప్పుడో హేను నిముషాలపాటు గోల. ఆ తర్వాత అంతా సద్దుమణుగుతుంది. ఆ ్వత కనిపించేవాళ్ళు తక్కువ.

నా ఆలోచన తప్పని నిరూపిస్తూ ఒక నల్లటి నీడ గోడ పక్కగా కదులుతూ ్ర ఎదురింటి గేటు తీసి లోపలకు వెళ్ళింది. సాధారణంగా వాళ్ళ గేటుకి న్మధరావు కోడలు తాళం వేస్తుంది. ఈ రోజు మర్చిపోయినట్లుంది. ంచెవరు? దొంగా? అలా అనిపించలేదు. మన్మధరావు పోర్షను తలుపులు ా దగ్గరగా వేసివున్నట్లు ఆ ఆకారానికి తెలిసినట్లుంది. తెరుచుకుని లోపలకు ుతుందగా గుర్తుపట్టాను. వాళ్ళింట్లో పనిమనిషి. అది నాకంత ఆశ్చర్యం ించలేదు. కాని ఆ తర్వాత జరిగిన విషయం ఆశ్చర్యంకంటే నవ్వు ్పించేదిగా వుంది. పది నిమిషాల తరువాత మన్మధరావు కోడలు ఎందుకో ుటకు వచ్చింది. తీసివున్న గేటుని చూడగానే ఆమెకు విషయం అర్థం ినట్లుంది. మెల్లిగా గేటు వేసేసింది. ఆ తర్వాత మన్మధరావు పోర్షన్ తలుపు ుటనుంచి గొళ్ళెం వేసేసి మెల్లిగా తన పోర్షన్‌లోకి వెళ్ళిపోయింది. నాకు ిసినంతవరకు ఆ పోర్షన్‌లోకి మరో ద్వారం లేదు.

మన్మధరావు కోడలు ఏం సాధించదలచుకుందో నాకు అర్థం కాలేదు. న్ని తొందరపాటు పనులు చేసి మనిషి నష్టపోవచ్చన్నమాట మాత్రం వాస్తవం.

పక్కన అలికిడయితే తలతిప్పి చూసాను. బయటనుంచి పడ్తున్న చిరు ుగులో ప్రణవి రూపం అస్పష్టంగా కనిపిస్తోంది. ఎదురుగా ఉన్న కుర్చీలో ార్చుంది.

"నిద్రపట్టడం లేదా?" అడిగింది.

"చాలా ఆలస్యంగా నిద్రపోతాను. రోజూ నా కార్యక్రమం ఇదే" అన్నాను ారో సిగరెట్ వెలిగిస్తూ.

"ఇలా కూర్చుని ఏం చేస్తారు?"

"ఆలోచిస్తాను. ఏదో ఆలోచన. కొన్ని ఆలోచనలకు అర్థం ఉం ఒక్కోసారి చిన్న చిన్న సంఘటనలే రాత్రంతా నిద్రపోనివ్వ. ఇప్పుడే అ తెలుసా. ఎదురింట్లో మన్మధరావు గదిలోకి వాళ్ళ పనిమనిషి రహ వెళ్ళింది. ఆయన కోడలు చూసి, బయట గొళ్ళెం పెట్టి వెళ్ళిపోయిం ప్రొద్దుట ఏం జరుగుతుంది?" అడిగాను.

"ఏముంది, నలుగుర్లో నవ్వులపాలవుతాడు. బుద్ధి తెచ్చుకుంటాడు వెధవ. చూస్తే అరవై ఏళ్ళు దాటినట్లుంది. ఇంకా ఇవేం బుద్ధుల్లో పోదు నవ్వుతూ. ఆమెవైపు కన్నార్పకుండా చూశాను. 'ఆమెకు ఆ విషయం సంగ కలిగించిందా?' అని ఆశ్చర్యంగా అనిపించింది. "అంతకంటే ఎక్కువ ఏ ఆలోచించలేకపోయావా?" అన్నాను.

"ఆలోచించడానికేముంది? వాళ్ళకది అలవాటే అనుకుంటాను. బ్యా రహస్యంగా సాగింది. ఇక బయటపడుతుంది. నలుగురూ నవ్వుతారు' అ

"ఈ విషయం నలుగురికీ తెలీదు" అన్నాను. "రేపు ప్రొద్దుట అ కొడుకే తలుపు తీస్తాడు. కొడుకుముందు తాయనకు ఇలాంటి విషయా సిగ్గుండదు. 'కొడుకు దగ్గిర సిగ్గేమిటి?' అనుకుంటాడు. ఈ మొత్తం వ్యవహా కోడలుది అందరికన్నా ఎక్కువ స్వార్థం. ఈ రోజునుంచీ ఆవిడకు అ అవకాశం. భర్తని సాధించడం మొదలుపెడుతుంది. ఇకమీదట భర్త ఎప్పుడు తిట్టినా, అతని తండ్రి ప్రస్తావన తెచ్చి, అతడి నోరు మూయిస్తుంది. ఆ రకం ఆవిడ ఆధిపత్యం స్థిరపడుతుంది. నేనాలోచించేది ఇవన్నీ కాదు, ఆ పనిమ సంగతి. ఆమె ఇంటి పరిస్థితి ఏమిటో నాకు తెలియదు. సాధారణంగా మీ పడిలే సమయానికి వెళ్ళిపోతుంటుంది. కాని ఈ రాత్రి బయటకు వెళ్తే ఏం జరుగుతుందో తెలియక ఎంత కంగారుపడుతుంది? రేపు ఉదయం ఆ పరిస్థితి ఏమిటి? రాత్రి ఆమె పిల్లలు లేచి ఏడిస్తే, ఆవాడ అంతా తెలిస్తే ఆ గతి ఏమవుతుంది? నేనా విషయం ఆలోచిస్తున్నాను. ఈ సమాజంలో పురుషు నీతి, స్త్రీకో నీతి స్థిరపడిపోయి వున్నాయి. స్త్రీ వ్యభిచారం ఎందుకు చేస్తుం నాలుగు డబ్బుల కోసమో లేక పురుషుడికి భయపడో ఆ స్త్రీ ఈ పని చేస్తుం మన్మధరావు మీద ప్రేమ వుండికాదు. ఆమె విధవరాలు. ఇద్దరు పిల్లల త్ల

"కానీ వాళ్ళలో ఇవన్నీ మామూలే కావచ్చు కదా!"

"ఎవరికి ఏది మామూలు ప్రణవీ? ఒక పర్ణానికి ఒకటి సాధారణం కన్నీ ఎప్పుడూ నిర్ణయించకు. ఆమెకది మామూలే అనుకుంటే అంత ళ్ళంగా రానవసరంలేదు."

ప్రణవి మాట్లాడలేదు. ఆమె ఆలోచిస్తోందని నాకు తెలుసు. తన లోని అనుభవాలని నెమరు వేసుకుంటోందనుకుంటాను.

"నీకెందుకు నిద్ర పట్టడంలేదు?" అడిగాను.

"ఇక నిద్రపట్టదు కూడా. ఇంతకాలం ఒక రకమైన ఆలోచనలు. ఇప్పుడు రకం ఆలోచనలు. అమాయకత్వం ఇచ్చినంత నిశ్చింత ఇంకేదీ నుకుంటాను. కొద్దిగా ఆలోచించే జ్ఞానం వస్తే అంతా వ్యధే. అలా అని ్ని ఆపలేం కదా. అయినా మీరు స్త్రీ గురించి కూడా ఇంతగా ఆలోచిస్తారని తెలియదు. అంత ఆలోచించేవారు అప్పట్లో నాకు ఆసరా ఎందుకు పోయారు?"

"ఒకరి ఆసరా అనేది లేకుండానే నువ్వు నీ జీవితంలో స్థిరపడే ధైర్యం కోవాలని నేను అనుకున్నాను. సమస్య నీది. అది పరిష్కరించుకోవాల్సిన రం నీకుంది. అందుకే చదువు అయిపోగానే ఎక్కడకు వెళుతున్నానో పండా కూడా వచ్చేశాను. సెంటిమెంట్లు, త్యాగాలు అనేవి నా డిక్షనరీలో దాలు. వాటికి విలువనివ్వను. నా మనస్సుకు నచ్చని పని చెయ్యను , నువ్వు నన్ను ప్రేమిస్తున్నది నీ ఓదార్పు కోసం, నీ సమస్యలు తీర్చుకోవటం , నీ సెక్యూరిటీ కోసం" అని నేను అనుకున్నంత కాలం' నేను నిన్ను ఎలా ూర్తిగా ప్రేమించగలను?"

ఆమె చాలాసేపు మౌనంగా వుండి నెమ్మదిగా అంది-

"నేను చాలామంది మగవాళ్ళను చూసాను. ఎక్కువమందిలో పురుషత్వం పురుషాహంకారమే ఎక్కువ. స్త్రీకేమీ తెలీదని ఆమెకి అంతా తనే చెప్పాలని కుంటారు ప్రతి మొగవాడూ."

"నాలాగ."

"ఛ, మీలా కాదు. మీలో స్వార్థంలేదు. నేను చూసిన ప్రతి మొగవాడి ట్రం' వెనుకా, దాని కేంద్రం అతడి స్వార్థమే."

"నాలో స్వార్థం లేదని ఎందుకనుకుంటున్నావు?" నవ్వుతూ అడిగాను. నవ్వటం చాలా తక్కువ. నా ప్రశ్నకి సమాధానంగా ఆమె అన్నది-

"నిన్న రాత్రి మీరు నా దగ్గరికి వచ్చే ప్రయత్నం ఏదీ చేయకపో
నా కొక కొత్త పాఠం. ప్రపంచం గురించి నాకు అంతా తెలుసనుకుం
కానీ అనుభవాల ద్వారా నేర్చుకోవటం అనేది జీవితాంతం కొనసాగే ప్ర
అని ఇప్పుడనిపిస్తోంది...."

ఒప్పుకుంటున్నట్టు తలూపాను. "ప్రతి మనిషి తను అనుభవించిం
జీవితాన్ని ఎవరూ అనుభవించి వుండరని, తను అర్థం చేసుకున్నట్టుగా ఎ
అర్థంచేసుకుని వుండరనీ అనుకుంటూ వుంటాడు. జీవితం పుస్తకంలో ప్రతీ
ఒక పేజీలాటిది. విశ్లేషించగలుగుతే ప్రతి అనుభవమూ ఒక అధ్యా
అనుభవాన్ని విశ్లేషించటం కూడా కళే. నిన్న రాత్రి నేను నీ పడక ద
రాకపోవటం నా మంచితనంగా భావించావు నువ్వు. కానీ నీ కన్నా జీవి
బాగా పండిపోయిన అమ్మాయి అయితే అలా రాకపోవటాన్ని ఇంకోలా అనుకు
'తన దగ్గిర మంచితనాన్ని ఎస్టాబ్లిష్ చేసుకునే మొదటి ప్రయత్నం'గా విశ్లే
వుండేది. మరీ అమాయకమైన అమ్మాయి అయితే ఇలా రావటాలూ-పోవటా
ఏమీ ఆలోచించకుండా హాయిగా నిద్రపోయేది. నేను శారీరకంగా తనకి ద
రావాలనుకున్న అమ్మాయి అయితే, అలా రాకపోవటాన్ని నా చేతకానితనం
వూహించుకునేది. కాబట్టి 'చర్య' అనేదానికి ఏ విలువా లేదు. అవతలివా
తీసుకునే విధానాన్ని బట్టి, దాని ఇన్‌ట్రిన్సిక్ వాల్యూ ఆధారపడి వుంటుంది."

ఆమెలో మెచ్చుకోలు కనపడింది. "గొప్పగా ఆలోచిస్తారు మీ
ఆలోచించేదాన్ని అంతకంటే బాగా చెప్పగలరు" అంది. నేను తల అడ్డం
ఊపుతూ, "అది పొగడ్త. ఇంతకంటే గొప్పగా ఆలోచించగలిగే వ్యక్తి ప
తారసపడినప్పుడు, ఆ అనుభూతి ఇంతకంటే గొప్పగా వుంటుంది. అయి
ఈ ప్రపంచంలో, జ్ఞానం గురించి చెప్పే ఇందరు గురువులున్నారు. అ
ప్రవంతి. దానికి లిమిట్ లేదు" అన్నాను.

"మీరు చెప్పింది నిజమే అనుకుంటాను. కొత్త పెళ్ళి కూతుర్ని చ
తనంత అదృష్టవంతుడెవరూ లేరని పొంగిపోయి, కొత్త సంసారం పెట్టి ఇం
చక్కదిద్దుతున్న ఇల్లాలిని చూసి మురిసిపోయి, ఆ తరువాత సూట్ వేసుక
ఆఫీసులో ఇంగ్లీషు గడగడ మాట్లాడుతున్న సెక్రటరీని చూసి తనెంతో కోల్పో
నుకుంటాడు మొగవాడు. ఒక అనుభవంకన్నా కొత్తగా వచ్చే మరో అనుభ
ఎప్పుడూ థ్రిల్లింగ్‌గానే వుంటుంది."

నేనామెవైపు కళ్ళు పెద్దవిచేసి చూసాను. ఒకప్పుడు నాకు అంత మాయకంగా ఉత్తరంగా వ్రాసింది ఈ అమ్మాయేనా అనిపించింది. ఆమె సరీగ్గా నా అభిప్రాయాల్నే వెలిబుచ్చింది. నా జీవిత విధానమే అది. అంతా ఆలోచనే! అంతా విశ్లేషణే!! అంతా అంతర్ముఖమే!!! నాకేదీ సంతృప్తి నివ్వదు. దేన్నీ అనుభవించబోయినా, దాని తాలూకు ఆనందం రెలెటివ్ అన్న భావం నన్ను విప్లవుడ్ని చేస్తుంది. నేను దేన్నీ మనస్ఫూర్తిగా అనుభవించలేను. కోపం, దుఃఖం, అసూయ, ఆనందం లాంటి భావాలేవీ నాకు లోతుగా కలగక పోవటానికి కారణం కూడా అదే. ప్రతి అనుభవమూ నా జీవితం మీద పాదరసంలా జారిపోతుంది. అనుభూతి మిగలదు.

అందుకే నేనెవర్నీ ప్రేమించలేను.

* * *

అర్ధరాత్రి అకస్మాత్తుగా మెలకువ వచ్చింది.

మంచంమీద ప్రణవి గాఢనిద్రలో వుంది. ఆమె పైట స్థానభ్రంశం చెందింది. నిద్రలో చీరె మోకాలిపైకి తొలగి వుంది. మెలిక తిరిగిన నదిలా వుంది. అమెనే చూస్తూ పడుకున్నాను. మొగవాడికీ, స్త్రీకీ ఈ బంధం కావాలనే వుడు (?) పెట్టాడా అనిపించింది. ఇదే ప్రణవి ఒక మొగవాడై వుంటే నేను ఈ త్రి అంత మాట్లాడి వుండేవాడిని కాదు. ఒక స్త్రీని ఇంప్రెస్ చేయటానికి రుషుడు ప్రపంచంలోని విజ్ఞానాన్నంతా తన మాటల్లో కలబోస్తాడని నేనన్నది పట్లకూడా అసత్యం కాదు.

ఆలోచనలతో రాత్రెప్పుడో నిద్రపట్టింది.

బయట పాలవాడి పిలుపుకి మెలకువ వచ్చింది. ప్రణవి గాఢనిద్రలో వుంది. లేచి పాలు పోయించుకున్నాను. నా కయితే అవసరంలేదు గానీ ఆమెకి ఫీ అలవాటు ఉండొచ్చు.

వెప్పులేసుకుని బయటకొచ్చాను. పైకి వెళ్ళి శ్రీనాథ్ ఇంటినుంచి కాఫీ డి తీసుకురావాలని నా ఉద్దేశ్యం. తలుపు తీయగానే వీరభద్రయ్యగారు నిపించారు. నన్నే చూస్తున్నారు. ఒక్కక్షణం ఆగాను. దానికే ఆయన కదిలిపోయి కన్నీళ్ళు పెట్టుకున్నాడు. "చూసావా! మీ అమ్మలాగే అదీ వెళ్ళిపోయింది. నేమైపోవాలనుకుందో, ఏం పాపం చేసానో తెలియడంలేదు."

అవిడ పోయినందుకు బాధో, తనను చూసుకునేవాళ్ళు లేరన్న బాధో ర్థంకాలేదు.

"నిన్న నువ్వు వస్తావని ఎంతో అనుకున్నాం. శ్రీనాథ్ కూడా ఉన్నా చూసావా నా దురదృష్టం. నాకు ఈ పాడు జబ్బు ఎక్కువై చివరి క్షణం కూడా నా చేతులతో చెయ్యలేకపోయాను."

"అనుకున్నవన్నీ అనుకున్నట్లుగా జరగవులెండి" అన్నాను పొడిగా.

"నిజమే నాయనా" అన్నాడు. నేను ముందుకి వెళ్ళబోతుంటే "ఇ వచ్చినట్లుంది, ఎవరా అమ్మాయి?"అని అడిగాడు అసక్తిగా.

ఆగి "నా స్నేహితురాలు! రాత్రి ఇక్కడే వుంది. మీరు చూసా అన్నాను. ఆయన ఆశ్చర్యంతో నోరుతెరిచే లోపలే బయటకు కదిలాను. తిరిగి వచ్చేసరికి ప్రణవి లేచింది.

ఆఫీసుకి వెళ్ళేముందు ఆమె ఇల్లంతా సర్దిపెట్టింది. నా నుంచి ఎట్ మెప్పునీ ఆశించలేదు. అది నాకు సంతోషం కలిగించింది. స్నానం చేసి, తన బట్టలు వేసుకుంది. ఆమెను వాళ్ళ స్కూలు ఆఫీసు దగ్గర వది దార్లోనే భోజనం చేసి మరీ వచ్చాను. ఆ రోజు కూడా ఆఫీసుకి సెలవే.

ఏం చెయ్యాలో తోచక మంచంమీద పడుకున్నాను. అదోరకం సువా రాత్రి దానిమీద ప్రణవి పడుకుందని, ఆమె తలలో పెట్టుకున్న మల్లెల వాసన అనీ గ్రహించాను. నా ఆలోచన ఆమె మీదకి మళ్ళింది.

"వచ్చేవారం రావాలనిపిస్తే రానా?" వదలి వస్తుంటే చిన్నపిల్లలా అ అడిగింది. రావాలనిపిస్తే రావచ్చని చెప్పి వచ్చాను.

ఆ విషయమే ఆలోచిస్తూ వుండగా శ్రీనాథ్ వచ్చాడు. "పడుకున్నా తర్వాత వస్తాలే" అని వెళ్ళిపోబోతుంటే, ఫర్వాలేదు కూర్చోమన్నాను. ఆవి ఇంట్లో ఎవరూ లేదు. కూర్చుంటూ అన్నాడు-

"నీకు వంటరితనం బాగా అలవాటయి పోయినట్లుంది. ఒకప్పు నిన్ను చూసి జాలిపడేవాడిని. కాని ఇప్పుడు అసూయగా వుంది. అన్నట్లు ని ప్రశ్న అడగనా?"

ఆ ప్రశ్న వస్తుందని నాకు ముందే తెలుసు. నవ్వి-

"ఆ అమ్మాయి ఎవరు? ఎందుకొచ్చిందీ అనేగా. పదేళ్ళుగా నాకు తెలి అమ్మాయి. నిన్న అనుకోకుండా కలిసింది. ఇంటికొచ్చింది. పేరు ప్రణవి" అన్నా

"రాత్రి ఇక్కడే ఉందటగా. వేరే ఆలోచన ఏమన్నా ఉందా అని."

"ఊహు. నువ్వనుకుంటున్న ఆలోచన అసలు లేదు."

"ఆమెకు పెళ్ళయిందా?"

"లేదుగానీ నువ్వొచ్చి గంటయినా అయిందో లేదో అప్పుడే ఈ వార్త
ఎవరందించారు?" అని అడిగాను.

"ఇందాక భోజనానికి హోటల్‌కి వెళుతుంటే, ఎదురింటి మన్మధరావు
పించి చెప్పాడు."

"ప్రొద్దుట ఆయన ఇంటి తలుపు ఎవరు తీశారో చెప్పలేదా?" కనికి
ా ఆతీతుడిని కాదు.

"తలుపు తియ్యడమేమిటి?"

రాత్రి జరిగిన విషయం చెప్పాను.

"హరినీ! ఎంతో ఏకపత్నీవ్రతుడిలాగా కబుర్లు చెప్పావే. ఈసారి
పించనీ అదీ అడుగుతాను."

శ్రీనాథ్ మాటలింకా పూర్తికాలేదు. బయట గొడవ వినిపించింది.
కిలోంచి చూసాం. ఆ పనిమనిషి తాలూకు బంధువులు కాబోలు మన్మధరావు
ట్లో గొడవ పడుతున్నారు.

"ఏందయ్యా చెప్తావు దాన్ని పెళ్ళి చేసుకో. అదే మా కులంలో తీర్పు"
టున్నాడొక వృద్ధుడు. మన్మధరావు బిక్కమొహం వేసుకొని చూస్తున్నాడు.
డుకు, కోడలూ తలుపు బిగించుకుని లోపల కూర్చున్నట్లుంది. అతడికి సాయం
వ్వరూ లేరు.

"డబ్బు కావాలంటే ఇచ్చాగా" నసుగుతున్నాడు మన్మధరావు.

"డబ్బు తీసుకోవడానికి అదేమన్నా వ్యభిచారమనుకుంటున్నావా? అవన్నీ
గవు. అదిక నీ పెళ్ళామే. ఆ పిల్లలు నీ బిడ్డలే."

ఆ మాటతో మన్మధరావు కొడుకు బయటికి వచ్చాడు. "లోపలకి రండి.
పల మాట్లాడుకుందాం" అంటూ వాళ్ళని తన ఇంట్లోకి తీసుకెళ్ళాడు.

అదంతా చూస్తూ శ్రీనాథ్ "ఈ కొడుకు పాపం మంచివాడిలా ఉన్నాడే"
న్నాడు.

"కాదు. భయంతో తన తండ్రి ఎక్కడ ఆమెకి ఆస్థిలో భాగం ఇస్తానం
డేమో అని కంగారుపడి గదిలోంచి బయటకు వచ్చి ఉంటాడు" అన్నాను.

శ్రీనాథ్ చకితుడై చూసి, "నీవన్నీ వింత ఆలోచనలోయ్. కాని వాటిల్లో
ం వుంటుంది. అదే ఆశ్చర్యం" అన్నాడు. నవ్వి ఊరుకున్నాను.

"హరిని కలిసావా? పాపం ఎలా జరిగిపోయిందో" అన్నాడు.

"నేను కలవలేదు."

"కాస్త అనునయించి వస్తే అయిపోతుంది. లేకపోతే బావుండు వెళ్ళకపోయావా?"

"ఏం చెప్పను? 'మీ అమ్మగారు పోయారు, మీరు చాలా బాధపడుతున్నారు. అదే జబ్బుతో వున్న మీ నాన్నగారు పోతే బావుండేది. వీళ్ళు సుఖపడే వాళ్ళు' అని చెప్పనా?"

"ఛ! అలా చెప్తారా ఎవరైనా?"

"మనం మనసులో అనుకుంటున్నదదేగా?"

"అవుననుకో, కాని అలా చెపితే బాగోదు. బాధపడతారు."

"అందుకే ఏమీ చెప్పలేదు. ప్రతికి వున్నప్పుడు ఆవిడేం సుఖపడింది. నా ఉద్దేశ్యంలో ఆవిడ చచ్చిపోయే సుఖపడింది. లేకపోతే ఆయన అలా మంచాన పడివుంటే, ఆవిడ మొహం చూసేవాళ్ళు కూడా ఎవరూ లేరు. ఆవిడ ఇంకా వున్నందుకు తిట్టుకునేవారు."

"నిజమేలే. అది పోనీ ఇక. నేను కొత్తగూడం వెళ్ళానని చెప్పానా అనుకోకుండా ఒక స్నేహితుడు కలిసాడక్కడ. వాళ్ళింట్లోనే రెండు రోజులున్నాను. భలేగా గడిచింది. ఆ దంపతులు ఎంత ఆనందంగా వున్నారో చెప్పడం చూడముచ్చటగా అనిపించింది. వచ్చేవారంలో మళ్ళీ వాళ్ళింటికి రమ్మని ఆహ్వానించారు. మళ్ళీ సోమవారం సెలవుంది. శనివారం వెళితే ఇంకా మంగళవారం ఉదయానికి వచ్చేయొచ్చు. వస్తావా?"

"నేనెందుకు? నాకు వాళ్ళు తెలియదు."

"ఫర్వాలేదు. వాడు చెప్పాడు ఫ్రెండ్స్‌ని కూడా తీసుకురమ్మని. ఎంతమంది వస్తే అంత సంతోషిస్తానన్నాడు. చాలా బ్రాడ్‌మైండెడ్ ఫెలో. అతని భార్యకూడా అంతే. వాళ్ళది లవ్ మేరేజ్‌లే. వాళ్ళ వాళ్ళంతా వీళ్ళని వెలివేసారు. అందుకే స్నేహంకోసం పడిచస్తాడు. తప్పకుండా రా వెళ్దాం. అన్నట్లు వాడికి భద్రాచలం గోదావరి ఒడ్డున ఒక ఇల్లుందట. పెద్దతోటా అదీ చాలా బాగుంటుందట. అక్కడికి వెళదామన్నాడు. కిన్నెరసాని కూడా వెళ్ళొచ్చు. వాడికి కారు కూడా ఉంది."

"ప్రణవి వస్తుందేమో, వీలయితే వస్తానంది."

"వస్తే తననూ తీసుకెళదాం. వాడి వైఫ్ చెప్పింది కూడా మన్ని ఫామిలీస్‌తో రమ్మని. ఆవిడ ఏమీ అనుకోరు. ఆ నమ్మకం నాకుంది."

ప్రణవి వస్తానంటే వెళ్ళొచ్చు" అన్నాను. శ్రీనాథ్ ఒక్కడే అయితే ఆ
దొరుకొదుతుంది. కొందరితో మాట్లాడితే కొత్త ఆలోచనలతో మెదడు
ళ్ళు లేదా హృదయం తేలికవదు. శ్రీనాథ్ ఆ రకం.
ఈ సాయంత్రం ప్రణవికి ఫోన్ చేసాను. నాకంఠం వినగానే ఆమెలో
ం కొట్టొచ్చినట్టు కనపడింది. "ఏమిటి విశేషం!" అని అడిగింది.
మేము కొత్తగూడెం, గోదావరి ట్రిప్ గురించి చెప్పాను. ఆమె ఫోన్‌లోనే
ంతో చిన్నపిల్లలా కేకవేసింది. "తప్పకుండా వస్తాను" అంది
ుగా....
"సెలవు దొరుకుతుందా?"
"ఎప్పకపోతే ఉద్యోగం రిజైన్ చేసేస్తాను" అంది దృఢంగా. నేనూ నవ్వి
ట్టేశాను. వాకూ చాలా ఉత్సాహంగా వుంది. సాయంత్రం అవటంవల్ల
ఉత్సాహమో, ఆమెతో మాట్లాడటంవల్ల వచ్చిన ఆహ్లాదమో తెలీదు.
ఈ ప్రణవి నచ్చింది. ఎవరి గురించీ చెడుగా మాట్లాడదు. అన్నిటికన్నా
గా, తన బాధను చెప్పుకోని వ్యక్తి మనకు నేస్తం అవటం మనం చేసుకున్న
ం.
గోదావరిలో, ప్రణవితో కలసి ఈత కొట్టటం గురించి ఆలోచిస్తూ ఆ
ంతోపాటు రెండు జేబుల్లో చేతులు పెట్టుకుని తాఫీగా నడకసాగాను.
ఆహ్లాదంగా వుంది నాకు!
శూలంతో వెనకనుంచి వెన్నులో పొడిచినట్టు, వణికేను.
నడక ఆపుచేసి అలాగే ఫుట్‌పాత్‌మీద నిలబడ్డాను. వళ్ళంతా చెమటలు
. దాదాపు అయిదు నిముషాలు అయ్యాక కాస్త తగ్గింది.
డాక్టర్‌గారి క్లినిక్ దగ్గరే వుండటంతో అటు నడిచాను. అప్పటికే రిపోర్టులు
ిచ్చి చాలా కాలమయింది.
నేను వెళ్ళేసరికి క్లినిక్ ఖాళీగా వుంది. ఆయన ఎవరితోనో ఫోన్‌లో
డుతున్నాడు. ఆ రాత్రికి జరగబోయే పార్టీ గురించి అనుకుంటాను. "నాకు
ా బాటిల్ బీర్ కావాలి. శేఖర్‌కి స్కాచ్, విస్కీ వులాదా?" అని అడుగు
ు. నేను లోపలికి ప్రవేశించటం చూసి కూర్చోమన్నట్టు కుర్చీ చూపించాడు.
"పదిరోజుల క్రితం వచ్చాను. మీరు లేరు. రిపోర్టులు ఇచ్చి వెళ్ళాను"
ు. అతడు నా మాటలు వింటూ ఫోన్‌లో సంభాషణ సాగించాడు. "డిన్నర్‌కి
పరిమళ కూడా వస్తోంది. జిన్ తెప్పించు" అని ఫోన్‌లో చెప్తూ డ్రాయర్

తీసాడు. "ఇలా రిపోర్టులు మా దగ్గిర పడేసి వెళ్ళిపోయి తీరా ఇ
తరువాత వస్తే ఎలా?" నాతో అని, ఫోన్‌లో "..... రాత్రికి పరిమళ చ
అక్కడ వుండిపోతాం" అన్నాడు. నేను వున్నానని కూడా పెద్దగా గుర్తు
అతనికి. అప్పటికే రాత్రిలోకి వెళ్ళిపోయినట్టున్నాడు. ఫోన్‌లో మాట్లా
కవర్‌లోంచి రిపోర్టులు తీసాడు. అట్నుంచి ఎవరో జోకు వేసినట్టుంది ని
నవ్వేడు. రిపోర్టులు తీసి పరీక్షగా చూస్తూ, ఫోన్‌లో "కావాలంటే నువ్వ
కిడ్నీ ఫై తెచ్చుకో" అంటూ అరచేత్తో ఫోన్ కూడా మూయకుండానే
నా ముందు పడేసి, "రెండు కిడ్నీలూ పాడయ్యాయి. ఒకటి పూర్తిగా పా
ఇదే పొజిషన్ కంటిన్యూ అవుతే ఆర్నెల్లకన్నా బ్రతకటం కష్టం" అన్నా

అకస్మాత్తుగా ఆ గది నిశ్శబ్దంగా అయిపోయినట్టు అనిపించింది
ఇంకా ఫోన్‌లో మాట్లాడుతూనే వున్నాడు. "..... లేదు. నా బ్రాండ్ గోల్డ్ ఆ
స్కాచ్ దొరక్కపోతే శేఖర్‌కి పీటర్ స్కాచ్ తెప్పించు ..... వన్‌మినిట్
రిసీవర్‌కి చెయ్యి అడ్డుపెట్టి నేనింకా మాట్లాడవలసిందేమైనా వుందా
చూసాడు.

"కిడ్నీ ఆపరేషన్‌కి ఎంత ఖర్చవుతుంది?" అన్నాను. నాకు ఆల్రెడీ
తెలుసు. అయినా ధృవపర్చుకోవటం కోసం అడిగాను.

"లక్ష" .... అంత నీ దగ్గిరుందా అన్నట్టు వినిపించింది
"అదీగాక ఎవరయినా మీ బంధువులు ఓ కిడ్నీ డొనేట్ చేయాలి."

"నాకు బంధువులు ఎవరూ లేరు" అన్నాను. మార్టిన్ గుర్తొ
కానీ ఆ మూత్రపిండం నాకు సరిపోదనుకుంటాను.

ఇంకెవరిదయినా పనికొస్తుందిగానీ అది రిస్కు. దానికి ప్రే
పట్టుకోవాలి. లేదా పేపర్లలో ప్రకటన వెయ్యాలి. ప్రస్తుతం రేట
వుందనుకుంటాను.

అంటే నేను ఆర్నెల్లకన్నా పైగా బ్రతకాలంటే మొత్తం రెండు ల
సంపాదించాలన్నమాట!

ఆర్నెల్లలో రెండు లక్షలు కాదుకదా- రెండు వేలు సంపాదిం
కూడా కష్టమే.

అంతకన్నా ఆర్నెల్లపాటు మరణంలో ఆనందాన్ని వూహించుకో
సులభమైన పని! ఆ రోజు పెళ్ళి బారి నుంచి తప్పించుకోవా
పరంధామయ్యగారితో వేసిన జోకు ఈ రోజు నిజమైంది. కానీ నాకు
తెప్పించే జోకు కాదది!

.... రిపోర్టులు ఆయన బల్ల మీదే వదలి బయటకొచ్చేసాను. వెనుక హోరో ఆయన ఇంకా ఆ రాత్రి పార్టీ గురించి మాట్లాడుతూనే వున్నాడు.

అయిదు నిముషాల క్రితం నేను మనిషిని. ఇప్పుడు జీవచ్ఛవాన్ని - నాకు బాధగా వుందా? ఏమో....

ఇటువంటి విషయాల్లో - వార్త తెలియగానే షాక్ తగులుతుంది. ఆ షాక్ తగ్గాక నెమ్మదిగా బాధ మొదలవుతుంది. ఆక్సిడెంట్‌లో బలమైన గాయాలు తగిలినప్పటి పరిస్థితి కూడా అంతే.

జీవితంకన్నా గొప్ప ఆక్సిడెంట్ మరేముంది?

www.vaartaonline.com

అధ్యాయం - 5

ఆ రోజు ఆఫీసుకి త్వరగా చేరుకున్నాను. ఫైల్స్ తీసి పని పోయాను.

"అరె! అప్పుడే వచ్చేసావా? అంతా సరిగ్గా అయిపోయిందా?" మయ్య వచ్చి పలకరించాడు. నా తల్లి మరణం అన్న టాపిక్ మార్చ వదిలేటట్టు లేదు. కేవలం నా మరణం మాత్రమే దీన్ని అధిగమించగ అవుతుందేమో.

"ఎలా పోయిందట?"

"హార్ట్ ఎటాక్"

"డాక్టర్ దగ్గరకు తీసుకెళ్ళారా?"

"నిద్రలోనే పోయింది."

"ఓహో పోనీలే అదృష్టవంతురాలు. బంధువులంతా వచ్చారా?"

"ఆ ఊళ్ళోనే ఉన్నారు" పొడిగా అన్నాను. సత్యానికీ విషయం తెలుసు. నన్ను రక్షించటానికా అన్నట్లు "ఇంతకీ పండగ బాగా జరిగి రావుగారిని పిలిచారా?" అని అడిగాడు పరంధామయ్యని.

"ఆ, నేను పిలవడమేమిటి, ఆయనే వచ్చేసారు. ఆయనింట్లో ఏదీ సరిగ్గా చేయదట. మొన్నయితే కోపం వచ్చి పుట్టింటికి వెళ్ళిపోయిం అందుకే మా ఇంటికి వచ్చేసారు."

"కొత్త అల్లుడిలాగా"

ఆ మాటలకి అయన నొచ్చుకోలేదు. "అల్లుడు కాదోయ్, కొడుకు తండ్రిలాంటివారు' అని కొత్తబట్టలు పెట్టి కాళ్ళకు నమస్కరించాడు. మా ఇంట్ పాడికీ అయనే బట్టలు తీసుకొచ్చాడు. భలే సెలక్షన్‌లే ఆయనది."

"మరి మీతో మీ అసలు అల్లుడు కనిపించలేదేం?" సత్యం అడు చేత వాగించాలని చూస్తున్నాడు.

"క్యాంప్ కెళ్ళాడు. ఉళ్ళో లేడసలు."

"అరే! అతని ఉద్యోగం పోయిందనీ, ఇంట్లోనే వున్నాడనీ తెలిసి ఇల్లు కూడా మారుస్తున్నాడని చెప్పాడుట."

"ఆ, ఆ పనిలోనే బిజీగా వున్నాడు. అందుకే రాలేదు" తరువాత అని, పనున్నట్టు అక్కడినుండి లేచి వెళ్ళిపోయాడు. సత్యం నావైపు తిరిగి నవ్వు

ఐ ఐదో ఏనుకి జరుగుతున్న విషయం తెలిసి ఇల్లు ఖాళీ చేయమన్నారుట. ఊరా ఫేమస్ అయిపోయిందా అమ్మాయి" అన్నాడు.

"మరి ఆ అబ్బాయి అంత చేతకానివాడా?"

"ఏం చేస్తాడు పాపం. అయిన వాళ్ళనందర్నీ వదులుకుని వచ్చి ఈ మ్మాయిని పెళ్ళి చేసుకున్నాడు. ఇప్పుడీ పిల్ల ఇలా ప్రవర్తిస్తోందని తన వాళ్ళతో పోలేడు. ఉద్యోగం సరిగ్గా లేదు. వేరే దారిలేకపడున్నాడు. అన్నీ తెలిసి, అర్థం అంత ఎంకరేజ్ చేసే వీడు ఒక తండ్రా?" కోపంగా అన్నాడు సత్యం. తరువాత సెక్షన్‌లో చాలాసేపు సుశీల గురించిన సంభాషణే జరిగింది. నేను గానుగా వింటూ కూర్చున్నాను.

ఆఫీసునుంచి నేను డైరెక్టుగా ఇంటికి రాలేదు. వచ్చేసరికి ఏడున్నర దాటింది. భోజనం చేసి ఇంటికొచ్చాను.

వీరభద్రయ్యగారు మంచంమీద పడుకునే, ఎవరో అమ్మాయితో మాట్లాడుతున్నారు. లోపలికి వస్తున్న నన్ను అదోలా చూశారు. నాకు అర్థంకాలేదు. అమ్మాయి మనకి చీకట్లో వుంది. సరిగ్గా కనబడలేదు. నేను లోపలికి రావటం చూసి లేచి నిలబడింది.

ఆమె పరంధామయ్య కూతురు .....సు.....శీ .....ల!

* * *

ఆశ్చర్యాన్ని నాలోనే దాచుకుంటూ గది తాళం తీయబోయాను. వెనుకనుంచి వీరభద్రయ్యగారు "ఈ అమ్మాయి నీ కోసం గంటనుంచీ చూస్తోంది" అన్నారు. కొద్దిరోజుల తేడాలతో ఇద్దరమ్మాయిలు ఇలా నా గదికి రావటంపట్ల వారి కంఠంలో ఈర్ష్యలాంటిది స్పష్టంగా కనపడుతూంది.

సుశీల నా గురించి వచ్చిందంటే నాకు చాలా విస్మయం కలిగింది. ఇంతకో నేను ఇంతవరకూ ప్రత్యక్షంగా మాట్లాడింది లేదు. అటువంటిది డైరెక్టుగా గదిని వెతుక్కుంటూ వచ్చిందంటే నేను ఆశ్చర్యపోయాను.

సుశీల నా వెనుకే లోపలికి వచ్చింది. "కూర్చోండి" అన్నాను.

"నేనిలా రావటం మీకు ఆశ్చర్యంగా వున్నట్టుంది" అంది కూర్చుంటూ. నేను సమాధానం చెప్పలేదు. ఆమె తిరిగి అన్నది. "...ఆయన ప్రశ్నలతో చంపేసారు, 'నువ్వెవరు? ఆ అబ్బాయి నీకెలా తెలుసు?' వగైరా....."

"ఆయన భార్య మొన్నే పోయింది" అన్నాను.

"చెప్పారు. చాలా ప్రేమించాడట. ఈ ఒంటరితనంతో చచ్చిపోవాలని వుందట."

"అయన ఒంటరే. కొడుకూ, కోడలూ ఆఫీసుకి వెళ్ళిపోతారు

"అది కూడా చెప్పాడు. వీలైనప్పుడు వచ్చి కాస్త పలకరిస్తా అడిగాడు" అంది. చప్పున నేనామెవైపు చూసాను. ఆమె మొహంలో లేదు.

ఒక నిముషం ఆగి, ఆమె తలెత్తి అన్నది- "నా గురించి చాలా చర్చలు జరుగుతున్నాయట కదా!"

ఆ మాటకీ, ఇప్పుడు ఆమె ఇలా రావటానికి ఏం సంబంధం అర్థంకాలేదు. అంతలో ఆమె అంది- "ఆ చర్చల్లో మీరు పెళ్ళాని తెలుసు."

ఈ చివరి మాటతో నా ఆశ్చర్యం మరింత ఎక్కువయింది. తెలుసు?" అని అడుగుదామనుకున్నాను. కానీ అంతలో ఆమె తండ్రి గురి బహుశా పరంధామయ్యగారు చెప్పి వుంటారని అనుకున్నాను. కానీ మే తండ్రీ కూతుళ్ళ గురించి చర్చించే సమయంలో అయన వుంటా అన్న అనుమానం నాకు రాలేదు.

నా ఆలోచనని తెగ్గొడుతూ ఆమె అంది. "ప్రపంచం అంతా మన నవ్వుతున్నప్పుడు, మనని వేలెత్తి చూపుతున్నప్పుడు ఒక్కరి దగ్గర .... కనీసం దగ్గిరయినా మన నిజాయితీ గురించి చెప్పుకోవాలనిపిస్తోంది. నిజాయితీ పెద్దమాటయితే, కనీసం మన వాదన అయినా వినిపించుకోవాలనిప్పు పరిచయస్తుల్లో ఎవరూ ఎటువంటివాళ్ళులేరు. అంతలో మీ గురించి తె పదిమంది ఒక మనిషి గురించి చెడుగా మాట్లాడుతున్నప్పుడు అందులో పె వారున్నారంటే ఆశ్చర్యమే. ఆ ఆశ్చర్యంతోనే మిమ్మల్ని కలుసుకోవాలి అ తప్ప నాకు మరే ఉద్దేశ్యమూ లేదు. ఈ సంభాషణ అయిన తరువాత మనం కలుసుకోకపోవచ్చు కూడా."

నాలాగే ఈమెకి కూడా మనుష్యులపట్ల వున్న ఒకరకమైన 'కని ఆమె కనపడటం గమనించాను. అంతేకాదు. ప్రణవి నా గురించి చేసిన కామెంట్ కూడా వర్తిస్తుంది. మనసులో భావాన్ని మాటల్లో కరెక్టుగా చెప్పగలుగు అభినందిస్తున్నట్టు కాక, అనునయిస్తున్నట్టు అన్నాను. "మన గురించి చ రకరకాలుగా అనుకుంటారు. వాటిని పట్టించుకోనవసరం లేదు"

"మనని మనం సమర్థించుకోవటానికి పైకి అలా అనుకున్నా బాధగానే వుంటుంది. మనసులో ఒకటి పెట్టుకుని పైకి నవ్వుతూ మాట్లాడే

-మం కష్టపడుకున్నవాళ్ళు కూడా – వాళ్ళ మాటల్లో లీలగా ఎక్కడో మనపట్ల
వేవరం వినిపించినప్పుడు...." అంది.

నాకు అర్థమైంది. మొత్తం ప్రపంచంలో కనీసం ఒక్కరు కూడా ఆమె
ని హర్షించినవాళ్ళు వుండి వుండరు. ముఖ్యంగా రావుగారి భార్య ఆమె
మనే ఆఫీసుకొచ్చి దులిపేయటంతో బాగా అప్‌సెట్ అయివుంటుంది.

"నేను మదన్‌ని ప్రేమించి పెళ్ళి చేసుకున్నమాట నిజమే. కానీ ప్రేమంటే
మిటి? మన మనసూ, శరీరం తాలూకు అందమైన ప్రదేశాలు మాత్రమే
ఇతరులకి చూపించటం! అంతేగా!! పెళ్ళిచేసుకున్నాక తెలిసింది మదన్‌కి
స్వీకర్' అంటూ ఒకటి లేదని. నా కోసం తన వాళ్ళందర్నీ ఎంత సులభంగా
మి వచ్చేసాడో, పెళ్ళయ్యాక తన వాళ్ళందరి కోసం అంత బాధపడటం
పెరుపెట్టాడు. వాళ్ళు ఇతని బలహీనత గమనించి భీష్మించుకు కూర్చున్నారు.
ా పిద పంతం సాధించటం అన్నమాట."

'ఆ మాత్రం సాడిజం లేకపోతే మనుషులెందుకవుతారు?' అనుకున్నాను.
ఆమె కొనసాగించింది.

"నన్ను వదిలేసి వాళ్ళ దగ్గరకే వెళ్ళిపొమ్మన్నాను. వెళ్ళడు. వెళితే వాళ్ళూ
ను సరిగ్గా చూడరని అతనికి తెలుసు. ఆర్థికంగా నేను అతనికి కావాలి!!....
ఈ విషయం అర్థమయ్యేసరికి అతని మీద జాలిపోయి ద్వేషం ప్రారంభమయింది.
నకు చిన్నతనంనుంచి ఓ వ్యక్తిత్వం వుంది. కనీసం అలా అనుకోవడంలో తప్పు
రేమనుకుంటాను!... అతన్ని మార్చటానికి ఎంతో ప్రయత్నించాను. చిన్న
ద్యోగంలో ప్రవేశించి, ఆ తరువాత పైకి రావటానికి ట్రై చెయ్యమన్నాను.
వడు. పేపరు చదవటం, భోజనం చేయటం, నిద్రపోవటం, స్నేహితులతో
కటి తిరగటంలో తప్ప మరే దానిలోనూ సుఖం కనిపించదతనికి!... ప్రేమ
టి నాణెం తాలూకు అవతలివైపు రూపం నాకు క్రమంగా కనపడసాగింది.
టితం అనే రేసులో నేను తప్పు గుర్రం మీద కాసానని అర్థమైంది."

కిటికీలోంచి వెలుతురు ఆమె మొహంమీద పడుతోంది. ఆమె తలవంచు
కుని, ఎటూ చూడకుండా మాట్లాడుతోంది. ఆమె మొహంలోని కండరాల
దిగువని బట్టి ఎంత ఎమోషనల్‌ని కంట్రోల్ చేసుకుని మాట్లాడుతోందో తెలుస్తోం
ది. ఎన్ని రోజుల వ్యథని నొక్కిపట్టి ఈ రోజు బరస్ట్ అవుతోందో అనిపించింది.
ఆమె అంది- "నన్ను పెళ్ళిచేసుకోకపోతే తన జీవితం ఇంకా బావుండేదని
వరవే అనేవాడు. అతని పట్ల నిర్లిప్తత నాలో కసిని పెంచింది! ఒక స్త్రీ తన

విలువల్ని కోల్పోవటానికి ఎన్నో పెద్ద పెద్ద కారణాలుండాలి
పురాణాల్లోనూ, పాఠకుల్ని మెప్పించటానికి వ్రాసే నవలల్లోనూ
చదువుతాం. నిజ జీవితంలో అన్ని కారణాల అవసరం వుండదు.
శూన్యమైపోతోందని నాకు రూఢీ అవుతున్న కొద్దీ, నాకు కసి ఎక్కువ
నా మీద నాకే కసి! ఫ్రస్ట్రేషన్! అందర్నీ ఎదిరించి చేసుకుని, భర్తను
కావాల్సింది పొందలేకపోయానన్న చిరాకు!! సరీగ్గా ఆ సమయంలో
అయ్యారు రావుగారు" ఆమె ఆగింది.

నేను సిగరెట్ కోసం వెతుక్కున్నాను. దొరకలేదు. ఒక రోజు
అల్లరి చేయసాగింది. గదిలో చీకటి నల్లటి తెరలా వుంది. లైట్
వద్దని వారించింది.

".... రావుగారు జీవితంలో చాలా సిస్టమాటిక్‌గా వ్యవహరించి
కష్టపడి పైకి వచ్చారు. అనాథ. అయినా ఒగ్గా చదువుకున్నారు. నూ
ఒక స్థానం సంపాదించారు. ఒక డబ్బున్న అమ్మాయిని చేసుకున్నారు
ఈయన్ని అర్థం చేసుకోలేదు. ఫలితం? నాలాగే ఆయనకూడా
ఒంటరి" అని ఆగి ..... "అదీ ఆయన నన్ను నమ్మించటానికి చెప్పిన
వాదన ....." నవ్వింది.

నేను అప్రతిభుడనై ఆమెవైపు చూసాను. ఆమె కళ్ళలో తడి కనిపిం
లేక అది నా భ్రమా? ఏమో.

"స్త్రీ మానసికంగా బలహీనమైనప్పుడు ఏ మాత్రం ఆధారం దొ
అల్లుకుపోదామని చూస్తుంది. నా భర్తనుంచి ఏం కోల్పోయానో దాన్ని రా
నుంచి పొంది, జీవితంలో ఒక లక్ష్యం సాధిద్దామనుకున్నాను. పురుషు
స్త్రీ దగ్గిర ఎన్ని మాట్లాడినా భార్యకే విలువ ఇస్తాడన్న విషయం మర్చిపో
ఇద్దరు స్వార్థపరుల మధ్య నలిగిపోయే నాకు-స్వార్థపు థర్డ్ డైమెన్షన్
తండ్రిలో కనపడింది."

చప్పున తలెత్తాను. ఆమె నావైపు చూడటంలేదు.

"ముప్పై సంవత్సరాలుగా నా తండ్రిని చూస్తున్నా, ఆయన అమాయక
లొక్కుడో, నిజంగానే అన్నీ తెలిసీ ఆత్మవంచన చేసుకుంటాడో నా కింతవ
అర్థంకాలేదు. పండగరోజున రావుగారు బట్టలు పెట్టి ఆయన కాళ్ళకు దణ్
పెట్టడం, ఆయన రెండు చేతులతోనూ ఈయన్ని లేవనెత్తి కళ్ళనీళ్ళు పెట్టుకోవ
ఈ డ్రామాకి పరాకాష్ఠ. దురదృష్టం ఏమిటంటే ఈ డ్రామాలో అందరూ ఫీల్
నేనొక్కడాన్నే వ్యాంప్‌ని" ఆమె తలెత్తి నావైపు సూటిగా చూసింది.

"...రావుగారి భార్య ఆఫీసుకొచ్చి నన్ను చెడామడా తిట్టి, మళ్ళీ ఒకసారి వాళ్ళాయన వైపు కన్నెత్తి చూస్తే రెండుకాళ్ళూ విరగ్గొడతానంది. ఆఫీసులో అందరూ ఈ సీను చూసి మనసారా ఆనందించారు. కానీ ఈ విషయం బాసుకి లేదనీ ఒక్కరికీ తెలియలేదా? రెండు కాళ్ళంటూ విరగ్గొట్టాల్సివస్తే ఒకటి నాదీ, ఒకటి రావుగారిదీ విరగ్గొట్టాలి కదా."

కిటికీలోంచి చల్లటిగాలి లోపలికి వచ్చి శరీరాన్ని వణికించింది.

ఆమె లేచింది."క్షమించండి. అనవసరంగా మీ టైమ్ వృధాచేసాను. ఎవరికో ఒకళ్ళకి నా గురించి చెప్పుకోవాలనిపించింది. అందుకే వచ్చాను. ఇట్స్ ఓన్లీ దాట్ థాంక్స్" అంటూ వెళ్ళబోయి ఆగింది. "మీ ఆఫీసులో అందరూ నా గురించి కథలు కథలుగా మాట్లాడుకుంటున్నప్పుడు మంచిగా పట్టించుకోకపోయినా, కనీసం చెడుగానైనా కామెంట్ చేయరని నాకు మాటల సందర్భంలో చెప్పిందెవరో తెలుసా?"

"ఎవరు?"

"రావుగారు ఖాళీ చేసిన స్థానంలోకి ప్రవేశించటానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్న సత్యం."

ఆమె తలుపు దగ్గరగా వేసి వెళ్ళిపోయింది. చలిగాలి లేదు. అయినా నా శరీరం వణికింది.

సత్యం!

ఆఫీస్ మెయిన్ హాల్లో కుర్చీలో కూర్చుని టేబిల్ మీదకి కాళ్ళు తన్ని పెట్టి, సిగరెట్ తాగుతూ, పరంధామయ్య గురించి, ఆయన కూతురి గురించి రకరకాల కామెంట్స్ చేసే సత్యం, మరోవైపు నుంచి, అదే అమ్మాయి కోసం ప్రయత్నిస్తున్నాడు. ఏ అక్రమ సంబంధాన్ని అందరి ముందు తిడుతున్నాడో, వీరించుకొని జోకులేస్తున్నాడో– ఛాన్స్ దొరికితే తనూ దాన్ని అనుభవిద్దామను కుంటున్నాడు. మనిషిలో ఇంతకన్నా ద్వంద్వ ప్రవృత్తి మరొకటి వుంటుందా?

సత్యం, మదన్, రావుగారు, పరంధామయ్య•నలుగురూ కలసి సుశీలని రేప్ చేస్తున్నట్టు – నేను చూస్తూ నిలబడి వున్నట్టు ఒక కలొచ్చి మెలకువొచ్చింది.

నాకు అమితమైన దుఃఖం కలిగింది. నా దుఃఖం ఆమె పరిస్థితి చూసి కాదు, ప్రేక్షకుడిలా నేను నిలబడి వున్నందుకు.

ఏమీ చేయలేకపోయినందుకు.

2

మూడు రోజుల తర్వాత ఒకరోజు ఆఫీసునుండి ఇంటికి వెళ్ళేసరికి నాథ్ కంగారుగా నా కోసం ఎదురు చూస్తున్నాడు.

"నలుగురు రౌడీలు .... నేను ఎక్కడకు వెళితే అక్కడకు వస్తున్నారు. ఏ ముంలో ఏం చేస్తారోనని భయంగా వుంది" అన్నాడు భయంగా.

"నిన్ను కొట్టాలన్న ఉద్దేశ్యమా? మల్లిక అన్నయ్య కూడా ఉన్నాడా?"

"ఒకసారి వాళ్ళతో కనిపించాడు. తర్వాత వాళ్ళు మాత్రమే కనిపించారు. ండు రోజులుగా జరుగుతోంది" అన్నాడు భయంగా.

"పోలీసు రిపోర్టు ఇవ్వాల్సింది."

"కానీ అవకాశం వచ్చినా వాళ్ళు నన్ను కొట్టలేదు. బహుశా బెదిరిం లనుకున్నారేమో మరి."

"అయినా సరే రిపోర్టు ఇవ్వడం మంచిది. నీ ఫ్రెండు ఆ డి.యస్.పి గ్రకు వెళ్ళి చెప్పు" అన్నాను.

"గుడ్ అయిడియా. ఇవ్వాళే ఆ పని చేస్తాను. ఇంకో మూడురోజులయితే వెళతాగా. అన్నట్లు రెండు రోజులు సెలవుపెట్టు. భద్రాచలంలో బోటు షికార్లు ఏ చేయొచ్చు. శశిధర్‌తో ఫోన్‌లో మాట్లాడాను. నీ స్నేహితురాలిని కూడా ఉకురా" అన్నాడు.

"అలాగే ప్రయత్నిస్తాను" అన్నాను. ప్లెజర్ ట్రిప్పుకని ముందుగా అడిగితే క్షన్ చెయ్యకపోవచ్చు. అమ్మ కర్మకాండలకి అంటే, చెప్పకుండానే శలవిస్తారు. మా వెళ్ళాలనిపిస్తోంది. ఈతకొట్టి చాలా రోజులయింది.

చిత్తూరు వదిలాక నీళ్ళలో ఇష్టం వచ్చినంతసేపు ఈతకొట్టే అవకాశం ళ్ళి దొరకలేదు. ఆ ఒక్క కారణమే నన్ను భద్రాచలం వెళ్ళడానికి వప్పించింది. ుశా నా జీవితంలో అదే ఆఖరి ట్రిప్ అవ్వొచ్చు.

మృత్యువు ఈతకొడుతూ నా దగ్గిరకి వస్తోంది.

* * * *

బస్ టిక్కెట్లకోసం బయల్దేరి వెళ్తూంటే దార్లో వాళ్ళను చూపించాడు థ్. పాన్‌షాప్ దగ్గర నిలబడి సిగరెట్లు కాల్చుకుంటున్నారు. మా ఇద్దరినీ ూడగానే ఆ రౌడీలు మొహాలు తిప్పుకున్నారు.

వాళ్ళ ప్రక్కనించే మా స్కూటర్ దూసుకుపోయింది.

అందులో ఒక రౌడీని ఎక్కడో చూసినట్లు లీలగా గుర్తుంది. ఎక్కడ
ానేను? గుర్తుకు రాలేదు. కాస్త కష్టపడి గుర్తుతెచ్చుకొని వుంటే, ఈ కథ ఇలా
గిసేది కాదు.

3

రాత్రి పది గంటల బస్సుకి టిక్కెట్లు దొరికాయి. బస్ బయలుదేరడానికి
ుందటంతో టీ తాగాలనిపించి వెళ్ళాం. ప్రణవి సామాను పెట్టుకుని ఒకచోట
ర్చునుంది. చాలా ఎగ్జయిటెడ్‌గా వుంది.

టీ తాగుతూండగా శ్రీనాథ్ విపరీతమయిన భయంతో దాదాపు
ికిపోతూ "ఇక్కడ కూడా తగలడ్డారు" అన్నాడు.

"ఎక్కడ వున్నారు?" అడిగాను.

"ఒక్కడే, ఆ గెడ్డంవాడు" అన్నాడు. చుట్టూ చూసాను. కనబడ్డాడు. మళ్ళీ
ే ఆలోచన. ఎక్కడో చూసాను వాడ్ని, ఎక్కడ?

ఆలోచనని ప్రక్కనపెట్టి శ్రీనాథ్‌వైపు తిరిగాను. "నిన్నేమైనా చెయ్యాలని
ళ్ళ ఉద్దేశ్యం అని నేననుకోను. అలాగయితే ఇప్పటికి చాలాసార్లు నువ్వు
ళ్ళకు ఒంటరిగా దొరికావు కాదా?" అడిగాను.

"నిజమేననుకో. రాత్రి కూడా పదింటికి భోజనంచేసి వస్తుంటే నలుగురూ
పించారు. నాకు భయం వేసింది. అందులో మన రోడ్డుమీద ఆ టైమ్‌లో
ఉండదు. కాని దగ్గరకు కూడా రాలేదు" అన్నాడు.

"అదే నేననేది. వాళ్ళకి నిన్ను భయపెట్టాలన్న ఉద్దేశ్యం తప్ప, ఏదో
మ్యాలన్న ఆలోచన లేదు".

"అవుననుకుంటాను" అని కాస్త నెమ్మదించాడు.

అతడిని చూస్తుంటే నాకు జాలివేస్తోంది. చేసిన నేరమేమిటో తెలియ
ుండానే శిక్ష అనుభవిస్తున్నాడు. వాళ్ళకు కావలసిందదే. అతడలా మానసిక
ేదన అనుభవించడం, క్రుంగి కృశించిపోవడం, అతడికేమైనా అవుతుందని
ళ్ళకు భయంలేదు. ఒకవేళ జరిగినా అది మల్లికకు లాభమే అవుతుంది.
ళ్ళమీదకు నేరారోపణ రాదుకూడా.

మల్లిక మాత్రం ఏం సాధిస్తోంది? భవిష్యత్తు గురించి ఆమె ఆలోచన
ఎలాగయివుంటుంది?

ఆ మగవాడు శాశ్వత బంధం కాదు. నాలుగు రోజుల తర్వాత మరో
ని వెతుక్కుంటూ వెళ్ళిపోతాడు. అప్పుడు చిరాకు మొదలవుతుంది. అలవాటు

పడిన జీవితం కొనసాగించలేక, ఇంట్లో అయినవాళ్ళ సహకారం కూడా లేక ఆమె ఎటూ కాకుండా పోతుంది.

బస్‌లో కూర్చున్నాక కూడా నా ఆలోచనలు కొనసాగుతూనే ఉన్నాయి.

ప్రణవి నా ప్రక్కనే కూర్చుంది. ఈమెతో కలిసి ఈ రకమైన ప్రయాణం చేస్తానని నేనెప్పుడూ అనుకోలేదు. ఇది శాశ్వతం కానివ్వనని ఆమెకు తెలుసు కాబట్టి సమస్యలేదు.

సిటీ దాటగానే డ్రైవర్ లైట్లు ఆర్పేసాడు. ప్రణవి నా చేతిని తన చేతిలోకి తీసుకుంది. నేనేమీ మాట్లాడలేదు. కాస్సేపటికి ఆమె తల నా భుజం మీద వాలింది. నేను అభ్యంతరం చెప్పలేదు.

జీవితంలో మొదటిసారిగా ఒక స్త్రీతో ఇంత సన్నిహితంగా కూర్చున్నాను. అది నాలో ఏవో కోర్కెలు రేపుతోంది.

* * *

శ్రీనాథ్ స్నేహితుడి ఇల్లు నిజంగానే చాలా బావుంది. కుటీరంలాంటి ఇల్లు. ఇంటిముందు తోటా, దూరంగా ఉరకలు వేసే గోదావరి. అటుచూస్తుంటే, ఎప్పుడెప్పుడు వెళ్ళి నీళ్ళల్లో దిగి ఈత కొడదామా అనిపిస్తోంది.

ఇంట్లో రామయ్య అనే నౌకరున్నాడు. మా కోసం అన్ని ఏర్పాట్లు చేసే వుంచాడు. కొద్దిగా టిఫిన్‌చేసి, టీ తాగి గోదావరికి బయలుదేరాను. శ్రీనాథ్ నాతో వస్తానన్నాడు. అతడికి ఈతరాదు కాని నది ఒడ్డున తిరగడం ఇష్టం. ప్రణవి కాస్సేపు విశ్రాంతి తీసుకుంటానంది.

"బాగా లోతుకి వెళ్ళకండయ్యా సుడిగుండాలుంటాయి" రామయ్య పదే పదే చెప్పాడు. అలాగేనన్నాను. శ్రీనాథ్ నాకు కాపలా కాస్తానని రామయ్యకు హామీ ఇచ్చాడు.

ఎండాకాలం మూలాన నీళ్ళు ఎక్కువగాలేవు. కాని ఆ ప్రాంతంలో మాత్రం బాగా వున్నాయి. దూరంగా కొండమీద గుడి కనిపిస్తోంది. యాత్రికులు అటువైపు ఒడ్డు దగ్గర స్నానాలు చేస్తున్నారు.

నీళ్ళలోకి దిగగానే ఎక్కడలేని ఉత్సాహం వచ్చేసింది. ఈతకొడుతుంటే చిన్ననాటి స్నేహితుడ్ని చాలా ఏళ్ళ తర్వాత కలుసుకున్నంత సంబరంగా వుంది.

శ్రీనాథ్ ఒడ్డునే పచార్లు చేస్తున్నాడు. దాదాపు గంటసేపు ఈతకొట్టాను. శ్రీనాథ్ రమ్మని పిలుస్తుండటంతో బయటకు రాక తప్పలేదు.

"నాకిప్పుడు భయం పూర్తిగా పోయింది" అన్నాడు శ్రీనాథ్ చాలా సంతోషంగా.

"ఏమయింది?" అడిగాను.

"ఆ గెడ్డంవాడు ఇక్కడకు కూడా వచ్చాడు. భలే భయం వేసిందిలే. నువ్వామో అరిచినా వినిపించనంత దూరం వెళ్ళిపోయావు. ఏమైతే అవుతుందిలే అని నా మట్టుకు నేను నడుస్తున్నాను. వాడు ఏ గొడవా చేయకుండా కాస్సేపు తిరిగి వెళ్ళిపోయాడు. నన్నేం చెయ్యాలనే ఉద్దేశ్యం లేదు."

ఏమీ చెయ్యనివాడు ఇంతదూరం ఎందుకు మమ్మల్ని అనుసరిస్తూ వచ్చాడు. మా బస్సులో అతడు రాలేదనడం సత్యం. తర్వాత బస్సు ఎక్కి వచ్చి మమ్మల్ని వెతికి పట్టుకోగలిగాడంటే, దాని వెనక మరో కారణం లేదుగదా.

నా ఆలోచనని బయట పెట్టలేదు. శ్రీనాథ్ మళ్ళీ భయపడతాడు. ఇద్దరం ఇంటికి వస్తూంటే దారిలో ఎవరూ కనిపించలేదు. మధ్యలో కొన్ని కొండ రాళ్ళున్నాయి. సాధారణంగా నీళ్ళల్లో వుంటాయట. నీరు తగ్గడం వల్ల ఒడ్డున కనిపిస్తున్నాయి. బహుశా వాటి వెనుక దాక్కున్నాడేమో తెలియదు.

ప్రణవి స్వయంగా వంటచేసింది. చాలా బాగా వంట చేస్తుందని అప్పుడే తెలిసింది. శ్రీనాథ్ తింటున్నంతసేపూ పొగుడుతూనే వున్నాడు.

మధ్యాహ్నం అలసట తీరడం కోసం కాసేపు పడుకున్నాం. సాయంత్రం అందరం కలిసి గోదావరి ఒడ్డుకి షికారు కెళ్ళాం. బాగా చల్లబడింది. హాయిగా అనిపించింది. రాత్రి వెన్నెల్లో కూర్చుని భోజనం చేశాం. శ్రీనాథ్ బాటిల్ ఓపెన్ చేసాడుగాని నేను తీసుకోలేదు. అతడు మాత్రం త్వరగా నిద్రపోయాడు.

తోటలో చాలాసేపు తిరుగుతూ వుండిపోయాం.

"ఎందుకు మీ ఫ్రెండ్ అతిగా తాగాడు?" అడిగింది ప్రణవి.

"భార్య బాగా గుర్తొస్తోంది. ఇలాంటి వాతావరణంలో ఆమెతో గడపాలని అతడికి బాగా కోరికగా వుండేది. ఆమెకు ఇవన్నీ నచ్చవు. ఉత్తర దక్షిణ ధృవాలు. అదే అతడి బాధ. అది మర్చిపోవడానికి ఈ తాగుడు."

"మీరసలు తాగరా?" అడిగింది.

"మర్చిపోవాల్సిన బాధలు నాకేవీలేవు."

"మరి ఈ సిగరెట్లెందుకు అంతగా కాలుస్తారు?"

నిజమే. ఎందుకో నాకు బాగా అలవాటుపోయింది. ఎలాంటి పరిస్థితిలో వున్నా తిండి మానేస్తాను గానీ స్మోకింగ్ మానలేను. అది మానేయడం నా వల్ల కాదు. ఒడ్డునపడ్డ చేపలా గిలగిలా కొట్టుకుంటానేమో.

"ఈ అలవాటు నాంతనం నా వల్ల కాదులే" అన్నాను.

రామయ్య నా గురించి ఏమనుకున్నాడో తెలియదు గాని ఒకే గదిలో పక్కపక్కన పక్కలు వేసాడు. ఇల్లంతా నిశ్శబ్దం. ఊరూ అంతే. గోదావరి గలగలలు కూడా వినిపించడం లేదు. రూమ్ కూలర్ వలన గది చల్లగా వుంది. పక్కమీద పడుకోగానే నిద్రపట్టేసింది.

ఎందుకో మెలకువ వచ్చింది. చూస్తే ప్రణవి నా పక్కన వుంది. ఆమె అంతరంగం అవగతం అయింది. నేను అభ్యంతరం చెప్పలేదు.

ఆమె మరింత దగ్గిరగా చేరి హత్తుకుంది.

"ఏమిటి? వున్నట్టుండి యింత ప్రేమ హఠాత్తుగా పుట్టింది?" అన్నాను.

"హఠాత్తుగా కాదు, చదువుకునే రోజుల్నుంచీ వున్నదే. పోతే అప్పుడు అమాయకత్వంతో కూడిన ఆకర్షణా భావం. ఇప్పుడు ఆప్యాయతతో కూడిన ఆరాధనా భావం. అంతే తేడా".

"నాకు ఇన్ని రకాల భావం గురించి తెలీదు. ఆ మాటకొస్తే....."

"ప్రేమ గురించే తెలీదు. అంతేగా మీరు చెప్పేది" రెప్పలమీద పెదవులతో అద్దుతూ అంది. నాలో ఇంకా ఏదో అస్పష్టమైన సందిగ్ధం. "ఆ రాత్రి మా ఇంట్లో పడుకున్నప్పుడు ఎందుకిలా దగ్గరకు రాలేదు?"

"రావాలనిపించలేదు. మీ అమ్మగారి చీర కట్టుకున్నానుగా. అందులో ఆవిడపోయి అప్పటికి మూడురోజులే అయింది."

"ఇలాంటి సెంటిమెంట్లంటే నాకు చిరాకు" అన్నాను.

"ఈ టైమ్‌లో సెంటిమెంట్ల గురించి మాట్లాడటం నాకూ చిరాకే" కవ్విస్తున్నట్టు అంది. నిశ్చలంగా నిలబడ్డ కాళ్ళ క్రిందనుంచి ఇసుకలాగేసి వెళ్లకిలా పడేసిన కెరటమంత ఉధృతం...కురవబోయే జల్లుకోసం తడారి పోయి ఒళ్ళంతా సోరు చేసుకున్న సిగ్గులేని సిగ్గు.

"నువ్వు నాకు ఎంత గుర్తువస్తావో తెలుసా?" అంది.

"ఎంత?"

"ఊపిరి లోనికి వస్తున్నప్పుడు నువ్వు నాలోకి ప్రవేశిస్తున్న అనుభవమై ఉదరం పొంగుతుంది. శ్వాస బయటకు వస్తూంటే నువ్వు వెళ్ళిపోతున్నావన్న బాధతో కడుపు తరుక్కుపోతుంది. ఈ ఉచ్ఛ్వాస నిశ్వాసల్లో కూడా నీవే నిండి వున్నావన్న ఆనందంతో గుండె నిండుతోంది."

"ప్రేమంటే గుర్తొచ్చింది....నాకు ప్రేమంటే ఏమిటో చెపుతానని ఛాలెంజి చేసావ్. ఏమైంది?"

"ఇంకేవో ఛాలెంజిల గురించి మాట్లాడాల్సిన ఈ టైమ్‌లో ఇలాటి ఛాలెంజిల గురించి మాట్లాడే స్టుపిడ్‌ని చూడటం ఇదే మొదటిసారి....." చాలా సంవత్సరాల క్రితం నేను వాడిన డైలాగ్‌ని ఇంకా గుర్తువుంచుకుని తిప్పికొట్టింది. నాకు నవ్వొచ్చింది.

ముడుచుకున్న కోరికల మడతల్ని విప్పితే గులాబీరేకుల్లా జారిపోతున్న కలలు. ఏరుకోవటం కోసం వంగబోతుంటే.....

మళ్ళీ అదే నొప్పి!

వెన్నులోంచి శూలం శరీరం తోవలికంటా గుచ్చేసినట్టు-

అకస్మాత్తుగా నేను బాధతో విలవిలలాడటం చూసి ఆమె కంగారు పడింది. ఈసారి సర్దుకోవటానికి దాదాపు అరగంట పట్టింది వళ్ళంతా చెమటలు, స్పృహ తప్పిపోతున్నంత బాధ.

ప్రాణవి బాగా బెదిరిపోయింది. నేను పక్కమీద నిస్త్రాణగా పడుకుని వుండిపోయాను. కొంచెం సర్దుకున్నాక "ఏమైంది?" అని అడిగింది.

"నొప్పి..... తరచూ వస్తోంది" అన్నాను. డాక్టర్‌కి చూపించుకో లేక పోయారా అంది. చూపించుకున్నానని చెప్పాను.

"ఏమన్నాడు?"

"కిడ్నీలు రెండూ ఫెయిల్ అయ్యాయన్నాడు. ఆపరేషన్ చేయకపోతే ఆర్నెల్లలో మరణం తప్పదన్నాడు."

మంచంమీద కూర్చుని అరచేతిని రాస్తున్నదల్లా.....ఆమాటలకి ముందుకు తూలినట్టు వణికింది. "నే.....ను....నే.....ను.....నమ్మలేను."

"ఏ విషయం? కిడ్నీలు ఫెయిల్ అయిన సంగతా? మరణం సంగతా?"

ఆమె జవాబు చెప్పకుండా చాలాసేపు నిశ్శబ్దంగా వుండిపోయి, తరువాత నెమ్మదిగా అంది. "ఆపరేషన్ ....."

"ఆపరేషన్ చేసినా బ్రతకటం కష్టమే, దానికీ రెండు లక్షలవుతుందట. నువ్వు నాకు ఓ సాయం చేస్తావా?"

ఏమిటన్నట్టు చూసింది.

"బ్రతికిన ఈ కొద్దికాలం హాయిగా బ్రతకాలనుకున్నాను. ఈ ఆర్నెల్లూ నా చావు ప్రసక్తి నా దగ్గర తీసుకురానని మాటివ్వు" చెయ్యి సాచుతూ అన్నాను.

ఆమె చెయ్యి నా చేతిలో ఇంకా వణుకుతూనే వుంది. దుఃఖాన్ని ఆపుచేసుకోవటానికి ఆమె చాలా కష్టపడుతోంది.

* * *

ఉదయం లేచేసరికి తల బరువుగా అనిపించింది.

శ్రీనాథ్, ప్రణవి స్నానాలు ముగించుకొని తయారయి కూర్చున్నారు.

"గుడికి వెళ్ళొద్దాం. స్నానంచేసి బయలుదేరు" అన్నాడు శ్రీనాథ్.

"నేను గుడికిరాను. మీరు వెళ్ళిరండి" అన్నాను.

"నీకు దేవుడిమీద కూడా నమ్మకంలేదా?"

"ఇంట్లో లేకుండా మనం గుడిచుట్టూ నిరంతరం ప్రదక్షిణలు చేస్తుంటే దేవుడు మన యింటికెలా వస్తాడు?" అన్నాను. వాళ్ళకి అర్థంకాలేదు.

ఇద్దరూ వెళ్ళిపోయారు. రామయ్య ఇచ్చిన వేడివేడి కాఫీతో టాబ్లెట్ వేసుకున్నాను. చల్లటి నీళ్ళతో స్నానం చేసినా తలనొప్పి తగ్గలేదు. వాళ్ళిద్దరూ తిరిగి వచ్చారు.

గోదావరిలో ఈతకొట్టి వస్తానంటే శ్రీనాథ్ కోప్పడ్డాడు అంత ఎండలో దేనికని. ఆ నీళ్ళలో కాసేపు స్విమ్మింగ్ చేస్తే తల బరువు తగ్గదనిపిస్తోంది. ఒంటరిగా బయలుదేరాను. శ్రీనాథ్ కూడా బయటకు వచ్చాడు.

"ఆ రౌడీ కనిపించాడు. ఏమీ అనలేదనుకో, వాడిని చూసి "ఎక్కడో చూసినట్లుంది" అంది ప్రణవి. మనల్ని వాడు వెంటాడుతున్నాడుగా! ఎక్కడో గమనించి వుంటుంది. భయపడుతుందని నేనే చెప్పలేదు" అన్నాడు.

"మంచిపని చేసావు" అన్నాను. ఎందుకో వాడి ప్రసక్తి పదే పదే రావటం నాకు నచ్చలేదు. అసలే తలనొప్పిగా వుందేమో ఇంకేమీ ఆలోచించాలనిపించడం లేదు.

గోదావరి నీళ్ళు కూడా వేడెక్కాయి. అయినా లోపల చల్లగా తగులుతుంటే హాయిగా అనిపించింది. అలా ఎంతసేపు వున్నానో తెలీదు. సూర్యుడు నడినెత్తిమీద కొచ్చాడు.

మళ్ళీ నీళ్ళల్లో మునగబోతూంటే, దూరంగా ప్రణవి వస్తూ కనిపించింది. నేను రావటం ఆలస్యమైందని బలవంతంగా తీసుకెళ్ళడానికి వస్తోంది. బహుశా వాళ్ళు నా కోసం ఎదురుచూస్తూ, భోజనం కూడా చేసి వుండరు. నేను నీళ్ళల్లో పూర్తిగా మునిగిపోయి దాక్కున్నాను.

ప్రణవి నా కోసం బహుశా వెతుకుతూ వుండి వుంటుంది. నీళ్ళల్లో రెండు మూడు నిముషాలు మునిగిపోయి వుండడం నాకు ప్రాక్టీసే.

మూడు నిముషాల తర్వాత తల పైకి తీసాను. ప్రణవి కేక బిగ్గరగా వినిపించింది. ఈసారి ఆశ్చర్యపోవడం నా వంతయింది. కంగారుగా నీళ్ళల్లోనుంచి బయటికి వచ్చాను. రాళ్ళ వెనుకనుంచి కేకలు వినబడుతున్నాయి.

ఆటువైపు పరుగెత్తాను. రాళ్ళ వెనుకనుంచి భయంతో కేకలు పెడుతోం
దామె. చుట్టుప్రక్కల ఎవరూ లేరు.

ఒక పెద్దరాతి వెనకాల నిలబ్డాడు ఆ గెడ్డంవాడు. వాడి చేతిలో కత్తి
ప్రణవి మెడకు తాకించి వుంది. నన్ను వాడు చూశాడు. అంత అకస్మాత్తుగా
నేను అక్కడ ప్రత్యక్షమవుతానని ఊహించి వుండడు. అయినా కత్తి వదల్లేదు. ఆ
క్షణంలో నన్ను చంపి అయినాసరే ఆమెను అనుభవించాలన్న కోర్కె అతడిలో
కనబడుతోంది.

బహుశా ఈ ఒంటరి అవకాశం కోసమే అతను ఇన్నాళ్ళూ వెంటబడ్డ
ట్టున్నాడు. నీళ్ళల్లో పూర్తిగా మునిగి వుండటంవల్ల "నేను అక్కడ లేను" అనుకొని
వుంటాడు.

"ఆమెను వదిలిపెట్టు" అన్నాను గట్టిగా. వాడు వదల్లేదు.

ప్రణవి భయంగా చూస్తోంది. నాకొక్క విషయం ఇప్పటికీ అర్థం కాలేదు.
వాడు వచ్చింది ప్రణవి కోసమా? లేక శ్రీనాథ్ కోసమా? అదీ కాక శ్రీనాథ్
కోసం వచ్చి, ప్రణవి ఒంటరిగా కనపడటంతో ఈ అవకాశం కూడా ఉపయో
గించుకుందామనుకుంటున్నాడా?

"ఏం కావాలి నీకు?" అడిగాను. సమాధానం లేదు. పిచ్చివాడేమో అని
అనుమానం వేసింది. అప్పుడు భయం వేసింది. ప్రణవివైపు చూశాను. నా
భావులని అర్థం చేసుకున్నట్లు తల కాస్త విదిలించింది. నా వైపే చూస్తున్నవాడికి
ఆమె తల కాస్త పక్కకు జరగటం తెలియలేదు. ఉన్నట్టుండి ఒక్కసారిగా ఎగిరాను.
వాడి చేతిలో కత్తి ఎగిరి వెనక్కి ఎక్కడో పడిపోయింది. రెండో క్షణంలో వాడి
రెండు చేతులూ వెనక్కు విరిచి పట్టుకున్నాను. ప్రణవి పక్కకు జరిగింది. వాడిలో
అంతబలం వుందని నేననుకోలేదు. ఒక్కసారిగా ఎగిరి రెండుకాళ్ళతో నా పొట్టమీద
తన్నాడు. కళ్ళు బైర్లు కమ్మినట్టనిపించింది.

తల విదిలించుకొని వాడిమీదకు లంఘించాను. ఆ విసురుకి వెళ్ళి
వెనక రాతి మీద పడ్డాడు. పెద్ద శబ్దం వచ్చింది. నేను ఆగలేదు. వాడి జుట్టు
పట్టుకొని రాతికేసి బాదాను.

ప్రణవి వచ్చి ఆపేదాకా నేను ఆగలేదు. అప్పటికే రక్తం రాయంతా
అరుచుకుపోయింది. వాడిలో కదలిక లేదు ..... చచ్చిపోయాడు .....

ప్రణవి ఏడుపు మొదలుపెట్టింది.

అధ్యాయం - 6

పోలీస్ స్టేషన్లన్నీ ఒకేరకంగా ఉంటాయనుకుంటాను. నేను హైదరాబాదులో చూసిన వాతావరణమే యిక్కడా కనబడుతోంది. అప్పుడొక సాక్షిగా, ఇప్పుడొక నేరస్థుడిగా కూర్చున్నానంతే. ఇన్‌స్పెక్టర్ నన్ను ఎదురుగా కూర్చోపెట్టుకుని, మధ్యమధ్యలో తన పనేదో చూసుకుంటూనే నన్ను ప్రశ్నిస్తున్నాడు.

జరిగినదంతా లీలగా ఒక కలలాగా గుర్తుకు వస్తోంది. ఆ రౌడీ పడిపోవడం, తలచుట్టూ రక్తం, వాడు కదలకపోవడం చూసి ప్రణవి ఏడుపు, ఆ తర్వాత ఏం జరిగింది? నా తలమీద సమ్మెటపోట్లు! తలెత్తి చూస్తే- మండిపోతున్న సూర్యుడు. ఆ తీవ్రతకు కళ్ళు బైర్లు కమ్మి పడిపోవటం- కళ్ళు తెరిచేసరికి శ్రీనాథ్, రామయ్య నావైపే చూస్తుండడం.... అప్పుడేమనిపించింది? ఈత కొట్టడానికి వచ్చి అక్కడే ఒడ్డునపడి నిద్రపోయానేమో! ఆ నిద్రలో ఏదో కలలో, రౌడీని కొట్టానేమో అనుకున్నాను. మెలకువ పూర్తిగా వచ్చాకగాని ఆదంతా నిజమని, వాడిని నేను చంపేసానని అర్థంకాలేదు.

ప్రణవి ఇంకా ఏడుస్తూనే వుంది. ఆ రౌడీ శవం అలాగే పడి వుంది. నా చేతుల్లో ఒక వ్యక్తి చనిపోయాడన్న సత్యం, భయంకంటే ఎక్కువ బాధ కలిగించిన మాట వాస్తవం.

"ఇక్కడెవరూ లేరు, వెళ్ళిపోదాం పదండి" అన్నాడు శ్రీనాథ్. అతడు భయంతో వణుకుతున్నాడు. నేను కదల్లేదు. శ్రీనాథ్ వచ్చి బలవంతంగా లేపాడు.

"నేను పోలీస్‌స్టేషన్‌కి వెళ్ళాలి" అన్నాను. ప్రణవి నన్ను పట్టుకొని ఏడుస్తోంది. పట్టించుకోకుండా, రామయ్యని తోడు తీసుకుని పోలీస్‌స్టేషన్‌కి వెళ్ళాను. 'హత్య' అని చెప్పగానే పోలీసులు వెంటనే వచ్చారు. జరగాల్సిన తతంగం అంతా పూర్తయ్యేవరకూ అక్కడే వున్నాం. మళ్ళీ స్టేషన్‌కి వచ్చాం. వచ్చి గంటయింది. శ్రీనాథ్‌నీ, ప్రణవినీ వెళ్ళిపొమ్మన్నాడు ఇన్‌స్పెక్టర్.

మరోసారి జరిగిందంతా చెప్పమన్నాడు. చెప్పాను. వాడు మమ్మల్ని హైదరాబాద్ నించి వెంటాడి వచ్చాడన్న విషయం మాత్రం చెప్పలేదు. అది చెప్తే మళ్ళీ మల్లిక గురించి చెప్పాలి. ఇప్పుడీ కేసుతో అది ముడిపెట్టడం దేనికి? అనుకున్నాను. "అతడో రౌడీ. ప్రణవిని ఏదో చెయ్యబోయాడు. నేను వెళ్ళి కొట్టాను. అనుకోకుండా వెనక్కిపడి తల బ్రద్దలుకొట్టుకున్నాడు. తగలరానిచోట తగిలిందేమో చచ్చిపోయాడు" క్లుప్తంగా చెప్పాను. ఇన్‌స్పెక్టర్ స్టేటిమెంట్ రాయించి సంతకం తీసుకున్నాడు. ఆ తర్వాత అక్కడే కూర్చోమన్నాడు

శ్రీనాథ్, ప్రణవి మళ్ళీ కనిపించలేదు. ఉన్నారో, ఇంటికెళ్ళిపోయారో తెలియదు.

స్టేషన్లో నన్నెవరూ ఒక నిందితుడిగా చూడటంలేదు. అందులో కావాలని చేసిన హత్యకాదు. అనుకోకుండా జరిగిన ఒక దుర్ఘటన అన్న విషయం వాళ్ళకు బాగా అర్థమయింది. అందులో నేనే స్వయంగా వచ్చి చెప్పడంవల్ల అనుమానాలకు ఆస్కారం లేదు.

నాకు శిక్ష పడుతుందనీ, జైల్లో ఉండాలని ఆలోచించడం లేదు. హత్యలకు, దొంగతనాలకి, దోపిడీలకి అలవాటు పడిపోయిన పోలీసుల్ని చూస్తున్నాను.

ఇన్స్పెక్టర్ క్యాజువల్‌గా ఫోన్‌లో ఎవరితోనో మాట్లాడుతున్నాడు. "ఏంలేదు. ఎప్పటిలాగే కులద్వేషాలు. అటో పాతికమంది, ఇటో ఇరవై మంది తన్నుకున్నారు. ఆరుగురు చచ్చిపోయారు. మిగతా అందరికీ దెబ్బలు తగిలాయి. నలుగురు సీరియస్. అరెస్టు చేయడానికి ఎవరూ మిగల్లేదు. అందరూ హాస్పిటల్లో వున్నారు" అంటూ నవ్వుతున్నాడు.

నేను కళ్ళు మూసుకున్నాను. ఎందుకో తెలీదుకానీ ప్రణవి గుర్తు కొచ్చింది.

* * *

సాయంత్రం ఆరు దాటాక నన్ను మేజిస్ట్రేట్ దగ్గరకు తీసుకెళ్ళాడు ఇన్స్పెక్టర్. మేజిస్ట్రేట్‌గారికి యాభై ఏళ్ళ వయసుంటుంది. నుదుట బొట్టు అదీ చూస్తే చాలా అర్థొడాక్స్ మనిషిలా కనిపిస్తున్నాడు.

"మీరు మీ లాయర్‌ని పిలిపించుకోవచ్చు" అన్నాడు.

"లాయర్ దేనికి? జరిగిందేమిటో నేనే చెప్తాగా?" అన్నాను.

"లాయర్‌ని పిలిపించుకునే అవకాశం మీకుందని చెప్తున్నాను. మీరు చెప్పేదానిలో చెప్పకూడనివి వుంటే తర్వాత మీకే నష్టం. మీ లాయరుంటే ఏం చెప్పాలో, ఏం చెప్పకూడదో సలహా యిస్తాడు."

న్యాయవ్యవస్థ నేరస్థుల గురించి ఇంతగా పట్టించుకున్నందుకు సంతోషం కలిగింది.

"అవసరం లేదండి. జరిగిందేమిటో నేనే చెప్తాను. ఆలోచించి చెప్పాల్సినదేమీ లేదు" అన్నాను స్థిరంగా.

ముందుగా నా పేరు, ఇతర వివరాలు అడిగాడు. ఈ పూరు ఎందుకు వచ్చింది, ఎవరితో వచ్చిందీ అడిగాడు. జరిగిన విషయం వివరంగా చెప్పమన్నాడు. అన్నింటికీ సమాధానాలు చెప్పమన్నాడు.

"అంటే వాడెవడో మీకు తెలియదా?" అన్నాడు అంతా విన్నాక.

"తెలియదండీ. ఎవరో రౌడీ అనుకుంటాను."

"డబ్బు ఇవ్వమని బెదిరించాడా?"

"లేదండి, అసలేం మాట్లాడలేదు."

"ఆమె, అదే-మీ స్నేహితురాలి వంటిమీద నగలున్నాయా?" అడిగాడు. 'స్నేహితురాలు' అన్నప్పుడు ఆయన పెదవి వంకరగా నవ్వడం స్పష్టంగా చూసాను.

"ఉన్నాయనుకుంటాను. సరిగ్గా గమనించలేదు. కాని వాటిని ఇమ్మని కూడా అడగలేదు."

"ఆవిడను ఏదైనా చెయ్యబోయాడా?"

"కత్తితో బెదిరిస్తున్నాడు. అతడికెలాంటి ఉద్దేశ్యం వుందో నాకు అర్థంకాలేదు."

"వాడా అమ్మాయిని లాక్కెళ్ళడం చాలా దూరంనుంచి చూసావు. నువ్వు పరిగెత్తుకుని వచ్చేలోపల నగలు తీసుకుని పారిపోయే అవకాశం లేదా?"

"ఉందండి"

"మరి, ఆమెను ఏమన్నా చెయ్యాలనుకున్నాడా?"

"అది తెలియదు. చేతిలో కత్తి మాత్రం ఉంది."

"అంటే నిన్ను బెదిరించి ఆమెను అక్కడినుంచి ఎత్తుకెళ్ళాలనుకున్నాడా?"

"అతడి ఉద్దేశ్యమేమిటో నాకెలా తెలుస్తుందండి!" అడగబోయి ఆగిపోయాను.

"నది ఒడ్డు. పారిపోయే మార్గం వేరేలేదు. గట్టిగా అరిస్తే పదిమంది వస్తారని తెలిసి అతడెందుకంత ధైర్యం చేసాడు?"

"అది నాకు తెలియదు. బహుశా, అరిచినా ఎవరూ రారని అనుకున్నాడేమో?"

"నిజంగా అతనెవరో నీకు తెలియదా?"

"నిజంగా తెలియదు."

"సరే. అతడి చేతిలో కత్తి చూడగానే నువ్వేం చేసావు?"

"ఒడుపుగా కత్తి ఎగరగొట్టాను."

"కత్తి ఆమె మెడకు ఆనించాడన్నావు. కత్తి ఎగరగొట్టితే ఆమెకేమన్నా అవుతుందని భయం వెయ్యలేదా?"

"నా సైగతో ఆమె సడెన్‌గా పక్కకు జరిగింది."

"ఆమెకు గాయం అయ్యే ప్రమాదం వుంది కదా?"

"ఉంది" ఒప్పుకున్నాను. కాని నాకు తెలుసు, ప్రణవి అప్రమత్తంగా తప్పించుకుంటుందని.

"తర్వాత ఏం జరిగింది?"

"వాడిమీదకి లంఘించి కొట్టాను. వాడు కంగారుపడి వెనక్కు జరిగాడు. వా దెబ్బకు పూర్తిగా వెనక్కు పడిపోయాడు. వెనక పెద్దరాయి ఉంది. తల వెనక భాగం దానికి కొట్టుకుంది."

"వెంటనే చచ్చిపోయాడా?"

"తెలియదు"

"లేచి నిన్ను తిరిగి కొట్టబోయాడా?"

"లేదు. లేవలేదనలు."

"అప్పుడతనికి ఏమయిందో చూసావా? బ్రతికున్నాడో లేదో, దెబ్బ తగిలిందంటే అది సీరియస్సో కాదో చూడలేదా?"

"ఏమో అదంతా ఆలోచించలేదు. వాడు లేవకూడదని మళ్ళీ కొట్టాను."

"అంటే వాడు చచ్చిపోయాడో లేదో తెలియకుండా పట్టుకొని మళ్ళీ మళ్ళీ కొట్టావా?"

"అవుననుకుంటాను" ఆయన ఉద్దేశ్యమేమిటో, అలా ఎందుకు రెట్టిస్తున్నాడో నాకు అర్థంకాలేదు.

"అంటే అతడిని చంపాలనే ఉద్దేశ్యంతోనే కొట్టావు. అవునా?"

"లేదు. చంపాలని అనుకోలేదు. వెనక్కు పడిపోయాక దెబ్బ అంత సీరియస్ అనుకోలేదు. లేచి మళ్ళీ తిరగబడతాడన్న భయంతో కొట్టాను! ఆవేశంతో కొట్టాను. దురదృష్టవశాత్తూ దెబ్బ తగలకూడనిచోట తగిలిందేమో చచ్చిపోయాడు" అంతకంటే చెప్పాల్సిందేమీ లేదన్నట్టుగా అన్నాను.

"సరే. నువ్వు పోలీసు కస్టడీలోనే వుండు. తర్వాత మళ్ళీ పిలుస్తాను" అన్నాడాయన.

"అలాగే" లేచాను.

"అవసరం లేదంటున్నావుగాని లాయర్ని ఏర్పాటు చేసుకోవడం మంచిది. నీకు ఎవరూ తెలియదంటే, ప్రభుత్వం నీ తరఫున లాయర్ని నియమిస్తుంది" అన్నాడు.

పోలీస్‌స్టేషన్‌కి తిరిగి వచ్చాను.

సెల్‌లో పడుకోవటానికి ఒక కంబళీ, దుప్పటీ, దిండు ఇచ్చారు. డబ్బిస్తే కానిస్టేబుల్ హోటల్ నుంచి టిఫిన్ తెచ్చిపెట్టాడు. తిని, సిగరెట్ వెలిగించాను.

ఏం చెయ్యాలో అర్థంకావటంలేదు. బెయిల్‌మీద విడిపించటానికి అవకాశం వుందని చెప్పాడు ఇన్‌స్పెక్టర్. కాని బెయిల్ తీసుకుని ఎక్కడుండమని? ఎన్నాళ్ళుండాలో తెలియదు. ఊరు వదలడానికి వీల్లేదు. అంతకంటే స్టేషన్ బెటరనిపిస్తోంది. ముఖ్యంగా స్వంతంగా లాయర్ని పెట్టుకునే తాహతు కూడా నాకు లేదు.

శ్రీనాథ్ వచ్చాడు. అయిదునిమిషాలే మాట్లాడి వెళ్ళాడు. ఉన్నంతసేపూ బెయిల్ గురించే మాట్లాడాడు శ్రీనాథ్. అవసరం లేదని చెప్పాను. అతన్ని హైదరాబాద్ వెళ్ళిపొమ్మని గట్టిగా చెప్పాను.

ప్రణవి ఏమైంది? ఆమె అకస్మాత్తుగా మాయమైపోవడం నాకు చాలా ఇరిటేటింగ్‌గా అనిపించింది.

ఎంతకీ నిద్రపట్టలేదు. చాలా చిన్న గది. కదలడానికి కూడా ఎక్కువ స్థలం లేదు. తలుపు తప్ప వేరే వెంటిలేషన్ కూడా లేదు. చాలా ఉక్కగా వుంది. ఎండాకాలం భద్రాచలం చాలా వేడి అని తెలుసు. శశిధర్ ఇంట్లో ఏమీ అనిపించలేదు. కాని ఇక్కడ మాత్రం భరించలేని వేడి, ఒకటే ఆలోచన. ప్రణవి ఎందుకు నన్ను కలుసుకోవటానికి రాలేదు?

ఆలోచనలు ఈ బాధనుంచి డైవర్ట్ చేస్తాయి. లేచి నిలబడి చూశాను. ఇన్‌స్పెక్టర్ లేడు. హెడ్‌కానిస్టేబుల్, మరో ఇద్దరు కానిస్టేబుల్స్ ఉన్నారు. పక్క సెల్‌లో దొంగ మూలుగుతున్నాడు.

నిన్న ఈ సమయానికి ప్రణవితో గోదావరి ఒడ్డున హాయిగా కబుర్లు చెప్పుకుంటూ తిరిగాను. ఈ రోజు అది తీరని కోరిక అయిపోయింది. ఇదంతా ఒక కల అయితే- ఇప్పుడే వెళ్ళి ప్రణవిని తీసుకుని గోదావరి ఒడ్డుకెళ్ళి ఆ నీటి కెరటాలలో తిరగ్గలిగితే ఎంత బావుంటుంది!

నల్లులు, దోమలు నన్ను ఆలోచనలని కాన్‌సన్‌ట్రేట్ చెయ్యకుండా కాపలా కాస్తున్నాయి. ఇన్నాళ్ళూ నా మీద పెంచుకున్న పగని తనివితీరా తీర్చుకునే ప్రయత్నంలో ఉన్నాయి. ఇక ప్రతి రాత్రీ ఇంతే కాబోలు. దీనికి అలవాటు పడాలి.

'నేనో హత్య చేసాను' అన్న ఆలోచనకే అలవాటు పడలేకపోతున్నానే. ఉన్నట్లుండి 'ఇదంతా కల' అనిపిస్తోందే. ఇక శారీరకంగా నన్ను కుట్టి బాధించేవాటికి అలవాటు పడగలనా?

'నేనొక వ్యక్తిని చంపాను. నా చేతులతో కొట్టి చంపాను' అన్న ఆలోచనే భయంకరంగా అనిపిస్తోంది. అప్పుడు నాలో అంతబలం, రాక్షసత్వం ఎలా వచ్చాయసలు? ప్రణవి ఆపదలో ఉందనా?

అసలు ప్రణవి మీద ఉన్నట్లుండి నా కింత అభిమానం ఎలా పుట్టింది? ఇలాంటి బంధాలకు, అనురాగాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాక ఇలాంటి ఆలోచనే రాలేదు. మరి ఉన్నట్లుండి నాలో ఈ మార్పు ఏమిటి?

ఏమో, ఒక్కోసారి నాకు నేనే అర్థంకాకుండా పోతాను. కష్టాల్లో వుంటే ఎవరికయినా తోడు కావాలనిపిస్తుందేమో! అయినా .... నేను కష్టంలో వున్నానా? తెలియటం లేదు.

నాలుగు రోజులపాటు స్టేషన్‌లోనే వున్నాను. ప్రణవి రాలేదు. ఏమైందని అడిగితే, శ్రీనాథ్ తనకూ తెలియదని చెప్పాడు.

2

వారం రోజుల తర్వాత పోలీసులు నామీద హత్యానేరం మోపుతూ ఛార్జిషీటు ఫైల్ చేసారు. నన్ను ఖమ్మం జైలుకి పంపారు.

ఇది నిజంగా జైల్లా వుంది. ఇన్ని రోజులు నేను ఖైదీని అన్న ఆలోచన రాలేదు. ఇప్పుడీ సెల్ కలిగిస్తోందా ఆలోచన. మరో ఇద్దరు వున్నారు అదే సెల్‌లో.

"ఏమిటి గురూ నేరం. ఏం చేసావు?" అడిగాడొకడు.

"హత్య" అన్నాను. అదెందుకు జరిగిందో వాళ్ళకు చెప్పలేదు.

"బాబోయ్, పెద్ద కేసే. ఎవర్ని చంపావేమిటి?"

"ఒక రౌడీని."

"అంటే నువ్వు రౌడీలకు రౌడీవన్నమాట." అంతా నవ్వారు.

"మంచి సినిమా పేరు పెట్టావు గురూ" అన్నాడొకడు.

నేను సినిమా చూచి ఎన్నాళ్ళయిందో? ఆ రోజు మార్నింగ్ షోకి వెళ్ళాను. హాల్లో మల్లికను మరో వ్యక్తితో చూడటం గుర్తొచ్చింది.

"ఏంది గురూ ఆలోచిస్తున్నావ్. ఎందుకు చేశానా అనా. ఫర్వాలేదు. అండర్ ట్రయిల్స్‌కు కదా. ఇక్కడ బాగానే ఉంటుంది. తిండి మరీ అంత బావుండదనుకో, కానీ ఫర్వాలేదు. మన చేత పనులు చేయించరు" అన్నాడు ఒకడు.

"నువ్వొచ్చి ఎన్ని రోజులైంది?" అడిగాను.

"రోజులా?" పెద్దగా నవ్వాడు. "నెలలు దాటింది. సంవత్సరం కావస్తోంది" అన్నాడు.

వీళ్ళని అరెస్టుచేసి సంవత్సరాల తరబడి తిండిపెట్టి పోషించటం దేనికి?

"నేనన్నాళ్ళుండలేను" పైకే అన్నాననుకుంటాను.

"హత్యకేసు కదా, సంవత్సరాలు పట్టొచ్చు. రెండేళ్ళు కావచ్చు" అన్నాడు.

అన్ని రోజులా! ఆ తర్వాత శిక్ష ఎన్నేళ్ళు వేస్తారో తెలియదు. సంవత్సరం పాటు జైల్లో ఉంటే తర్వాత వేయబోయే శిక్షకి అలవాటుపడి పోతారని ఆలోచనా? ఆలోచనలకు, సిగరెట్లకు మంచి కాంబినేషన్ కుదురుతుంది. జైలుకి తీసుకురాగానే జేబులో వస్తువులన్నీ తీసుకున్నారు సిగరెట్ పెట్టెతో సహా.

"సిగరెట్ కావాలి ఎలా?" అడిగాను.

"ఎలాగనా? మనమేమన్నా క్లాసు ఖైదీలమా? ఏ.సీ.లూ, వి.సి. ఆర్లూ, కలర్ టీవీలూ, సిగరెట్లు, విస్కీలు యివ్వడానికి. అవన్నీ చార్లెస్ శోభరాజ్ లాంటి వాళ్ళకు. మనకు సిగరెట్లు కూడా యివ్వరు" అన్నాడు.

"అదేమిటి? మన సిగరెట్లు మనకివ్వడానికేం?"

"ఇప్పుడిక మనదంటూ ఏమీలేదు. ఇది జైలు. మనం ఇక్కడ నేరస్థులం. నేరస్థుల్ని ఇలాగే చూస్తారు. ఇంతకంటే గొప్పగా జీవితాన్ని అనుభవించే స్వేచ్ఛను మనం పోగొట్టుకున్నాం."

నిజమే. జైలంటే ఏమిటి? స్వేచ్ఛ లేకుండా బంధీ అవ్వడం. అన్నీ అమరిస్తే ఇది శిక్షెలా అవుతుంది? అనుకున్నాను.

ఆ రాత్రి సరిగా నిద్రపట్టలేదు. కాసేపు పట్టినా పిచ్చి కలలు- సిగరెట్ వెలిగించి రెండు దమ్ములు లాగి, మండుతున్న కొసని నుదుటి మీద అంటించుకున్నట్లు కల.

* * * *

"నీ కోసం ఎవరో వచ్చారు. రమ్మంటున్నారు" సెంట్రీ వచ్చి చెప్పాడు.

ఎవరూ? ప్రణవా? శ్రీనాథా? వాళ్ళిద్దరూ కాక నా కోసం వచ్చేది మరొకరు లేరు. కానీ, వాళ్ళతో ఏం మాట్లాడాలి? రాకుండా వుంటే బావుండేది. కనీసం 'నా' అన్న వాళ్ళని కలుసుకోకుండా ఉండటానికి అలవాటు పడేవాడిని.

సెంట్రీ నన్నా గదిలోకి తీసుకువెళ్ళి కూర్చోపెట్టాడు. ఆఫీసు గదిలా వుందది. ప్రణవి ఈ గదిలోకి వస్తే ఆమెని తాకటానికి వీలుంటుందనుకుంటాను.

నా ఆలోచనకి నాకే నవ్వొచ్చింది. ఈ పరిస్థితిలోనూ అదే ఆలోచనా! నా వయసే ఉన్న ఒక వ్యక్తి లోపలికి వచ్చాడు. నేనెప్పుడూ అతడిని చూడలేదు గానీ ఆ దుస్తుల్ని బట్టి లాయరని గ్రహించాను.

"నా పేరు రఘువీర్. లాయర్ని. ప్రభుత్వం మీ తరపున వాదించడానికి నన్ను నియమించింది" షేక్‌హేండ్ ఇస్తూ అన్నాడు. 'మనిద్దరం ఒకటి' అన్న భావం కనిపిస్తోందందులో-

"నాకు లాయర్ అవసరం లేదని చెప్పాగా" అనబోయి ఊరుకున్నాను. మొదటిసారి కలవగానే అలా అనడం బాగుండదు. అతడు నా ఎదుట కుర్చీలో కూర్చుని ఫైల్ తెరిచి చూస్తున్నాడు. నా బయోడేటా కాబోలు.

రఘువీర్ నా వైపు చూసి నవ్వాడు. "మీ గురించిన వివరాలన్నీ తెలుసుకున్నాను. నేను మీకు సహాయం చేయడానికి వచ్చినవాడినని అర్థం చేసుకుని, నాతో సహకరించండి. అది మీకే ఉపయోగపడుతుందని చెప్పగలను- ఓ.కే?" అన్నాడు.

"తప్పకుండా, చెప్పండి" అన్నాను.

"గత పదిరోజులుగా మీ గురించి పూర్తి ఎంక్వయిరీ జరిగింది. నాకు కొన్ని అనుమానాలున్నాయి. నేనడిగే ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పండి. కసలు మీరు లాయర్నెందుకు పెట్టుకోలేదు".

"అవసరం అనిపించలేదు. జరిగింది. ఒక దుర్ఘటన- ఆనుకోకుండా జరిగిపోయింది. ఆ చెప్పాల్సిందేదో నేనే చెప్పవచ్చు కదా అనుకున్నాను. చాలా సింపుల్ కేసండీ ఇది" చెప్పాను.

"అది మీ ఉద్దేశ్యం. జడ్జి తన తీర్పు వినిపించేవరకు ఏ కేసయినా ఒకటిగానే సాగుతుంది. కేసుల్లో సింపుల్, కాంప్లికేటెడ్ అని వుండవు."

జరిగిన విషయాలు తెలిసి వాడిని కాబట్టి నాకు ఇది సింపుల్‌గా అనిపిస్తోంది. కాని వినే రెండో వ్యక్తికి అదంత సహజంగా జరిగినట్లనిపించక పోవచ్చు కదా!

"మీరడగాల్సిన ప్రశ్నలు అడగండి-" అన్నాను.

"ఈ మధ్యనే మీ అమ్మగారు పోయారా?"

"అవును."

"అంటే హత్య జరిగిన ఎన్ని రోజుల ముందు?"

"పదో, పన్నెండో సరిగ్గా గుర్తులేదు."

"అంటే, ఆవిడ పోయాక రోజుల లెక్క మీకు తెలియదా? మరి కర్మలు చేయాలి కదా?"

"అందులో నాకు నమ్మకంలేదు కాబట్టి చేయలేదు. ఆ ఆలోచన అయితే లేదు."

"మీరు హిందువులేగా. నమ్మకం లేకపోవడం ఏమిటి?"

"నేను హిందువునే. కానని అనడంలేదు. హిందువు కాకపోయినా ఏ మతం వారికయినా, మనిషి చనిపోయాక చేయాల్సిన కర్మలు వుండవచ్చు కాని నా కందులో నమ్మకంలేదు. కొన్ని ఆచారాలు నాకు మూర్ఖంగా అనిపిస్తాయి. అంతే".

"దహనక్రియలు ఎలా చేసారు?"

"ఎలక్ట్రిక్ క్రిమేటోరియం."

"మీ ఊళ్ళో ఎందుకు చేయలేదు? మీ బంధువులంతా అక్కడే ఉన్నారనుకుంటాను?"

"చెప్పాగా! ఆ బంధువులు నాకు తెలియదు. ఆ క్రియల్లో నాకు నమ్మకం లేదుకూడా" అన్నాను.

"రాత్రి శవం దగ్గరే కూర్చున్నారా?"

"ఊ."

"సిగరెట్ కాల్చారా?" అడిగాడు క్యాజువల్‌గా. ఈ ప్రశ్నలన్నీ దేనికో అర్థంకావడంలేదు. ఈ హత్యకీ అమ్మ మరణానికీ సంబంధం ఏమిటి?

"అవును. రాత్రంతా కూర్చోవలసి వచ్చిందిగా!"

"అయితే మాత్రం? తల్లి శవాన్ని ఎదురుగా పెట్టుకుని స్మోక్ చేయాలని ఎలా అనిపించింది?"

"అందులో తప్పేమిటో అర్థంకాలేదు. టెన్షన్‌లో ఉన్నప్పుడు ఒక్కో మనిషి ఒక్కోరకంగా అది తగ్గించుకోడానికి ప్రయత్నిస్తాడు."

"నేను మిమ్మల్ని తప్పు పట్టడం లేదు. జరిగింది తెలుసుకోవాలని అడుగుతున్నాను. మీరు కాఫీ కూడా తాగారా?"

"ఆ, తాగాను. అక్కడ ఎవరో యిస్తే."

"అన్నట్లు మీరు ఆవిడను వృద్ధుల శరణాలయంలో ఎందుకు వదిలొచ్చింది?" సడన్‌గా అడిగాడు.

"నా పరిస్థితి అలాంటిది. ఆవిడను చూసుకునేవాళ్ళు ఎవరూ లేరు. నర్స్‌ని పెట్టుకునే ఆర్థికస్తోమత లేదు. అయినా ఇవన్నీ కేసుకి సంబంధించిన విషయాలు కావే."

"మీ వరకు మీకు అలా అనిపించవచ్చు. కాని రేపు కోర్టులో మీరు ఇలాంటి ఎన్నో ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సివస్తుంది. అందుకే అడుగుతున్నాను. మీ తల్లి మరణం మీకు బాధ కలిగించలేదా? ఆమె అంటే మీకు ప్రేమలేదా?"

"కలిగించింది. అమ్మంటే నాకు ప్రేమలేదని ఎందుకనుకుంటున్నారు?"

"ఆమె మరణం మీకు బాధ కలిగించినట్లు మీరు ఎక్కడా చూపించలేదు కాబట్టి."

"అందరూ ఒకే రకంగా బాధను వ్యక్తం చెయ్యరు. నేను ఏడవలేదు. అమ్మ శవం మీద పడిపోలేదు. నిజమే."

"అంటే మీ బాధని మీరు లోలోపలే అనుభవించారన్నమాట."

"అలాంటిదేమీ లేదు. నాకేమీ అనిపించలేదంతే."

అతడు సూటిగా నా కళ్ళలోకి చూసాడు. "మీరలా మాట్లాడకండి. మీకేం అనిపించదేమో కాని వినేవాళ్ళకు బాగుండదు."

"వినేవాళ్ళకు బాగుండటం కోసం నేనేమీ మాట్లాడలేను. నాకారోజు ఆరోగ్యం బాగుండలేదు. చాలా అలసటగా వున్నాను. అమ్మ మరణం నాకు బాధ కలిగించే వుండవచ్చు. కాని ఆమె ఏ క్షణంలో పోతోందో అన్న ఆలోచనతో మెంటల్‌గా ప్రిపేరయి వున్నవాడిని. కాబట్టి అంత దుఃఖం కలగలేదు."

"అది నిజమే కాని కోర్టులో ఇలా మాట్లాడకండి. నాకు దుఃఖాన్ని బయటకు వ్యక్తం చేసే అలవాటు లేదని చెప్పండి చాలు. ఎందుకంటే మనిషి నేరం చేసాడంటే దాని వెనుక అతడి మనస్తత్వం ఎలాంటిదోనన్న ఆలోచనతో మిమ్మల్ని ఎగ్జామిన్ చేస్తారు కాబట్టి."

"న్యాయవ్యవస్థ మనిషి నేరాన్ని కాకుండా నేరప్రవృత్తి కారణాలు తెలుసుకొని శిక్ష విధిస్తోందా? అలా అయితే ఇన్ని హత్యలు, దోపిడీలు, కిడ్నాప్‌లు చేసిన వ్యక్తిని ఎన్నికల్లో నిలబడటానికి ఎందుకు పర్మిట్ చేస్తోంది? అతడిని దేశాన్ని పాలించే నేతగా ఎలా ఒప్పుకోగలుగుతుంది?" లాయర్ని ప్రశ్నలు అడగలేదు. అతడేదో నాకు ఉచితంగా సహాయం చేయడానికోసే అనవసరంగా నివట్లు అవుతుంది అని

3

రెండు రోజుల్నుంచీ నాకు ఒకటే ఆలోచన. ఆలోచన కూడా కాదు అంతర్గతమైన బాధ.

ప్రణవి ఏమయింది? నేను సెల్‌కి మొదటిసారి వచ్చినప్పుడే ఆమె నాతో కలసి స్టేషన్‌కి వచ్చింది. ఆ తరువాత కలవలేదు. ఎందుకని?

ఆమె రాలేదన్న బాధ వుంది. అసలీ బాధ ఎందుకు కల్గుతోంది? కష్టాల్లో పడిన తరువాత ఆ ఆలోచనల్లో మార్పొచ్చిందా? ఇంతవరకూ లేని బలహీనత నాలో ప్రవేశించిందా? నాకూ ఒక 'తోడు' కావాలనుకుంటున్నానా? వృద్ధాప్యంలో మనిషి ఒక తోడు ఎలా కోరుకుంటాడో, నేనూ అంతర్గతంగా అలాంటిదాన్నే ఆశిస్తున్నానా? ఈ మానసిక బలహీనత వల్లే మనుష్యులు ప్రేమిస్తారా? ఒకరి ఓదార్పుకోసం ఒకరు తహతహలాడతారా? మరి కిడ్నీల అనారోగ్యంతో నా మరణం ఖాయం అని తెలిసినప్పుడు నేనేమీ ఎవరి ఓదార్పుకోసం తహతహలాడలేదే. ఈ జైలు శిక్ష అంతకన్నా పెద్ద సంచలనమైన బాధ కాదు. మరి ఇప్పుడే ప్రణవి ఎందుకు గుర్తు వస్తోంది?

నేనామెని ప్రేమిస్తున్నానా?

ప్రణవి రాలేదన్న బాధకంటే, ఎందుకు రాలేదన్న కారణం తెలుసుకోవాలన్న కోర్కె నాలో బలీయమైంది. రెండో కారణాలు వుండవచ్చు. అర్ధాల్లో మరణించేవాడితో ఎందుకులే అనుకుని ఉండవచ్చు. లేదా హంతకుడితో కలిసి పిక్నిక్‌కి వచ్చిన స్త్రీ అని పేపర్‌లో రాబోయే వార్తపట్ల భయం అన్నా అయ్యుండవచ్చు.

మనుష్యులపట్ల నా దృక్పథం ఏమిటో, ప్రణవి కూడా అలాగే ప్రవర్తించటం చూసి ఒకప్పుడయితే సంతోషించేవాణ్ణేమో! కానీ ఇప్పుడు సంతోషం కలుగలేదు.

రెండ్రోజుల తరువాత శ్రీనాథ్ వచ్చాడు. మల్లిక విడాకులకి ఒప్పుకుందట. చాలా సంతోషంగా వున్నాడు. మల్లికా, ఆమె అన్నయ్య- ఆ రౌడీ మరణంతో బాగా బెదిరిపోయి వుంటారనుకున్నాను. శ్రీనాథ్‌వైపు ఇంకా బలమైన రౌడీ గ్యాంగ్ వుందని బహుశా అనుకుని వుంటారు.

ప్రస్తుత సమాజంలో రౌడీలకీ, హంతకులకీ వున్న గౌరవం మరెవరికీ లేదుకదా. శ్రీనాథ్ ఆనందం చూసి నాకూ సంతోషం కలిగింది.

"నీకు హైద్రాబాద్ నుంచి మంచి లాయర్‌ని ఏర్పాటు చేస్తాను" అన్నాడు శ్రీనాథ్.

"వద్దు. ఇప్పుడు వస్తున్న లాయర్ బాగానే వున్నాడు" అని తిరస్కరించాను. నా గురించి అక్కడ చాలా అనుకుంటున్నారట. నా గదికి అమ్మాయిలు రావటం గురించీ, నా రౌడీ చేష్టలగురించి మన్మధరావు కథలు కథలుగా చెపుతున్నాడట. నా గది ఖాళీ చేయించే విషయం కూడా వీరభద్రయ్య వాళ్ళు ఆలోచిస్తున్నారట.

పరంధామయ్యగారు గానీ, సత్యం గానీ, చివరికి చలపతి గానీ నా గురించి రాకపోవటం కూడా ఆశ్చర్యం అనిపించలేదు. వస్తే ఆశ్చర్యపడి వుండేవాడ్ని. సుశీల గురించి వాళ్ళు ఎలా మాట్లాడుకుంటున్నారో, ప్రస్తుతం అదే ఆఫీసు హాలులో నా గురించి కూడా అలాగే చర్చలూ, కామెంట్లూ జరుగుతూ వుండి వుంటాయని నాకు తెలుసు. నా గురించి యిష్టం వచ్చినట్టు మాట్లాడటానికీ, తమకు తెలిసినదీ తెలియనిదీ చెప్పటానికీ, వీలయినన్ని రంగులు పులిమి కథలుగా చెప్పటానికి చాలామంది నా "మిత్రుల"కి అవకాశం దొరికింది. అదృష్టవశాత్తు నేను పేరున్న ప్రముఖుడిని కాకపోవటంతో పేపరులో ఈ హత్యకి అంత ప్రాముఖ్యత ఇవ్వలేదు.

నాతో కొంచెంసేపు మాట్లాడి శ్రీనాథ్ లేచాడు.

వెళ్ళబోతూ ఆగి, చెప్పాలా వద్దా అన్నట్లు కొంచెంసేపు సంశయించి, "నీకో విషయం తెలుసా?" అన్నాడు.

"ఏమిటి?" అన్నాను.

"ప్రణవి బిజినెస్ పెట్టింది."

ఛెళ్ళున కొరడాతో కొట్టినట్లయింది.

ప్రణవి బి.....జి....నె....స్ పెట్టింది!

అంత షాక్‌లో కూడా అతడు వాడిన ఆ పదం నాకు బాధ కలిగించింది. అతడు చెపుతున్నది నా చెవి కెక్కటంలేదు. అతను చెప్పుకుపోతున్నాడు.

"వాళ్ళ మావయ్య దగ్గరకు వెళ్ళిపోయింది. చాలా పెద్ద పెద్ద కస్టమర్లను పట్టుకుందట. చదువుకుంది. డిగ్నిఫైడ్‌గా వుంటుంది కదా. చాలా పెద్ద రేటు...."

నా జీవితంలో నేనెప్పుడూ అంత విచలితుణ్ణి అవలేదు. ఏ వార్తా నన్ను ఇంతగా కదిలించలేదు. చివరికి నా కన్న తండ్రి వేరే ఎవరో అని తెలిసినప్పుడు కూడా నేను ఇంత చలించలేదు. కేవలం నేనుకూడా మామూలు మనిషిలా స్పందిస్తాను అని నిరూపించటానికే ఈ సంఘటనలు వరుసగా జరుగుతున్నాయనుకుంటాను.

ప్రణవి నన్ను ఈ వూళ్ళో - ఈ జైల్లో ఇలా వదిలేసి 'వెంటనే' హైద్రాబాద్ వెళ్ళిపోవటానికి కారణం ఇదా....? అకస్మాత్తుగా అమెకి డబ్బుమీద వ్యామోహం పుట్టిందా? తిరిగి అందుకే మావయ్యని ఆశ్రయించిందా?

నేను నమ్మలేకపోతున్నాను.

కానీ నమ్మాలి- తప్పదు.

ఒకప్పుడు నేను చాలా థియరీలు చెప్పేవాడిని. మనిషి మనిషిని అవసరం కోసమే ప్రేమిస్తాడని నమ్మేవాడిని. ఇంత భయంకరంగా ఈ నిజం నన్ను చుట్టుముట్టి నిలువుగా కమ్మేస్తుంటే, నా థియరీ నిజమైనందుకు ఆనందించాల్సింది తప్ప విచారించటం దేనికి?

ఆ క్షణం నించే ప్రణవిని మర్చిపోవాలని నిశ్చయించుకున్నాను.

అదంత సులభమా?

4

"మీరు చిత్తూరులో ఎప్పుడున్నారు?" రావడమే అడిగాడు లాయర్ రఘువీర్. అతడి మొహంలో ఎందుకో కోపం తాండవిస్తోంది. బహుశా ఆ రోజునుంచి నా మీద కోపం తగ్గలేదేమో.

సమాధానం చెప్పాను.

"ఎన్నేళ్ళు?"

"మూడేళ్ళు - డిగ్రీ అక్కడే చదివాను"

"నీకు ఓంకార్ తెలుసా?" ఏకవచనంలో అడిగాడు.

"ఓంకార్ ..... పేరు విన్నట్లుంది. ఎక్కడో గుర్తురావడం లేదు."

"చిత్తూరు హాస్టల్లో వుండేవాడా?"

అప్పుడు గుర్తు వచ్చింది. హాస్టల్లో రౌడీ గుంపులో అతడు ఒకడని. ఆ విషయమే చెప్పాను.

"నాకంటే సీనియర్. చాలా ఏళ్ళుగా అక్కడే వుండేవాడు" అతడిని గుర్తు తెచ్చుకోవడానికి ప్రయత్నించాను. సరిగ్గా గుర్తురావడం లేదు.

"అతడిని మళ్ళీ ఎప్పుడు చూశావు?"

"ఉహూ- చూడలేదనుకుంటా"

"అబద్దం చెప్పకు- మళ్ళీ ఎప్పుడు కలిసాడు?"

"నిజమే చెప్తున్నాను. అతడి గురించి నాకేమీ గుర్తు రావడంలేదు. ఇప్పుడు ఎదురుగా నిలబడ్డా గుర్తుపట్టలేనేమో కూడా".

"అంటే, అతడు 'ఓంకార్' అని తెలియకుండా హత్య చేసానంటావా?" అన్నాడాయన కోపంగా.

నేను హత్య చేసింది ఓంకార్నా? ఇది నిజమా? అతడి మొహం గుర్తు తెచ్చుకున్నాను. అతడే కావచ్చు. ఆ కళ్ళు, నుదురు ఓంకార్నే గుర్తు తెచ్చాయి. నేనూ, ప్రణవి ఎక్కడో చూసినట్లుంది అనుకోవడం గుర్తు వచ్చింది.

"నిజమే లాయర్‌గారూ! కాని నేనతడిని నిజంగానే గుర్తు పట్టలేదు. అప్పటికీ, ఇప్పటికీ చాలా మారాడు. బాగా లావయ్యాడు. గెడ్డం పెంచాడు. అతడే ఓంకార్ కావచ్చనిపిస్తోంది."

ఆయనకు కోపం రావడంలో ఆశ్చర్యంలేదు. మూడేళ్ళు హాస్టల్లో కలసి వున్న వ్యక్తిని గుర్తుపట్టలేదంటే ఎవరూ నమ్మరు. కాని నా మనస్తత్వం అలాంటిది. వాళ్ళను సరిగ్గా గమనించి చూసేవాడినే కాదు.

"అతడు మిమ్మల్ని హైదరాబాదులో ఫాలో అయ్యేవాడు. అది నిజం కాదా?" అడిగాడు రఘువీర్. అతడి కోపం ఇప్పుడు బాగా అర్థమయింది.

"నిజమే" ఒప్పుకున్నాను.

"ఆ విషయం ముందే ఎందుకు చెప్పలేదు?"

"ఈ కేసుకి అవసరం అనిపించలేదు." అతడికి శ్రీనాథ్, మల్లికల విషయం వివరంగా చెప్పాను. పోలీస్ కంప్లయింట్ ఇవ్వటం, నేను వెళ్ళి సాక్ష్యం చెప్పడంతో పోలీసులు కేసు ఉపసంహరించుకోవటం ... అన్నీ చెప్పాను.

"అంటే అతడు నిన్నూ, ప్రణవినీ ఫాలో చేసేడు కదా?"

"శ్రీనాథ్ ద్వారా వాళ్ళకి శత్రువునయ్యాను. మేము భద్రాచలం వచ్చే రోజునే వాళ్ళు నన్నూ, ప్రణవినీ కలిపి చూడటం" అన్నాను.

"హాస్టల్లో వున్నప్పుడు ఒకసారి అతడిని కొట్టావుట. నిజమేనా?"

"అవును. ఎవరో అమ్మాయిని అల్లరి పెడితే చూసి, కొట్టాను. ఆ అమ్మాయి ప్రణవే" అన్నాను.

"ఆ విషయం మా ఇన్వెస్టిగేషన్‌లోనే తెలిసింది. ఓంకార్‌దీ చిత్తూరే. అతడి గురించి వివరాలు తెలుసుకోవాలని వెళితే తెలిసింది. హాస్టల్‌కెళ్ళి ఎంక్వయిరీ చేస్తే, ఈ విషయాలు బయటపడ్డాయి. ముందుగా చెప్పలేదని నీ మీద చాలా కోపం వచ్చింది" అన్నాడు నవ్వుతూ. అతడినవ్వు చూసి నా మనసు తేలికయింది.

"అది నిజమే. కాని చెప్పకపోవడం రహస్యంగా వుంచాలని కాదు. అవసరం అనిపించి" అన్నాను.

"అంటే అతడు మల్లిక అన్నయ్య స్నేహితుల్లో ఒకడా?"

"అవును. నలుగురు రౌడీలు మమ్మల్ని ఫాలో చేసేవారు. వాళ్ళలో ఇతనూ ఒకడు."

"నువ్వతడిని గుర్తుపట్టకపోయినా, అతడు నిన్ను గుర్తుపట్టి వుంటాడు. ఆ అమ్మాయిని చూడగానే పాత పగ గుర్తుపట్టి వుంటుంది. అందుకే ఒంటరిగా మిమ్మల్ని ఫాలో అయి భద్రాచలం వచ్చాడు. అవకాశం చూసి, చివరకు గోదావరి ఒడ్డున పట్టుకున్నాడు. నీ ఎదురుగా ఆ అమ్మాయిని ఏదో చేసి పగ తీర్చుకోవాలన్న ఉద్దేశ్యం అయుంటుంది."

నిజమే. ఆలోచిస్తుంటే, అదే జరిగిందనిపిస్తోంది.

"ఇప్పుడు ప్రాసిక్యూషన్ ఆ విషయాన్ని గట్టిగా పట్టుకుంటారు. అనాటి నుంచి నువ్వు వాడిమీద కక్ష పెంచుకుని వున్నావనీ, అందుకే అవకాశం చూసి హత్య చేసావనీ అంటారు. వాళ్ళనెలా టాకిల్ చెయ్యాలో నాకు తెలుసు."

వచ్చినప్పటి కోపం పోయి, కాస్త ప్రసన్నంగా వెళ్ళిపోయాడతను.

లాయర్‌గా విజయం సాధించాలన్న తపన తప్ప, నన్ను రక్షించాలన్న ఆలోచన అతడికి వుండకపోవచ్చు. కాని, దానికోసం అతడెంత శ్రమ తీసుకుంటున్నాడో ఆలోచిస్తే మాత్రం చాలా గొప్ప వ్యక్తిగా అనిపిస్తున్నాడు.

'ఓంకార్‌ని నేను గుర్తుపట్టలేదని అతడు నమ్మాడు' అనుకుంటే మనశ్శాంతిగా అనిపించింది. ఆ రాత్రి ఆలోచనలకు కొత్త వస్తువు దొరికింది.

ఎనిమిదేళ్ళ క్రితం ఒకమ్మాయిని అల్లరి పెట్టినందుకు ఒక దెబ్బ వేస్తే, అదింకా గుర్తుపెట్టుకుని పగ సాధించాలనుకున్నాడంటే, ఓంకార్ ఇంకా ఎదగలేదన్నమాట. బహుశా ఈ ఎనిమిదేళ్ళలో అతడు జీవితంలో ఏ రకంగాను స్థిరపడలేదు. రౌడీయిజంతో ఒక గుంపులో చేరి రోజులు వెళ్ళబుచ్చుతున్నాడు.

డబ్బు విషయంలో కంటే స్త్రీ విషయంలో ఓటమి మగవాడిని ఎక్కువగా బాధపెడుతుందేమో! ఎప్పటికైనా పగ తీర్చుకుంటే తప్ప అహం శాంతించదు కాబోలు.

ఆ రాత్రి ఆలోచనలతో కలతనిద్రే అయింది.

5

ఈరోజే కోర్టులో కేసు ప్రారంభమవుతోంది. ఉదయం ఏడు గంటలకల్లా పోలీసువ్యాన్లో నన్ను కోర్టుకి తీసుకొచ్చారు. సెషన్ పదింటికి మొదలవుతుందట. నన్నొక గదిలో కూర్చోపెట్టి వెళ్ళారు. చేతులకి హేండ్ కప్స్ వేసి వున్నాయి. వాటిని చూస్తుంటే గమ్మత్తుగా అనిపిస్తోంది. నేనొక ఖైదీనన్న నిజానికి అలవాటు పడ్డమాట నిజమేగాని ఈ బేడీలతో నా మొహాన ట్రేడ్ మార్క్ వేసినట్లనిపిస్తోంది.

కోర్టు సీన్లు చాలా సినిమాల్లో చూసాను. అచ్చం అలాగే వుంది. జనం కిటకిటలాడుతున్నారు. ఎందుకొచ్చారీ జనం? నా కేసు గురించి అని పించడంలేదు. నాది సాదా సీదా కేసు. ఏ ఆసక్తిలేని అది సాధారణమైన కేసు.

నేనుగాని, నా పరిచయస్తుల్లో ఎవరూగాని ఎప్పుడూ కోర్టు ఎలా వుంటుందో చూడాలని వెళ్ళలేదు. అంత సమయం, తీరిక, ఆసక్తి ఎవరికుంటా యసలు? కాని ఈ రోజు జనాన్ని చూస్తుంటే అనిపిస్తోంది కోర్టు విషయాల్లోనూ ఆసక్తి చూపించే జనం వుంటారని.

ఏ సినిమాకో, క్లబ్బుకో వెళ్ళినట్టు ట్రింపాస్ కోసం కోర్టుకి వస్తారేమో.

పోలీసు నన్నొక బోనులో నిలబెట్టాడు. అతడు నా పక్కనే నిలబడ్డాడు. ఇది అతడికి అలవాటయిన రొటీన్ కాబోలు.

"చూడు, నీ కేసు గురించి తెలుసుకోవాలని ఎంత మంది వచ్చారో" అన్నాడు మెల్లిగా నా లాయరు.

"అదే అనుకుంటున్నాను. ఎందుకొచ్చారింతమంది జనం?" అడిగాను ఆశ్చర్యంగా.

"నీకు నిజంగా తెలియదా?" అడిగాడు ఆశ్చర్యంగా.

"లేదే."

"గత నెలరోజులుగా పేపర్లో నీ కేసు గురించి వార్తలే వస్తున్నాయి. అదిగో అక్కడ పక్క వరసలో కూర్చున్న వాళ్ళంతా ప్రెస్ రిపోర్టర్లే." చూపించాడు. నిజమే ఒళ్ళో పుస్తకాలు, చేతుల్లో పెన్నులు పట్టుకొని కూర్చున్నారు. చాలామంది నన్నే నిశితంగా పరిశీలిస్తున్నారు.

"పేపర్లలో వ్రాయడానికి విశేషం ఏముంది కేసులో?"

"ఏమో. నేను చదవలేదు" అన్నాడు. ఆ సంభాషణ కొనసాగించటం అతడికి ఇష్టంలేదని అర్థమయింది. అతను వెళ్ళిపోయాడు.

అంతా తమాషాగా వుంది. నా కేసులో విశేషం ఏమిటో నాకు తెలియదు. అక్కడ కూర్చున్న అందరికీ తెలుసు!!

జడ్జిగారి సీటు ఎదురుగుండా పొడవాటి టేబుల్ వుంది. నా సినిమా పరిజ్ఞానంతో ఆలోచిస్తే, అది లాయర్లు, ఇతర స్టాఫ్ కూర్చునే ప్రదేశంగా గుర్తుపట్టాను. ఆ వెనుక అంతా జనసమూహానికి వేసిన బెంచీలు. అప్పటికే అన్నీ నిండిపోయాయి. చాలామంది నిలబడి వున్నారు. చాలామంది చూపులు నామీదే కేంద్రీకరించబడ్డాయి. చూపులు తిప్పేశాను.

నా కుడివైపునవున్న తలుపులోంచి లాయర్ రఘువీర్ లోపలకు వచ్చాడు. వెంట మరో నలుగురు లాయర్లు వున్నారు. అందరి చేతుల్లో ఫైళ్ళు వున్నాయి. ఒక్క కేసు గురించి ఇంత తతంగమా?

రఘువీర్ చేతిలో పుస్తకాలు టేబుల్‌మీద పెట్టి నా దగ్గరకు వచ్చాడు.

"మరేం భయంలేదు. అంతా సవ్యంగా జరుగుతోంది. కేసు గెలవడానికి కావలసిన పాయింట్లన్నీ దొరికాయి. నువ్వు మాత్రం అన్నిటికీ క్లుప్తంగా సమాధానం చెప్పు. నేను ఆదుకుంటాలే" అన్నాడు.

జడ్జిగారు వస్తున్నారని, అందర్నీ లేచి నిలబడమని ఆదేశించారెవరో. అంతా నిశ్శబ్దం. చిన్నప్పుడు స్కూల్లో హెడ్‌మాస్టారు, ఇన్‌స్పెక్టర్‌గారు వస్తున్నారంటే ఇంత భయంగా, గౌరవంగానూ లేచి నిలబడే వాళ్ళం.

జడ్జిగారు వచ్చి కూర్చున్నారు. అందరూ కూర్చున్న శబ్దమే, ఆ నిశ్శబ్దంలో వింతగా ప్రతిధ్వనించింది. ఆ కాస్త శబ్దమే నాకు ఇరిటేషన్ తెప్పించింది. ఇన్నాళ్ళూ ఒంటరితనానికి అలవాటుపడి, ఇవ్వాళింత జనసమూహాన్ని భరించలేకపోతున్నాను.

జడ్జిగారికేసి చూశాను. అరవై ఏళ్ళ వయసుంటుందేమో. తన సర్వీసులో ఎన్ని హత్యకేసులు విచారించి వుంటాడు? మొదటిసారి హత్య కేసు విచారించినప్పుడు ఎలా ఫీలయ్యాడో....

అందరూ నాకేసి సీరియస్‌గా చూస్తున్నారు. అందులో శ్రీనాథ్ తప్ప తెలిసినవాళ్ళెవరూ కనిపించటం లేదు. ఎవరూ రాలేదు. కనీసం ప్రణవి కూడా.

తలనొప్పి ఎక్కువ అవుతోంది. బయట బాగా ఎండగా వున్నట్టుంది. లోపల ఉక్క, చెమటలు కారుతున్నాయి. నడుము దగ్గిర కూడా విపరీతమైన నొప్పిగా వుంది.

జడ్జి నావైపు తిరిగి చెప్పటం మొదలుపెట్టాడు. నా పేరు, ఊరు, వయసు, ట్యోగం అంతా ఆయన చెపుతూంటే ఆశ్చర్యం వేసింది. ఆయనకి నా బయోగ్రఫీ ఎవరు ప్రాసిపెట్టారూ అని.

హత్య జరిగిన రోజు గురించి కూడా అడిగాడు. "ఓంకార్ అక్కడున్నట్టు తెలియకుండానే గోదావరి ఒడ్డుకి వెళ్ళావా?" అన్నాడు.

"నేను మామూలుగా ఈతకొట్టటానికి వెళ్ళాను."

"మధ్యాహ్నం పన్నెండు గంటలకు ఈత కొట్టాలనిపించిందా?"

"అవును" అన్నాను. అందులో అంతగా ప్రశ్నించవలసింది ఏముందో నాకు అర్థంకాలేదు. మిట్టమధ్యాహ్నం చంటిపిల్లల్నెత్తుకుని ఎండలో మ్యాట్నీ సినిమాలకు వెళ్ళేవాళ్ళని అడగాల్సిన ప్రశ్న అది.

.... జడ్జి ప్రాసిక్యూటర్ వైపు తిరిగి తన సాక్షుల్ని ప్రవేశపెట్టమన్నాడు.

పోస్ట్‌మార్టం చేసిన డాక్టర్ వచ్చి దెబ్బ తగిలినచోట మళ్ళీ గట్టిగా దెబ్బ తగలటంవల్ల ప్రాణంపోయిందని చెప్పాడు. మొదటి దెబ్బతో ఆపు చేసి వుంటే బ్రతికివుండేవాడా? అన్న ప్రశ్నకి తప్పకుండా బ్రతికేవాడు అని చెప్పాడు.

తరువాత సాక్షి ఆశ్రమం కేర్‌టేకర్ విశ్వనాధంగారు.

"తల్లి వున్నప్పుడు ముద్దాయి అక్కడ ఎన్నాళ్ళున్నాడు?" ప్రాసిక్యూటర్ అడిగాడు. నా లాయరు లేచి అభ్యంతరం తెలిపాడు. దీనికీ కేసుకీ సంబంధం లేదన్నాడు. కానీ జడ్జి ప్రశ్న కానసాగించమన్నాడు.

"ఒకే ఒకరోజు వున్నాడండీ."

"ఎన్నిసార్లొచ్చాడు?"

"ఒకే ఒకసారి."

"ఆర్నెల్లలో ఒకే ఒకసారా?"

"అవును."

"కొడుకు తనని చూడటానికి రానందుకు ఆవిడ బాధపడలేదా?"

"అది సాధారణమే కదండీ. కాని ఆవిడ చెప్పుకునేది కాదు. రాత్రిళ్ళు చాలాసార్లు దుఃఖిస్తూ వుండేదని మా వాళ్ళు చెప్పారు. నేను అడిగితే ఏమీ లేదనేది అంతే ఇల్లాలు."

ఏ పరిస్థితుల్లో వెళ్ళలేకపోయానో నా ఒక్కడికే తెలుసు. సెలవు దొరకదు. ఊరు వెళ్ళటానికి డబ్బుకూడా లేదు. నాది టెంపరరీ ఉద్యోగం.

ప్రాసిక్యూటర్ అడిగాడు. "ఆవిడ మరణించిన తరువాత వచ్చాడన్నారు. ముద్దాయి ప్రవర్తన ఎలా వుంది? బాగా దుఃఖంలో వున్నాడా?"

"లేదండీ. అసలు ఏడవలేదు. తల్లి శవం దగ్గిర కూడా వెళ్ళి కూర్చోలేదు."

కోర్టులో ఒక్కసారిగా కలవరం. నాకు ఆ కలవరాన్ని చూస్తే ఆశ్చర్యమేసింది. ఎవరయినా చనిపోతే మీదపడి ఏడవటం ఆచారమా? అసంకల్పితంగా చేసే ఒక చర్యా? తమ దుఃఖాన్నీ, బాధనీ, చివరికి ప్రేమనీ బహిర్గతం చేయటానికి ఇష్టపడని వాళ్ళుంటారని వీళ్ళెవరికీ తెలీదా?

"తరువాత ఏం జరిగింది?"

"అమ్మ ఎలా చనిపోయిందని వివరాలు కూడా అడగలేదు. కృపావతి దగ్గిరకి వెళ్ళిపోయి, రాత్రయ్యాక వచ్చాడు. ప్రొద్దున్నే శవాన్ని తీసుకు వెళ్ళటానికి ఏర్పాట్లు చేస్తానన్నాడు. ఇక్కడే శ్మశానంలో చెయ్యవచ్చు కదా అంటే, అటువంటి వాటిల్లో తనకు నమ్మకం లేదన్నాడు." జనం మళ్ళీ కలవరం.

మనిషి బ్రతికి వున్నప్పుడు ఎలా చూసుకోవాలో తెలియకపోయినా, చచ్చిన తరువాత ఏం చెయ్యాలో ఈ జనానికి బాగా తెలుసు. నా ఆలోచనని ఛేదిస్తూ-

"రాత్రి అక్కడే వున్నాడా?" అని అడిగాడు ప్రాసిక్యూటర్.

"ఉన్నాడు. భజన చేయిస్తున్నానంటే ఎందుకన్నట్లు మాట్లాడాడు. ఆశ్రమంలో వాళ్ళంతా వచ్చి కూర్చుంటారంటే ఇష్టంలేదన్నట్లు మొహం పెట్టాడు. ఒక రాత్రివేళ నేను చూడ్డానికి వెళితే కూర్చునే నిద్రపోతున్నాడు. ఆ తర్వాత బయటకు వెళ్ళి కూర్చున్నాడు."

"ఉదయం ఏం జరిగింది?"

"టాక్సీ వచ్చింది. వాళ్ళ బంధువులు వచ్చి అంత్యక్రియలు అలా చెయ్యడానికి వీల్లేదని గొడవపెట్టారు. అతడేం వినిపించుకోలేదు. చివరిసారిగా తీసుకెళ్ళేటప్పుడు చెయ్యవలసిన క్రియలేమీ కూడా చెయ్యలేదు." అంటూ నా వైపు అసహ్యంగా చూసాడు విశ్వనాథం. ఇప్పుడు నా పరిస్థితి ఇలా వుంది కాబట్టి ధైర్యంగా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడు. ఒకప్పుడు నేను అడిగిన ఏర్పాట్లన్నీ నోరెత్తకుండా చేశాడు ఈయన.

"క్రియలేమీ చేయలేదన్నారు. అంటే ఎలాంటి క్రియలు?" ప్రాసిక్యూటర్ అడిగాడు.

"శవానికి స్నానం చేయించడం, కొత్త బట్టలు తొడగటం, పూలు చల్లడం లాంటివి ఏమీ చేయించలేదు. అలాగే తీసుకెళ్ళిపోయాడు."

కోర్టులో ఒక్కసారిగా గోల. వారానికోసారైనా స్నానం చెయ్యకుండా అలాగే వుండేవాళ్ళనీ, ఏడింటికి లేస్తే పదకొండింటికి స్నానం చేసే వాళ్ళని చాలామందిని నేను చూశాను. చనిపోయిన మనిషికి స్నానం చేయించలేదని పీకబాధ.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇక అడిగేదేమీ లేదన్నాడు. లాయర్ రఘువీర్ లేచి వచ్చాడు.

"వాళ్ళ బంధువులు వచ్చి గొడవ చేశారన్నారు. ఎప్పుడు?"

"శవాన్ని తీసుకెళ్ళడానికి టాక్సీలో పెడుతుంటే."

"అంటే వాళ్ళు క్రితం రోజు నుంచి అక్కడలేరా?"

"ఉహూ! ఆవిడ పోయిందని కబురు చేసినా రాలేదు."

"కాడుకు వచ్చి చూడలేదని ఆవిడ బాధపడేదని మీరన్నారు. మరి బంధువులు చూసేవారా?"

"లేదు."

"వాళ్ళు డబ్బున్నవాళ్ళేనా?"

"ఉన్నవాళ్ళే. ఆవిడ బ్రతికి వున్నప్పుడు కూడా ఎన్నడూ ఒక పండో, కాయో తెచ్చివ్వలేదు. కానీ వాళ్ళందరికీ పళ్ళతోటలున్నాయి."

"థాంక్యూ. ఇంకేం లేదు" రఘువీర్ వెళ్ళి సీట్లో కూర్చున్నాడు.

నేను అడగాల్సిన ప్రశ్నలు అతడడగటం నాకు సంతోషాన్ని కలిగించింది. లాయర్ రఘువీర్ నన్ను బాగా అర్థం చేసుకున్నాడనిపించింది.

తర్వాత వచ్చిన సాక్షిని నేను గుర్తుపట్టలేదు. ఆశ్రమంలో వ్యక్తే వనుకుంటాను. ప్రాసిక్యూటర్ అడిగే ప్రశ్నలనిబట్టి అప్పుడు గుర్తు పట్టాను. ఆశ్రమంలో నౌఖరు.

"వాళ్ళమ్మగారిని గురించి ఆయనేమీ అడగలేదండి. నేనే కాన్ని విషయాలు చెపితే విన్నారు" అంటున్నాడు. ఏ విషయాలో అర్థంకాలేదు.

"సిగరెట్ ఇచ్చాడా నీకు?"

"ఆ, ఇచ్చారండి. అతను ఒకటి వెలిగించుకున్నాడు. ఆ తర్వాత కాఫీ ఇస్తే తాగారు" కోర్టులో మళ్ళీ విపరీతమైన సంచలనం. జడ్జి చాలాసార్లు ఆర్డర్, ఆర్డర్ అనవలసి వచ్చింది.

అమ్మ శవాన్ని ఎదురుగా పెట్టుకుని సిగరెట్ కాల్చటం ఎంత దారుణ మయిన విషయమో వివరిస్తున్నాడు ప్రాసిక్యూటర్. నాకు కోపం రావటంలేదు. నవ్వొస్తోంది. తండ్రి శవాన్ని లేపకుండానే ఆస్థులు పంపకాల గురించి, తల్లి శవం శ్మశానానికి చేరకముందే ఆవిడ వంటిమీద నగల గురించి, హక్కుల

గురించీ మాట్లాడుకునే సంతానాన్ని నా కళ్ళారా చూశాను. మరెన్నో కథలుగా విన్నాను. వాళ్ళకంటే ఘోరమయిందా నేను చేసిన తప్పు. తమకు కావలసినవాళ్ళు ఆపరేషన్ థియేటర్‌లో చావు బ్రతుకుల మధ్య కొట్టుకుంటుంటే బయట నిలబడి సిగరెట్లు వూదేసే వాళ్ళని ఎప్పుడూ చూడలేదా వీళ్ళు? అందులో కనపడని అసహజత్వం నా చర్యలోనే కనిపిస్తోందా?

తరువాత సాక్షిగా ఎలక్ట్రికల్ క్రిమెటోరియం సూపర్‌వైజర్ వచ్చాడు. నేను వివరిసారిగా అమ్మ కాళ్ళకు నమస్కారం చెయ్యలేదని, అస్థికల కోసం ఆగమన్నా ఆగనన్నానని చెప్పాడు.

జడ్జిగారు బెదిరిస్తేగానీ కోర్టులో గొడవ సద్దుమణగలేదు.

తరువాత ప్రశ్నకు సమాధానం ఇస్తూ, నా తరుపున మార్టిన్‌గారు అమ్మ అస్థికలు పవిత్ర జలాల్లో కలపటానికి తీసుకు వెళ్ళారని చెప్పినప్పుడు, వింటున్న జనానికి కొంత ఉపశాంతి కలిగింది. అమ్మ అస్థికలు పవిత్ర జలాల్లో కలిసాయంటే, ఒక మనిషి ఆత్మను డైరెక్టుగా స్వర్గానికి పంపినంతగా వాళ్ళు సంబరపడిపోయారు.

అసలు మార్టిన్, కృపా ఆంటీ ఏమయిపోయినట్లు? ఎందుకు రాలేదు?

నా ప్రశ్నకు సమాధానం వెంటనే లభించింది. జడ్జిగారి ప్రశ్నకు మార్టిన్ అమెరికాలో వున్నారనీ, కృపా ఆంటీ నెల క్రితం గుండెపోటుతో మరణించిందనీ తెలిసింది.

కేసు మర్నాటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించాడు జడ్జి. ఆయన వెళ్ళేవరకూ కోర్టులో ఒక్కటే గొడవ! అందరూ కేసు విషయమే మాట్లాడుకుంటూ వెళుతున్నారు. వాళ్ళందర్నీ వెనక్కి పిలిచి అంత ఓర్పుగా ఆ ఉక్కపోతలో ప్రొద్దున్నించీ కూర్చుని, శ్రద్ధగా అంతా గమనిస్తున్నందుకు, నా గురించి శ్రద్ధ తీసుకుని పేపర్లు చదువుతున్నందుకు, నా గురించి అంతగా చర్చించుకుంటున్నందుకూ 'థాంక్స్' చెప్పాలనిపించింది. ఈ లోపులో పోలీసు వచ్చి నన్ను బోనులోంచి దిగమన్నాడు. వ్యాన్ ఎక్కించి కోర్టుహాలు నుంచి సెల్‌కి తీసుకొచ్చి పడేసారు.

నిద్రపడుతుందనుకున్నాను కానీ వెన్నులో నొప్పి నిద్రపోనివ్వలేదు. ఈ గొడవల్లోపడి డాక్టరు చేసిన హెచ్చరిక మర్చిపోయాను. ఆర్నెల్లు గడిచాయా? గడువు ఇంకా వుందా?

ఇంకా నెలో, రెండు నెలలో వుండొచ్చు నేను మరణించటానికి.

ఈ లోపులో తీర్పు వస్తుందా?

నేను దోషిగా మరణిస్తానా-నిర్దోషిగా మరణిస్తానా?
మరణం ఎలానూ ఖాయమైనప్పుడు ఎలా మరణిస్తేనేం?

6

మర్నాడు మొదటి సాక్షిగా పరంధామయ్యగారు వచ్చారు. సిల్కు పంచె, సిల్కు జుబ్బాతో పెళ్ళికి తయారై వచ్చినట్టు వచ్చాడు.

రెండేళ్ళపాటు నన్ను గమనించాడట. నాలో తల్లిపట్ల ఎలాంటి ప్రేమ, గౌరవం, భక్తి ఏనాడూ కనిపించలేదుట. తను పోరుపెట్టి అమ్మను తీసుకువచ్చేలా చేసాడట. కానీ కొంతకాలం తరువాత తనకు చెప్పకుండానే అమ్మను తీసుకెళ్ళి ఆశ్రమంలో చేర్చానట. ఆ విషయం తెలిసి రెండు రోజులు తను నిద్రపోలేదుట. నేనంటే అసహ్యంతో, వాళ్ళ రెండో కూతుర్ని నేను చేసుకుంటానన్నా కాదన్నాడట.

నా లాయరు ఆయన్ని క్రాస్ ఎగ్జామ్ చేసాడు. "రెండు రోజులు సెలవులు వస్తున్నాయని అతను అమ్మను చూడటానికి వెళతానంటే, ఇన్‌స్పెక్షన్ వస్తోందని మీరు అపేసినమాట నిజమేనా?"

"పని పూర్తిచేసి నేనే వెళ్ళమన్నాను. కానీ 'తలనొప్పిగా వుంది. వెళ్ళను' అన్నాడు. అతడికి నిజంగా వెళ్ళాలనిలేదు. నలుగురూ ఏమైనా అనుకుంటారని వెళ్ళాలనుకున్నాడు. ఇన్‌స్పెక్షన్ వంక పెట్టి మానేసాడు" అంటూ నా సిన్సియారిటీకి మంచి నల్లరంగు పులిమాడు. చివర్లో అతడు చెప్పిన విషయం కోర్టులో బాంబులా పేలింది.

అమ్మ కర్మకాండ కోసం అని చెప్పి శలవు తీసుకుని పిక్నిక్‌కి వెళ్ళానన్న విషయం!

ఆ విషయం ఆయన చెపుతూంటే జడ్జితోసహా అందరూ నా వైపు అసహ్యంగా చూశారు. ఆ తరువాత సాక్షిగా వచ్చిన మన్మధరావు అంతకన్నా పెద్ద న్యూస్ చెప్పాడు. 'అమ్మ చచ్చిపోయిన మూడోరోజు నేను నా గదికో అమ్మాయిని తెచ్చుకున్నానని, రాత్రంతా ఆమె అక్కడే గడిపిందనీ' చెప్పాడు. పైగా ఆ అమ్మాయి నా తల్లి చీర కట్టుకోవటం ఆయనకి నా మీద అమితమైన ఏవగింపు కలిగించిందట.

ఆ విషయం వినగానే కోర్టులో ఇంకా పెద్దగా గొడవ వినిపించింది. రెండు నిమిషాలదాకా అది తగ్గలేదు. జర్నలిస్టులు తెగవ్రాసుకుంటున్నారు. రేపు హెడ్డింగులో 'నరరూప రాక్షసుడు' అని పెడతారా?

అమ్మ చీరలేవో నాకు గుర్తుండవు. ఆర్నెల్లక్రితం ఎప్పుడో అమ్మ కట్టుకున్న చీర తిరిగి ప్రణవి కట్టుకుందని అతడికెలా గుర్తుందని ఎవరికీ అనుమానం రాలేదు. ఆ తరువాతి సాక్షిగా ఎవరో ముసలాయన వచ్చాడు. చిన్నప్పుడు నాకు కుస్తీ నేర్పించాడట. కాస్త గుర్తొచ్చిందిగానీ, నాన్నే కొడ్డిగా దబ్బులిచ్చి అయన్ను పెట్టించినట్టు గుర్తు. కానీ నేనే వెంటపడి నేర్చమని బలవంతం చేసినట్టు సాక్ష్యం చెప్పాడు. రోజూ వెళ్ళి నా తోటి కుర్రాళ్ళమీద ఆ ప్రయోగాలన్నీ చేసేవాడినని చెప్పాడు. ఆ రోజునుంచే నాలో ఈ రౌడీ మనస్తత్వం వుందని చెప్పటానికనుకుంటాను ఈ సాక్ష్యం. ఎవరయినా ఇదంతా రికార్డు చేస్తే బావుండును. నాకు కూడా తెలియని నా 'బయోగ్రఫీ' వ్రాయించి పుస్తకంగా ప్రచురించవచ్చు. ఆ కూర్చున్న జర్నలిస్టుల్లో ఎవరయినా ఆ పనే చేస్తున్నారేమో.

నాయర్ కనిపించగానే ఆలోచనల్లోంచి తేరుకున్నాను. అతడు సాక్షిగా బోనులో నిలబడి నా వైపే చూస్తున్నాడు. అంతదూరం నించి అతడి కళ్ళల్లో నీళ్ళు తిరగడం స్పష్టంగా కనిపించింది.

లాయర్ రఘువీర్ మొదట అతడ్ని ప్రశ్నిస్తుంటే అతను నా విట్నెస్ అనుకున్నాను. "చాలా మంచివాడండి. రెండేళ్ళుగా దాదాపు ప్రతిరోజూ చూశాను. ఎన్నడూ ఎవరికీ ఏ రకంగానూ హాని కలిగించడం నేను చూడలేదండి."

"వాళ్ళ అమ్మ గురించి చెపుతుండేవాడా?"

"అప్పుడప్పుడు. ఆవిడ తన దగ్గరున్నప్పుడు ఎక్కువ వచ్చేవాడు కాదు. ఆశ్రమంలో చేర్చి వచ్చాక అక్కడ బావుందని, ఆవిడనక్కడ బాగా చూసుకుంటున్నారని చెప్పి సంతోషించాడు."

"తల్లిని సరిగ్గా చూసుకోలేక పోతున్నానని బాధపడేవాడా?"

"బాధనైనా, సంతోషం అయినా అతడు ఎక్కువ బయటపెట్టుకునే మనిషి కాదండి. తన లోపలే దాచుకుంటాడు. అందుకే అతడంటే నాకు గౌరవం."

"ఆవిడను ఆశ్రమంలో చేర్పించి వచ్చినప్పుడు కూడా బాధపడలేదా?"

"చెప్పాకదండీ. ఇక్కడకంటే ఆవిడ అక్కడ సుఖంగా వుందని అనేవాడు. అదేకదండీ ఎవరికయినా కావలసింది. నలుగురు ఏమో అనుకుంటారని, తల్లిని దగ్గరుంచుకుని ఇబ్బందిపెట్టి తను బాధపడేకంటే అదే మంచిది కదండీ" అన్నాడు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ వచ్చాడు ప్రశ్నించడానికి.

"అతడు నీ కస్టమరా?"

"కస్టమరే కాదండి, స్నేహితుడు కూడా!" జవాబిచ్చాడు నాయర్.

"అయితే నీతో బాగా మాట్లాడేవాడన్నమాట."

"లేదండి, అతడు అవసరం వస్తే తప్ప ఎక్కువ మాట్లాడడండి. అనవస
ంగా ఎప్పుడు ఎవరితోటీ మాట్లాడడం నేను చూడలేదండి."

"నీ డబ్బు సరిగ్గా ఇచ్చేవాడా?"

"మేమిద్దరం మంచి స్నేహితులమండి, అయినా డబ్బు విషయంలో
న్నడూ పైసా కూడా తేడా రానివ్వలేదు. నేనెప్పుడయినా అవసరమా అనడిగినా
ుకునేవాడుకాదు. అతడు మీరనుకుంటున్నట్లు చెడ్డవాడు కాదు. కాని
ంచివాళ్ళకు రోజులు కావండి."

"మంచివాడయితే హత్య ఎందుకు చేశాడు?"

"అది ప్రమాదవశాత్తూ జరిగిందే అయుంటుంది. రోడ్డుమీద రోజుకి
న్నో యాక్సిడెంటులు జరగడం లేదా? అలాగే అదీ ఒక యాక్సిడెంట్. అంతే."
న్నాడు నాయర్ గట్టిగా.

ఇంకేం ప్రశ్నలు లేవన్నాడు ప్రాసిక్యూటర్. నాయర్ బోను దిగలేదు.

"మీతో ఒక్క విషయం చెప్పాలి" అన్నాడు జడ్జికేసి తిరిగి.

"క్లుప్తంగా చెప్పండి" అన్నాడు జడ్జి.

"ఆయన దుర్మార్గుడు కాదండి. నిజంగా మంచివాడండి. జరిగింద
ప్రమాదవశాత్తూ జరిగిందండి. మీరతడిని సరిగ్గా అర్థం చేసుకోండి" అన్నాడు.

"జడ్జిమెంట్ చెప్పటానికి మేమున్నాం. మీరు చెప్పనవసరం లేదు. మీరు
ెళ్ళవచ్చు" అన్నాడు జడ్జి. నాయర్ బోనుదిగి వెళుతూ నావైపు చూసాడు.
తడి పెదవులు అదురుతున్నాయి. 'నీ కోసం ఇంకేమీ చెయ్యలేకపోతున్నాను.
ాకు చేతనయింది చేశాను' అన్న ఫీలింగ్ అతడి మొహంలో కనిపిస్తోంది.

ఒక్కసారి లేచివెళ్ళి అతడిని కౌగలించుకోవాలనిపించింది. నాకోసం
కాదు. అతడిని ఓదార్చడం కోసం. నాయర్ మెల్లిగా వెళ్ళి ప్రేక్షకుల మధ్య ఒక
ంచీలో కూర్చోవడం చూస్తూనే వున్నాను. అతడు మొదటి నుంచి అక్కడే
ున్నాడేమో నేనే గమనించి వుండను. తరువాత సాక్షిని చూసి ఉలిక్కిపడ్డాను.

ఆమె ప్రణవి.

ఎన్నో యుగాల తరువాత ఆమెని చూచినట్టు అనిపించింది.

ఆమె అలాగే అందంగా వుంది, కానీ పూర్వపు వన్నె తగ్గింది. కళ్ళక్రింద
నల్లగీతలు ఏర్పడ్డాయి. బహుశా రాత్రిళ్ళు ఎక్కువగా మేల్కొనటం వల్లనేమో....
శ్రీనాథ్ నాకు ఆమె గురించి చెప్పిన విషయంగానీ, తగ్గిన ఆమె అందంగానీ-
ఇవేమీ నన్ను బాధించలేదు. ఇంతకాలం ఆమె ఎందుకు రాలేదు నా దగ్గిరకి?
వచ్చి నన్నెందుకు పలకరించలేదు? అన్న విషయమే బాధిస్తోంది. ఎన్నో
సంవత్సరాల తరువాత కలుసుకున్న ఆప్తమిత్రుడిని ఆప్యాయంగా పలకరించాలన్న

నా భావం నాకే ఆశ్చర్యంగా అనిపించింది. ప్రణవి కోసం నేనింతగా ఎదురు చూస్తున్నానని నాకు తెలీదు.

ఆమె నా తరఫు సాక్షిగా వచ్చింది. ఆమె సాక్ష్యం నన్ను శిక్షనుంచి తప్పించకపోయినా ఆమెని ఒకసారి మళ్ళీ చూసేలా చేసింది.

ఆమెతో కనీసం ఒకసారైనా మాట్లాడాలని కోరిక కలిగింది. కేవలం ఒకే ప్రశ్న ... జీతం చాలకా? నన్ను మర్చిపోవటానికా? ఎందుకు.... ఎందుకు నీవా వృత్తిలోకి దిగావు? అని అడగాలనిపించింది.

రఘువీర్‌కి ఆమె ముఖ్యమైన సాక్షి! ఒక రౌడీ ఆమెని రేప్ చేయబోతూండగా నేను అడ్డుకున్నానని, ఆ ఆక్సిడెంట్‌లో ఆ రౌడీ మరణించాడనీ నిరూపించగలిగితే చాలు. కేసు బలహీనమైపోతుందని చెప్పాడు. అదే ప్రయత్నిస్తున్నాడు. మానభంగం ట్రైమ్‌లో హత్య నేరం కాదుట.

కానీ ప్రాసిక్యూటర్ దాన్ని పట్టుకోవటం లేదు. నాకూ. ఓంకార్‌కి శత్రుత్వం వుందనీ, నా నుంచి తనని తాను రక్షించుకోవటం కోసమే ప్రణవిని కత్తితో బెదిరించాడనీ, దానికి పై ఎత్తువేసి మేము అతడిని నిరాయుధుణ్ణి చేసామనీ, ఆ తరువాత నేను అతనిని చంపివేసాననీ వాదించటానికి కావల్సిన ప్రశ్నలు వేసాడు.

ప్రశ్నల్తో ఆమెని తికమకపర్చాడు. నేను గోదావరిలో మునిగి వుండగా, నన్ను చూడని ట్రైమ్‌లో కూడా ఓంకార్ ఆమెను మానభంగం చేసే ప్రయత్నం ఏదీ చేయలేదు. అదీ ప్రాసిక్యూటర్ నిరూపించింది! ఆమె వంటిమీద నగలు కూడా లేవు. కాబట్టి అతను శీలం కోసం గానీ డబ్బుకోసం గానీ ఆమెని బెదిరించలేదు. మరెందుకు కత్తి చూపించాడు?

దీనికి ప్రణవి సమాధానం చెప్పలేకపోయింది. దాంతో ప్రాసిక్యూటర్ వాదనకి బలం చేకూరింది. నిజానికి ఓంకార్ ప్రణవి నుంచి ఏం ఆశించాడో, మల్లిక పంపగా వచ్చి శ్రీనాథ్‌ని వదిలి నన్నెందుకు వెంబడించాడో అర్థంకాలేదు.

"హైదరాబాద్‌లో ముద్దాయి మిమ్మల్ని ఎక్కడ మొదటిసారి కలిసారు?"

"జూ పార్క్‌లో"

"వాళ్ళింట్లో ఆయనతోపాటు ఎన్ని రోజులున్నారు?"

"మర్నాడు వెళ్ళిపోయాను."

"ఆ రాత్రి ఎలా గడిపారు?"

లాయర్ రఘువీర్ అభ్యంతరం చెప్పాడు. కానీ ప్రాసిక్యూటర్ ఆ ప్రశ్న ముఖ్యమయిందని చెప్తూ.... "హంతకుడికి సెంటిమెంట్స్ అనేవి లేవు. తల్లి

చీర, అదీ క్రితంరోజు చనిపోయిన తల్లి తాలూకు చీరని కట్టుకున్న గర్ల్‌ఫ్రెండ్‌తో గడిపాడు. అది అతడి చవకబారుతనాన్ని తెలియచేస్తోంది. అది చెప్పించడమే నా ఉద్దేశ్యం" అన్నాడు.

లాయర్ రఘువీర్ మరేదో అనబోయేంతలో ప్రణవి గట్టిగా మాట్లాడడం మొదలుపెట్టింది. "ఆయన సెంటిమెంట్స్ సంగతి సరే.... అవి నాకు ఉన్నాయి యువరానర్! అందుకే ఆయన దగ్గరకు కూడా నేను వెళ్ళలేకపోయాను. ఒక ఆడ, మగ ఒకే ఇంట్లో ఉంటే ఏదో జరిగిపోతుందని అనుకునే మనస్తత్వం మారాలి యువరానర్. ఆ లోకంలో ఎంతో మంది దగ్గర బంధువులతో ఒకోసారి ఒక స్త్రీ, పురుషుడు ఒకే ఇంట్లో ఉండవలసిన అవసరం రావచ్చు. ప్రతిసారీ ప్రాసిక్యూటర్‌గారు అనుకున్నదే జరుగుతుందని నాకు రాసివ్వగలరా? ఆయనింట్లో అయన తన వదినగారితోనో, మరదలితోనో ఒంటరిగా ఎప్పుడూ లేరా?" దుఃఖంతో ఆమె స్వరం పూడుకుపోయింది. ప్రణవిలో అంత ఆవేశం ఉంచని నాకు తెలియదు. కోర్టులో గోల, జనం ఈలలు.

"చూడండి. మిమ్మల్ని అడిగిన ప్రశ్నలకు మాత్రమే మీరు జవాబివ్వాలి. అనవసరమైన విషయాలు మాట్లాడకూడదు" అన్నాడు జడ్జి, గొడవ తగ్గాక.

"జరిగిన దుర్ఘటనకి, అంతక్రితం ఎన్నడో నేను ఆయన ఇంట్లో వుండడానికి సంబంధం లేదు. అయినా నన్నెందుకు ఆ విషయం గురించి మళ్ళీ మళ్ళీ అడుగుతున్నారు?" ఎదురు ప్రశ్న వేసింది ప్రణవి.

"మేము ఏదడిగినా అది కేసుకి సంబంధించిన పాయింట్ అయుంటుంది. అలా లేకపోతే డిఫెన్స్ లాయర్ లేచి దానికి అభ్యంతరం చెప్తారు. అంతేగాని మీ ఇష్టం వచ్చినట్లు ఉపన్యాసాలు ఇవ్వడానికి ఇది సినిమా కాదు" అన్నాడు జడ్జి.

సినిమాల్లో చూపించే అలాంటి సన్నివేశాలపట్ల ఆయనకెంత కోపం వుందో మాకు అర్థమయింది.

ప్రాసిక్యూటర్ ప్రశ్నించటం కొనసాగించాడు. "ఆయనకూ మీకు ఎలాంటి సంబంధం వుంది?"

"అప్పటివరకూ స్నేహం. పెళ్ళి చేసుకోవాలని భద్రాచలంలో నిర్ణయించుకున్నాం. కానీ ....." ఆగింది.

"కానీ – ఏమిటి?"

"ఏమీలేదు."

"మీలో ఇప్పటికీ అదే ఉద్దేశ్యం వుందా?"

"ఉంది."

"ఉంటే మరి వేశ్యావృత్తి ఎలా చేపట్టారు?"

కోర్టు హాలంతా గుసగుసలు. జనాలకి జడ్జీ వార్నింగ్ ఇచ్చాడు. హాలు నిశ్శబ్దం అయింది.

"మీరు నా ప్రశ్నకి సమాధానం చెప్పాలి!" రెట్టించాడు.

"నా వృత్తికీ, మా వివాహానికీ సంబంధంలేదు. వివాహం అన్నది మా ఇద్దరి వ్యక్తిగత విషయం" అన్నదామె.

చప్పట్లు కొట్టాలనిపించింది. ప్రాసిక్యూటర్ అన్నాడు- "మీరిద్దరూ వివాహం చేసుకోవాలనుకున్నారు. ఈ లోపులో అతను నేరంలో ఇరుక్కున్నాడు. అతను హత్య చేశాడని మీకు తెలుసు. అందుకని అతన్ని నమ్ముకోవటం ఇష్టంలేక మీరు డబ్బు సంపాదనలో పడ్డారు. అవునా?"

రఘువీర్ లేచి అభ్యంతరం తెలిపాడు. జడ్జి రఘువీర్‌ని బలపర్చాడు. ప్రాసిక్యూటర్ ఇంకో ప్రశ్న అడిగాడు. "మీరు స్కూల్లో పని చేస్తున్నారు. ఆ జీతం మీకు సరిపోలేదు. వేలు ఆర్జిద్దామని ఈ వృత్తిలోకి దిగారు. అవునా?"

రఘువీర్ దీనికి కూడా అభ్యంతరం చెప్పాడు. ప్రాసిక్యూటర్ నవ్వుతున్నాడు. అతడికి సమాధానాలతో పనిలేదు. కోర్టులో జనం అప్పుడే ప్రణవి అడ్రసుకోసం వాకబు చేస్తున్నారు. జడ్జి ప్రణవిని అసహ్యంగా చూస్తున్నాడు. అదీ కావల్సింది.

"మీ ఇద్దరికీ శారీరక సంబంధం ఎప్పటినించీ వుంది?"

రఘువీర్ మళ్ళీ అభ్యంతరం లేవనెత్తాడు. అది ఆమెని అవమానించే ప్రశ్న అన్నాడు.

ఆమెకి ఇష్టమయితే చెప్పొచ్చునన్నాడు జడ్జి.

"భద్రాచలం వచ్చినరోజు రాత్రి-"

"అంటే తల్లి చనిపోయి పదమూడు రోజులు కాకమునుపేనన్నమాట ..... తల్లి కర్మకి అని శలవు పెట్టి- మీతో సుఖం అనుభవించాడన్నమాట" అని అందరికీ వినిపించేలా స్వగతంగా "..... దారుణం" అన్నాడు ప్రాసిక్యూటర్.

ప్రెస్‌తో సహా, జడ్జీ కూడా వ్రాసుకుంటున్నాడు.

ఇది ఓంకార్ హత్యకేసో, నా తల్లి మరణం తర్వాత నా ప్రవర్తనపై కేసో నాకు అర్థంకాలేదు. ప్రణవి బోను దిగింది. కోర్టు హాల్లోంచి బయటకు వెళ్ళిపోయింది. దిగులుగా....వేదనగా.

ఆ రోజు కోర్టు అయిపోయింది. సాక్ష్యాలు కూడా ముగిసాయి.

ఆలోచనతోటే జైల్లో అడుగుపెట్టాను. ఇదే నా శాశ్వత నివాసం కాబోతోందా? నా శవాన్ని ఏం చేస్తారు- ఏ కర్మలోనూ నమ్మకం లేని నాస్తికుడినని జంతువులకీ, పక్షులకీ ఆహారంగా వేస్తారా? మెడికల్ స్టూడెంట్స్‌కి ప్రాక్టికల్స్ కోసం ఇస్తారా? అలా అయితే కొంత ప్రయోజనం అయినా వుంటుంది.

వెంటిలేటర్‌లోంచి నీలాకాశం ముక్క కనిపిస్తోంది. నక్షత్రాన్ని చూసి ఎంతకాలం అయింది?

నా రూమ్‌లో కిటికీ దగ్గిర కూర్చుంటే ఎదురుగా మన్మధరావు యింటి గోడకి తగిలించిన దిష్టిబొమ్మ రాత్రిళ్ళు వింతగా కనిపించేది. గుడ్లగూబ కూర్చుని చూస్తున్నట్లుండేది.

గుడ్లగూబ తలుచుకున్నప్పుడల్లా పరంధామయ్యగారే గుర్తు వస్తారు. ఎంత చక్కగా అబద్ధాలు చెప్పాడు? అమ్మ శ్రాద్ధక్రియలు సరిగ్గా చెయ్యమని బ్రతిమాలాడు... కావాలంటే సాయం చేస్తానన్నాడట. సాయం ఎండుకో చేసేవాడో? పిలిస్తే వచ్చి భోజనంచేసి వెళ్ళేవాడేమో! లేదా భోజనంలో చేయించే ఆధరువుల గురించి చెప్పేవాడేమో.

మనిషి చనిపోతే ఈ విందు భోజనమేమిటి? చనిపోయిన మనిషికి ఆత్మశాంతి అని ఒక వంక. లాభం పొందేదంతా బ్రతికున్నవాళ్ళే. హరి తల్లి చనిపోయినప్పుడు చూసాను. రకరకాల బంధువులు రావడం. రకరకాల పద్ధతులు చెప్పడం. అవన్నీ హరి జరిపించే వుంటాడు. ఆ అప్పులు తీర్చుకునే లోపలే తండ్రి పోవడం. మళ్ళీ అతనికి ఫ్రెష్‌గా అప్పులు!

ఆర్థికంగా నిలదొక్కుకున్న వ్యక్తి వున్నదాంట్లో చనిపోయినవారి జ్ఞాపకం కోసం కొంత ఖర్చుపెట్టడం వేరు. హరిలాగా ప్రతినెలా లోటు బడ్జెట్‌తో వెళ్ళబుచ్చే వ్యక్తి అప్పులపాలవడం అమానుషం కదా.

మనిషి ఆలోచించే ఏకైక జంతువు అన్నారు. 'ఆలోచన' అంటే మరెవరో ఎప్పుడో చెప్పినదాన్ని గుడ్డిగా అనుకరించడమేనా? స్వయంగా ఎందుకు ఆలోచించరు? ఏ పని ఎందుకు చేస్తున్నాను అని ఆలోచించి చెయ్యగలిగితే మనిషిలో కొత్త చైతన్యం పుడుతుంది. నేను ఆలోచించకుండా ఆవేశంతో చేసిన ఒక పని ఎదుటివాడి ప్రాణం తీసిందనీ- దానికీ- ఒక సంవత్సరంగా, ఇంత ప్రభుత్వ ఖర్చుతో అనేక రకాలుగా చర్చిస్తున్న ఈ మనుషులు - ఒక్కసారి కూర్చుని తాము చేసే చర్యల గురించి కూడా ఆలోచించగలిగితే?

ప్రతి మనిషి ఆవేశపరుడే. వెంటనే వచ్చే కొద్దిపాటి మానసిక లాభం కోసం ఒక్కోసారి చేయకూడని పనులు చేస్తాడు. మన్మధరావు ఆడవాళ్ళ

వెంటపడడం, పరంధామయ్య స్టాఫ్ దగ్గర లంచాలు పుచ్చుకోవడం, సుశీల రావుగారితో తిరగడం- అన్నీ అలాంటివే. నేను చేసిన పని కోర్టుకెక్కింది. వాళ్ళు చేసేవి దగ్గరున్న నలుగురులో మాత్రమే బయటపడేవి. వాళ్ళకి శిక్ష ఎవరూ విధించరు.

ఉన్నట్లుండి వెంటిలేటర్‌నించి చల్లటిగాలి వీచడం మొదలయింది. గాలి వాసనని బట్టి వర్షం కురుస్తున్నట్లుగా అనిపించింది. వీకటి కాబట్టి వర్షం కనిపించటంలేదు. ఎన్నాళ్ళయింది వర్షాన్ని చూసి. చిటపట చినుకుల్లో తడిసి! గొడుగు కొనుక్కునే తాహతులేక ఎంత పెద్ద వర్షమైనా నడుస్తూనే తడిచేవాడిని. ఇప్పుడు వర్షాన్ని చూసే స్వేచ్ఛ కూడా లేదు.

స్వేచ్ఛకు నిజమైన అర్థం ఏమిటి?

ఎవరో చెప్పిన సిద్ధాంతాల్ని ఆచరించటం, ఎవరో వెలిబుచ్చిన భావాల్ని ఆచరించటం- ఇదా స్వేచ్ఛ?

మనుష్యులు సొంతంగా ఎందుకు ఆలోచించరు?

* * * *

కోర్టుహాల్లో వాదోపవాదాలు బలంగా సాగుతున్నాయి. నా భవిష్యత్తుని ఎవరు నిర్ణయించబోతున్నారో - ప్రేక్షకుడిలా చూస్తూ వున్నాను. నాకు కోళ్ళపందెం గుర్తొచ్చింది. నన్నేమీ మాట్లాడనివ్వకుండా కూర్చోబెట్టి లాయర్లిద్దరూ మాట్లాడుకోవటం గమ్మత్తుగా అనిపించింది.

అసలు నా స్వరం నేను విని ఎన్నాళ్ళయింది?

జైలుకి వచ్చిన తరువాత మౌనాన్నే ఆశ్రయించుకున్నాను.

మనసుతో మాట్లాడటం తప్ప నోరు విప్పి మాట్లాడటం చాలా అరుదై పోయింది.

నాకు అర్థంకాని విషయం నా గురించికాదు. ప్రణవి గురించి. ఎందుకామె నన్ను వదిలి వెళ్ళిపోయింది. మళ్ళీ వచ్చి ఎందుకు కోర్టులో నన్ను సపోర్ట్‌చేస్తూ సాక్ష్యం ఇచ్చింది? ఆమె నన్ను వివాహం చేసుకుందామనుకుందా? ఆ చర్చ మా మధ్య వచ్చిందా?

ఆలోచనలతోనే లంచ్ టైమ్ అయింది.

లంచ్ తరువాత ఆఖరి వాదనలు మొదలయ్యాయి. ప్రాసిక్యూటర్ ప్రారంభించాడు. "యువరానర్! ముద్దాయిలో చిన్నతనంలో నేరప్రవృత్తి వుంది. అందుకే కుస్తీలూ, కరాటేలూ నేర్చుకున్నాడు. పదేళ్ళక్రితపు శత్రువుని కూడా గుర్తుపెట్టుకుని చంపి పగ తీర్చుకున్నాడు. పగకి కారణం కూడా చాలా చిన్నది.

అంత చిన్న కారణానికే హత్య చేసినవాడిని వదిలిపెడితే రేపు బయటకొచ్చాక మరెన్నో హత్యలు చేస్తాడు."

'చెయ్యను' అనుకున్నాను. '.....కిడ్నీ ట్రబుల్‌తో చచ్చిపోతాను.'

"యువర్ ఆనర్! ఇతడి గత చరిత్ర చూస్తే పవిత్రమైన ఈ గడ్డ మీద ఇంత అపవిత్రమైన ఆత్మలున్నాయా అని అనుమానం కలుగుతుంది. ఎంత వీధివాడయినా, ఎంత లేనివాడైనా అప్పయినా చేసి తల్లిదండ్రుల ఆత్మకి శాంతి కలిగేలా శ్రాద్ధకర్మలు చేయిస్తాడు. ఇతడు దబ్బుకి కక్కుర్తిపడి కనీస క్రియలైనా చెయ్యలేదు. ఉంచుకున్న దానితో పిక్నిక్‌ల కెళ్ళే 'తాహతు' వుంది కానీ, ఏ బ్రాహ్మడికయినా దబ్బులిస్తే ఆ తల్లి కింత పిండం పెట్టేవాడు- అన్న జ్ఞానం లేదు. హిందువుగా పుట్టిన ఏ వ్యక్తీ సహించలేని చర్య ఇది. మనిషిగా పుట్టిన ఏ వ్యక్తీ భరించలేని చేష్టలివి. ఇతడికి ఆత్మ అనేది లేదు" ఆవేశంగా అన్నాడు.

"ఇతను తల్లిని ఆశ్రమంలో వదిలేసిన విధానం చూడండి. సభ్య సమాజంలో ఏ వ్యక్తి చేయని కార్యం అని నేనంటాను. పరోక్షంగా తల్లి మరణానికి ఇతడే కారకుడు. ఇతడి ప్రవర్తనవల్లే ఆమె కృంగి, కృశించి చచ్చిపోయింది. ఇలాంటి వ్యక్తి ఈ సమాజంలో వుండడానికి తగదని మరోసారి మనవి చేస్తున్నాను. వీరివల్లే సమాజం ఇంతగా కుళ్ళిపోతోంది. ఇతడిని చూసి మరొకడు తన తల్లిదండ్రులని అలాగే ట్రీట్ చేస్తాడు. అదొక అంటువ్యాధై పోతుంది. అందుచేత ఇతడికి ఈ సమాజంలో ఎలాంటి స్థానం లేకుండా చెయ్యాలి" గుండెలనిండా గాలి పీల్చుకుని ఆగాడు.

".....నా సర్వీసులో ఎంతోమందికి ఉరిశిక్ష వేయమని అడగబోయి సందేహించాను. కాని ఈ వ్యక్తికి ఉరిశిక్ష వేయమని అడగటానికి నాకు ఎలాంటి సందేహం, బాధ కలగడంలేదు. అది నా బాధ్యత అనిపిస్తోంది." కోర్టుహాల్లో చప్పట్లు పడ్డాయి. 'మరి ఇది సినిమా సంఘటన కాదా' అన్నట్టు జడ్జివైపు చూసాను. ఆయన చాలా తదాత్మ్యంగా ఆ వాదన వింటున్నాడు.

"యువరానర్, ఈ వ్యక్తి చాలా తెలివైనవాడు కాదు. తను చాలా తెలివైన వాడినని అనుకుంటాడు. మాటలు తూచి తూచి మాట్లాడతాడు. ఒక్కసారయినా తనవల్ల తప్పయిపోయిందని అనడం మీరెవరైనా విన్నారా? లేదు. క్షమాపణ అనేది అడగడం నామోషీ అనుకుంటాడు. పశ్చాత్తాపం మనిషిని శుద్ధి చేస్తుందంటారు. ఇతడిలో పశ్చాత్తాపం లేదు. చేసిన పనికి అతడిలో ఎలాంటి బాధ లేదు. అంటే ఇతడు మనిషికాదు. రాక్షసుడు. ప్రతిదానికీ తన అభిప్రాయమే కరెక్టన్నట్టు వాదిస్తాడు. చేసిన హత్య కూడా సరి అయినదే అన్నట్టు తన ప్రవర్తన

ద్వారా భ్రమ కలిగిస్తాడు. అతడికి ఉరిశిక్ష విధించి ఈ సమాజానికి సేవ చేయండి. సమాజాన్ని రక్షించండి" హాలు ప్రతిధ్వనించేలా ముగించాడు.

తరువాత డిఫెన్స్ లాయరు లేచి నిలబడి మాట్లాడటం ప్రారంభించాడు.

"ప్రాసిక్యూటర్‌గారికి ముద్దాయిలో ఆత్మ అనేది కనిపించలేదట. నాకు మాత్రం అతడిలో పరిశుద్ధమైన ఆత్మ కనిపిస్తోంది. ఎవరికీ ఏనాడూ అన్యాయం చేయని వ్యక్తి అతడు. ఎక్కడ పనిచేసినా అది సిన్సియర్‌గా చేసాడు. అతడి వ్యక్తిత్వం అర్థం చేసుకున్నవారికే అది గొప్పగా అనిపిస్తుంది" ఆగాడు.

".... హత్య జరిగింది. ఆ విషయాన్ని నా క్లయింటే వప్పుకున్నాడు. స్నేహితుడు వెళ్ళిపోదామని చెప్పినా వినకుండా వెళ్ళి పోలీసుస్టేషన్‌లో రిపోర్టు స్వయంగా ఇచ్చాడు. దాన్ని బట్టి అతడి నిజాయితీ తెలుస్తోంది."

రఘువీర్ ఉపన్యాసం సాగిపోయింది. మరోవైపు నాకీ వాదనలలో ఆసక్తి తగ్గిపోయింది. వినాలని కూడా అనిపించడంలేదు. మళ్ళీ అదే అనుమానం. ఈ కేసు నేను హత్య చేశానన్న నేరానికా? లేక అమ్మ అంత్యక్రియలు సరిగ్గా చెయ్యలేదన్న నేరానికా? దానికీ, దీనికీ పెద్ద లింకుందంటాడు ప్రాసిక్యూటర్. నిజమేనేమో. నేను చేసినదానికి పశ్చాత్తాపపడటంలేదని విమర్శించాడు. అది మాత్రం నిజంకాదు. పశ్చాత్తాప పడాల్సిన అవసరం నాకు కనిపించలేదు. అయన్ని పిలిచి స్నేహంగా నా మనసు విప్పి చెప్పాలనిపించింది. 'అందరూ ఒక్కలాగే ఆలోచించరు. ప్రతి మనిషి ఆలోచన వేరుగా వుంటుంది. నా ఆలోచనని నేను నిర్మొహమాటంగా బయటపెట్టటమే నా తప్పని మీరు అనుకుంటే నేనేమీ చెయ్యలేను' అని చెప్తే?... లాభం లేదు. ఆయనకు అర్థంకాదు.

ఉరిశిక్ష వేసి ఒక అమాయకుడి ప్రాణాలు తియ్యవద్దని రఘువీర్ వేడుకుంటున్నాడు. శిక్ష వెయ్యవద్దని అనడం లేదు. కాని 'అతడు చేసిన నేరం కావాలని చేసింది కాదు. యాక్సిడెంటల్‌గా జరిగిందన్న విషయం మనసులో పెట్టుకుని ఆలోచించ'మని జడ్జీని అర్థిస్తున్నాడు.

నాకు లేని ఆసక్తితో ప్రేక్షకులు నిశ్శబ్దంగా కూర్చుని తీర్పుకోసం ఎదురు చూస్తున్నారు. హాలంతా కలయచూశాను. ఇప్పుడు నాకు తెలిసినవాళ్ళంతా అక్కడక్కడ కనిపించారు. శ్రీనాథ్, నాయర్ ఒకచోట కూర్చుని వున్నారు. వాళ్ళ మొహాల్లో భయం, ఆత్రుత. వాళ్ళని చూసి చిన్నగా నవ్వాను. మా ఆఫీసు వాళ్ళూ, పరంధామయ్య, మన్మధరావు అందరూ వున్నారు.

సుశీల కూడా కనిపించింది. ఆమె కళ్ళల్లో తడి.

జడ్జిగారు తీర్పు తయారుచేసేలోగా నన్ను ఒంటరిగా మరో గదిలో కూర్చోమన్నారు. కాస్సేపటికి లాయర్ రఘువీర్ గదిలోకి వచ్చాడు.

"మరేం ఫర్వాలేదు. శిక్ష ఎక్కువ పడకపోవచ్చు. కావాలంటే నువ్వు అప్పీలు చేసుకోవచ్చు" అన్నాడు.

ఆ అవసరం లేదన్నాను. జడ్జి ఇచ్చిన తీర్పుకి నేను కట్టుబడి ఉంటానన్నాను. నాలో ఎలాంటి ఉద్వేగమూ లేకపోవడం లాయర్‌కి ఆశ్చర్యం కలిగించినట్లుంది.

"నిజంగా నీకు భయం వెయ్యడం లేదా?" అడిగాడు.

"భయం వెయ్యాల్సిన అవసరం నాకేమీ కనిపించడం లేదు" అన్నాను.

అంతలో కోర్టుహాల్లో కలకలం వినిపించింది. జడ్జిగారు వచ్చినట్టున్నారు. బెల్ మ్రోగింది. నన్ను కోర్టుహాల్లోకి తీసుకెళ్ళారు.

ఎవరో జడ్జిమెంట్ చదువుతున్నారు. ఏవేవో గతపు కేసుల హిస్టరీ వుంది. నాకు సరిగ్గా అర్థంకాలేదు. నా తల్లిపట్ల నా ప్రవర్తన గురించి కూడా చాలా సేపు చెప్పారు. కర్మలకని శలవు పెట్టి, వేశ్యతో వెళ్ళటం గురించి చర్చించి బాధపడ్డారు.

చివర్లో జడ్జిగారు నా వైపు తిరిగి అన్నారు– "ఓంకార్ అనే యువకుడిని పాతపగ కక్షలతో హత్య చేసినందుకు నిన్ను హంతకుడిగా నిర్ధారించి..... మరణించేవరకూ ఉరి తీయవలసిందిగా ఆదేశిస్తున్నాను."

కోర్టు అంతా నిశ్శబ్దం. చాలా చిత్రంగా ..... పరంధామయ్యగారు కూడా కళ్ళు తుడుచుకున్నారు. ఒక పశ్చాత్తాప పర్వానికి మరో కథ ప్రారంభమయిందేమో– పదిమందికీ చెప్పుకోవచ్చు.

జడ్జిమెంటు ఆఖరి వాక్యం చెప్పగానే రఘువీర్ నన్ను గట్టిగా పట్టుకున్నాడు. నేను అతడికి ఆసరా కావటమేమిటి? అప్పుడు నాకు నవ్వు వచ్చింది. సుతారంగా విడిపించుకున్నాను. పోలీసు వచ్చి 'పదండి' అన్నాడు. ఎన్నడూ లేని మర్యాద. వెళ్ళి వ్యాన్‌లో కూర్చున్నాను. వ్యాన్ కదిలింది.

7

నన్ను కొత్త సెల్‌లోకి మార్చారు. ఇక్కడ నేను పూర్తిగా వంటరివాడిని. సెల్ బావుంది. ఆకాశం, నక్షత్రాలు కూడా కనిపిస్తున్నాయి. చివరిరోజుల్లో ఆ మాత్రం కన్సెషన్ ఇవ్వకపోతే బావుండదనుకున్నారేమో.

ఉరిశిక్ష ఎలా వుంటుందో ఎప్పుడూ చూడలేదు. నన్ను ఉరితీసేటప్పుడు చూడటానికి ఎవరయినా వస్తారా? రానివ్వరనుకుంటాను. రానిస్తే బావుండేది.

కొన్ని వేలమంది జనం సాడిస్టు ఉత్సాహంతో వచ్చి చూసి వుండేవారు. వాళ్ళకేం సంబంధం లేకపోయినా మొన్న కోర్టుకి రాలేదూ? అలాగే.

జనంలో వున్న ఈ ఉత్సాహాన్ని ప్రభుత్వం ఎందుకు గమనించదు? క్రికెట్ మ్యాచ్‌లో ఆటస్థలం చుట్టూ పెట్టినట్టు, బూస్ట్, ఎమ్.ఆరెఫ్ ట్రిర్ల ప్రకటనల బోర్డులు ఉరికంబం దగ్గరా పెట్టొచ్చు. ఈ తతంగాన్నంతా ప్రత్యక్ష ప్రసారంగా దూరదర్శన్‌లో ప్రసారంచేసి మధ్య మధ్యలో అడ్వర్‌టైజ్‌మెంట్లు వెయ్యొచ్చు. చాలా డబ్బు వస్తుంది. జనం చూడరని భయమేమీలేదు. రోడ్డుమీద ఆక్సిడెంటు జరిగితేనే గుంపులు గుంపులుగా మూగుతారు కదా? 'మనిషి చావటం చూపిస్తాం' అంటే యింకా వస్తారు. దారుణమైన హింస అనికూడా అనుకోన వసరంలేదు. ఇంతకన్నా దారుణంగా రక్తం వచ్చేటట్టు కొట్టుకునే బాక్సింగ్‌ని టీ.వీ.లో చూపిస్తున్నారు కదా.

పేపరువాళ్ళని కూడా అనుమతిస్తే బావుంటుంది. 'మరణానికి మూడు క్షణాలముందు' అని నా మొహాన్ని క్లోజప్‌లో తీసికూడా పేజీల్లో వేస్తారు. అమ్మకాలు పెరుగుతాయంటే వాళ్ళు 'చావు' ని ముందు క్యాష్ చేసుకుంటారు. పేపరువాళ్ళు కదా!

గమ్మత్తుగా ... సిగరెట్ తాగే అలవాటు పడిపోయింది. ఒకసారి లాయర్‌గారు సిగరెట్ ఆఫర్‌చేస్తే వద్దనేశాను. అంత వెగటు పుట్టేసింది. ఇప్పుడా మాట చెప్తే మేజిస్ట్రేట్‌గారు వరసగా డజను సిగరెట్లు కాల్చమని శిక్ష వేస్తాడేమో. అమ్మ శవం దగ్గర సిగరెట్ కాల్చడమేగా నేను చేసిన పెద్ద తప్పు.

సిగరెట్ మానాలనుకున్న వాళ్ళందరికీ నెలరోజుల జైలుశిక్ష వేస్తే చాలు. ఈ ఉపాయం ఎవరికీ తట్టలేదేమో. చెప్పాలి. చనిపోయేటప్పుడు చివరి సందేశం ఇవ్వవచ్చా? అడగాలి.

చావు గురించి ఎందుకింతగా ఆలోచిస్తున్నారు? వద్దు, వచ్చేది ఎలాగూ వస్తుంది దానికోసం సమయం వేస్ట్ చేయటం దేనికి? అయితే ఇంకేం ఆలోచించను? కోర్టు గుర్తువచ్చింది. కోర్టులో జనం గుర్తొచ్చారు.

అంతమంది నన్ననహ్యించుకున్నారంటే- చెప్పొద్దూ- ఒక్కోసారి బాధేసేది. ఎందుకు వాళ్ళు నన్ను అర్థం చేసుకోలేకపోయారు? ప్రాసిక్యూటర్ ఏమన్నాడు? నేను సంఘానికి చీడపురుగునట. నాలాంటివాళ్ళవల్ల సంఘం కలుషితమై పోతుందట.

'నాకు శక్తివుంది. నలుగుర్ని కాదు ఆరుగురిని కంటాను' అంటూ జనాభాని విపరీతంగా పెంచే మనిషివల్ల ఈ సంఘానికి హాని కలగడంలేదా? ఒక్క చెట్టుని

నరికితే నష్టం ఏమిటి అని దేశంలో ప్రతివారు ఒక్కో చెట్టుని నరికేస్తే అది దేశానికీ, వాతావరణానికీ హానికాదా?

చచ్చిన ఒక మనిషిని దహనం చెయ్యడానికి బ్రతికిన రెండు చెట్లను నరకడం ఎవరి దృష్టిలోనూ తప్పుకాదా? ఒక చెట్టు పెరగడానికి ఎన్నేళ్ళు పడుతుంది? ఆ విషయం ఎవరూ ఆలోచించరేం?

దేశంకంటే ఎక్కువగా వాతావరణం కలుషితమై పోతోందని నాలాంటి వాడు అలా దహనం చెయ్యడానికి నిరాకరిస్తే అది సంఘ విద్రోహం కిందకు వస్తుందా?

అందర్లా ఆలోచించని నాలాంటివాడు ఈ సంఘంలో పనికిరాని వాడా?

అవును. ఈ సంఘానికి నేనే ఏమీ కాను. కాదు ఈ సంఘం నాకేమీకాదు.

నాకు తెలిసినంతవరకు ఈ మనుషుల్లో నిజాయితీ లేదు. నమ్మిన నిజాన్ని నిర్భయంగా చెప్పుకోగలిగే ఆత్మస్థయిర్యం లేదు. ప్రతివాడు తన కోసం కాకపోయినా నలుగురూ ఏమనుకుంటారో అని బ్రతికేవాడే. అలాంటి సంఘంలో నేను నమ్మిన సిద్ధాంతం ఇది. 'దీన్ని నేను ఆచరిస్తాను. అందులో తప్పులేదు.' అని నాలాంటి వాడు బహిరంగంగా చెప్పుకుంటే, అతడు ఛస్తే ఈ సంఘంలో బ్రతకడానికి వీల్లేదని చంపేస్తారు.

అందుకే ఈ సమాజం నాకొద్దు. దీన్నించి దూరంగా పోవడమే నాకు మేలు. అందుకే ఈ సంఘాన్ని నేను బహిష్కరిస్తున్నాను.

* * * *

"జైలర్‌గారు నా కిమ్మన్నారు" పెద్ద పుస్తకం పట్టుకొచ్చాడు జవాను. తీసి చూస్తే భగవద్గీత.

"వద్దు." తిప్పి ఇచ్చేశాను.

"రామాయణంగానీ, మహాభారతంగానీ తెచ్చి పెట్టనా?" అడిగాడు.

"అవసరం లేదు. వీలయితే అయన్ ర్యాండ్ వ్రాసిన 'అట్లాస్ ష్రగ్డ్' నవల తెచ్చి పెట్టు. చదివి చాలాకాలం అయింది" అన్నాను.

"అదేం నవల?" అడిగాడు ఆశ్చర్యంగా.

"వ్యక్తిత్వాన్ని ఎలా బ్రతికించుకోవచ్చో చెప్పిన నవల. చనిపోయే ముందు అది మరోసారి చదివినా తృప్తిగా వుంటుంది" అన్నాను. మాట్లాడకుండా వెళ్ళిపోయాడు.

ఆ సాయంత్రం మళ్ళీ వచ్చాడు. "నిన్ను చూడ్డానికి స్వామీజీ వచ్చారు. తీసుకురానా?" అన్నాడు.

"ఏ స్వామీజీ?" అడిగాను.

"పేరు తెలియదు. ఎప్పుడూ వస్తుంటారు. ఖైదీలకు మంచి మాటలు చెప్తుంటారు .అందరూ ఆయన్ని స్వామీజీ అంటారు. ఇవ్వాళ నిన్ను చూసి మాట్లాడ్డానికి జైలర్‌గారు స్పెషల్‌గా పిలిపించారు."

"అవసరం లేదని చెప్పు. నాకెవరితోటీ మాట్లాడాలని లేదు." జవాను వెళ్ళిపోయాడు.

జైలుకి కూడా స్వామీజీలు, బాబాలు వస్తుంటారా! ఏం చెప్తారు? 'నువ్వు పాపం చేశావు నరకానికి వెళతావు. నా మాటవిని నాలుగురోజులు దైవ ప్రార్థన చేస్తే సరాసరి స్వర్గానికి వెళ్ళిపోతావు. ఆ దారి నేను చూపిస్తాను' అంటారా?

ఒక మనిషిని దారుణంగా హత్య చేసిన నాకు నరకంకాక స్వర్గం లభిస్తుందని వాళ్ళు నమ్ముతున్నారా? మరి కోర్టు నాకు శిక్ష ఎందుకు వేసింది? నాతో నాలుగు రోజులపాటు దైవప్రార్థనలు చేయిస్తే సరిపోయేది కదా! నేను ప్రార్థన సరిగ్గా చేస్తున్నానో లేదో చూడటం కోసం నలుగురు పోలీసుల్ని కాపలా పెట్టుకోవచ్చుగా కావాలంటే.

స్వర్గాన్ని చేరటానికి అంత సులభమార్గం వుంది కాబట్టి ప్రతికిన్ని రోజులు అన్ని రకాల పాపాలు చేసి సుఖాలు అనుభవిస్తున్నారు. ఎంత అన్యాయంగా దబ్బు ఆర్జించినా అయిదు రూపాయలు పెట్టి దేముడికో కొబ్బరికాయ కొడితే అయన పొంగిపోయి తప్పులన్నీ మాఫీ చేస్తాడు అన్న ధీమా.

ఎవరో వస్తున్న అలికిడికి తలతిప్పి చూశాను. కాషాయవస్త్రాలు, మెడలో రుద్రాక్షలు, స్వామీజీ కాబోలు. నేను కలవననడంతో చెప్పకుండా వచ్చేసాడు. నేను కూర్చున్న చోటునించి కదలలేదు.

"ఎందుకు బాబూ నన్ను చూడడానికి ఇష్టపడటంలేదట" అన్నాడు. కంఠంలో కృత్రిమంగా అలవాటయిపోయిన మార్దవత్వం ఒట్టిపడుతోంది. తనొక ఉన్నతస్థాయిలో వున్న పవిత్ర పురుషుడిగాను, నేను బురదలో కొట్టుకుంటున్న కీటకంలాగాను వుంటే, నన్ను రక్షించి ప్రక్షాళితం చేయటానికి వచ్చిన పుణ్యమూర్తి అనుకుంటున్నాడు. నన్ను ప్రేమగా పలకరించడం అతడిలో దైవత్వానికి ఉదాహరణంగా భావిస్తున్నాడని అర్థమయింది.

"నువ్వు చాలా అజ్ఞానంలో వున్నావు. చనిపోయిన నీ తల్లి ఆత్మ కూడా క్షోభిస్తుంది. ఇప్పటికయినా నీ తల్లి శ్రాద్ధ కర్మలు సక్రమంగా నిర్వహించి ఆవిడను కాపాడు. అది నీకూ మంచిది" అన్నాడు.

"అలాగే. నాకు కావలసిన పదార్థాలు తెచ్చి పెడతారా?" అడిగాను కామ్‌గా.

"తప్పకుండా నాయనా. అన్నీ తీసుకొచ్చి దగ్గరుండి జరిపిస్తాను. ఖర్చులు కూడా నేనే పెట్టుకుంటాను. నిన్ను, నీ కుటుంబాన్ని నరకంనించి రక్షించడమే నా లక్ష్యం."

"అయితే అయిదుగురు బ్రాహ్మణులతోపాటు ఖడ్గమృగ మాంసం, పొట్టేలు మాంసం, ముళ్ళచేపలు, తేనె, బియ్యం పట్టుకొచ్చి వంట చెయ్యండి" అన్నాను.

"ఛీ, అవన్నీ ఎందుకు?"

"ఖడ్గ మృగ మాంసంతో శ్రాద్ధ భోజనం పెడితే పితరులు తుది లేనంత కాలం తృప్తిపడతారని మనువు చెప్పాడుగా."

"ఈ రోజుల్లో బ్రాహ్మలు మాంసాహారం తినరని నీకు తెలుసుగా."

"అప్పటి రూల్సు ప్రకారం తినమందాం."

"ఉహ్హు నాయనా. అప్పటి రోజులు మారాయి. ఇప్పటి పద్ధతి ప్రకారం నేను జరిపిస్తాను".

"అదే నేననేది. పద్ధతులు మారుతున్నాయి. లేపు నా పద్ధతి అమల్లోకి రావచ్చు. పితరులకి శ్రాద్ధం పెట్టడం తెలివిలేని పని అనిపించవచ్చు. నేను కాలంకంటే కొంచెం ముందు మారాను. అది అర్థం చేసుకోండి చాలు."

దాదాపు అరగంటసేపు నిన్ను విసిగించి, ఓడిపోయి, మొహం వేలాడేసుకుని నన్ను తిట్టుకుంటూ వెళ్ళిపోయాడాయన.

ఆలోచించి చూస్తే అతి మామూలు మనిషి కూడా సమాజ పతనానికి కారణం అవుతూనే వున్నాడు. అందరూ నైతిక విలువల గురించి మాట్లాడేవారే కాని ఒక్క చెడుని ధైర్యంగా విమర్శించేవాళ్ళు లేరు.

వీళ్ళ గురించి ఎందుకు నేనిలా ఆలోచించాలి? వద్దు. పడుకుని కళ్ళు మూసుకున్నాను. 'శూన్యంలోనయినా చూస్తూ భగవంతుడిని దర్శించుకోవచ్చు నాయనా!' అన్నాడు స్వామీజీ. శూన్యంలో నాకు ప్రణవి కనిపిస్తోంది.

ప్రణవి ఏం చేస్తుంటుంది? నా కోసం దైవ ప్రార్థన చేస్తుంటుందా? లేక ఏ విటుడితోనైనా గడుపుతూ వుంటుందా?

* * * * *

జైలర్ వచ్చి చెప్పి వెళ్ళాడు, అప్పీలు చేసుకోవాలంటే ఈ రోజే చివరి రోజట. మరోసారి ఆలోచించమన్నాడు. అవసరం అయితే లాయర్ రఘువీర్ ఫోన్ చెయ్యమన్నాడట.

అలాంటి అవసరం ఏమీ లేదని చెప్పేశాను.

"మీ ఆరోగ్యం సరిగా లేనట్లుంది. డాక్టర్ని పంపనా?" అన్నాడు. "నేను ఆరోగ్యంగానే వున్నాను. డాక్టర్ అవసరంలేదు" అన్నాను. అతడు నా వైపు జాలిగా చూస్తూ వెళ్ళిపోయాడు.

వెంటిలేటర్ వుండడంతో పగలూ, రాత్రీ బాగా తెలుస్తున్నాయి. కాని ఎన్ని పగళ్ళు, ఎన్ని రాత్రులు గడిపానో లెక్కమాత్రం జ్ఞప్తికి రావడం లేదు. రోజులు ఎన్ని గడిస్తేనేం? ఎదురు చూస్తున్నది ఆ ఒక్క రోజు కోసం. అది మాత్రం తెలియడంలేదు.

సాధారణంగా ఉరి తెల్లవారుజామునే తీస్తారట. అంటే అర్ధరాత్రి తాలూకు ఏ సమయంలోనైనా వాళ్ళు రావచ్చు. చెయ్యాల్సిన కార్యక్రమం చాలా వుంటుందిగా మరి. ఆ జరిగేదేదో త్వరగా అయిపోతే బావుండును. ఎందుకంటే ఆలోచించడానికి వస్తువే దొరకడంలేదు.

నేనలా పడుకునే వున్నాను. గత వారం రోజులుగా నేనెక్కువగా లేవడంలేదు. మరణం దగ్గర కొస్తుందన్న భయంవల్ల అలా ఉంటున్నానని వాళ్ళనుకోవడంలో తప్పులేదు. పొత్తి కడుపులో నొప్పి గురించిగాని, నేను పడుతున్న బాధ గురించిగాని నేనెవరికీ చెప్పలేదు. చెప్పదలచుకోలేదు కూడా.

వాళ్ళు నాకు ఉరిశిక్ష అమల్లో పెట్టే లోపలే నేను చచ్చిపోవాలి. సంవత్సరం పైగా వాళ్ళు తీసుకున్న శ్రమ, ఖర్చుపెట్టిన డబ్బు అన్నీ వృధా అవ్వాలి. అది నా విజయం అవుతుంది. వాళ్ళని నేను ఫూల్ చేశానన్న విషయం నా మరణం తర్వాతగాని వాళ్ళకు తెలియకూడదు.

పగలు ఎక్కువగా నిద్రపోవడం మొదలుపెట్టాను. అర్ధరాత్రి మేల్కోవడం అలవాటు చేసుకున్నాను. అప్పటి నుంచి వాళ్ళు వస్తారేమోనని ఎదురు చూడడం. ఆకాశం ముదురు నీలం నించి లేత ఎరుపులోకి దిగేవరకు అదే ఎదురుచూపు. వాళ్ళ అడుగులు వినిపిస్తాయేమోనని చెవులు రిక్కించి వింటాను. వాళ్ళు రాలేదంటే మరో ఇరవై నాలుగు గంటలు బ్రతికే వుంటానన్నమాట.

అలవాటు ప్రకారం అర్ధరాత్రి మెలకువ వచ్చింది. వెంటిలేటర్లో నించి నీలాకాశం, మెరుస్తున్న నక్షత్రాలు కనిపిస్తున్నాయి. నిన్న ఎడం వైపుకి కనిపించిన నక్షత్రం ఈ రోజు మధ్యకి వచ్చింది. రేపటికది కుడివైపుగా వచ్చి మర్నాటికి కనిపించకుండా పోతుంది. ఆ దారిన మరో నక్షత్రం నడిచి వస్తుంది. ఆ రెండో నక్షత్రాన్ని చూసేంతవరకు నేనుంటానా?

అంతలో వరండాలో అడుగుల చప్పుడు. ఒకరు కాదు. యిద్దరు కాదు, కనీసం నలుగురైనా వస్తుండాలి. అంటే నేను ఇంతకాలం సహజ మరణం

కోసం చూసిన రోజు రాకముందే వాళ్ళు నా కోసం వచ్చేస్తున్నారు. విజయం నాది కాదు, వాళ్ళది కాబోతుంది. దిగులుగా అనిపించింది. కళ్ళు మూసుకున్నాను. అప్పుడు అనిపించింది. వెన్ను మధ్యలో శూలంతో గుచ్చినట్టు! గుచ్చి గిరగిరా తిప్పినట్టు!! దిక్కులు అదిరిపోయేలా కేక పెట్టాను!!!

వాళ్ళు లోపలకు వచ్చారు. నన్ను లేపజోయారు. నడుం దగ్గర నొప్పితో మళ్ళీ నాకు తెలియకుండానే కేకపెట్టాను. వాళ్ళు కంగారుపడ్డారు. నాకు స్పృహ తప్పుతోంది. డాక్టర్ నన్ను పరీక్ష చేస్తున్నాడు. నొప్పితో నేను విల విలలాడిపోతున్నాను. వాళ్ళు మెల్లిగా ఎత్తడం తెలిసింది. తర్వాత ఏం జరిగిందో తెలియలేదు.

8

మెలకువ వచ్చింది. గదిలో ఏవో శబ్దాలు వినిపిస్తున్నాయి. కళ్ళు తెరవబోతే బరువుగా మూసుకుపోయాయి. ఆ అరక్షణంలో నా చేతికి గుచ్చబడిన సెలైన్ సూదిని గుర్తుపట్టాను.

నేనెక్కడున్నాను? జైలు కాదు. నడుం దగ్గర నొప్పిగా వుంది. చేత్తో అదుముకున్నాను. బ్యాండేజి తగిలింది. అంటే నేను హాస్పిటల్లో వున్నానా? ఎలా వచ్చానిక్కడికి? జైల్లో నన్ను ఉరికి తీసుకెళ్ళడానికి వచ్చినప్పుడు నా పరిస్థితి తెలిసిపోయి తెచ్చి హాస్పిటల్లో పడేశారు అనుకుంటాను.

"డాక్టర్! కదులుతున్నాడు" ఎవరిదో స్త్రీ కంఠం.

"ఇంజక్షన్ ఇవ్వు సిస్టర్" పురుష కంఠం. డాక్టర్, నర్స్ అన్న మాట. జబ్బమీద సూది గుచ్చిన నెప్పి. మళ్ళీ నిద్రలోకి జారిపోయాను.

మళ్ళీ మెలకువ వచ్చేసరికి తలభారం తగ్గినట్లనిపించింది. గదంతా కలయచూశాను. హాస్పిటల్ గది. నా చేతికింకా సెలైన్ ఎక్కుతోంది. మరో ప్రక్క కుర్చీలో శ్రీనాథ్ కూర్చునే నిద్రపోతున్నాడు.

శ్రీనాథ్‌ని ఎలా రానిచ్చారు? అంతా అయోమయంగా అనిపిస్తోంది. నడుం దగ్గర భారంగా వుంది. తడిమి చూస్తే చాలా పెద్ద బ్యాండేజి. నాకు ఆపరేషన్ అయిందా?

నేను కదలడం గమనించినట్లున్నాడు. శ్రీనాథ్ కళ్ళు తెరిచాడు.

"ఎలా వుంది?" అన్నాడు.

"నాకేమయింది శ్రీనాథ్?"

"ఆపరేషన్ ... కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేశారు. ఆపరేషన్ సక్సెస్ అయింది."

"నాకు కిడ్నీ ప్రాబ్లం అని వాళ్ళకెలా తెలిసింది?"

"నువ్వు చాలా సిక్ అయిపోయావు. తీసుకొచ్చి హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. మాకు కబురు వచ్చింది. వచ్చాం. వెంటనే ఆపరేషన్ చేసేశారు." నా అనుమానాలన్నీ తీర్చేశాడు.

"అనారోగ్యంతో ఉన్న మనిషిని ఉరితీయరు కాబోలు. ఆరోగ్యం కుదుటపడేలా వైద్యం చేయించి, బాగుపడ్డ తర్వాత ఉరితీస్తారన్నమాట. భలే బావుంది" అన్నాను.

ఆ మాటలకు శ్రీనాథ్ నావైపు ఎగ్జయిటింగ్‌గా చూసాడు. దగ్గిరగా వస్తూ- "నీ శిక్ష రద్దయిపోయింది తెలుసా నీకు!" అన్నాడు. అతని స్వరంలో సంతోషం.

"శిక్ష రద్దయిందా? ఎలా?" ఆశ్చర్యంగా అడిగాను.

"నీ ఆరోగ్య పరిస్థితి నరిగ్గా చేసుగా. అందువల్ల. నువ్వింకేం ఆలోచించకు. పడుకో" అన్నాడు శ్రీనాథ్.

రెండు రోజుల తరువాత కొద్దిగా మామూలు మనిషినయ్యాను. అప్పుడు చెప్పాడు శ్రీనాథ్ నెమ్మదయిన స్వరంతో.... నేను పెద్దగా షాక్ తినకుండా.....

"ప్రణవి చచ్చిపోయింది."

ఆ సమయానికి నేను పక్కకి వత్తిగిల్లటానికి ప్రయత్నిస్తున్నాను. అతని మాటలకి అలాగే ఆగిపోయాను. నాలో కదలికలేదు. ఎగ్జయిట్‌మెంట్, షాక్, దుఃఖం... ఏమీలేవు. అన్నిటికన్నా అతీతమైన నిశ్శబ్దం. పెద్ద శబ్దంతో ఒక కెరటం వచ్చి ఒడ్డును కొట్టి వెళ్ళిపోయినప్పటి నిశ్శబ్దం.

ప్ర...ణ....వి....చ....ని....పో....యిం....దా?

"అవును. ఆత్మహత్య చేసుకుని చనిపోయింది."

ఇదీ షాక్. నన్ను కదిల్చివేసే షాక్.

"అంత ఆత్మహత్య చేసుకోవలసిన అవసరం ఎందుకొచ్చింది?" అయోమయంగా అడిగాను.

"నిన్ను రక్షించటం కోసం...."

"నువ్వు చెప్పేది నాకేమీ అర్థంకావడం లేదు శ్రీనాథ్."

"ఆమె విషం తీసుకుని, ఇంక తాను బ్రతకదని డాక్టర్లు నిర్ధయించాక అప్పుడు మేజిస్ట్రేట్‌ని పిలిచి స్టేట్‌మెంట్ యిచ్చింది."

ఏదో అనుమానం... చిన్న అనుమానం...లోలోపలే పెద్దదవు తూంటే.... మొచేతిమీద లేవటానికి ప్రయత్నిస్తూ అడిగాను. "ఏమని స్టేట్‌మెంట్ యిచ్చింది?"

"ఆ హత్య నువ్వు చేయలేదనీ... తనే చేసానని...."

"అ....ఐ....ద్ధం" ఆ ఆస్పత్రి గోడలు బీటలు వారేలా అరిచానా! లేదు. వా ఎదుటి మనిషికి కూడా ఆ విషయం తెలుసు. నేను బిత్తరపోయి చూస్తుండిపోయాను. శ్రీనాథ్ అర్థం చేసుకుంటున్నట్లు తలూపాడు. "....కోర్టులు వాదోపవాదాలూ ఇవేమీ లేవు. కేవలం ఆమె స్టేట్‌మెంట్ రికార్డు చేయటానికి మాత్రమే సమయం వుండింది. తెలివితేటలతో అలా ప్లాన్ చేసింది. చనిపోయిన ఓంకార్‌ని తన మావయ్య పంపించాడట. ఎలాగయినా తనని వ్యభిచార వృత్తిలోకి దింపటంకోసం ఓంకార్ తనని ఫాలో అయ్యాడట. అంతవరకూ కరెక్టే. ఎందుకంటే ప్రణవి మరణించిన తరువాత పోలీసులు ఆమె మావయ్యని అరెస్టుచేసి కేసు పెట్టారు. నాలుగు కొడితే వప్పుకున్నాడు....తనే ఓంకార్‌ని పంపానని. మళ్లిక కూడా అదే రౌడీని ఏర్పాటు చేయటంతో మసం కన్‌ఫ్యూజ్ అయ్యాం...."

నేను వినటం లేదు. ప్రణవి గురించే ఆలోచిస్తున్నాను. మేజిస్ట్రేట్ ఇదంతా నిజం అని ఎలా నమ్మాడు?

"నమ్మించింది" అన్నాడు శ్రీనాథ్. "వాడు అంతకుముందే చిత్తూరులో ఆమెని రేప్ చేసినవాడట. అదీ అబద్ధమే చెప్పింది. రేప్ విషయం నీకు తెలియబరుస్తానని తరచూ బెదిరించేవాడట. తను నిన్ను పెళ్ళి చేసుకోవాలన్న ఉద్దేశ్యంతో వుంది. ఆ సంగతి తెలిస్తే నువ్వు వప్పుకోవేమోనని భయపడిందట. ఈ లోపల నువ్వు రావటం, కొట్టటం జరిగింది. నీకు స్పృహ వస్తుండగా వాడు మళ్ళీ లేచాడనీ, నిన్నేమైనా చేస్తాడన్న భయంతో తనే అతడి తల రాతికేసి కొట్టి చంపేసానని చెప్పింది! హత్య జరగ్గానే ఆ నేరం నువ్వు నీ మీద వేసుకుంటున్నావుట. మూత్రపిండాల వ్యాధి వుంది కాబట్టి ఎలాగూ ఎక్కువకాలం బ్రతకవనీ, అందుకని నేరం నీ మీద వేసుకున్నా తప్పులేదనీ ఒప్పించావుట. నీకు ఉరిశిక్ష వేసినప్పటినుంచి తను మానసికంగా చాలా అప్‌సెట్ అయ్యాననీ, తను చేసిన తప్పుకి నువ్వు శిక్ష అనుభవించటం భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నాననీ చెప్పింది. కానీ అసలు జరిగింగేమిటో మన ఇద్దరికే తెలుసు" శ్రీనాథ్ చెప్పటం ముగించాడు.

బాధగా కళ్ళు మూసుకున్నాను. ఆ రోజు ప్రణవి వెళ్ళిపోతుంటే ఆమె కళ్ళల్లో కనిపించిన మెరుపుకి ఇదీ కారణం!

"అన్నట్లు నీకో ఉత్తరం వ్రాసిపెట్టింది. ఆపరేషన్ సక్సెస్ అయి నువ్వు పూర్తిగా ఆరోగ్యవంతుడివి కాగానే ఇమ్మంది" అంటూ సీలు చేసిన కవర్ అందించాడు శ్రీనాథ్.

చాలాసేపు దాన్ని విప్పలేకపోయాను. విప్పకుండా ఉండనూ లేకపోయాను. కవరులో చిన్న వుత్తరం వుంది.

నా నీకు,

నీకు గుర్తుందా?

మొదటిసారి నేను అమాయకంగా నీకు ఉత్తరం వ్రాసినప్పుడు, ఇంత స్టుపిడ్ ఉత్తరం నేనెప్పుడూ చూడలేదని పరిహసించావు. నాకు ఆ రోజు వివరించి చెప్పగలిగే జ్ఞానం లేకపోయి వుండొచ్చు. కానీ నాలో అజ్ఞానం లేదు. నా ప్రేమ ఆ రోజుకీ ఇప్పటికీ... అదే ప్రేమ. నీ నీకు మనుషులమీద నమ్మకం లేదు. నాకేమో అపారమైన నమ్మకం. మనిద్దరం ఒకే పరిస్థితుల్లోంచి వచ్చినా, మానవ సంబంధాలపట్ల ఆశావాదంతో నేనూ, నిరాశావాదంతో నీవూ బ్రతికాము. కానీ నేనే గెల్చాను. ఎందుకంటే, "ప్రేమించటం" లోని అపారమైన ఆనందాన్ని పొందుతూ వచ్చాను కాబట్టి. అందుకే నువ్వు నీ అభిప్రాయాలు కర్కశంగా, కఠినంగా, నిర్మొహమాటంగా చెపుతూ ఉంటే, నేను నా అభిప్రాయాలు మనసులోనే మౌనంగా వింటూ వుండేదాన్ని!

నీలో వున్న ఇంకో గుణం ఏమిటంటే, నీ అభిప్రాయాల్ని నువ్వు చాలా దృఢంగా నమ్ముతావు. వాటి చుట్టూ ఒక పటిష్టమైన గోడ నిర్మించుకుంటావు. నీ వాదనా పటిమతో వాటికి బలం సమకూర్చుకుంటావు. అవతలివారి బలహీనత నీకు స్పష్టంగా కనిపిస్తుంది. ప్రేమ కూడా స్వార్థం అన్న నమ్మకం నీది!

నీకు నా పట్ల గాఢమైన ప్రేమలేదని నాకు తెలుసు. ఆ మాటకొస్తే ఎవరిపట్లా నీకే అనుబంధం లేదు. అలా అని కరుణలేదని కాదు. పార్కులో కాల్తున్న ఎండలో పనిపిల్లని చూసినా నువ్వు కరిగిపోతావు. కానీ ఆ పాపపట్ల కరుణని ప్రదర్శించటానికి బదులు, ఆ పరిస్థితులు కల్పించిన చుట్టూ వున్న వ్యక్తులపట్ల ద్వేషం పెంచుకుంటావు. అందువల్ల నీ మనసులో ప్రేమా, కరుణా స్రవించటానికి బదులు, ఎప్పుడూ ఆ దారుణమైన పరిస్థితులపట్ల కసే ప్రస్ఫుటమవుతుంది. అవునా? ఆలోచించు. ఎప్పుడూ ఎదుటి మనిషి మనసులోని, ప్రవర్తనలోని చీకటి కోణాల్నే చూడటం సాగిస్తే నీకు మిగిలేదేమిటి? చిరాకు, కోసం, అసహ్యం.... ఇవేగా.

ప్రతీ మనిషిలోనూ మంచీ, చెడూ ఉంటాయి. మంచిని చూడటానికి

ప్రయత్నించు. సాటి మనిషితో సత్సంబంధాలు పెంచుకోవటానికి స్నేహ హస్తం సాచు. ఈ ప్రపంచంలో ఎవరూ నూరుశాతం మంచి వారు కాదు. ఎవరి బలహీనతలు వారివి. ఆ బలహీనతల్నే నువ్వు చూడటం కొనసాగిస్తే, చివరికి అదే నీ బలహీనత అవుతుంది. ఇక ఎప్పటికి నీ మొహం మీద ఆహ్లాదకరమైన చిరునవ్వు రాదు.

ఈ క్షణం నుంచీ నువ్వు ప్రేమించాలి!

నీ జీవితం నాది. ఈ హక్కు నాకు నిన్ను ఉరికంబం నుంచి రక్షించటం వల్ల వచ్చింది కాదు నిన్ను నిస్వార్థంగా ప్రేమించటం వలన వచ్చింది.

నువ్వు ప్రేమించటం నేర్చుకోవాలి.

సాటి మనిషి మీద నమ్మకం ఏర్పరచుకోవాలి.

అంటే?....

నువ్వు వివాహం చేసుకోవాలి. సంసారం కొనసాగించి, నీ నిర్లిప్తత నుంచి బయటపడాలి. నా శేషజీవితాన్ని నీకిస్తూ, నేను కోరుకున్న ఆఖరి కోరిక మిత్రమా ఇది.

నీ

ప్రణవి.

ఉత్తరం చదవటం పూర్తిచేసి అలాగే వుండిపోయాను. ఆఖరి వాక్యాలు క్లుప్తంగా వున్నా వాటి అర్థం అనల్పమని నాకు తెలుసు. ఆమె నన్ను వివాహం చేసుకోమన్నది శారీరక సుఖం కోసం కాదు. మానసిక సంగమం కోసం. నిజంగా దాని అవసరం నాకున్నట్లుంది.

ఒకసారి వెనక్కి తిరిగి చూసుకుంటే నా ఆలోచనల్లో కేవలం మొండి తనం మాత్రమే కనబడింది. నాణేనికి రెండోవైపు నేను చూడలేదు.

ఆమె అన్నట్లు ఈ జీవితం ఆమెది!

ఆమె కోరిక తీర్చటం నా విధి.

ఈ క్షణం నుంచి నేను మామూలు మనిషిగా బ్రతుకుతాను. విశ్లేషణ కన్నా రసాస్వాదన ముఖ్యం చేసుకుని జీవిస్తాను.

నా కళ్ళల్లో నీళ్ళు వస్తున్నాయి. ఇది నాలో మొదటి మార్పు.

ప్రణవి విజయం సాధించింది.

నాకు జ్ఞాపకం వచ్చాక మరొక వ్యక్తి కోసం మొదటిసారిగా ఏడ్చాను.

ఉపసంహారం

ఆకాశంలో మెరుపుల తాలూకు వెలుగు కిటికీలోంచి గదిలోకి పడుతూంది. ఉరుముల శబ్దం వినిపిస్తోంది. ఇంటి బయట మంగళవాద్యాలు మ్రోగుతున్నాయి.

నేనలాగే పైకప్పుకేసి చూస్తూ పడుకున్నాను. అంతకన్నా ఏం చెయ్యగలను? రోజులు....వారాలు.... నెలలు....

అప్పటికి నేను జీవచ్ఛవంగా మారి ఎన్ని నెలలయిందో - లేక సంవత్సరం దాటిందో కూడా తెలీదు. నా గది కిటికీలోంచి వెలుతురుమాయమై, గదిలో దీపం వెలిగితే ఒకరోజు గడిచినట్లు. అలా ఎన్నో రోజులు గడిచాయి. రాత్రిళ్ళు భారంగా సాగాయి.

నేనూ, సూర్యుడు మాత్రం మిగిలి ఉంటామని నాకు తెలుసు. దేవుడి వరం వల్ల భూమికూడా నాకన్నా ముందే విధ్వంసం అయిపోతుంది. నా కళ్ళముందే నా కొడుకులూ, మనుషులూ కూడా మరణిస్తారు. నేనొక్కడినే చిరంజీవిని. మృత్యుంజయుణ్ణి.

అయితే, దేముడు నా కిచ్చింది వరం కాదనీ, శాపమనీ అప్పటికే నాకు బాగా అర్థమైంది.

సాటి మనిషి మీద నమ్మకం పూర్తిగా పోయిన స్థితిలో-ఉరిశిక్ష ద్వారా నేను ఛస్తానా-మూత్రపిండాలు ఫెయిల్ అవటంవల్ల ఛస్తానా అని ఎదురుచూస్తున్న సమయంలో ప్రణవి చేసిన త్యాగం నన్ను కదిలించేసింది. ఆమెకు వాగ్దానం చేసిన విధంగా జీవితాన్ని పాజిటివ్ కోణంలోంచి చూడటం నేర్చుకున్నాను.

లోతుకు వెళ్ళి తరచి చూడకపోతే మనిషికీ, మనిషికీ మధ్య వున్న అనురాగబంధమంత గొప్పది మరొకటిలేదు. నేనూ క్రమక్రమంగా ఈ జీవితానికి అలవాటుపడ్డాను. సంసారమంటే ఇష్టం, పిల్లలంటే ప్రేమ, కుటుంబంపట్ల బాధ్యత ఏర్పడ్డాయి. నా మనసు అట్టడుగు పొరల్లో ప్రణవి తాలూకు ప్రేమ పరిమళిస్తూ ఉండేది. నేనెప్పుడూ 'పాత నేను' గా మారబోయినా, ఆమె జ్ఞాపకం నన్ను హెచ్చరిస్తూ వుండేది. దాంతో నా చుట్టూ మనుష్యుల్లో చెడుని చూడటం ఆపుచేసి, విశ్లేషించటం మానివేసేవాణ్ణి. అందువల్ల నా చుట్టూ ఉన్న సమాజంలో ఒక గౌరవనీయమైన వ్యక్తిగా గుర్తింపబడ్డాను. సంసారబంధాల్లో వుండే మత్తుకి ఎప్పుడయితే అలవాటుపడ్డానో, మనసులో ఏమున్నా పైకి నవ్వుతూ మాట్లాడటం,

మనుష్యులపట్ల ఆనందాన్ని ప్రకటించటం అలవాటయ్యాయి. కొంతకాలానికి నేను నా 'పాత నేను' ని పూర్తిగా మర్చిపోయాను. అందువల్ల నాకు చాలా ఆనందం కలిగిన మాట వాస్తవం. లేకపోతే పూర్వాశ్రమంలో నేను పూర్తిగా అంతర్ముఖుడినై నాలో నేనే నిరంతరం దిగులుపడుతూ ఉండేవాడిని. ప్రేమించటంలో, ప్రేమించబడటంలో ఆనందం నేనెప్పటికీ తెలుసుకునేవాడిని కాను.

కానీ ఈ దేవుడనేవాడు పూర్తిగా స్వార్థపరుడు. ఒకప్పుడయితే నేనే దేవుడున్నాడని నమ్మేవాడిని కాను. కానీ ఇప్పుడు అతడితో స్వయంగా మాట్లాడి వచ్చాను కదా! అతడి సంగతి నాకు అర్థమైంది. నిరంతరం మనుష్యుల అభిప్రాయాలు మారుస్తూ వుండటం అతని సరదా. నేను జీవితంపట్ల నిర్లక్ష్యంగా వున్న రోజుల్లో నాకు అనారోగ్యం ప్రసాదించి, జైల్లోకి తోసి, మానసికంగా బలహీనుడ్ని చేశాడు. తరువాత ప్రేమలో విలువ చూపించి, ఈ కుటుంబం అనే బంధంలో ఇరికించాడు. నేను పూర్తిగా ఈ బాధల్లో ఇరుక్కుపోయిన తర్వాత, అనవసరంగా నాతో పాదన పెట్టించి, మళ్లీ ఈ ప్రపంచంలోకి తోసాడు. ఈసారి మాత్రం నేను నా అభిప్రాయం మార్చుకోను గాక మార్చుకోను! నా కూతురు నా మీద హత్యాప్రయత్నం చేసినా సరే, నేను విలువల్ని నమ్ముతాను. 'ప్రే....మ'ని నమ్ముతాను.

నా కూతురంటే గుర్తొచ్చింది. ఈ రాత్రికే ఆమె వివాహం. ఒక రకంగా ఆమె నాకు మేలే చేసింది. పొరపాటున తగిలినట్లుగా ఆక్సిజన్ ట్యూబు పీకేసినా, ప్రొద్దున్న వరకు నేను బ్రతికుండటం చూసి డాక్టర్‌తో సహా నా కుటుంబం యావత్తూ ఆశ్చర్యపోయారు.

ఆ మరునటిసారి, పాత ట్యూబు అయిపోయి కొత్తది కొనాల్సి వచ్చినప్పుడు నా పెద్దకొడుకు "ఓ రెండు రోజులు ఆగుదాంలెండి డాక్టర్‌గారూ" అని క్యాజువల్‌గా అన్నాడు. పేషెంట్ దగ్గిర డబ్బులు లేకపోతే డాక్టర్ మాత్రం ఏం చేస్తాడు?

ఫలితంగా ఆక్సిజన్ ట్యూబ్ పెట్టలేదు.

అయినా నేను బ్రతికాను.

ఆ తరువాత నా పెద్దకొడుకు, డాక్టర్ కూడా రానవసరం లేదని చెప్పసాగాడు. ఆ రాత్రి నా పెద్దకోడలు, అతడితో "మీ నాన్నగారు ఇప్పట్లో చావరులెండి. పాపీ చిరాయువు అన్నారుగా" అన్నప్పుడు అతను బిగ్గరగా నవ్వటం నా అంతర్ చక్షువుకి వినపడింది. నేను యవ్వనంలో ఉండగా హత్యానేరంపై జైలుకి వెళ్ళటం సంగతి నా కోడళ్ళతో సహా అందరికీ తెలుసు. అయినా ఏ పరిస్థితుల్లో అలా

చేయవలసి వచ్చిందో అర్థమై, నా పట్ల అభిమానంతో కూడిన గౌరవాన్ని పెంచుకున్నారనుకున్నాను. వాళ్ళ మనసులో నాపట్ల ఇంత చులకనభావం సజీవంగా వుండదని నాకు తెలీదు. పాపీ చిరాయువునట.

ఏది ఏమయినా నా డాక్టర్ ఖర్చు, మందుల ఖర్చు తగ్గటంతో నా రెండో కూతురయిన అమ్ములుకి నా మీద శత్రుత్వం తగ్గింది. నాకు తెలిసినంతలో ఆ తరువాత ఏ హత్యాప్రయత్నమూ చేయలేదు.

ఆ విధంగా రెండు నెలలు గడిచాయి.

నా పెద్దకోడలుకి మాత్రం అమ్ములిన్ని పెళ్ళిచేసి పంపెయ్యాలని తొందగా వుంది. చెట్టులా ఎదిగిన ఆడపడుచుని ఎవరు మాత్రం తమ ప్రైవసీకి భంగంగా ఇంట్లో వుంచుకుంటారు? భర్తతో ప్రతిరాత్రీ పోరేది. ఆ గొడవంతా భగవంతుడి 'దయ' వల్ల నాకు వినపడేది.

"నాన్నకు అలా వుండగా ఇంట్లో పెళ్ళికార్యం ఎలా చేస్తాం" అనేవాడు పెద్దకొడుకు.

"అలా అని చెల్లెలి పెళ్ళి ఆయన చచ్చేవరకూ చెయ్యరా?"

"అసలు విషయం అదికాదు. పెళ్ళికి కావలసిన డబ్బు నా దగ్గిర లేదు."

"ఆయన కూతురి పేర డిపాజిట్టు చేసాడుగా?"

"అందులో కాస్త ఆయన వైద్యానికి పోయింది. మిగతాది కట్నానికి సరిపోతుంది. మరి పెళ్ళి ఖర్చులకి?"

"ప్రేమించినబ్బాయేగా. అంత కట్నం ఏమిటని నిలదీసి అడగండి."

"ప్రేమించింది కాబట్టే వాళ్ళు బిగదీసుకూర్చున్నారు. మనం ఎటూ కాదనలేమని."

"మరేం చేస్తారిప్పుడు?"

"ఆయన ఆరోగ్యం అలా వుండగా పెళ్ళిలా చేస్తామని వాయిదాలు వేస్తూ పోతాను. కొంతకాలానికి వాళ్ళకే విసుగేసి ఇంకో సంబంధం చూసుకుంటారు. అమ్ములుకి తక్కువ కట్నానికి ఇంకో సంబంధం చూడొచ్చు! అప్పటికి దానికి ఆ కుర్రాడిమీద ఇంటరెస్టు తగ్గుతుంది."

"మీరు భలే తెలివైనవారండీ" అంది నా పెద్దకోడలు. నాపెద్ద కొడుకు నిజంగా తెలివైనవాడే. కానీ నా కూతురు అంతకన్నా తెలివైంది. తన పిన్నిని, అంటే నా భార్య చెల్లెల్ని తీసుకొచ్చి నా ముందు నిలబెట్టి చాలా ఇంటలిజెంటుగా సంభాషణ ప్రారంభించింది.

"నాన్నగారి మనసులో ఏదో కోరిక వుండిపోయినట్టుంది పిన్నీ. పైకి చెప్పలేకపోతున్నారు" అంది నావైపు జాలిగా చూస్తూ.

"అవునే అమ్ములూ. అందుకే ఆ ప్రాణం కొట్టుకొంటోంది."

"మ్చ్. ఆయనకి మాటలొస్తే బావుణ్ణు మనసులో ఏముందో తెలిసేది."

నాకు మాటలొచ్చి, నా మీద నా కూతురు చేసిన హత్యాప్రయత్నం గురించి చెల్లడిస్తే ఎందరు నమ్ముతారా అన్న ఆలోచనలో నా కనురెప్పలు టపటపా కొట్టుకున్నాయి.

"అదిగో, ఆయన కూడా అవుననన్నట్లు సైగచేస్తున్నారు" అంది అమ్ములు నావైపు పరీక్షగా చూస్తూ. నా మరదలు నా మొహం దగ్గిరగా వంగి, "....కూతురి పెళ్ళి గురించేనా మీ బెంగ?" అంది. కాదన్నట్టు రెప్పలు ఆడించాను. నా కూతురు చప్పున దూరంగా జరిగి, రహస్యం కనుక్కున్నదానిలా, "అదిగో నా పెళ్ళికోసమే ప్రాణం కొట్టుకొంటోంది" అంది. విజయం సాధించినట్టు. సన్నగా నవ్వింది. నా కూతురి తెలివితేటలకి విస్తుబోయాను. నిముషాల్లో ఈ వార్త బంధువర్గంలో పాకిపోయింది. అందరూ కలిసి మొత్తంమీద, అమ్మాయి పెళ్ళయ్యేవరకు నా ప్రాణం పోదని తేల్చి, నా కొడుకుమీద వత్తిడి తెచ్చారు.

ఫలితమే బయట వినిపిస్తున్న మంగళవాద్యాలు!

ఈ రోజు రాత్రే దాని పెళ్ళి.

వర్షం తగ్గినట్టుంది. నా గది బయట ఆడాళ్ళందరూ చేరి, తీరిగ్గా మాట్లాడుకుంటున్నారు. కొత్తగా చేయించుకున్న నగల గురించీ, పెళ్ళిసంబంధాల గురించీ మాట్లాడుకుంటున్నారు. పట్టుచీరెల రెపరెపల శబ్దం వినిపిస్తోంది. అంతా హడావుడిగా వుంది. నన్నెవరూ పట్టించుకోవటం లేదు. నిశ్శబ్దంగా నా మంచంమీద కట్టెలా పడుకుని వున్నాను. మొత్తం ప్రపంచం ఒకవైపు, నేనొకవైపు వున్నట్టుంది నాకు.

బయట మంగళసూత్రధారణ జరుగుతోంది.

కొంచెంసేపటికి కొత్త పెళ్ళికొడుకు, పెళ్ళికూతురు వచ్చి నా కాళ్ళకి దణ్ణం పెట్టారు. అమ్ములు మళ్ళీ నా కాలుని ఏమైనా చేస్తుందేమోనని వెనక్కి లాక్కోవాలనుకున్నాను.

ఆ రాత్రి అందరూ నిద్రపోయాక నా పెద్దకొడుకు, కోడలు చిన్న స్వరంతో మాట్లాడుకోవటం వినిపించింది. "....మొత్తం *సలభై వేలు అప్పు తేలింది. ఇంకా ఎంత ఖర్చుంటుందో ....." అంటున్నాడు నా పెద్దకొడుకు.

"కూతురు పేరుమీద డబ్బు వేసాడు కదా ఆయన. ఆ ఖర్చంతా దాంట్లో సరిపోతుందనుకున్నాను" అంటోంది పెద్దకోడలు.

"ఎక్కడ సరిపోతుంది? అంతా కట్నానికే అయిపోయింది?"

"మరి అప్పు ఎలా తీరుస్తాం?"

"ఇదిగో. ఆయన పోతే ఇన్సూరెన్స్ డబ్బు వస్తుందిగా. చూద్దాం" అన్నాడు తేలిగ్గా.

మొట్టమొదటిసారిగా భగవంతుడు నాకు అంతర్ చక్షువు ఇచ్చి నందుకు బాధపడ్డాను. ఏదో తెలియని వ్యథతో, ఎవరిమీదో తెలియని కోపంతో దేముడిని ప్రార్థించాను. "భగవంతుడా నువ్వు నాకిచ్చిన శక్తిని వెనక్కి తీసుకో" అని. కానీ నాప్రార్థన ఫలించలేదు. "చాలాకాలం యవ్వనంలో నేను నా చుట్టూ వున్న మనుష్యుల్ని పరిశీలిస్తూ గడిపాను. ఇప్పుడు వాళ్ళ మనసుల్లో మాటల్ని వింటూ మరింత బాధపడుతున్నాను. నాకీ శక్తి వద్దు. ఉపసంహరించుకో" అని వేడుకున్నాను. ఫలితం లేకపోయింది.

వివాహం జరిగిన మూడోరోజు శోభనం.

మా ఇంటికి రెండు గదులు, ఒక హాలు. హాలులో బంధువులు అందరు పడుకున్నారు. ఆ గదిలో శోభనం కుదరదు కూడా. నా పెద్దకొడుకు గదిలోంచే అందరూ పెరట్లోకి వెళ్ళాలి. కాబట్టి అదీ కుదరదు. కాస్త ఎడంగా ఉన్నది నేను ఉన్న గదే. బ్రతికి ఉన్నంతకాలం (?) నేను దీన్నే వాడుకునేవాడిని.

తర్జనభర్జనలు పడినమీదట నన్ను (నా శరీరాన్ని) మా పెద్దోడి గదిలోకి మార్చి, నా గదిని దంపతులకి ఏర్పాటు చేయాలనుకున్నారు. ఆ 'మందుల వాసన' గదిలో శోభనమా? అని ఎవరో నసిగారు కానీ, ఎవరూ దాన్ని పట్టించు కోలేదు.

నన్ను తలవైపు ఒకరు, కాళ్ళుకరు పట్టి, మరొకడు నడుముక్రింద చెయ్యివేసి, పెద్దోడి గదిలోకి నా మంచం షిఫ్ట చేశారు. నా గదిని పూలతో అలంకరించారు; అయితే, అకస్మాత్తుగా రాత్రి పదకొండింటికి నా భార్య తరపు ఇంజనీరు బంధువు వచ్చి, నేనా గదిలో వుండటం చూసి ప్రళయం వచ్చినంతగా గగ్గోలుపెట్టాడు. "ఈశాన్యం గదిలో తల ఉత్తరం దిక్కుగా పెట్టి పడుకో బెడతారా? ఈ ఇంటికి అరిష్టం దాపురించింది" అన్నాడు. అందరూ స్థాణువులయ్యారు.

అప్పటికే నా పూర్వపు గది అలంకరణ పూర్తవటం, పెళ్ళికొడుకు రెడీ అవటం జరిగిపోయాయి. వాటిని మార్చటం సాధ్యంకాదు.

కొంచెంసేపు చర్చించుకున్న తరువాత మళ్ళీ వచ్చి ఒకరు నా తల, ఒకరు నా కాళ్ళు పట్టుకుని లేపారు. నా మంచం అక్కడ నుంచి కదల్చబడింది.

వెనకవైపు వరండాలోకి. నా ఇంటి వెనక వసారాలో చెక్కల గ్రిల్ ప్రక్కన నా పక్క వేసారు.

ఈదురుగాలి బలంగా వీస్తూంది. గాలి తన దిక్కుని మార్చినప్పుడల్లా జల్లులా నా మొహాన్ని తడువుతోంది. వాళ్ళు పడుకోబెట్టినప్పుడు వర్షం రాలేదు.

రాత్రి రెండింటికి వచ్చింది.

మొత్తం అంతా గాఢనిద్రలో వున్నారు గదిలో జంట తప్ప!

గోడకి ఇవతలివైపు మృత్యువు ముంగిట్లో నేను. గోడకి అవతలి వైపు తమకపు కౌగిట్లో నా కూతురు.

వర్షం నన్ను తడుపుతోంది. పిలవటానికి నోరులేదు. పక్కకి తిరగటానికి శక్తిలేదు.

మొహంమీద పడిన చినుకులు ధారగా మారి నోటి పక్కనుంచి జారుతున్నాయి. అడవిలో ఎండిన చెట్టుమీద వర్షం కురిస్తే ఎలా పక్కకి జారుతుందో, అలా నా శరీరంమీద కాలువలు కట్టాయి. కనురెప్పలు మూయగలిగిన శక్తి మిగిల్చి దేముడు నాకు సాయం చేసాడు లేకపోతే చినుకులు శూలాల్లా నా కళ్ళని పొడిచేవి. అంతవరకూ నేను కృతజ్ఞుడ్ని.

నాకంటూ ఎవరూ లేరని ఆ అర్ధరాత్రి అర్థమైంది.

వయసులో వృద్ధ శవాన్ని. జ్ఞానంలో శైశవాన్ని.

కేవలం ప్రకృతి మాత్రమే నాకు తోడుగా వుంది. వర్షపుజల్లు జాలిగా నా మొహాన్ని తడుపుతోంది. ఆకాశమూ, మేఘాలూ, గాలీ, నేనూ స్నేహితులమయ్యాము. నా కంటి ఒంటరి నీటిచుక్క, నా బుగ్గమీద వర్షపు చుక్కతో స్నేహం చేసింది.

అది చూసిన దేవుడి ఫక్కుమన్న నవ్వు- ఆకాశంలో మెరుపై మెరిసింది.

2

నా పెద్దకొడుకు నాతో పూర్తిగా మాట్లాడటం మానేసాడు. పాపం వాడి తప్పుకూడా పూర్తిగా లేదు. ఆ రాత్రి జరిగినే సంఘటనతో నా బంధు వర్గం అంతా వాడిమీద దండెత్తింది.

నాకు దూరంగా పడుకున్న యాభైఏళ్ళ నా మరదలు, తెల్లవారు ఝామున లేచి, నా పరిస్థితి చూసి బెంబేలెత్తి పోయింది. అప్పటికి పూర్తిగా పీక్ల మడుగులో వున్నాను నేను.

"ఇంట్లో పెళ్ళి కోసం ముసలాడ్ని బయట వర్షంలో పడేసారట" అని నా పెద్దకొడుకు మీదకి తప్పు తోసేసారు మా బంధువర్గం. అందులో చాలామంది ఆ సలహా చెప్పినవాళ్ళే. కానీ చాలా హృదయవిదారకమైన సంఘటన కదా! కాబట్టి దానికి చిలవలు పలవలు కల్పించి తమ తమ వూళ్ళల్లో స్నేహితులకి చెప్పి, పైశాచిక ఆనందాన్ని పొందారు వాళ్ళు. నా పెద్దకొడుకుని హృదయం లేనివాడుగా చిత్రించి, ఒక గంటసేపు కబుర్లు చెప్పుకోవటానికి టాపిక్ సంపాదించుకున్నారు.

ఫలితంగా పెద్దకొడుకు నన్నో శత్రువుని చూసినట్టు చూడటం మొదలు పెట్టాడు. నా కొడుకులమధ్య నన్ను 'ఉంచుకోవడం' గురించిన యుద్ధం కూడా ప్రారంభమయింది. అది నేను కట్టించిన ఇల్లు కాబట్టి, అందులో తాను వుంటున్నాడు కాబట్టి, నా పెద్దకొడుకే నన్ను చివరివరకూ చూసుకోవాలన్న నా రెండో కొడుకు వాదనకి, నా మూడో కొడుకు ఓటు వేసాడు ఇక తప్పదన్నట్టు పెద్దనాడు వప్పుకున్నాడు. వాడికున్న ఆర్థికస్థితికి అద్దె ఇంట్లోకి మారలేడు.

నా పెద్దకోడలు విసుక్కుంటూ సపర్యలు చేసేది.

భార్యాభర్తల మధ్య గొడవలు జరిగేవి. నా కోడలు గొంతు హెచ్చించి మాట్లాడేది. ఆ స్వరం నాకు వినిపించేది. కొంతకాలం వాళ్ళల్లో వాళ్ళే వాళ్ళ గదుల్లో మాట్లాడుకునేవారు. తరువాత నా దగ్గర మాట్లాడటానికి కూడా సంశయించ లేదు. "ప్రతిరోజూ మీరు సేవ చేయండి తెలుస్తుంది. ఆ వాసనతో తడిసిన బట్టలు ఒక్కసారి మారిస్తే రెండ్రోజుల వరకూ భోజనం చేయబుద్ధి వేయదు" అనేది. నా గదిలో పని చేస్తున్నంతసేపూ గొణుక్కుంటూ వుండేది. అది నాకు స్పష్టంగా వినిపించేది. కానీ నేను జవాబు చెప్పలేని అశక్తుణ్ణి. నాకు ఆ మాటలకి కోపం వచ్చేది. దుఃఖం కలిగేది. కానీ 'పేదవాడి మాటలు పెదవికి చేటు' అన్నట్టు అశక్తుడైన వృద్ధుడి మాటలు అతడి మనుగడకే చేటు. ఒకప్పుడు ఈమే నా చుట్టూ "మామగారూ.....మామగారూ" అంటూ తిరిగేది.

ఆ తరువాత కొంతకాలం గడిచింది. నా పెద్దకోడలు నా గదిలోకి రావటం కూడా మానేసింది. ప్రొద్దున్న ఒకసారి, సాయంత్రం ఒకసారి వచ్చేది. పిల్లల్ని కూడా పంపేది కాదు. మంచి గాలికూడా నా దగ్గిరకు రావటం మానేసింది.

ఇప్పుడు నాకు ఒక్క ఈగ కాదు. పదులు... వందలు ఈగలు స్నేహితులు. అవి నా చుట్టూ వుండేవి. ముక్కుమీదా, నోటిచుట్టూ వాలేవి. కంటిమీద వాలినప్పుడు మాత్రం రెప్పలు కదిల్చి వాటిని దూరంగా పారద్రోలగలిగేవాడిని. మిగతా ఏ ప్రదేశంలోనయినా నేనేం చెయ్యలేకపోయేవాడిని.

నాకు ప్రణవి మీద చాలా కోపం వచ్చేది. దీనికంతటికీ ఆమే కారణం అని తరచూ అనుకునేవాడిని. ఆమె పరిచయం కాకపోయివుంటే మనుష్యుల్ని నమ్మకుండా, నా బ్రతుకేదో నేను బ్రతికేవాడిని. నా సిద్ధాంతాలు నాకుండేవి. అప్పుడు దేవుడితో నాకు గొడవుండేది కాదు. 'ఈ ప్రేమలూ, బంధాలూ అంతా మాయ' అని దేవుడు అన్నప్పుడు నేను ఆనందంతో, ఇన్నాళ్ళకి నా వాదనతో ఏకీభవించేవారు కనీసం ఒక్కరయినా వున్నారని భావించేవాడిని. మళ్ళీ ఈ భూమ్మీదకొచ్చే అవసరమే వుండేది కాదు. ప్రణవి నన్ను మామూలు మనిషిని చేసి, ఈ సంసారలంపటంలోకి దింపింది. నేను ఆనందించిన మాట నిజమే. నా భార్య అనురాగం, పిల్లల అభివృద్ధి, నా వ్యక్తిగత జీవితం – అన్నీ ఆనందంగానే గడిచాయి. కానీ వాటి పునాదులు ఇంత బలహీనంగా వున్నాయని మాత్రం అప్పట్లో నేను వూహించలేదు. చివరికి, పండక్కి భర్తతో కలసివచ్చిన నా కూతురు కూడా గదిలోకి ఒక్కసారి తొంగిచూసి, "అబ్బ! ఎలా భరిస్తున్నావు వదినా" అంది మొహం అసహ్యంగా పెట్టి.

ఆ వికారమైన మొహం తాలూకు ముద్ర – నా గాజు కళ్ళల్లో ఆ తరువాత చాలాకాలం కదలాడింది.

నా కిప్పుడు ఒకటే కోరిక! నేనెలాగూ యుగాంతం వరకు బ్రతుకు తానని నాకు తెలుసు. నా కూతురూ, కోడలూ, కొడుకులూ అందరూ వృద్ధులై మృత్యువు ఒడిలోకి చేరుకున్నప్పుడు... నా పక్కనే మంచాల మీద వాళ్ళందరూ వరుసగా పడుకుని వుంటే "....ఒరేయ్! ఒకప్పుడు నేను మీ కన్నా సిన్సియర్‌గా బ్రతికానురా. కానీ నా మనసులో ఎప్పుడూ 'కరుణ' లేకుండా పోలేదు" అని చెప్పాలని కోరిక. ఆ ఒక్క కోరికే మిగిలిపోయింది!

కానీ నాకా ఛాన్సు కూడా రాలేదు. మరో సంఘటన జరిగింది.

ఒక రాత్రి నా రెండో కొడుకు కుటుంబంతో సహా హఠాత్తుగా వచ్చాడు. వాడి పదేళ్ళ కూతురికి హఠాత్తుగా సీరియస్ అవటంతో ఆస్పత్రిలో చేర్పించటం కోసం వచ్చాడు. రెండ్రోజులు గడిచినా పరిస్థితిలో మార్పులేదు. ఈ లోపులో నా పెద్దవాడి కొడుక్కి ఫిట్స్ రాసాగాయి.

ఒకేసారి ఇద్దరు పిల్లలకి ఆ విధంగా జరగటంతో ఇంటిల్లపాదీ బెదిరిపోయారు. అదే సమయానికి మా ఇంజనీరు బంధువు మళ్ళీ వచ్చాడు. పెద్దదాని అనారోగ్యానికి కారణం వాస్తుదోషం వుందనీ, నా మనవడికి గ్రహశాంతి చేయించాలనీ అన్నాడు. క్షణాలమీద ఏర్పాట్లు జరిగాయి. ఈశాన్యంవైపు ద్వారం తీసి గోడ కట్టేసారు. ఇంజనీరు బంధువు అందరికీ మంత్రించిన తాయెత్తు లిచ్చాడు.

ఈ సాయంత్రం మా పెద్దాడి కొడుక్కి మరింత సీరియస్ అయి, దాదాపు పెదవి విరిచారు. ఇల్లంతా గోల అయింది. నా మూడో కొడుకయితే ఆ ఇంజనీర్ని కొట్టినంత పని చేశాడు. ఆ రభసకి బెదిరిపోయిన ఇంజనీరు చప్పున నావైపు చెయ్యి చూపించి "ఇదిగో! ఈ వినాశనాని కంతటికీ కారణం ఈయనే" అన్నాడు.

అంతే! ఒక్కసారిగా ఇంటిల్లపాదీ దిగ్భ్రాంతులయ్యారు.

ఉరుము ఉరిమి మంగలం మీద పడ్డట్టు విషయం నా మీదకే తిరిగే సరికి దిగ్భ్రాంతుడినయ్యాను.

నా ఇంజనీరు బంధువుకి ఒక పాయింట్ దొరికినట్టయింది. ఇక విజృంభించాడు. "మీ ఇంట్లో ప్రేతకళతో పడివున్నాడే .... ఇదిగో ఈయన. ఈయనవల్లే ఇంట్లో ఇంత అరిష్టం జరుగుతోంది. చచ్చిబ్రతికిన ఈ మనిషి అసలు మనిషేకాదు.... అపశకునపు అంశ" తను తప్పించుకోవటానికి తప్పు నా మీదకు తోసేసాడు. ఆయన ఒకప్పుడు నాకు ఒక ప్రపోజల్ పెట్టాడు. నేను వప్పుకోలేదు. దానికి ప్రతీకారంగా గ్రాండ్‌గా నా ఓడ పగతీర్చుకున్నట్టున్నాడు.

అందరికీ ఆయన మాటలు నిజమే అనిపించినట్టున్నాయి. వాళ్ళ మొహాల్లో అదే భావం కనిపించింది. మామూలు మనిషయితే అంతకాలం ఎలా బ్రతికి వుంటాడన్న భావం అది.

..... ఆ రాత్రి పన్నెండింటికి నా ముగ్గురు కొడుకులూ నా గదిలోకి ప్రవేశించారు. చాలా నిశ్శబ్దంగా, ఒకరితో ఒకరు మాట్లాడకుండా ముగ్గురూ నన్ను పట్టుకుని లేపారు. నాకేమీ అర్థంకాలేదు. నా గాజుకళ్ళు ఇటూ అటూ తిప్పి చూడటానికి ప్రయత్నించాను. వారి మొహాలు అభావంగా వున్నాయి. నన్ను అలాగే గాలిలో లేపి తీసుకెళ్ళి బయటవున్న టాక్సీలో పడేసారు. టాక్సీ కదిలింది.

పదిహేను నిముషాల తరువాత టాక్సీ ఒక పాడవాటి బిల్డింగు ముందు ఆగింది. అక్కడ చెట్లు జట్టు విరబోసుకున్న దెయ్యాల్లా వున్నాయి. విచ్చగాళ్ళు ఆ చెట్ల క్రింద శవాల్లా పడివున్నారు.

అది గవర్నమెంటు ఆస్పత్రిగా గుర్తించాను.

నా పెద్దకొడుకు లోపలికి వెళ్ళి మాట్లాడుతున్నాడు. మిగతా ఇద్దరూ దూరంగా నిలబడి చర్చించుకుంటున్నారు. "..... ఈ పని ఎప్పుడో చేస్తే బావుండేది" అంటున్నాడు మూడోవాడు.

"పాపం వదిన ఇంతకాలం ఎంత కష్టపడ్డదో."

నిజమేననిపించింది. యవ్వనంలో వుండగా భార్యాభర్తలు పిల్లలతో సుఖంగా వుండాలని కోరుకుంటారుగానీ, సాయంత్రాలు ముసలివాళ్ళకి సేవచేస్తూ గడపాలని అనుకోరు గదా!

ఇంతలో నా పెద్దకొడుకు తిరిగి వచ్చాడు. నన్ను జనరల్ వార్డులో వేర్పించాడు. వాళ్ళు వెళ్ళిపోతూంటే, "పెద్దవాడు ఈ వూర్లోనే వుంటాడు కాబట్టి ప్రతిరోజూ వచ్చి చూసిపోతూ వుంటాడు. మీరంతా శ్రమ తీసుకోకండి. నెలకోసారి వచ్చి చూడండి. చాలు" అని చెప్పదామనుకున్నాను. నాకు నోట మాట రాదన్న సంగతి గుర్తొచ్చింది.

వాళ్ళు వెళ్ళిపోయారు.

పొడవాటి హాలు అది. వందదాకా వుంటాయి పడకలు. విపరీతమయిన మందులు వాసన వేస్తూంది. పక్క పేషెంట్ ఎవరో బాధతో మూలుగుతున్నాడు. మిగతా రోగులూ, వారి కేర్‌టేకర్సూ వొళ్ళెరుగకుండా నిద్రపోతున్నారు. ఒక్కణ్ణే మెలకువగా వున్నాను. పడకలు సరిపోక నేలమీద కూడా బెడ్స్ వేసినట్టున్నారు. నా మంచం క్రింద కూడా ఎవరో రోగి వున్నాడు. ఆరోగ్యంగా వున్నవాళ్ళు విశాలమైన భవంతుల్లో వుండగా, నిస్సహాయులైన రోగులూ, వృద్ధులూ ఇలా కిక్కిరిసి వుండటం నాకు బాధగా అనిపించింది.

నాకు నా తల్లి వుండే అనాధాశ్రమం గుర్తు వచ్చింది. అక్కడ వృద్ధులు కూడా అలాగే వుండేవారు. నేను వెళ్ళినప్పుడు పట్టించుకోలేదు. కానీ కొద్దిగా అప్యాయంగా వాళ్ళతో మాట్లాడి వుంటే సంతోషించి వుండేవాళ్ళు. వాళ్ళ మూర్ఖపు టాచారాల పట్ల విముఖత్వంతో మాట్లాడలేదు. నా తల్లి శవం చుట్టూ అలా కూర్చోవటం ద్వారా, రేపు తమ శవం చుట్టూ అలాగే కూర్చుంటారన్న ఆత్మ తృప్తిని పొందుతారన్నమాట.

కర్మకూడా మనుష్యులు అందుకే చేస్తారనుకుంటాను. తమ మరణం తరువాత కూడా కొడుకులు తమని మర్చిపోరనే తృప్తికోసం.

ఈ స్వార్థమే నాకు నచ్చనిది.

నేను మెటీరియలిస్టునే అవ్వచ్చు. కానీ ఎవరిదగ్గరా ఏమీ తీసుకోలేదు. కాబట్టి ఇవ్వనవసరం లేదు. నీ కొడుకులు అలాకాదు. వాళ్ళకి నేను చాలా ఇచ్చాను. అన్నిటికన్నా ముఖ్యమైంది..... ప్రేమ!

ఒకరోజు గడిచిపోయింది..... రెండు రోజులు గడిచాయి..... మూడో రోజు గడిచింది.

నా కోసం ఎవరూ రాలేదు. నా కొడుకులూ - కూతుళ్ళూ - కోడళ్ళూ ఎవరూ రాలేదు.

నన్ను తీసుకొచ్చి ఆస్పత్రిలో పడేసి, వాళ్ళు నన్ను 'వదిలించుకున్నారని' నాకు అర్థమవటానికి మూడు రోజులు పట్టింది.

3

ఆస్పత్రిలో నా పెద్దకొడుకుకి 'బెడ్' అమ్మిన డాక్టరు మొదటి మూడు రోజులూ నన్ను బాగానే ట్రీట్ చేసాడు. అయినా నాకేదయినా రోగం వుంటే కదా ట్రీట్ చెయ్యటానికి.

అయిదోరోజు డాక్టర్‌కి అనుమానం వచ్చినట్టుంది. అక్కడున్న వార్డ్‌బోయ్‌ని ఎంక్వయిరీ చేయటం వినిపించింది. "డబ్బు లివ్వలేదా?" అని అడుగుతున్నాడు. అక్కడ మంచం ఖరీదు వారానికి నాలుగువందల యాభై అట. డాక్టర్‌కి ఆ రాత్రి రెండొందలు ఇచ్చి పడక కొనుక్కున్న నా పెద్దకొడుకు, అడ్రసు కూడా చెప్పకుండా మాయమయ్యాడు.

తను మోసపోయానని డాక్టర్‌కి అర్థమైంది. కస్టమరు పేషెంట్‌ని 'కుదపబెట్టి' వెళ్ళాడు కాబట్టి, మిగతా డబ్బు వచ్చి ఇస్తాడులే అని డాక్టరు అనుకున్నాడు. కస్టమరు సరుకు వదులుకోవటానికి సిద్ధపడ్డాడని డాక్టరు వూహించలేకపోయాడు. ఎవరో ముక్కూ మొహం తెలియని మనిషి తనని అలా బోల్తా కొట్టించటంతో అహం దెబ్బతిన్నది. ఆ కోపం నా మీద చూపించాలనుకున్నాడు. అయితే అతనికో చిక్కు వచ్చిపడింది. రోగం తగ్గకుండా పేషెంట్‌ని డిశ్చార్జ్ చేసే అధికారం డాక్టర్‌కి లేదట.

అందుకని నన్ను మంచంమీద నుంచి లేపి వరండాలో తలుపు పక్కన పడేశారు. నా పడక మరో రోగికి అమ్మేశారు. మంచంమీద వుండేవాళ్ళు సీనియర్ రోగులు. నేలమీద వుండేవాళ్ళు జూనియర్ రోగులు. (లేక తక్కువ డబ్బులిచ్చుకునేవాళ్ళు) నాకు మాత్రం మంచం అయినా నేల అయినా ఒక్కటే. కేవలం వెల్లకిలా పడుకుని పై కప్పుకేసి చూస్తూ వుండటమే.

నేను అకస్మాత్తుగా మాయమైపోవటం గురించి నా కొడుకులు మా బంధువులకి ఏం చెప్పి వుంటారా అన్న ఆలోచన నన్ను వదల్లేదు. బహుశా "పిచ్చెక్కి ఏ అర్ధరాత్రో పక్కమీంచి లేచి వెళ్ళిపోయాడు నాన్న. పాపం ఎక్కడున్నాడో ఏమిటో" అని చెపుతూ వుండి వుంటారు. ఈ డాక్టరు నా ఫోటో పేపర్‌లో వేయించి, "దగ్గరవాళ్ళు సంప్రదించండి. ఓ అనాధ పేషెంటు మా దగ్గిర నోరు పడిపోయి వున్నాడు" అని ప్రకటిస్తే నా ముగ్గురు కొడుకులూ చాలా ఇబ్బందిలో పడి వుండేవారు. ఇంత చిన్న ఆలోచన డాక్టర్ రాలేదా? బహుశా నేను బికారినని, నా పేరుమీద ప్రకటన ఖర్చుకూడా వృధా అని అనుకుని వుంటాడు. నాకు నోరు వుండి వుంటే, నా పేరుమీద ఇల్లుకూడా వుందని చెప్పేవాడ్ణి.

....నాకు రోజూ బ్రెడ్డూ, పాలు ఇచ్చేవారు. కానీ నాకు చేతులు కదలవు. అలాగే పడుకుని వుండేవాడిని. పది నిముషాల తరువాత వార్డ్‌బోయ్ వచ్చి వాటిని తీసుకుపోయి, పేషెంట్ తరఫున వచ్చేవాళ్ళకి నగం రేటుకి అమ్ముకునేవాడు. ఆ రకంగా నేను నాలుగు రోజులనుంచీ పస్తు వుంటూ వస్తున్నాను.

కొన్ని రోజులకి డాక్టర్‌కి నా మీద చిరాకు మరీ ఎక్కువైంది. 'నేలమీద పక్క' కి వారానికి రెండొందలట. అది కూడా ఇవ్వకుండా పర్మినెంటుగా వుండిపోవటం వుండుమీద కారం రాసినట్టయింది. నన్నెలా వదిలించుకోవాలో తెలియలేదు అతనికి. దానికి వార్డ్‌బోయ్ ఒక సలహా చెప్పాడు. ఆ ఆలోచన వచ్చినందుకు డాక్టర్ అతన్ని అభినందించటం నేను స్వయంగా విన్నాను.

నా కేసు షీటుమీద డాక్టర్ "ఇతనికేం రోగం లేదు. కేవలం బ్రెడ్డూ, పాల కోసం ఈ రకంగా హాస్పిటల్‌లో ఉంటున్నాడు" అని నోటు వ్రాసి నన్ను డిశ్చార్జ్ చేసాడు.

నలుగురు వార్డ్‌బోయ్‌లు నన్నెత్తుకెళ్ళి ఆస్పత్రి కాంపౌండు అవతల చెట్లక్రింద పడేసారు. అయిదు నిముషాల తరువాత ఒక వార్డ్‌బోయ్ వచ్చి నా చొక్కావిప్పి ప్రక్కనున్న బిచ్చగాడికి రెండ్రూపాయలకి అమ్మి, దబ్బు తీసుకెళ్ళిపోయాడు. నేను చేతులూ, నోరూ కదపలేనని తెలిసిన వార్డ్‌బోయ్ అతను. అతడు నా చొక్కా విప్పుతూంటే నిస్సహాయంగా చూడటం తప్ప ఏమీ చేయలేకపోయాను.

అర కిలోమీటరు పొడవున్న ఆస్పత్రి గోడని ఆనుకుని ఒక నది ప్రవహిస్తుంది. పేరుకే అది నది. కానీ ఒక రకంగా మురిక్కాలువ అని చెప్పొచ్చు. నగరంలోని కల్మషాన్నంతా అది తనతో తీసుకుపోతుంది. ఆ నదికీ, గోడకీ మధ్యన పదిగజాల వెడల్పుంది. ఆ ప్రదేశంలో పడి వున్నాను నేను. ఆస్పత్రి తాలూకు బ్యాండేజీలూ, రక్తసిక్తమైన గుడ్డలూ గోడ అవతల్నించి అక్కడికే విసిరేస్తారు. ఆస్పత్రినుంచి బలవంతంగా డిశ్చార్జి కాబడ్డ నాలాంటి అనాధలయిన వృద్ధులు, కుష్టురోగులూ, 'నా' అనేవారు లేని నికృష్టులూ- అందరికీ అదే నివాసం. మాకు తిండి వుండదు. లేచి నడవటానికి సత్తువ వుండదు. దాహమేస్తే నీరుండదు. మా శరీరాల్లో సత్తువనంతా తినెయ్యగా మిగిలిన శుష్కజీవులం. మేమీ ప్రపంచపు దౌర్భాగ్యానికి ఉదాహరణలం. మానవజాతి నిర్లిప్తతకూ, నిర్లక్ష్యానికీ ప్రతీకలం.

మేం నిశ్శబ్దంగా ఏడుస్తాం. మా రోదనని అర్ధరాత్రి చీకటి ప్రపంచం నాలుగువైపులకీ తీసుకెళుతుంది. చింకిన జోలెలతో, చిరిగిన బట్టలతో, శరీరంనుంచి కారే రసితో, చీము నెత్తురుతో జీవంలేని కళ్ళతో చెల్లాచెదురుగా పడివున్న శవాలం మేము! మా శక్తినంతా మా సంతానం కోసం ధారపోసాము.

మా ఆదాయంలో కొంత ప్రభుత్వాని కిచ్చాము. అదంతా కూడా అవసరంలేదు. మమ్మల్ని బ్రతికించటానికి కేవలం మానవతా వాదం చాలు. అయినా ఒక్కరు- కనీసం ఒ...క్క...రు... కూడా మా గురించి పట్టించుకోలేదు.

నా చుట్టూ దోమలు మూగుతున్నాయి. నాలుక ఎండిపోతోంది. కెరటాల్లా నా గుండెలోంచి వేదన మెదడుకి పాకుతోంది.

అప్పుడు నన్ను ఎవరో పైకి ఎత్తారు.

కనురెప్పల్ని కూడా పైకెత్తే శక్తి కూడా నాకు లేదు. అయినా ఎలాగో బలవంతంగా తెరిచి చూసాను.

ఎవడో బిచ్చగాడు. తెల్లటి గెడ్డం, పీక్కుపోయిన బుగ్గలు, అట్టలు కట్టిన జుట్టు.

నా శరీరాన్ని అలా లాక్కెళ్ళి ఒక చెక్కమీద పడేశాడు. అది చెక్క కాదు. దానికి చక్రాలు కూడా వున్నాయి. చేతుల్తో తీసుకెళ్ళ బండిలాటిది అది. కాళ్ళులేని కుష్టువాళ్ళు నడిపే చెక్క అది.

నన్ను అతడు ఎక్కడికి తోసుకు వెళుతున్నాడో అర్థం కాలేదు. పక్కనించి వెళ్ళే వాహనాల శబ్దంబట్టి మళ్ళీ నగరంలోకి వచ్చానని అర్థమైంది. ఆ కుదుపులకి నా తల పక్కకి వాలిపోయింది. అయిదు నిమిషాల తరువాత నా తోపుడు బండి ఆగింది.

చిన్న గుట్టమీద గుడి వుంది. ఆ మెట్ల దగ్గర అతడు నన్ను ఆపాడని ఆర్థమైంది. చాలామంది ఆడవాళ్ళు, మగవాళ్ళు మంచి బట్టలు కట్టుకునీ, చేతుల్లో కొబ్బరికాయలు, హారతి కర్పూరం పట్టుకునీ పవిత్రమైన మొహాలతో మెట్లెక్కి పైకి వెళుతున్నారు.

ఆ బిచ్చగాడు నన్ను మొదటిమెట్టు పక్కన రాళ్ళమీద పడుకోబెట్టి అరవటం మొదలుపెట్టాడు. "దిక్కులేని మనిషి బాబయ్యా. రోగానికి డబ్బుల్లేవు. ఈడి ప్రాణాల్ని రక్షించండి. పుణ్యం వస్తుంది. బాబుల్లారా! మనిషిని ఆదుకోండి."

పుణ్యంకోసం దేవాలయాల్లోకి వెళ్ళేవారంతా ఆగి, మరింత పుణ్యం కోసం ధర్మం చేయసాగారు. నాకు నోరుంటే ఇంకా గట్టిగా అరిచేవాడిని. 'గుడిమెట్లు దిగుతూ ఇరుపక్కలా డబ్బులు విసిరితే పుణ్యం రాదు. మనసులో మానవత్వం నింపుకుంటే పుణ్యం వస్తుంది. సాయంత్రాలూ, శుక్రవారాలూ గుడికి రాకండి. ఆస్పత్రి గోడల ప్రక్కనా, మురికివాడల్లోనూ వెతకండి. సాటి మనుష్యులకి సాయం చేయండి. స్వార్థాన్ని పారద్రోలండి. పుణ్యం రావాలనుకోవడం కూడా స్వార్థమే.'

నాకు దుఃఖం వస్తోంది. ఈ మనుషుల్ని చూసి దుఃఖం కలుగుతోంది. ఇందులో ఎంతమంది తమ తండ్రుల్ని చీకటి గదుల్లో పడేసి వుంటారు! ఎంతమంది తమ తమ్ముళ్ళని మోసంచేసి వుంటారు? ఎంతమంది తమ భార్యల్ని డబ్బుకోసం కాల్చేసి వుంటారు?

మిట్ట మధ్యాహ్నం ఎండ నా మీద నిలువునా పడుతోంది. నా శరీరం పెనంమీద పెట్టినట్లు కాలిపోతోంది.

ఆ మెట్లమీద నుంచి దిగుతూ దానం చేస్తున్న పరంధామయ్యల్నీ, మన్మధరావుల్నీ, సత్యాల్నీ, మార్టిన్‌లనూ సాయంత్రం వరకూ నేను చూస్తూనే వున్నాను.

చీకటిపడ్డాక నన్ను తీసుకొచ్చినవాడు డబ్బు లెక్కపెట్టుకున్నాడు. వాడి జీవితకాలపు మొత్తం సంపాదన ఆ రోజు వచ్చినట్టుంది. శవాన్ని పెట్టి అడుక్కోవడం నేరం. శవంలాంటి మనిషిని బ్రతికించటం కోసం అని చెప్పి అడుక్కోవటం వేరు. అందులోనూ గుడి దగ్గరకి తెచ్చి అడుక్కోవటంలోనే వాడి తెలివితేటలు కనిపిస్తున్నాయి.

నేను అనుకున్న దానికన్నా వాడికి ఎక్కువ తెలివితేటలున్నాయన్ని ఆ రాత్రి అర్థమైంది. శవం అయితే ఒక రోజుకి కుళ్ళిపోతుంది. నేను బ్రతికున్న శవాన్ని. అక్షయపాత్ర లాంటివాడిని.

వాడు నన్ను తిరిగి ఆస్పత్రివరకూ తీసుకువెళ్ళలేదు. అంతదూరం తోస్తూ తీసుకెళ్ళటం అనవసరం అనుకున్నాడేమో. ఆ గుడి వెనుకవైపు బండి తోసుకెళ్ళాడు. అక్కడంతా చెట్లతో నిర్మానుష్యంగా వుంది. ఒక చెట్టుక్రింద గుంటలోకి నన్నుతోసి ఎండిపోయిన కొమ్మలు ఏరుకొచ్చాడు.

వాడి ఉద్దేశ్యం తెలిసి వణికాను.

రేప్రొద్దున్న కల్లా నేను ఛస్తే గుడిదగ్గరే అడుక్కోవచ్చు. బ్రతికుంటే మరీమంచిది. అందుకని వాడు సరుకుని 'భద్ర' పర్చుకుంటున్నాడు.

ఎండిన చెట్లకొమ్మలతో నా మొహాన్ని కప్పటానికి దగ్గిరగా వచ్చినపుడు వాడి కళ్ళల్లోకి సూటిగా చూసాను. ఆ కళ్ళల్లో నాకు నా కొడుకులూ, కోడళ్ళూ, నా చిన్న కూతురూ కనబడ్డారు.

నన్ను ఎండుటాకుల్తో కప్పేసి వాడు వెళ్ళిపోయాడు.

ఆ రాత్రి నా జీవితంలో కాళరాత్రి అయింది. చీమలూ పురుగులూ నా వంటిమీద పాకాయి. భూమి తడికి నా శరీరం చెమ్మగిల్లింది. ఆ భూమికీ, నా శరీరానికీ తేడా లేకపోయింది. నా అంతర్‌చక్షువు ఒకటే పనిచేస్తోంది. ఆ సజీవ

సమాధిలో నాకు 'శరీరం మట్టి' అన్న సూక్తికి నిజమైన అర్థం తెలిసింది. ఇంకే బంధం మిగిలింది? వైతరిణి ఎక్కడో లేదు. మనిషిచుట్టూ వుంది అది.

ఆ మరుసటిరోజు కూడా అతడొచ్చి అదేపనిగా మళ్ళీ కొనసాగించాడు. నిన్నటిమీద మరింత అనుభవపూర్వకంగా అర్థించటం సాగించాడు. హృదయం ద్రవించేలా ఏడుస్తూ "బాబూ! మనిషి చచ్చిపోతున్నాడు. రక్షించండి" అంటూ అరుస్తున్నాడు.

నాకేమో "బాబూ! మానవత్వం చచ్చిపోతోంది. రక్షించండి" అని అరవాలని అనిపించింది. "మనిషికీ మనిషికీ మధ్యనున్న బంధాలు తెగి పోతున్నాయి. బిగించండి" అంటూ వేడుకోవాలనిపించింది.

సాయంత్రమవుతుండగా అక్కడికో పోలీసు వచ్చాడు. నిన్నటి నుంచీ జరుగుతున్న వ్యవహారమంతా గమనిస్తూ వున్నాడనుకుంటాను. "ఏరా, ముసలోడ్ని శవంలా పడుకోబెట్టి అడుక్కుంటున్నావా? ఎంత వచ్చింది?" అని గద్దించాడు. వాడు బెదిరి- "ఎంతో లేదు బాబయ్యా. పాతికే" అన్నాడు.

"పాతికా? చెవుల్లో పూలు పెట్టకు. తియ్యి."

"ఈ యాభయ్యా వుంచండి" అన్నాడు బిచ్చగాడు.

"యాభయ్యా- నిన్నటినుంచీ చూస్తున్నాను. ఈడు చావటానికి సిద్ధంగా వున్నాడా? ఒరేయ్ ముసలాడా ....లే" అంటూ లాఠీతో కొట్టాడు.

నాకు లేవటానికి శక్తి లేదని అతనికి తెలీదు. దాన్ని వేరేలా అర్థం చేసుకున్నాడు. అతడిని ఇంకా మోసం చేస్తున్నాననుకొని "ఇద్దరూ కలిసి నాటకాలాడుతున్నారట్రా" అంటూ లాఠీతో బలంగా నాలుగు దెబ్బలు వేసాడు. అయినా నేను లేవలేదు. అతడి కోపం మరింత ఎక్కువయింది. కాలు లేపాడు.

అప్పుడు అతను నా మొహంమీద బూటుకాలుతో విసురుగా కొట్టిన దెబ్బకి నా ముక్కు దూలం విరిగి రక్తం ప్రవించసాగింది.

అంతలో నన్ను తీసుకొచ్చినవాడు బ్రతిమాలి వందరూపాయలకి బేరం కుదుర్చుకున్నాడు. పోలీసు డబ్బు తీసుకుని వెళ్ళిపోయాడు.

రక్తం నోటి పక్కగా కారుతోంది. కొంత కళ్ళమీద కూడా పడింది. ఎర్రటి పొరలు...

...ఇక ఆ ప్రదేశంలో అడుక్కోవటం శ్రేయస్కరం కాదనిపించింది కాబోలు, నన్ను తీసుకుని అక్కణ్ణుంచి కదిలాడు.

బాగా చీకటి పడింది. ఒకచోట నన్ను ఆపి, రెండు మూడు గంటల తరువాత వచ్చాడు. గుప్పున వాసన కొట్టింది. బహుశా చాలా సంపాదించి వుంటాడు. ఆ సందర్భాన్ని సెలబ్రేట్ చేసుకున్నాడు.

రాత్రి పది అవుతూ వుండి వుంటుంది. ఏదో అశ్లీలపుపాట గట్టిగా పాడుకుంటూ, తూలుకుంటూ, నన్ను తోసుకుంటూ అస్తవ్యస్తంగా నడుస్తూ వెళ్తున్నాడు.

అప్పుడు వూహించని సంఘటనొకటి జరిగింది.

దాదాపు అదేవిధంగా తూలుకుంటూ వస్తున్న కారు వెనుకనుంచి నా చెక్కబండిని ఢీకొట్టింది. నేను అదురుపాటుతో గాలిలో ఎగిరి, రోడ్డు మీద పడ్డాను. ఆ కారుచక్రం నా చేతిమీద నుంచి వెళ్ళి పక్కకి తిరిగింది. ఫుట్‌పాత్ రాతికీ, కారు చక్రానికీ మధ్యనలిగి నా చెయ్యి రెండుగా తెగిపోయింది.

మోచేతికీ, మణికట్టుకీ మధ్య తెగిన నా చెయ్యి, నా శరీరంనుంచి విడివడి రోడ్డుమీదపడి కొంచెంసేపు కొట్టుకుని అచేతనమైంది.

కేక పెట్టటానికి నాకు గొంతు లేదు. తెగిన నా చేతిముక్కని చూసుకునే శక్తి నా కళ్ళకి లేదు. కారులోంచి దిగిన వ్యక్తికీ, నన్ను తోస్తున్న వ్యక్తికీ-ఇద్దరికీ మత్తు దిగిపోయింది. నన్ను తోస్తున్నవాడు గట్టిగా కేకలు వేస్తున్నాడు. కారు మనిషి బ్రతిమాలుకుంటున్నాడు.

బేరం మొదలయింది.

ఇంకొంచెం సేపు అలాగే వుంటే నేను ఛస్తానని, పదివేలకి తక్కువ కాకుండా వసూలు చెయ్యొచ్చని వీడి ఉద్దేశ్యం.

నేను చచ్చేలోపులో ఎంతో కొంత ఇచ్చి వదిలించుకోవాలని వాడి ఉద్దేశ్యం!

"నిండు ప్రాణం, తాగేసి కారు తోలినావు- చెయ్యి తెగిపోయింది! ఇక జీవితాంతం పని చెయ్యలేదు. నేను పోషించాలి. పదివేలియ్యి" అంటున్నాడు! సాయంత్రం వరకూ "ప్రాణం పోతోన్న ముసలోడు బాబూ ధర్మం చెయ్యండి" అన్నవాడు!!!వీడి అరుపులకి అవతలవాడు బెదర్లేదు. స్ట్రిక్టుగా వున్నాడు.

రెండువేలకి బేరం కుదిరింది.

"వీడు నీకేమౌతాడు?"

'ఏమీ అవడుబాబూ" డబ్బు తీసుకుని లోపల పెట్టుకున్నాక అన్నాడు. "గుడి దగ్గర అడుక్కుంటోంటే పోలీసులు తరిమేసినారు."

"మరి ఇప్పుడు వీడిని ఏమి చేస్తావు?"

"ఏం చేస్తానండి? వదిలేసిపోతే అయిదు నిమిషాల్లో ఆడే ఛస్తాడు."

"అలా తుప్పల్లోకి తోసెయ్యి. మరీ రోడ్డుమీదయితే ఏ కారు గుద్దిందా అని వాకబు చేయగలరు."

నన్ను పల్లంలోకి విసిరేసి ... ఇద్దరూ వెళ్లిపోయారు...

నేనూ... దూరంగా నా చెయ్యి...

పది నిమిషాలైంది...

ఒక కుక్క వచ్చి... విరిగిన నా మోచేతి క్రింద భాగాన్ని నాకుతోంది. అంత రాత్రి వేళ కూడా ఎలా పసిగట్టిందో... ఒక డేగ ఆకాశంలో ఎగరసాగింది.

డేగలు రెండయ్యాయి. రెండు నాలుగయ్యాయి.

నామొహం నిండా అట్టలు కట్టిన రక్తం...ఎర్రటి పొరలుగా నా కళ్ళని కమ్మేసిన రక్తం...

నేను కదలకపోవటం చూసి డేగలు రివ్వున వచ్చి నెమ్మదిగా నా శరీరం మీద వాలాయి. ఒక డేగ నా చేతి కండరాన్ని ముక్కుతో పొడిచి మరింతగా చీలింది. మరో డేగ విరిగిన నా ముక్కు దూలాన్ని తినసాగింది. మరో డేగ నా కంట్లో పొడిచింది.

అప్పుడు నేను రెప్ప తెరవటానికి ప్రయత్నించాను. రక్తపు పొరల్లోంచి అస్పష్టంగా, నా ఛాతీమీద కూర్చుని పొడుస్తున్న డేగలు కనపడ్డాయి. వార్డుబోయ్, డాక్టరు, నా పెద్దకొడుకు, బిచ్చగాడు, పోలీసు...

అప్పుడే నేను హృదయవిదారకంగా ఏడుస్తూ దేముడిని అర్థించాను... మనసులోనే బిగ్గరగా– "ఓ దేవదేవా!" అని అరిచాను... 'రెండు చేతులెత్తి ప్రార్థించటానికి కూడా వీలులేకుండా నా చెయ్యి తీసేసేవు! నేను నిన్ను ఒకటే కోరుకుంటునానయ్యా! నన్ను చంపెయ్యి! నాకు నీ వరం వద్దు!! నన్ను నీ దగ్గరికి తీసుకువెళ్ళిపో!! ఈ మనుష్యుల మధ్య నేను బ్రతకలేను. ఏ బంధమూ శాశ్వతం కాదనీ, అసలు బంధమన్నదే లేదనీ నేను తెలుసుకున్నాను. నేను ఓడిపోయాను. భగవంతుడా! నువ్వే గెల్చావు స్వామీ! నాకీ యాతన వద్దు నన్ను తీసుకువెళ్ళు దేవదేవా!"

అప్పుడు నా శరీరంలోంచి ప్రాణాలు బయటకొచ్చాయి.

భగవంతుడు కరుణించినట్లు నా రెప్పలు శాశ్వతంగా మూతలు పడ్డాయి.

నేను రెండోసారి మరణించాను.

4

వైతరణి ఒడ్డున కూర్చున్నాం మేమందరం.

ప్రపంచం నలువైపుల నుండి ఆత్మలు వస్తున్నాయి. నేనేమో పూర్తిగా అంతర్ముఖుడినై వున్నాను. ఓటమి నన్ను ముకుళితుణ్ణి చేసింది. దేముడి నుంచి నా పిలుపు రాబోతూంది. ఆయన్ని నేను చాలా రకాలుగా ఎద్దేవా చేసాను. అన్నిటికీ క్షమాపణ చెప్పుకోబోతున్నాను. కేవలం నాకు ఈ విషయాలన్నీ అనుభవ పూర్వకంగా తెలియాలనే భగవంతుడు నన్ను భూమ్మీదకు పంపినట్టున్నాడు.

నాలుగు కాగితాలున్న చిన్న పుస్తకం గాలికి రెపరెపలాడుతూ విర్ర వీగుతుంది. సర్వస్వాన్నీ తనలో ఇముడ్చుకున్న మహోద్గ్రంథం నమ్రతగా వొత్తిగిల్లి వుంటుంది.

అన్నీ తెలుసనుకుని నేను ఆ విధంగా రెపరెపలాడాను. నా భావాలే నిజమని నమ్మి, నిర్లక్ష్యంగా ప్రవర్తించాను. తరువాత సంసార భ్రాంతిలో కూరుకు పోయాను. ఇప్పుడిక నా ఆత్మకి ఏ ప్రక్షాళనా అవసరం లేదు. దేముడి వాదన సరియైనదే. నేను ఇప్పుడు అన్నీ తెలుసుకున్న మహోద్గ్రంథాన్ని. (నేను అన్నీ తెలుసుకోలేదనీ– ఇంకా తెలుసుకోవలసింది వున్నదనీ–మరికొంచెం సేపట్లో తెలుసుకున్నాను.)

నిన్ను మొదట్లో పలుకరించిన మత ప్రవక్త ఇంకా అక్కడే వున్నాడు. ఎంత ప్రక్షాళన చేసినా అతని ఆత్మ ప్రక్షాళన కావటం లేదనీ, అతడు అందువల్లే ఇంకా ఆ ప్రయత్నంలోనే వున్నాడనీ అక్కడివారు నాకు చెప్పారు.

ఈ లోపులో నాకు పిలుపొచ్చింది.

దేవదూత సాయంతో నేను వైతరణి దాటాను. లోకాలన్నీ దాటి దేవుని లోకంలోకి ప్రవేశించాను.

అక్కడి ఉద్యానవనాలు సజీవంగా వున్నాయి. పుష్పాలు పరిమళాలు వెదజల్లుతున్నాయి. జలపాతాలు స్వచ్ఛంగా ప్రవహిస్తున్నాయి. హంసల్లాటి దేవతలు విహారం చేస్తున్నారు.

అక్కడ నాకు ప్రణవి కనపడింది!

ముందు నన్ను నేను నమ్మలేకపోయాను. మాములు మనిషిలాగే సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యాను. "ప్రణవీ" అన్నాను. ఆమె అలవోకగా నావైపు చూసింది. ఆమె కళ్ళు ప్రశాంతంగా వున్నాయి. ఆమె ముంగురులు బంగారం రంగుతో పోటీపడి మెరుస్తున్నాయి.

"వచ్చేసేవా?" అంది. అది సంతోషమో, సంభ్రమమో నాకు తెలియలేదు. నేనింకా నా ఆనందకరమైన విస్మయం నుంచి తేరుకోలేదు.

"వచ్చాను. భూమ్మీదకు మళ్ళీ వెళ్లాను. మళ్ళీ వచ్చాను" అన్నాను.

ఆమెకు అంతా చెప్పి "నువ్వు కోరిన విధాంగానే నా జీవన విధానాన్ని మార్చుకున్నాను ప్రణవీ! ప్రేమించటం మొదలుపెట్టాను. కానీ దేముడి దయవల్ల నా జీవితం చివర్లో ఆ భ్రమనుంచి బయటపడ్డాను."

ఆమె నవ్వి అక్కడనుంచి కదలబోయింది. "ప్రణవీ! ఆగు" అన్నాను. ఆమె ఆగింది.

"ఆత్మ వైతరణి దాటినా సందిగ్ధం నన్ను వదల్లేదు. దేవదూతవైనావు కాబట్టి నీకు గుర్తుంటే వుంటుంది. నా ఈ ప్రశ్నకు జవాబు చెప్పు. నేను కోర్టులో

వుండగానే నువ్వు వ్యభిచారంలోకి ఎందుకు ప్రవేశించావు? నా మీద ప్రేమ నశించిందా? ప్రేమ లేదనుకుంటే-చేయని నేరం నీ మీద ఎందుకు వేసుకున్నావు? ప్రేమ వుంటే-నన్ను చూడటానికి ఒకసారి కూడా రాలేదేం?"

ఆమె నెమ్మదిగా జవాబిచ్చింది. "నిన్ను చూడటానికి వెచ్చించే సమయంలో మరింత డబ్బు సంపాదించవచ్చు కదా!"

"అదే...! అదే...ఎందుకూ అని అడుగుతున్నాను."

"భయంకరమైన వ్యాధినుంచి నిన్ను రక్షించుకోవటానికి."

నాకు విద్యుద్ఘాతం తగిలినట్టయింది.

నా వ్యాధి భయంకరమైనదే. కానీ ఈ నిజం అంతకన్నా భయంకరమైనది.

ఆమెవైపు సజలమైన దృక్కు సారించాను. ఆమె అన్నది.

"నేను కోర్టులోనే ఆ నేరం నా మీద వేసుకోవచ్చు. ఆత్మరక్షణార్థం కాబట్టి పెద్దగా శిక్ష పడకపోవచ్చు కూడా. కానీ దానివల్ల ఏం లాభం? నేను విడుదలై వచ్చేసరికి ఆ వ్యాధి నిన్ను కబళించివేస్తుంది. నేను బయటే వుండి సంపాదించాలి. అందువల్ల చివరి క్షణంవరకూ సంపాదిస్తూనే వున్నాను. నీ ఉరిశిక్ష అమలుజరిగే తేదీ దగ్గిరకొచ్చింది. నాకేం చెయ్యాలో తోచలేదు. పూర్తిగా డబ్బు సమకూడలేదు. నేను ఇక ఆ చివరి రోజు నేరం నా మీద వేసుకోకపోతే నిన్ను ఉరితీస్తారు. నేను జైలుకి వెళితే, నువ్వు విడుదలై ఐయట మరణిస్తావు. ఎటూ తోచలేదు. నీ చికిత్స కోసం చాలా ధనమూ, ఒక కిడ్నీ దాతా కావాలన్నాడు డాక్టరు. నేరం నా మీద వేసుకుని ఆత్మహత్య చేసుకుంటే రెండు విధాలా లాభం అని తోచింది. అందుకని "...నేను...ఒక మూత్రపిండం డాక్టరుకి అమ్మి... ఆ వచ్చిన డబ్బుతో మరొకటి నీకు అమర్చమని వేడుకుని ... లోకంనుంచి శలవు తీసుకున్నాను."

నేను విభ్రాంతి చెందాను. అంతటి నిజాన్ని భరించలేక తుఫానులో నావలా కదిలిపోయాను. అది ఆనందమో, విషాదమో - ఇక రెండూ కలిపిన మిశ్రమభావమో తెలియదు కానీ కృతజ్ఞతా భారంతో వణికిపోయాను.

"ప్రణవీ!.... ఆగు."

ఆమె వెళ్ళిపోతోంది!

"ఆగు ప్రణవి ఆగు!... ఎందుకు చేసావిదంతా?...ఎందుకు?"

సుదూర తీరంలోనే ఆమె ఆగి, హసించింది. జలతరంగిణీ వాద్య ధ్వనిలా వున్న ఆ మందహాస ప్రకంపనం జీవిత నిఘంటువులో ప్రేమపదాన్ని చూపించింది.

నా ప్రక్కనున్న దేవదూత ముందుకుసాగాడు. నేను అతడిని అనుసరించాను. కొంచెం సేపు ఆ విధంగా ప్రయనించి మేమా దేవదేవుని సన్నిధి చేరుకున్నాము. నన్నా చరాచర చక్రవర్తి సాదరంగా ఆహ్వానించాడు.

అతడిప్పుడు విజేత!!

"ఏం నాయనా? నీ మనోచక్షువులు తెరుచుకున్నాయా? నేను చెప్పినట్టు మనిషికీ మనిషికీ మధ్య అనుబంధమంతా భ్రాంతి అనీ, స్వార్థమనీ తెలుసుకున్నావా?"

నేను వినమ్రుడినై "తెలుసుకున్నాను స్వామీ" అన్నాను. "...నా కుటుంబం నన్ను వీధిలోకి తోసినప్పుడు అది దారుణంగా తోచింది. చావు బ్రతుకులమధ్య నన్నో మనిషి నడిరోడ్డుమీద పెట్టి అమ్మటం స్వార్థానికి పరాకాష్ట అని తెలిసింది."

"నీ దుర్భరమైన స్థితి నేను చూస్తూనే వున్నాను. ఒక సత్యం తెలుసుకోవటానికి వెళ్ళి చాలా కష్టాలు పడ్డావు. దానికి ప్రతిగా నీకేం వరం కావాలో కోరుకో..."

"అదంతా నా స్వయం కృతాపరాధం స్వామీ! మానవ బంధాల గురించి నా కళ్లు తెరిపించటానికే నువ్వు నన్ను అష్టకష్టాలు పెట్టావు. అందువల్ల నీ వరానికి నేనే అనర్హుడిని."

"ఇప్పుడు నీకు జ్ఞానోదయమైంది కాబట్టి నా భావాల్తో ఏకీభవిస్తున్నావనుకుంటాను."

"లేదు స్వామీ."

ఆ మాటలకి భగవంతుడిలో సంచలనం కనిపించింది. ఆయన విస్తుబోయినట్టున్నాడు. నేను అన్నాను...

"లేదు స్వామీ. నేనే గెలిచాను. నువ్వు నన్ను భూమ్మీదకు పంపిన మరుక్షణం నుంచీ నీ మాటలు నిజాలనిపించే సంఘటనలు నా మనసుని ముక్కలు ముక్కలు చేసాయి. అందుకే ఇక భరించలేక "ఓడిపోయాను స్వామీ! నన్ను నీలో లీనం చేసుకో!" అని ఎలుగెత్తి ప్రార్థించాను. నేను సరాసరి నీ దగ్గిరకే వచ్చివుంటే బహుశా అదే అభిప్రాయంతో ఓటమి వప్పుకొనేవాడినేమో! కానీ మార్గమధ్యంలో నాకొక స్త్రీ కనపడింది. బ్రతికి వున్నప్పుడు నా జీవితాన్ని మలుపు తిప్పిన ఆ స్త్రీ, స్వర్గంలో కూడా నా దృక్పథాన్ని చివరిక్షణంలో మార్చేసింది" ఆగి అన్నాడు.

"... ఆ స్త్రీ నన్ను కలవటం కూడా నీ మాయలో ఒక భాగమైతే నేనేమీ చెప్పలేను. అలా కాని పక్షంలో ఓ దేవదేవా! ధైర్య చేసి చెపుతున్నందుకు అన్యథా భావించకు. ఆ స్త్రీ ప్రేమ ముందు నీ దైవత్వం ఓడిపోయింది. ప్రేమ అన్నది

కేవలం స్వార్థమన్న నీ అభిప్రాయం తప్పు. ఇవ్వటం, తీసుకోవటం మీదే మానవసంబంధాలన్నీ వుంటాయన్న నీ 'మాయ'ని ఆ స్త్రీ పరిహసించింది. తిరిగి ఇచ్చే శక్తిలేని మనిషికి కూడా మనం ఇవ్వటమే ప్రేమ" అని నిరూపించింది."

దేముడు మౌనం వహించాడు. బహుశా అతడికి కోపం వచ్చిందేమో.

"నువ్వు నాకు ఒక వరం ఇస్తానన్నావు. ఇస్తావా స్వామీ?"

"ఏమిటి?" నిర్లిప్తంగా అడిగాడు.

"ఒకప్పుడు మనుషులు ఇలా వుండేవారు కాదు. కొంచెం ప్రేమ, కొంచెం ఆప్యాయత, కొంచెం నిస్వార్థం వుండేవి. నీ ప్రతినిధిగా నేను వెళ్ళి చూసిన ఆ ప్రపంచం ఎంత దారుణంగా వుందో దేవదేవుడివైన నువ్వే వూహించలేవు. అందుకే.... నాకు ఇస్తూన్న వరంగా ..... నా పట్ల ప్రణవి చూపించిన ప్రేమని మనుషులందరి మనుసుల్లో ప్రవేశపెట్టు. ఏ నిస్వార్థంతో ఆమె మరణించిందో .... ఆ 'అంశ' ని మనుషుల్లో కొద్ది కొద్దిగా నింపు."

దేముడు సమాధానం చెప్పలేదు. నేను అన్నాను–

"జ్ఞాన గ్రంథంలో రెపరెపలాడే కాగితాలు నాలుగున్నప్పుడు నేను విరక్తిగే వాడిని. ఆ తరువాత నీ దయవల్ల ప్రపంచాన్ని మరో కోణంలో చూసి, మహోద్గ్రంథం అయ్యానని పొరపాటున అనుకున్నాను. ప్రణవి కలిసి అతి ముఖ్యమైన పదాన్ని ఆఖరి పేజీలో చూపించింది. ఆపదం పేరుప్రేమ ఓ తథాగతా! మేం అల్పులం! మాలాగే మా మనసులూ చిన్నవి. వాటిని విశాలం చెయ్యవలసిన బాధ్యత నీదే. వాటితో ఆడుకోకు. వాటిని సంస్కరించు. నేను కోరే వరం ఇదే....."

దేముడు ఏం చెపుతాడా అని సృష్టి స్తంభించింది. జలపాతాలు ఆగి పోయాయి. నదులు ప్రవహించటం మానివేశాయి. కొమ్మలు తమ ఆకుల్ని కళ్ళుగా చేసుకుని చూసాయి.

అప్పుడు దేవుడు కరుణా కటాక్ష వీక్షణాలతో నా కోరిక మన్నిస్తున్నట్టు చేయినెత్తి మందహాసం చేశాడు.

దాంతో అప్పటివరకూ స్తబ్దంగా వున్న ప్రకృతి ఒక్కసారిగా పులకరించింది. నదులు కదిలి స్వర్గద్వారాలకి ప్రేమపారాణి పూసాయి. లతలు బంధాలై, ఆకుల సందుల్లోంచి గాలిశబ్దాలు వేదాలై, ఆమని కోయిల పాటలు ఆశీర్వాదాలై నన్ను అభిషిక్తుడ్ని చేసాయి.